శ్రీమద్వాల్మీకి రామాయణ

సుందరకాండము

పదచ్ఛేద - అన్వయక్రమ - ప్రతిపదార్థ - వ్యాఖ్యాన
విశేష - తాత్పర్యములతో కూడిన

సంబోధినీ వివరణ సహితము



This book is Published with the financial assistance of the Tirumala Tirupathi Devasthanams under their scheme "Aid to Authors of Religious Books"

★

విద్యాప్రవీణ, భాషాప్రవీణ,
మైలవరపు సుబ్రహ్మణ్యము,

బోయినపల్లి
కామేశ్వరరావు, B. A

ప్రథమ ముద్రణము
వేయి ప్రతులు
1982

సర్వస్వామ్యములు-
ప్రచురణకర్తవి.

★

ప్రచురణకర్త :
బోయనపల్లి కామేశ్వరరావు బి. ఏ.,
కామరాజుపేట (వయా) రాజమండ్రి
తూర్పు గోదావరిజిల్లా.

గ్రంథములు వలయువారు పై చిరునామాకు
వ్రాసి పొందవచ్చును.

మూల్యము : 20-00

★

VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE.
32713
Date
TIRUPATI.

ముద్రణ :
విజయశ్రీ ప్రింటింగువర్క్సు,
కందకంవీధి, రాజమండ్రి - 1.

విషయసూచిక

1. పరిచయము - శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు.
2. ఆమోదము - శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామిగారు.
3. మంగళాశాసనము - శ్రీమాన్ కె. టం. గోపాలాచార్యస్వామివారు.
4. ఆశీస్సు - బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు.
5. నివేదనము - సుబోధినీ సమర్పకులు
6. కృతిపతి ప్రశంస - సుబోధినీ సమర్పకులు
7. సుందరం కావ్య మాసేవ్యతాం - సుబోధినీ సమర్పకులు
8. గాయత్రీ రామాయణము
9. ఫలశ్రుతి

	పుట
10. పారాయణ ప్రారంభ సమాపన క్రమములు	
11. హనుమంతుని సాగరలంఘనోద్యమము (శ్లో 1-44)	1
12. హనుమంతుని లంఘన వేగాతిశయముల వర్ణనము (45-85)	40
13. మైనాక వృత్తాంతము (86-142)	74
14. సురసా వృత్తాంతము (143-182)	119
15. సింహికా వృత్తాంతము (183-200)	152
16. హనుమ లంకా దర్శనము చేయుట (201-211)	188
17. లంకా వైభవ వీక్షణము (2వ సర్గము 1-25)	
18. లంకను చూచిన హనుమకు కలిగిన ధ్యానములు (26-68 3వ సర్గము 1-19)	197
19. హనుమ లంకాధిదేవతను జయించుట (20-51)	248
20. హనుమ లంకలో సంచరించుట (4వ సర్గము 1-30)	288

విజయతే శ్రీవేంకటేశః ప్రభుః

శ్లో॥ లభ్యతే దర్శనా ద్యస్య
నిర్వృతి ర్నేత్రయోః, హృది।
బ్రహ్మానందానుభూతిశ్చ
తం భజే వేంకట విభుమ్॥

శ్లో॥ వినుతిః కలిదోష శోషణాయ
ప్రణతి ర్వాంఛిత సిద్ధయే చ యస్య।
స్మరణం చిరసౌఖ్యలబ్ధయే స్యాత్
కలయే తం హృది వేంకటాదినాథమ్॥

శ్లో॥ యో దేవ స్స్వజ నావనాయ కృతసంకల్పో ఽవతీర్ణః క్షితౌ
లక్ష్మీశోభిత విగ్రహః ప్రవిలసద్వైకుంఠ రమ్యాలయః,
అశ్రాంతోత్సవ రాజితో ఘనదయాసింధు స్స బంధు స్సతాం
భక్తాభీష్ట వరప్రదో విజయతే శ్రీవేంకటేశః ప్రభుః॥

సుబోధినీ సమర్పకులు :

బొమ్మనపల్లి కామేశ్వరరావు బి.ఏ.,

మైలవరపు సుబ్రహ్మణ్యము

పరిచయము

శ్రీ మనునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు
రాజమహేంద్రవరము.

శ్రీ మద్రామాయణము భారతీయ సాహిత్యమున శిఖరాయమాణమైన మహాగ్రంథము. వాల్మీకి ప్రణీతమైన యాదికావ్యము. వేదమంత్రములవలెఁ దెలిసికొనఁదగిన పరమాత్ముఁడు దశరథాత్మజుఁడుగా నవతరించెను. ఏడు కాండములుగానున్న రామాయణములో ఇరువదినాలుగు వేల శ్లోకములు గలవు. గాయత్రీ మంత్రాక్షరములు ఇరువదినాల్గు. వాల్మీకిరామాయణములోని ప్రతి వేయవశ్లోకము ఆ మంత్రాక్షరము తో నారంభమగును. దానివలన రామాయణము పారాయణము చేయుటవలనఁ గర్తకు సకలకార్యసిద్ధులగుచున్నవి. మనోహరమైన కవిత్వానందముతోపాటు మహిమసిద్ధిప్రదమైన రామాయణమునకు సుందరకాండము శిరస్థానీయము. సప్తకాండమండితమైన శ్రీమద్రామాయణములో సుందరకాండమును ప్రత్యేకముగాఁ బారాయణము చేయుచుందురు. తత్పారాయణము అభీష్టసిద్ధి నొసగుచుండుటయు సర్వభక్తానుభవము.

ఒక శ్లోకము, ఒక పాదము, ఒక పదము కూడ పుణ్యప్రదమని చెప్పఁబడినది. శ్రద్ధాభక్తులతో, అర్థజ్ఞానముకలిగి పారాయణమొనర్చుటవలన గలిగెడి ప్రయోజన మనంతమైనది. సంస్కృతభాషా పరిచయము కలవారు ఆంధ్రులలో ఎందఱుందురు? అర్థజిజ్ఞాసువులయిన ధార్మికులకు, ఆస్తికులకు, పారాయణాసక్తులకు సుబోధముగా నుండునట్లు "సుందరకాండము" ప్రచురింపఁగ తెలుగువారికి అపేక్షితము. ఇంతఃపూర్వము వావిళ్ళవారు

స్వార్థతాత్పర్యముగా ప్రచురించియున్నను, ఆ గ్రంథము లిపుడు లభ్యము గాకుండుటచేఁ బలువురు ఆంధ్రవివరణ సహితమగు సుందరకాండమునకు బహుకాలముగాఁ బ్రతీక్షించుచున్నారు.

ఇపుడీ "సుబోధినీ" సహితమగు సుందరకాండము తెలుఁగు వారి కోరికకు ఫలముగా వెలువడుచుండుట ఆనందదాయకము. ఈ పుణ్యకృతికి సంకల్పించినవారు శ్రీ బోయనపల్లి కామేశ్వరరావుగారు. వీరు రామనామ ప్రచారకాగ్రేసరులగు "శ్రీరామశరణు" గారి శిష్యులలో అగ్రగణ్యులు. త్యాగభోగములకుఁ దగిన సంపత్తితోపాటు ధార్మికప్రవృత్తి కలిగిన యుదారులు; నిరంతర శ్రీరామధ్యాన పూజాతత్పరులు, ఆంగ్లమున పట్టభద్రులయ్యును, భారతీయసంప్రదాయములయెడల అవిచలితమైన శ్రద్ధాసక్తులు కలిగినవారు. వీరు తెనుఁగు పద్యరచన చేయగల సహృదయులు. "అమృతోదయ" మన్న ఆంధ్రకావ్యమును కృతిపొందియున్నారు. శ్రీ కామేశ్వర రావుగారి పరిచయభాగ్యము నాకు పెక్కువత్సరములుగా నున్నది. వీరు బహువారములు సుందరకాండ పారాయణముచేసి త త్తాత్పర్యార్థ భావనా పులకితాంతరంగులై వాల్మీకిమహర్షి వదనారవిందగళితమైన వాఙ్మధువును, ఆ మహాముని వాక్యములందలి రమణీయార్థ విశేషములను వివరముగా తెలిసికొనఁదలఁచిరి. అట్టి జిజ్ఞాసతో ప్రతిపదార్థ వివరణసహిత గ్రంథమున కన్వేషించిరి. లభ్యముకాలేదు. తనకుఁ దానే విద్వన్ముఖముగా సుందరకాండములోని ప్రతి శ్లోకమునకు అర్థతాత్పర్యములు తెలిసికొనుటకై నిర్ణయించుకొనిరి.

అట్టి సమయములో వీరికి శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యముగారితో దైవికముగా పరిచయము కలిగినది. శ్రీ సుబ్రహ్మణ్యముగారు సంస్కృతాంధ్రములందు కృతపరిశ్రములు, పండితులు, సహృదయులు. నరసింహ కర్ణామృతము, రమ్యోక్తిరత్నావళి మున్నగు పద్యకృతులు రచించినకవులు. వీరుకూడ శ్రీరామశరణు గురువులతో రామమంత్రోపదేశమును పొందిన సుకృతాత్ములు. సగంధులైన శ్రీ సుబ్రహ్మణ్యముగారి సహకారముతో

"సుబోధినీ" నామకమైన ఆంధ్రవ్యాఖ్య యీవిధముగా సంతరించి ముద్రణమునకు దెచ్చిరి. పదచ్ఛేదము - అన్వయక్రమము - ప్రతిపదార్థము - తాత్పర్యము- తత్త్వవ్యాఖ్యాతలు చెప్పిన విశేషార్థములు మున్నగునవి ప్రతిశ్లోకమునకు వ్రాయుపద్ధతి ప్రతిపాఠకునకు బహూపకారమైయున్నది.

సుందరకాండ శ్లోకములకుఁ దాత్పర్యమును తెలుపు గ్రంథములు మన తెనుఁగులో పెక్కు ముద్రితములై వచ్చినవి. ప్రతిపదార్థవిశిష్ట తాత్పర్యములతో ప్రచురితమగుచున్న యీ గ్రంథసంపుటములు భక్త జిజ్ఞాసువులకు అధికాదరపాత్రములై యుండుననుట నిస్సంశయము.

ఈ సుందరకాండము ఎనిమిది సంపుటములుగా ముద్రింపబడనున్నది. ఇది తొలిసంపుటము. ఇందు నాల్గు సర్గములున్నవి. సాగర లంఘనము, నిశాగమన ప్రతీక్ష, లంకాధిదేవతా విజయము, లంకాపురీ ప్రవేశము. క్రమశః సర్వసంపుటములు ప్రచురితములై బహుజనులకు ఉపయోగపడుటయే వ్యాఖ్యాతల కృతార్థత.

శ్రీ తిరుమల తిరుపతిదేవస్థానమువారు ఈ గ్రంథముద్రణమునకిచ్చిన అభయముద్ర యీవిధముగా కార్యరూపమును దాల్చుచున్నందులకు భక్తులు ఆనందించుచున్నారు.

ఇట్లు

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి.

శ్రీరామ శ్శరణం మమ.

ఆమోదము

ఉభయవేదాంత ప్రవర్తకులు
శ్రీమాన్ శ్రీభాష్యం
అప్పలాచార్యస్వామిగారు
విశాఖపట్టణము.

వేదవేద్యుడగు పరమపురుషుడు దశరథాత్మజుడై దిగిరాగా వేదమే శ్రీరామాయణముగా వాల్మీకి ముఖమునుండి వెలువడినది. శ్రీరామాయణమును వేదసమ్మితమని నారదమహర్షి ప్రశంసించుచు "ఇదం పవిత్రం పాపఘ్నం పుణ్యం వేదైశ్చ సమ్మితమ్" అని ఉపదేశించెను. ఇది వేదము వలె శబ్దప్రధానము పురాణమువలె అర్థప్రధానము, కావ్యమువలె రస ప్రధానమునై ప్రకాశించుచున్నది వేదమంత్రములవలె శబ్దమాత్ర పారాయణమే అరిష్టనివారకము, శుభప్రదాయకమును. కాని అర్థజ్ఞానములేక చేసిన పారాయణమున అనుభవము కొంత తక్కువయగును. అర్థజ్ఞానమున్నచో అనుభవముచే మనస్సునకు దైవీసంపదభివృద్ధి కలుగును. ధర్మాభ్యుదయము సిద్ధించును అంతరమున ధ్వన్యర్థము వెలిగినచో ఆత్మస్వరూప సిద్ధికలిగి పరమపురుషార్థము లభించును. ఇట్లు శబ్దశక్తిచే అర్థశక్తిచే ధ్వనిశక్తిచే అజ్ఞ ప్రాజ్ఞ విశేషజ్ఞులకు ఉపకరించునట్లు వాల్మీకిమహర్షి శ్రీరామాయణమును అనుగ్రహించెను.

మంత్రముగా పారాయణముచేసి సకలార్థములను పొందిన వారెందరో కలరు. కాని శబ్దస్వరూపముతెలిసి అర్థజ్ఞానముతో సాగిన పారాయణమువలన విశేషఫలము సిద్ధించును. అర్థజ్ఞానములేని పారాయణము సరియైన ఫలము నీయజాలదు. అందుకై పదచ్ఛేదము, పదార్థజ్ఞానము ఆవశ్యకము. తెనుగులో సుందరకాండమునకు పదచ్ఛేద ప్రతిపదార్థములతో విశేషార్థములు జోడించి ఆంధ్ర పాఠకలోకమునకు అందించు మహాభాగ్యము శ్రీరామచంద్ర కటాక్షముచే ఈనాడు శ్రీ కామేశ్వరరావుగారికి లభించినది. వారికి శ్రీ సుబ్రహ్మణ్యముగారు రామానుగ్రహముచే లభించినారు. వారిద్దఱు రామదాసులు, సాత్త్వికులు, నిరహంకారులు నగుటచే ఈ మహాకార్యము నెఱవేఱినది కాని సాధారణమైన పనికాదు.

సుందరకాండమును పారాయణముచేయువారు ఎందరో పదస్వరూపము, ప్రతిపదార్థము కావలెనని కోరుచుండుట నేనెఱుగుదును. శ్రీరామాయణములో సుందరకాండము హనుమత్సీతా రామచంద్రుల సౌందర్యమును ఆచార్య జీవ భగవత్ సౌందర్యమును ప్రతిపాదించును. భగవానునికి సూరిపై బంధములోనున్న సీతమ్మను శ్రీరామునితో చేర్చిన హనుమ ఇందు ప్రధానుడు. హనుమను భవ్యాతి మహాకవి జీవలోక ప్రత్యక్ష గురూపకారి యనును. ఆ హనుమదనుగ్రహమే జీవకోటికి రక్షకము. సీతమ్మకడ "త్వమస్మిన్ కార్యనిర్యోగే ప్రమాణం హరిసత్తమః" అని హనుమయందే కార్యభారము ఉంచును. అందుచే లౌకిక అలౌకిక కార్యనిర్వహణదక్షుడగు హనుమ అనుగ్రహమే మానవుల సుఖశాంతులకు సాధనము. దానికి సుందరకాండమే మూలము. దీనినెఱిగి పారాయణము చేసిననాడే ఫలము సిద్ధించును. ఎఱుగుటకై ఈ సుబోధినీ సహిత సుందర కాండ పఠనమే అవశ్యకము.

దీనిని లోకమునకందించిన ఈ మిత్రద్వయము లోకమునకు చేసిన మహోపకారము అనితర సాధారణము. సర్వానుగ్రహము, దానానుగ్రహముతోపై వారిని నడిపించి శ్రీనివాసుని అనుగ్రహమునకు పాత్ర మొనరించినది. విష్ణుసహస్రనామము, సుందరకాండము, భగవద్గీత పారాయణము చేయుటయే మానవజాతి తన మానవత్వమును నిలుపుకొనుటకు ప్రధానసాధనము. ప్రతివ్యక్తియు సుందరకాండము పారాయణము చేయవలసినదే. దానివలననే ఐహికాముష్మిక సుఖశాంతులు లభించును. దానికి అర్థవివరణముచేసి ఆంధ్రులను తరింపజేసిన ఈ రచయితలను శ్రీసీతారామ చంద్రప్రభువు సర్వథా సర్వదా సర్వాభ్యుదయములతో సంధించుగాక. అని ప్రార్థించుచు నాకీయవకాశము నొసంగిన ఈ మిత్రులకు నా ఆమోదానుభూతిని తెలియజేయుచున్నాను.

విశాఖపట్టణము
15-2-1982

ఇట్లు భాగవత విధేయుడు :
శ్రీభాష్యం అప్పలాచార్యులు

శ్రీ లక్ష్మీహయ వదనో౽వతాత్

మంగళాశాసనము

ఉ. వే. బ్ర. శ్రీమాన్ తె. కం. గోపాలాచార్యస్వామిగారు

అధ్యక్షులు : శ్రీమన్నారాయణ వేదవేదాంగ విద్యాలయము

నడిగడ్డపాలెము-522318

ఆపదా మపహర్తారం దాతారం సర్వ సమ్పదామ్,
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్॥

వాల్మీకి గీత రఘుపుఙ్గవ కీర్తిలేశైః
తృప్తిం కరోమి కథ మప్యధునా బుధానామ్,
గఙ్గాజలై ర్భువి భగీరథయత్న లబ్ధైః
కిం తర్పణం న విదధాతి జనః పితౄణామ్॥

"భగీరథ చక్రవర్తి కడుంగడు విఘ్నములకోర్చి మిక్కిలి ప్రయాసతో ఆకాశ గంగాదేవిని భూమికి తెచ్చెను. ఆ జలములతో ఆస్తికుడు తర్పణమొసంగి పితరులను తృప్తిపఱచుచున్నాడుగదా! అటులనే నేనును వాల్మీకిమహర్షి ప్రసాదించిన శ్రీ రామాయణ కథాంశములతో పాఠకులకు తృప్తిని కలిగింతును" అని భోజమహారాజు రామాయణచంపువునురచించెను.

మఱియును - నారాయణ కథా ప్రశ్నః పునాతి భువన త్రయమ్
వక్తారం పృచ్ఛకం శ్రోతౄన్ తత్పాద సలిలం యథా॥

శ్రీమన్నారాయణుని కథను వినిపించుడని ప్రార్థించి ఒక పుణ్యపురుషునివలన దానిని వినినచో, ఆ ప్రశ్న - ఆ కథను ప్రసాదించిన పురుషశ్రేష్ఠుని, చెప్పించిన ఉపాదుని, విన్న పుణ్యశీలురను ఈ ముగ్గురను తరింపజేయును.

అటులనే ఈ సుందరకాండమును ఆంధ్ర టీకా తాత్పర్య విశేషార్థములతో, సుప్రసిద్ధ వ్యాఖ్యాతలు తెలిపిన పెక్కు అంశములను లోకోపకారకముగా, చక్కని సులభశైలిలో మనకందజేయుటకు ఉద్యమించిన శ్రీ బోయనపల్లి కామేశ్వరరావుగారిని వారికి సహకరించిన శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యముగారిని, దానిని ఆదరించి చదివించి శ్రద్ధాభక్తులతో వినిన శ్రోతృజనమును పవిత్రమొనరించును. అనగా వారి పాపములనుబాపి పరమపదస్థానమును ప్రసాదించును.

ఈ కాండను "సుందరకాండ" అననేల? బాలకాండ మున్నగు ఇతర కాండలలో ఆయా పేరులకు తగిన కథాభాగమే ఉండుటచే వానికా పేరుంచబడినది. కాని యీకాండకీ పేరెట్లుంచబడినది? అని సంశయము జనించకమానదు. దీనికి ప్రాజ్ఞులనేకవిధములగు సమర్థనలను చూపియుండిరి. కాని విస్తరభీతిచేనే నొక ముఖ్యాంశమును మాత్రము మనవి చేయుచున్నాను.

సీతామాత అశోకవనమునందు శింశుపా వృక్షముక్రింద రాక్షసస్త్రీలచే చుటుకొనబడి కూర్చుండియుండి మిక్కిలి భీతిభీతయై యుండెను. "భీతస్య సర్వం భయకారి నూనమ్" అనినట్లు దేనిని చూచినను రావణుడే ఆ రూపముతో తనయొద్దకు వచ్చుచున్నట్లు భయపడుచుండెను. అట్టి సమయములో శ్రీ ఆంజనేయులు దయచేయగా ఆయనను సంశయించి నీవు నిజముగ శ్రీరామమాతవే యైనచో శ్రీరామచంద్రుని దివ్యమంగళవిగ్రహమును నాకు నమ్మకము కలుగునట్లు తెలియజెప్పుమని యడిగెను.

అందుల కాంజనేయులు శ్రీరామచంద్రుని ప్రతి అవయవమును ఉన్నదాని నున్నట్లు కొలిచివచ్చెనో యన్నట్లు వర్ణించిచెప్పెను. ఈ కాండలో నున్నట్లు శ్రీరామచంద్రుని విగ్రహసౌందర్యవర్ణన మెచ్చటను లేకుండుటచే శ్రీరామసౌందర్యమే దీనికి ముఖ్యతాత్పర్య మనుసెటుం నీకాండ కీపేరుంచబడెను.

మరియు మోక్షప్రాప్తికి ఇతర కర్మయోగాద్యుపాయములన్నిటి కన్నను అందరకును సులభతమమైన ఉపాయము - ఆచార్యాభిమానమే యని శాస్త్రనిర్ఘోషము. అట్టి యాచార్య వైభవమీ కాండలో శ్రీ ఆంజనేయుల యందారోపించి సమగ్రముగ వర్ణించుటచే నీకాండ సుందరమైనది.

మరియు నీకాండలోని శ్లోకములలో అనేక బీజాక్షర సంపుటి చేర్చబడుటచే నిది సకల ఫలప్రదమని యాదరింపబడుటవలనను ఇది సుందరార్థ ప్రతిపాదకమగుటచే సుందరకాండ యనబడుచున్నది.

“తతో రావణ నీతాయాః” ఇత్యాది ప్రథమ శ్లోకమునందే శ్రీ ఆంజనేయుల ఆచార్యత్వము ధ్వనింపచేయబడిన విషయము ఈ యనువాద గ్రంథములోనే వ్యక్తపఱుపబడియున్నది.

“ఆచార్యో వేదసమ్పన్నః విష్ణుభక్తః” ఇత్యాద్యాచార్య లక్షణము లన్నియును శ్రీ ఆంజనేయులకు కలవని శ్రీరామచంద్రు డీతనికి ప్రసాదించిన యోగ్యతాపత్రమే ప్రమాణము.

పంపాతీరమున శ్రీ రామలక్ష్మణులు విశ్రమించియుండగ సన్యాసి వేషముతో వచ్చి శ్రీ ఆంజనేయులు సంస్కృతభాషతో ప్రసంగించిన స్వల్ప భాషణలోనే శ్రీరామచంద్రు డాశ్చర్యపడి

“నాఽనృగ్వేద వినీతస్య నాఽయజుర్వేద ధారిణః,
నాఽసామవేద విదుషః శక్యమేవం ప్రభాషితుమ్॥

అని యాతని త్రివేదీ పరిజ్ఞానమును

“నూనం వ్యాకరణం కృత్స్నమనేన బహుధా శ్రుతమ్,
బహు వ్యాహరతాఽనేన న కిఞ్చిదపశబ్దితమ్॥

ఇత్యాది శ్లోకములచే నీతని వేదాంగ విజ్ఞానమును ప్రశంసింప బడుటచే సుపలక్షణముగా నీయనయందలి యాచార్యలక్షణములన్నియును సమన్వయమగునట్లు ప్రశంసింపబడెను.

ఈ సుందరకాండ కథాసందర్భము నందలి మానవజీవితమునకు సమన్వయపరచుచు శ్రీ వేదాంతదేశిక మహాకవులొక శ్లోకమును సెలవిచ్చిరి.

శ్లో॥ దర్పోదగ్ర దశేన్ద్రియానన మనో నక్తంచ రాధిష్ఠితే
దేహేఽస్మిన్ భవ సింధునా పరివృతే దీనాం దశాం ప్రాప్తితః,
అద్యత్వే హనుమత్సమేన గురుణా ప్రఖ్యాపితార్థః పుమాన్
లఙ్కారుద్ధ విదేహరాజతనయా న్యాయేన లాలప్యతే॥

శ్రీ సీతాదేవి దుర్దశకు మనము విచారింపవలసిన పనిలేదు. మనస్సు అంతకు మించిన దుస్థితిలోనున్నదని తెలిసికొనుడు.

మన శరీరమే లంక. ఇది సంసార సాగరమధ్య మున్నదిగదా! ఇందొక రావణుడున్నాడు గమనింపుడు. మనస్సే రావణుడు. వాని లక్షణము లన్నియును మన మనస్సున కున్నవి. చఞ్చలము, ప్రమాథి, బలవంతము, దృఢము - ఇదియును దుర్జయమే (గీత 4 అధ్యా॰)

కామమే కుంభకర్ణుడు,- "న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి" కుంభకర్ణునకు ఆహారమెంతతిన్నను తృప్తిలేనట్లు కామము నట్టిదే.

ఇంద్రజిత్తు - క్రోధము; కోపము చేయించని పాపములేదు. "క్రుద్ధో హన్యాద్గురూ నపి". వీనిపేరే వీని దుర్లక్షణమును ధ్వనింపజేయును.

రావణునకు పది తలలు తోడు. అతల్లి ఎంతమంది రాక్షస స్త్రీలచే నావరింపబడినదో మనఆత్మయును అన్ని ఇంద్రియ వృత్తులతో నావరింపబడియున్నది. ఆ తల్లి యెట్లు తన మనోవాక్కాయములను శ్రీరామునం దర్పించి యాతని కృపకు పాత్రమై ఆయన పంపిన హనుమంతుని

సంకేతములో ప్రాణములను ధరించియుండి ఆయనద్వారా తనను శ్రీ పరమపురుషుని వైద్యులవారినుండి బయటపడి పుష్పకవిమానములో నయో ధ్యాన నిష్ఠులనైన మనమును అటులనే మన మనోవాక్కాయములను భగవత్స్వరూప గుణంబు దృఢమైన విశ్వాసముతో నున్నచో భగవంతుడు మనయందు దయతో మనకును ఆంజనేయులవంటి ఆచార్యులను అందజేసి మనకు మోహకారకులైన రాక్షసులకన్నను ఘోరతమమగు పాపములను నాశనము చేసి మనలను అర్చిరాదిమార్గమున విమానములో అయోధ్యకు (పరమ పదమునకు) చేర్చును. అని యీ కాండలోని కథా సందర్భము మనకు బోధించుచున్నది.

ఇట్టి పవిత్రమును పరమపద ప్రదమునగు సుందరకాండకు ప్రతి శ్లోకమునకు ప్రతిచ్ఛేదము, అర్థక్రమము, ప్రతిపదార్థము, పూర్వాచార్యుల వ్యాఖ్యానరహస్యములను, తాత్పర్యమును ఇంత సులభశైలిలో అనువదించి మాతోడని యచ్చువేసెదరో లోకమున రాణించిన శ్రీ బోయినపల్లి కామేశ్వర రావుగారిని శ్రీ మైలవరపు సుబ్రహ్మణ్యముగారికిని

దీనిని ముద్రించుటకై శ్రీ శ్రీనివాసుని పరమపవిత్ర ద్రవ్యమును ప్రసాదించిన శ్రీ శ్రీనివాసుని దక్షిణహస్తమైన శ్రీ శ్రీ ప్రసాదుగారికిని శ్రీ రామచంద్రుడు సమస్త సన్మంగళములను ప్రసాదించుగాక యని ప్రార్థించుచున్నాను.

ఆంధ్రప్రజానీక మీ గ్రంథమును సద్వినియోగపరచుకొని ఇహ పరసుఖముల నందగలరని యాశించుచున్నాను.

ఇట్లు,
భాగవతదాసుడు
గోపాలాచార్య

శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః.

ఆశీస్సు

విద్వత్కవిశేఖర; కవితాభూషణ;
బ్రహ్మశ్రీ వెంపరాల
సూర్యనారాయణశాస్త్రిగారు
కాకినాడ.

తపస్వియు, స్వాధ్యాయనిరతుఁడునగు నారదమహర్షి శిష్యుఁడు వాల్మీకియఁట. గురుముఖతః సీతారాముల వృత్తము నంతయు విని, కావ్యరూపమున నా వాల్మీకి రచించినాఁడఁట. "కావ్యం రామాయణం కృత్స్నం సీతాయాశ్చరితం మహత్, పౌలస్త్యవధ మిత్యేవం చకార చరితవ్రతః" ఆ రాముని చరితమునకు "రామాయణము" అనియు "సీత యొక్క గొప్పచరిత్రము" అనియు "రావణవధ" యనియు "మూఁడు నామములతో లోకవిఖ్యాతి నందునట్లు మహాతపస్వియైన వాల్మీకి రచన వెలసినది అది సప్తకాండములతో, ఇరువదినాల్గువేల శ్లోకములతో రూపొందినది. అందు అయిదవ కాండము సుందరమఁట. కథాంశ సోపానములుగా వెనుకటి నాల్గుకాండములకును, తరువాతి రెండుకాండములకును గల్గిన నామములవంటిదిగాక, దీనియందేదో ప్రత్యేకత యున్నట్లులేదా? రామాయణమునకది హృదయస్థానీయము కావున నట్టి పేరొందినది. రామాయణ నాయకుఁడు రాముఁడు. సుందరకాండమొక ప్రత్యేకకావ్యముగా నెంచినచో దానికి ఆంజనేయుఁడు నాయకుఁడు

ఆ సౌందర్యమెందున్నది? అని పరిశీలించి, అశోకవనమునందున్న సీత దిక్కుగానక విలపించి విలపించి, మరణమే శరణముగాఁ దనదీర్ఘమగు వేణిని కంఠమునకు నురిపోసికొను సమయమున రామకథ హనుమంతునివలన విని బ్రదికి వికసితముఖియైనది కావున నామె సుందరియైనది. సీత కనఁబడక, లక్ష్మణునితో - నేను సీతలేనిదే జీవింపనని అరణ్య కిష్కింధా కాండములలో పెక్కుపర్యాయములు జీవితాశ వదలుకొని,

తపించుచు, కృంగిపోయిన తనకు సీతాదేవి కుశల వార్త వినఁబడి యానందమూర్తిగా పరిణమించిన రాముఁడు సుందరుఁడైనాఁడు. కావున అట్టి సీతారాములను బట్టి యది సుందరకాండ మైనది అనినారు.

సముద్రలంఘనమునకై మహేంద్రపర్వతమున పర్వతాకారముతో నిలిచి, తన యిష్టదేవతలను ప్రార్థించుచు మొట్టమొదటఁ గనఁబడుచున్న యాంజనేయమూర్తి యీ కాండమునకంతకును నాయకుఁడు. బ్రహ్మాండ పురాణమున వేదవ్యాసులవారు.

> "శ్రుత్వాతు పంచమం కాండం హనుమద్విజయాంకితమ్,
> ఆంజనేయప్రసాదేన బ్రహ్మలోకం సగచ్ఛతి॥"

హనుమద్విజయాంకితమైన ఐదవకాండమునువిన్న నరుఁడు ఆంజనేయుని దయచే బ్రహ్మలోకమును పొందునని యెలుఁగెత్తి చాటినారు. కావున నాంజనేయుని విజయపరంపర యందేమని సౌందర్యమున్నదేమో యని పరిశీలించి పితౌర్వద ధ్యానికి చిత్సరములలో నిండిన యీ ఘట్టములందుఁగాదు. ఆద్యంత మీ కాండమున నాంజనేయుఁడు సుందర మూర్తి. కావున నిది సుందరునియొక్క కాండము అనినారు.

వెల్లని - రామముద్రికతోపాటు పుంసాంమోహన రూపుఁడైన రాముని తేజస్సును, రాముఁడు జీవించియున్నాఁడని విని వికసితముఖియై లంకనుండి వచ్చునప్పుడు సీత యిచ్చిన శిరోమణితోపాటు జగజ్జననియగు నా సీతాదేవి దివ్యతేజస్సును గూడ తనకు సంక్రమించిన యాంజనేయుఁడు సుందరాతి సుందరమూర్తిగా వాల్మీకిమహర్షి దృష్టిలో ప్రత్యక్ష మగుటచే నా కాండము సుందరము అనినాఁడని తుదితీర్పుగాఁ జెప్పినారు ప్రాజ్ఞులు.

దీనిననుసరించి సుందరకాండ మాంజనేయుఁడు నాయకుఁడుగా ప్రత్యేక మొక యవాంతర కావ్యమైనది.

ఋశ్యమూకమునకు వచ్చుచున్న రామలక్ష్మణులను ప్రత్యక్షముగా కలిసికొని, నమస్కరించి వారి వృత్తాంతము నడుగుచునే, సుగ్రీవ వృత్తాంతము వినిపించి, వినీతుఁడై నిలిచిన హనుమంతునిగూర్చి రాముఁడు లక్ష్మణునితో "వచోవాక్యకుశలుఁడగు నీ సుగ్రీవ సచివుఁడు ఋగ్యజుస్సామ వేదజ్ఞుఁడు కావుననే యిట్లు పలుకుచున్నాఁడు. వ్యాకరణశాస్త్రమంతయు బహుధా నేర్చినవాఁడు కాకున్న నపశబ్దస్పర్శము లేకుండ నిట్లు పలుకఁ గలఁడా? ఇతని వాఙ్నైపుణ్యమునకు ఎత్తిన కత్తి దించఁబడనున్న శత్రువుకూడ వశుఁడుకాకమానఁడు. ఇట్టి దూత యే రాజునకుఁ గల్గఁడో, యట్టి రాజునకు నే కార్యమైన సిద్ధించునా?" అని యింకను బహువిధముల మెచ్చుకొనినాఁడు. కావుననే సీతాన్వేషణమునకు సుగ్రీవాజ్ఞచే దక్షిణదిశకు పంపుచున్న వానరులలో యువరాజగు నంగదుఁడు, వృద్ధుఁడగు జాంబవంతుఁడు మున్నగువారి కెవరికి నీయక, రాముఁడు తన యంగుళీయకము హనుమంతుని చేతిలోఁ బెట్టినాఁడు.

సుగ్రీవుఁ డనినట్లుగా - నాంజనేయునకుఁ దెలియనిదిలేదు. ఆతని గమనమున కడ్డులేదు. "గమనవేగము, పరాక్రమము, లాఘవము, తండ్రి యగు వాయుదేవునితో సమముగాఁ గలవాఁడు. భూమియందుఁ గాని, ఆకాశమునందుఁ గాని, నీటియందు గాని, యాతని గమనమున కడ్డులేదు-" అని సర్వత్ర కనఁబడుచునేయున్నది.- లంకలోఁ బ్రవేశించిన తరువాత - సుగ్రీవుఁడు చెప్పినట్లు - బలము - బుద్ధి, పరాక్రమము, దేశకాలానువృత్తి, నీతి యాతని సొమ్మై యున్నవి", అవి యన్నియు నాతని చర్యలలో ప్రత్యక్షమగుచునేయున్నవి.

ఆతని జితేంద్రియత్వమున కొక యద్భుతసంఘటనము - లంకలో సీతను వెదకి తెలిసికోవలసియున్నది. పగటివేళ వీలుగాదు. రాత్రి మాత్రము జనులందఱును మేల్కొనియుండ నెట్లు వెదకుదును? అర్ధరాత్రమున రావణాంతఃపురమున స్త్రీలు నిద్రించుచుండు నంతఃపురమున స్త్రీల నడుమ నెచటనైన సీత యున్నదేమో యని వెదకుసమయమున నెంతో

నిర్వికారచిత్తముతో సంచరించినాఁడు! సీతాదేవితో మాటాడినప్పు డెంత సంయమనము! ఎంత ధర్మచింత! ఎంత సూక్ష్మదృష్టి! వివరించిన నొక గ్రంథము కాఁగలదు.

రాముని క్షేమవార్త చెప్పినాఁడు. ఆనవాలుగా నుంగరమిచ్చినాఁడు. సీత యిచ్చిన శిరోమణి పుచ్చుకొన్నాఁడు. వెడలిపోవచ్చును గదా! అట్లు గాదు. ఇట్లు నిర్ణయించుకొన్నాఁడు. ఇంకను కొంచెము కార్యశేషమున్నది. ఈ రాక్షసులపట్ల సామదానభేదములు పనికిరావు. పరాక్రమించి తీరవలెను. కార్యసాధక లక్షణమేమన:- తనకు నిర్దేశించిన యొక్క కార్యమే కాదు. బహుకార్యములు దానితోపాటు చేయవలెను. రావణుని సామర్థ్యము గూడఁ దెలిసికొనక వెళ్ళుట సమంజసము కాదు. వీరితో యుద్ధముచేయక బలాబలములు తెలియవు. దానికై యీ యశోకవనము ధ్వంసముచేసి రాక్షసులతో యుద్ధమొనర్చి రావణునకు బుద్ధిచెప్పి వెడలెదను అని అశోక వన వినాశము చేసెను. పెక్కుమంది రాక్షసులను యుద్ధములో ఘోరముగా సంహరించెను. ఆ యుద్ధమునందు – "ఈ విజయము రామునిది, లక్ష్మణునిది. రామునిచే రక్షితుఁడగు నా ప్రభువు సుగ్రీవునిది. నాదిమాత్రము కాదు. నేను రామునకు దాసుఁడను, నా పేరు హనుమంతుఁడు. ఎంతటి శత్రువులెదురైనను వారినందఱను సంహరించివైచెదను. వేయిమంది రావణులు వచ్చినను నన్నెదిరింపఁజాలరు. లంకాపట్టణము కలచివైచెదను; నా తల్లి సీతకు మ్రొక్కి నా కోర్కె తీర్చుకొని వెడలెదను. అను నర్థముగల నాల్గు శ్లోకములను పెక్కుసార్లు పఠించెను. ఇది కార్యశూరుడైన యాతని నిష్కామ కర్మశీలతకును "కర్మకౌశలము" నకును నిదర్శనము.

అక్షాదిరాక్షస నిర్మూలనమునఁ గానవచ్చు వీరత్వము, బ్రహ్మాస్త్ర బద్ధుడై రావణసభలో ప్రవేశించుటలోని యౌచిత్యము, ప్రభువు సందేశమును వినిపించి రావణునికి హితోపదేశము చేయుటలో చూపిన ధీరత్వము మున్నగు మహానాయక లక్షణములకెల్ల లక్ష్యమైన హనుమంతుఁడు నాయకుఁడుగా శ్రీరామ నాయకమైన మహాకావ్యమగు ఆదికావ్యమునందు సుందరకాండము అవాంతరమైన స్వతంత్ర లఘుకావ్య మనఁదగును.

పరమ శివాంశవిశిష్టుఁడైన యాంజనేయుని జయోదాహరణమగు నీసుందరకాండమును ఇష్టసిద్ధికై పారాయణ మొనర్చుట భారతీయుల యనూచానమైన యాచారము.

మన యాంధ్రదేశమున నీ సుందరకాండమును సీతారామప్రీతికరముగా, ఆంజనేయోపాసనముగా పరిపరివిధములుగా బహువిధములగు నియమములతో పారాయణముచేసి తమ యభీష్టసిద్ధినొందినవారును, ఉత్కృష్ట కార్యములను సాధించుకొన్నవారు నెందఱోయున్నారు.

అట్టి హనుమత్సీతా రామభక్తులు సుందరకాండమునందలి యర్థ విశేషములను వివరముగ సుకరముగఁ దెలిసికొనుటకు వీలుగా హనుమత్సీతారామ భక్తులైన శ్రీ బోయనపల్లి కామేశ్వరరావుగారును, శ్రీ శైల వరపు సుబ్రహ్మణ్యముగారును మంచి పరిశ్రమచేసి యిందలి శ్లోకములకు పదచ్ఛేద, ప్రతిపదార్థ, తాత్పర్యములు వ్రాయుటయేగాక సంస్కృతాంధ్ర పూర్వవ్యాఖ్యానములందు గానవచ్చిన విషయములనుగూడఁ జేర్చి, నేఁడీ "సుబోధిని"ని రచించి "స్వయంతీర్ణః పరాంస్తారయేత్" అను సూక్తికి లక్ష్యమైనారు. బహువ్యాఖ్యలను బరిశీలించి తెల్పిన యిందలి బహువిషయములు పాఠకులకు బహూపయుక్తములై యున్నవి. ఏతద్గ్రంథ నాయకుఁడైన యాంజనేయపరబ్రహ్మము వారికి వరప్రదాతయై లోకకల్యాణ మొనర్చుఁగాక అని నా ఆశీస్సు.

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

—0—

శ్రీ రామ

సుందరకాండము

సుబోధినీ నివేదనము :

రామకథాసుధను వాల్మీకి మహర్షి ప్రోక్తములైన మధుర వచనములలో ఆస్వాదించుట ఒక దివ్యమైన అనుభవము.

అందును ఆయాదికవి రమణీయతరమైన భాషలో కమనీయతమములైన భావములతో అద్వితీయ మహిమాఢ్యముగా రూపొందించిన సుందరకాండమును అధ్యయనము చేయుట ఇంకను దివ్యతరమైన అనుభూతి

సుందరకాండము- జానకీరాఘవుల దివ్యచరితమునకు తన దౌత్య రూపమున హనుమ గావించిన భవ్యమైన వ్యాఖ్యానము.

సీతారాములనెడి ఇష్టమూర్తులకు హనుమత్సేవ యనెడి సౌరభ మబ్బిన విశిష్ట కథాపట్టమే సుందరకాండము.

ఆ సువర్ణ సురభిళ చరితమునకు మహర్షి పావన వాఙ్మాధుర్య విశేషము తోడుపడి రూపొందిన దివ్యకావ్యమే సుందరకాండము.

" పాఠ్యే, గేయే చ మధురమ్ . " అనుచు అలౌకికానంద ప్రదాయకమైన ఆదికావ్యము యొక్క సారమనియును, సర్వార్థసిద్ధి ప్రదముగా, సకలజన సులభసేవ్యముగా లోకమునకు, మహర్షి ప్రసాదించిన మనోహరమైన మంత్రరాజమనియును సర్వజనులచే భక్త్యానందములలో ఉపాసింపబడు ఉత్కృష్టకావ్యమే సుందరకాండము.

వాడ వాడలను, ఇంటింటను వేవేల మన భారతీయులెల్లరి హృదయములందును స్థిరప్రతిష్ఠితమైయుండి మన జీవనపథములందు ఎదురగు

చున్న కష్టసుఖములలో ధర్మాధర్మ నిర్ణయముచేసి కర్తవ్యాకర్తవ్యములను బోధించుచు, స్త్రీపురుషులచేతను, పండిత పామరులచేతను తెల్లవాఱినది మొదలు ఆత్మీయతతో పలువిధములుగా సేవింపబడుచున్న మన ఆరాధ్య దైవములైన సీతమ్మ, రామయ్య, హనుమన్నల ప్రభావ విశేషవర్ణనమే సుందరకాండము.

తుదకు రెండుమాటలలో- దైవీగుణసంపద - ఆదిలో ఆపదలచే బాధితమయ్యును, చివరకు స్థిరమైన అభ్యుదయ మొందును; అసురబల సంపన్మత్తులు-ఐహిక భోగవిలాసముల పరాకాష్ఠ నందినను, తుదకు తమ అధర్మానలముచేత దామువగ్ధం కాకమానరు-అని లోకమునకు బోధించు రమణీయ తత్త్వశాస్త్రమే సుందరకాండము.

" ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతక నాశనమ్," అని అగ్గల మైన భక్తితాత్పర్యములతో మేము సుందరకాండమును పారాయణము చేయుచుండగా ఇందలి అర్థవిశేషములను వివరముగ తెలిసికొనవలెనను ఆసక్తి తీవ్రమగుచుండెడిది. లభ్యములైన తాత్పర్యయుక్త గ్రంథములు పెద్దలు రచించినవి అనేకములు సంపాదించి చదివినను తనివితీఱదయ్యెను. మహర్షిముఖ నిస్సృతములైన వచనములకు ప్రతి పదమునకును అర్థము తెలిసికొనవలెనను కుతూహలము నెఱవేఱలేదు. ఆ కోరికతో చేసిన ప్రయ త్నములలో సంస్కృత వ్యాఖ్యానగ్రంథములు రెండు దొరికినవి. వాటి సాయముతో ప్రతిపదార్థము సొంతముగానే వ్రాసికొనవలెనని నిశ్చయించు కొంటిమి గురుదేవుల స్మరణముతో అరంభించి ఆయా వ్యాఖ్యాతలు తెలిపిన, మేము గ్రహించిన విశేషములను ఆయా శ్లోకములకడనే చేర్చు కొనుచు టీక వ్రాసికొనుట ఆరంభించితిమి.

మేము చేయుచున్న ఈ కృషి మాబోటివారికి మఱి పెక్కుమందికి కూడ ఉపయోగపడవలెనన్న కోరికతో తటస్థపడిన జిజ్ఞాసు మిత్రులకు

చూపుచుండగా వారందరును ఏ టీకా వివరణములు సుందరముగా సుబోధముగా నున్న వనుచుండిరి.

కొద్దికాలములో మేము వేఱుపనులపై వెళ్ళినప్పుడు హైదరాబాదు లోను, విజయనగరములోను గ్రంథాలయములలో ప్రతిపదార్థయుక్త సుందరకాండము చూడగల్గితిమి. అది సుమారు ఎనుబది సంవత్సరముల క్రిందట అచ్చుపడిన పాతప్రతి. ప్రాచీనమహాపండితులు బ్రహ్మశ్రీ చదలవాడ సుందరరామశాస్త్రిగారు 'పదార్థ చంద్రిక' అను పేరుతో రచించిన వ్యాఖ్యాగ్రంథము. క్రొత్తగా శ్రమపడనక్కఱలేకుండ ఎట్లో దానికి మాఱుప్రతి వ్రాసికొన్న సరిపోవునుగదా యని ఆ గ్రంథమును శ్రద్ధగా పరిశీలించితిమి. మేము ప్రారంభించి వ్రాయుచున్న విధానము దాని కంటె కొద్ది భిన్నముగానుండి, విపులముగాను, సరళముగాను ఉన్నదని మాకు నమ్మకము కలిగినది. శ్రమను ఓర్చి పూర్తిచేయగలిగినచో మా పరిశ్రమ పునరుక్తకల్పము కాబోదు, మాబోటి మతాభిమానముగల నేటి పాఠకులకు మా రచనము మిక్కిలి ఉపయుక్తముగా నుండును. కాబట్టి మాకృషిని కొనసాగింపవలసినదే అని నిశ్చయించుకొని "సుబోధిని" అను పేరుతో మా రచనమును నడపుచుంటిమి.

మాఱుమూలలందలి దూరదూర గ్రామములలో నివసించుచున్న మేము వీలుపడినప్పుడెల్ల కలిసికొని శ్రద్ధగ సాగించుచున్నను మాకృషి నిరంతరాయముగా నడచి ఈ బృహద్రచనను కడముట్టునా అను శంక ఒక వంక మమ్ము బాధించుచుండెడిది. ఆ రోజులలోనే మాకు రామమంత్ర ముపదేశించిన గురుదేవులు మహామండలేశ్వర, భాగవత చరితవ్యాస, శ్రీరామ శరణ మహోదయులు మా ఆశలను, మా శంకలను మావలన విని, వెంటనే 'ఈ గ్రంథమును మీరు తప్పక పూర్తిచేయగలరు. జంకులేక ముందునకు సాగిపోవలసినదే' అని ఆశీర్వాదపూర్వకముగా మమ్మాదేశించిరి. మా యత్నసాఫల్యము వారి ఆశీః ఫలితమే అను భక్తితో మేమీ గ్రంథమును వారికే అంకితమిడుటకు అప్పుడే నిశ్చయించుకొంటిమి.

ఇట్లుండ కొద్ది కాలములో మే మనుకొనకుండ దైవనిర్ణయముగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము ప్రజాసంబంధ కార్యశాఖాధికారి శ్రీ లాపుల సూర్యనారాయణగారిని కలిసికొనగల్గితిమి. వారు మా ఉద్యమమునుగూర్చివిని తమ సంతోషమును తెలుపుచు తమ దేవస్థానమునుండి వీలైనంత సహాయము చేయగలమనియును ఈ గ్రంథము తప్పక వెలుగులోనికి రాగలదనియును మాకు ధైర్యమునుగూర్చి నిండుహృదయముతో మమ్ము ప్రోత్సహించిరి.

గ్రంథము సగము పూర్తియైన వెంటనే వెంటగొని మేము తిరుపతి దేవస్థానము కార్యనిర్వహణాధికారి శ్రీ పి. వి. ఆర్. కే. ప్రసాదు, ఐ. ఏ. ఎస్. మహాశయులను దర్శించి వారికి గ్రంథమును చూపి సుమారు రెండువేల పుటలకు మించియుండు ఈ బృహద్గ్రంథమునకు తమ ఆమోద సహాయములను అర్థించుచున్నామని విన్నవించితిమి. వారు మా కృషిని గ్రహించి తమ ఆమోదమును తెలుపుచు తమ నియమములకు లోబడి వీలైనంతవరకు ప్రచురణసహాయము చేయగలమనియును మొదటి సంపుటము ఆమోదముకొరకు త్వరలో పంపవలసిన దనియు చెప్పి మా అభ్యర్థనము సఫలముచేసి మమ్మానందింపజేసిరి. అప్పుడే ఈ సుందరకాండ బృహద్గ్రంథమును సాధ్యమైనంత సుందరముగా ప్రకటించుటకు వీలుగా ఎనిమిది సంపుటములుగా విభజించి ముద్రించుట యుక్తముగ నుండునని నిశ్చయించుకొంటిమి.

మా మిత్రులు, సాహిత్య విద్యాప్రవీణులు, ఆంధ్రప్రదేశోపాధ్యాయ పండితపరిషత్తు పూర్వాధ్యక్షులును అగు శ్రీ పున్నమరాజు లోపరెడ్డిపంతులుగారు మా సంకల్పమును మొదటినుండియు ప్రోత్సహించుచున్నట్లే మా వ్రాతప్రతులను శ్రమదీసికొని ఆమూలాగ్రముగ పరిశీలించి అమూల్యమైన తమ సూచనల నొసగుచు మా సుబోధిని త్వరలో ముద్రింప బడుటకు ఎంతయో తోడ్పడియున్నారు.

ముద్రణమునకు సిద్ధముచేసిన వ్రాతప్రతిని చివరిసారిగా మాకు సన్నిహితులును, మాపై మిక్కిలి మక్కువగలవారును, తమ బహు గ్రంథములలో నొకటిగా రామాయణ గ్రంథములపై పరిశోధనచేసి 'తెలుగులో రామాయణములు' అను గ్రంథము రచించినవారును అగు జగమెఱిగిన మహాకవి పండితులు శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారికి చూపి వారి ఆశీర్వాదమును, ఆమోదమును కోరితిమి. వారీ గ్రంథమును ఆప్యాయముగా తిలకించి మమ్ము పవిత్రమైన ఒక ఘనకార్యమును సాధించుచున్న వారినిగా ఆశీర్వదించుటయేగాక తమ నగరములో జరుగుచున్న ముద్రణకార్యమును పర్యవేక్షించుటకై మేము చేసిన ప్రార్థనను దయతో మన్నించి ఆ భారమును గూడ వహించిరి

ఇట్లు ముద్రితమై లోకావలోకనము నొందనున్న మా రచనమును మధురహృదయులైన శ్రీ మధునాపంతులవారు గుణగణనముచేసి ఆంధ్ర జనులకు 'పరిచయము' చేయుటయును, సుందరకాండముపై తమకు ఎంతటి భక్తిగౌరవములు గలవో అంతటి ప్రేమానురాగములను మాపై జూపి శ్రీమాన్ శ్రీభాష్యంవారు సహజ మధురమైన తమ ప్రవచనరీతిలో నిండు మనస్సుతో తమ 'ఆమోదము'ను ప్రసాదించుటయును, భగవత్తత్త్వ ప్రబోధమే తమ జీవిత సర్వస్వముగ నుండిన వాఙ్మయతపస్సంపన్నులగు శ్రీమాన్ గోపాలాచార్యస్వామివారు అవ్యాజకరుణతో మా యీ శ్రీరామచంద్ర సేవను గ్రహించి తమ అమోఘవచనములతో మాకు 'మంగళాశాసనము' ననుగ్రహించుటయును, జ్ఞానవృద్ధులైన తాము ప్రస్తుతము వయస్సుచే గూడ మిక్కిలి వృద్ధులైయుండియు విద్వత్కవిశేఖరులు శ్రీ వెంపరాలవారు సుందరకాండముపై మేము చేయుచున్న కృషిని పరికించి మేము అనంతప్రశస్తమైన పరిశ్రమ సలుపుచున్నారని మమ్ము ఆశీర్వదించి అల్పవ్యవధిలో లేని యోపిక తెచ్చుకొని తమ ఆశీస్సు వ్రాసి పంపుటయును- మా శ్రీరామసేవాలబ్ధభాగ్యముగా భావించుచు జగద్విఖ్యాత యశోవిశాలులైన యీ పండిత దిగ్దంతులు మాపైజూపిన అనురాగ విశేషమునకు వారికి కృతజ్ఞతతో అంజలి ఘటించుచున్నాము.

ఏరీతిలోనైన శ్రీరాముని సేవించు మహాత్ములను గాంచినంతనే ఆనందముతో పులకితులమగుట, ఏరూపములోనైన శ్రీరఘునాయకుని సేవలో భాగము సంపాదించుకొనవలెనను కుతూహలము కలిగియుండుట- అను లక్షణములు మా యిరువురిలో సమానముగా నుండుట కనుగొని మాచే ఈ విధముగ తన సేవ చేయించుకొననెంచి రామప్రభువే మాకు పరస్పరము పరిచయము కల్పించినాడని మా నమ్మకము. ఈ సుందర సేవా సందర్భములో మేము సందర్శించిన మధురహృదయులైన ఎందఱో మహాత్ములు అనురాగపూర్ణవచనములతో మమ్ము అభినందించినపుడు తన సేవలోనే రామప్రభువు మాకు "కావ్యామృత రసానందము, సజ్జనసంగతి" అను సంసారసారఫలద్వయముకూడ లభింపజేయుచున్నాడని ఆనందింతుము

"దైవం మానుషరూపేణ" అనునట్లు ఇట్టి ఎందఱో మహనీయుల రూపమున శ్రీరామచంద్రుడే మాకు తోడ్పడుచున్నాడు. శ్రీరామాంశ సంపన్నులైన ఆ మహాత్ములందఱికిని, మాకు శక్త్యుత్సాహముల నొసగుచున్నందులకు హృదయపూర్వకముగా కృతజ్ఞతతో వందనములర్పించుకొనుచున్నాము.

మా ఉద్దేశము ననుసరించి ఈ గ్రంథము సమగ్రముగాదు. సమగ్ర విషయబోధమునకిది సోపానమాత్రముగ తప్పక ఉపయుక్తము కాగలదని సవినయముగ మనవి చేయుచున్నాము.

ప్రస్తుత సంపుటములో మా యజ్ఞానమువలన పెక్కువిధములగు లోపములుండును. గుణగ్రహణ నిరతులైన సహృదయ విబుధులు మా భక్త్యుత్సాహములు మాత్రమే లెక్కగొని లోపములను మన్నింపగలరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు,

బుధజనవిధేయులు, సుబోధినీ సమర్పకులు,

మైలవరపు సుబ్రహ్మణ్యము, బోయనపల్లి కామేశ్వరరావు.

అంకితము

శ్రీరామశరణ గురుభ్యోనమః

గురుదేవ! శ్రీ రామశరణ మహాదేవ!
సతత రామ విలగ్న సద్భావ!
తా మొసంగిన దివ్యరామ మంత్రమ్మును
భవదాజ్ఞయునె మాకు బలమొసంగ
అఘ నిబర్హణమును అమృత తుల్యమ్మనౌ
సుందరకాండ సుశ్లోకతతికి
ప్రతిపదార్థమును తాత్పర్యమున్ వెలయించి
జిజ్ఞాసు సోదరుల్ సేకొనంగ

ఈ సుబోధినింగూర్చి, యీ కృతిని తమకు
అంకిత మ్మిడుచున్నార మమిత భక్తిఁ
దాము, తమలోని రామచంద్ర ప్రభుండు,
రామ భక్తులు, విబుధులు రంజిలంగ॥

సుబోధినీ సమర్పకులు

మైలవరపు సుబ్రహ్మణ్యము

బోయనపల్లి కామేశ్వరరావు



శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి

శ్రీరామ నామ జప పూత నిజాంతరంగం
శ్రీరామ నామ పరికీర్తన పుణ్య వాచమ్,
శ్రీరామ నామ పఠనాంచిత దివ్యదేహం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి॥ 1

కుందుర్తి వంశ కలశోదధి పూర్ణచంద్రం,
శ్రీ వేంకటాఢ్య నరసార్య ఇతి ప్రగీతమ్ ।
వాత్సల్య పూర్ణహృదయావృత శిష్యకోటిం,
శ్రీరామ దేవశరణం గురుమానతోఽస్మి॥ 2

నామ ప్రయాగ ఇతి సుప్రథితే స్వకీయే,
బుద్ధాం పురే నిజ నివేశిత మందిరస్థమ్ ।
సీతాపతిం హనుమతా సహ సేవమానం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి॥ 3

ఓం మంగళం కవిగురు ద్విజరాజ సౌమ్య
భాస్వ చ్ఛివార్య చతురానన దివ్యమూర్తిమ్ ।
సీతాసతి రఘువరానిలజేష్ట భక్తం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి. 4

శ్రీరామ తత్త్వ ముపదిశ్య సదాంతరేషు,
గ్రంథాన్ విరచ్య, వినివేశ్య తథాఽఽలయాంశ్చ ।
యో రామ దేవ మనిశం భజతే ముదా తం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి. 5

వాల్మీకి కౌశిక వశిష్ఠ ముఖై ర్మునీంద్రైః
యద్రామ తత్త్వ మసకృత్సువివేచితం ప్రాక్ ।
తద్యేన సాధు విశదీక్రియతేఽధునా, తం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి॥ 6

సాక్షాత్కృతో రఘుపతి ర్నిజ గాథ భక్త్యా
తీవ్రేణ మంత్ర జప రూప తపోబలేన ।
యే నాప్త జీవిత ఫలేన జితాత్మనా, తం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి॥ 7

రామేఽఖిలం జగదిదం పరిలోకయంతం,
విశ్వేఽఖిలే చ రఘునాథ మవేక్షమాణమ్,
అంతర్బహిశ్చ రఘునాయక పూర్ణదృష్టిం
శ్రీరామ దేవ శరణం గురు మానతోఽస్మి॥ 8

గురుదేవుల జీవితచరిత్ర

* శ్లో॥ సీతాలక్ష్మణ సంయుక్తః పాణౌ కోదండశోభితః
మత్ప్రియో రామభగవాన్ హృది తిష్ఠతు సర్వదా

* శ్లో॥ నమ శ్శ్రీరామ శరణ చరణౌ భవతారిణౌ
సదా శిష్యాళి సంపూజ్యౌ వసేతాం హృదయే మమ

* శ్లో॥ శ్రీరామ ముద్రాంచిత చారుహస్తం
శ్రీరామ వస్త్రేణ విశోభితాంగం
శ్రీరామ నామామృత పానలోలం
శ్రీరామరూపం శిరసా నమామి.

ఆంధ్రదేశమున భక్తిప్రచారమునకై అవతరించిన భగవద్భక్త సంఘాతులలో, బ్ర॥ శ్రీ॥ వే॥ శ్రీ కుందుర్తి వెంకటనరసయ్యగారొకరు.

పరమపవిత్రమైన వారి చరిత్రము భవపాశలవిత్రము. భగవన్నామ ప్రచారమునకు కిరపత్రమై, తాపత్రయముల ఆతపము బాపు ఛత్రమై, విశుద్ధప్రేమకు పాత్రమై, దివ్యమై, భవ్యమై అలరారును.

గుంటూరు మండలమున, నరసరావుపేట, వినుకొండలకు మధ్యగా కుందుర్తి యను చిన్నపల్లెటూరు గలదు. అదియే గురుదేవుల జన్మస్థానము వారి పూర్వులు, పాతగుంటూరు జమీందారులవద్ద సముద్దారులుగ పని చేసిరి. ఈ వంశమునందు, ఏడవతరమువారైన శ్రీ లక్ష్మీనరసయ్యగారు "హాస్యకళాప్రపూర్ణ" యను బిరుదునొంది, వెంకటగిరి, చల్లపల్లి, పిఠాపురము మున్నగు అస్థానములందును, శ్రీ శ్రీ శ్రీ పరమహంసపరివ్రాజకు లగు, పుష్పగిరి పీఠాధిపతులచేతను సన్మానితులైరి.

వారి పితృ పుణ్యఫలమే అప్పలాచార్యులగు వెంకట నరసయ్యగారు.

వారు విశ్వావసు నామసంవత్సర చైత్ర బహుళ త్రయోదశిని రేవతీ నక్షత్రయుక్త మకరలగ్నమునందు, రాత్రి ఐదు గంటలకు అనగా ది 2-5-1905 తేదీని జననమందిరి.



వారి బాల్యమున, ఒకరోజున వారి తల్లిగారు బావిదగ్గరకు నీరు తెచ్చుటకు వెళ్ళగా బాలుడగుటచే వారేడువసాగిరి. అత్తరి నొక భిక్షువు ''రామ నిను దయచూడరా'' అని పాటపాడగానే, వారేడువకుండిరి. అంతలోన తల్లిగారు రాగా, ఆ భిక్షువు తనకు భిక్షదొరకుననను ఆశతో పాట పాడుట మానగా మరల నా పాపడేడువ సాగెను. మరల నాతడు ఆ కీర్తనను పాడగనే ఏడుపు మానెను. అదిచూచి ఆ సాధువు ఓ అమ్మా! నీ బాలుడు రామభక్తి రత్నము కాగలడని దీవించెను.

అట్లు దినదిన ప్రవర్ధమానుడగుచు నైదేండ్లురాగా, ఆయనకక్షరాభ్యాసముచేసిరి. పూవు పుట్టగనే పరిమళమును వెదజల్లునరీతిగా నరసయ్యగారున్న చోటికొక స్వాములవారు ఏతెంచిరి. ఆయన తన ఉపన్యాస సమయమున తనముందు కూర్చొనిన బాలురనుచూచి, దేవుడెక్కడున్నాడని అడుగగా, చాలామంది దేవాలయములో నున్నాడని నుడివిరి. ఒక్క నరసయ్యగారు మాత్రము దేవుడు దేవాలయములోనేగాదు, జగమంతట

సున్నాడని, తనచేతిని త్రిప్పుచు చూపించిరి. అదిచూచి, ఈ బాలుడు ప్రహ్లాదుని పగిది లోకమున కాహ్లాదముకలుగచేయగలడని వారు కొనియాడిరి.

అట్లు కొన్నిదినములు గడువగా, క్రమక్రమముగా విద్యాభ్యాసముతోబాటు, భజనలయందును, సంకీర్తనలయందును నరసయ్యగారికి మిక్కువ వృద్ధిచెందసాగెను.

ఒకవోట శ్రీకృష్ణజయంతి సందర్భమున బాలకృష్ణుని లీలా విలాస మాధుర్యమును, తల్లియగు యశోదయొక్క వాత్సల్యభక్తి వైభవమును విని, నరసయ్యగారు పరవశులైరి. నరసయ్యగారొకనాడు తమ భావమున బాలకృష్ణుని నిలుపుకొని తాను యశోదనని భావించుకొని, పొలమున చిన్నికృష్ణుని వెదుకిసాగిరి అప్పుడు వారి కాలు గట్టునకుతగిలి, బాహ్యస్మృతి లేకుండ పడిపోయిరి. సగము రాత్రివరకును వారాస్థితిలోనే యుండి మెలకువ రాగా, వారింటికి వచ్చిరి

అట్లు వచ్చి వారి మనస్సును, నందనందనుని అరుణారుణ సదృశమగు చరణకమలములపై నిలిపి, వారొక గీతమును వ్రాసిరి

శ్రీరాగము, అటతాళము.

రా, రా, రా, గోపాలకృష్ణ! రా, రా,
లాలకు రార నాన్న, నీలశరీర, నీ
వేలాచిక్కవు నాకు. చాలా అలసితి ఉంద్రడి॥ రా॥

తరువాత నరసయ్యగారు పొన్నూరులో వెంకటపార్వతీశ్వరులను కవుల కృతులను చదివి, కవనము నల్ల నారంభించిరి. అందు గోపాలకృష్ణశతకము ముఖ్యమైనది. ఉదా॥

తే॥ శ్రీరమా రమణీమణీ చిత్తచోర
భక్తజన మాన సోద్యాన పారిజాత
రాధికాకుచ సరసిజ రాజహంస
వందనంబిదె, వేణుగోపాలకృష్ణ!

ముక్తపదగ్రస్తము :-

సరసతర వేషరత్న భూషా విశేష,
శేషభూషణ హృత్సరసిజ నివాస
వాసవాది సురవినుత పాదపద్మ
పద్మదళనేత్ర వేణుగోపాలకృష్ణ!

ఇదియేగాక నరసయ్యగారు నరసదాసుకీర్తనలని మూడుభాగములుగా వ్రాసిరి.

1920 సంవత్సరమున గాంధీగారు విజయవాడ వచ్చినప్పుడు నరసయ్యగారు వారి నిరాడంబరజీవితమునకు వారు తమ రామోపాసనను దేశదాస్యవిముక్తికి వినియోగించుట కచ్చెరువొంది ఆ యుద్యమమునచేరి, వీరి గూడా అప్పటి దేశభక్తులతో జైలుకువెళ్ళిరి.

నరసయ్యగారు జైలునుండి విడుదలయైన తరువాత రాజకీయజీవితము నేవగించి, తీవ్రమగు ఆధ్యాత్మికసాధన మొదలిడిరి.

అత్తరిని నరసయ్యగారి కుపనయనమాయెను. వారు గాయత్రీ మంత్రోపాసన తీవ్రముగ చేయ మొదలిడిరి. ప్రతినిత్యము సహస్ర గాయత్రి చేసిన తరువాతగాని భోజనము చేయనని నియమము చేసికొనిరి.

వారట్లు తీవ్రముగ జపముచేయుచుండగా ఒకనాడు వారి స్వప్నమునందు ముక్తావిద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణరంజితమై పంచవదనములతోడను, వజ్రమును, పాశము, అంకుశము, శంఖము, చక్రము,

పద్మము మొదలగు ఆయుధములతో, నిస్తులతేజంబును వెదజల్లు హస్తములతో హార కేయూర, భూషణ, భూషితయై అభయహస్తముతో వారికి శ్రీగాయత్రీమాత గోచరించి ఇట్లనెను.

''ఓ వత్సా ! నీ హృదయపరిపక్వత నీ మనోనిశ్చలత, అభినంద నీయము. నీ నియమము లోకుల కాదర్శమగుగాక !''అని నుడివి, అంతర్ధాన మాయెను. నరసయ్యగారు మేల్కొని, యా గాయత్రీదేవి తేజఃపుంజ మున కంజలిఘటించి, ఓ తల్లీ ? నీయనుగ్రహము నాకు మంగళప్రదమని కొనియాడిరి.

కొంతకాలమునకు నరసయ్యగారు వివాహితులై ఉపాధ్యాయవృత్తి నవలంభించిరి. అత్తరిని వారికి ఆంధ్రవాల్మీకి శ్రీ వాసుదాసస్వామివారితో పరిచయమేర్పడెను. శ్రీరామసాక్షాత్కారము నొందిన భగవదంశ సం భూతులగు వాసుదాసస్వామివారు వాడవాడల భక్తిప్రచారమును చేయుచుం డిరి. ఒకపరి వారు జమ్మలపాలెము శ్రీరామాలయమున శ్రీరామతత్త్వ ముపై నుపన్యాసము నిచ్చుచుండిరి. "రామనామ సమో నాస్తి ప్రణవో మోక్షదాయకః" "సప్తకోటి మహామంత్రాః, చిత్తవిభ్రమ కారకాః" ఏకఏవ పరోమంత్రః" 'రామ' ఇత్యక్షర ద్వయం" ఇత్యాది అనేక వచన ములచే శ్రీరామ మహిమను విశదపరచిరి. ఇంకను మానవుని చిత్తమును శ్రీరాముని పాదపద్మములయందు నిలకడగ చేర్చియుంచు నుపాయమును నొక్కి ఎక్కాణించిరి. తరువాత వారు ఈ సభను నేను బోధించిన విధ ముగ నెవ్వరనుష్ఠించెదరని శ్రీ వాసుదాసస్వామివా రడుగగా, నరసయ్యగారు లేచి అంగీకారమును తెలిపిరి.

శ్రీ వాసుదాసస్వామివారు అప్పుడు నరసయ్యగారిని జూచి ఇట్లనిరి-: ఓ కుమారా ! నీ వినయవిధేయతలు నిష్ఠాగరిష్ఠత, నీతత్త్వజిజ్ఞాస అకుంఠిత భక్తిభావము నన్ను మిక్కిలిగా ఆకర్షించినవి. నాకు నీభవి

స్పష్టముగ ఉజ్జ్వలముగ కానవచ్చుచున్నది. నేను నిన్ను చూడగనే నాయంతరంగమున శ్రీరామభక్తిరసానందము ఉప్పొంగుచున్నది. కావున నీకు నేను శ్రీరామ మంత్రము నీయదలచితిని. అద్దాని నీకు జగమంతయు రామమయముగా కాన్పించును. అని యనగా నరసయ్యగారమితానందముతో, తన హృదయక్షేత్రమున శ్రీరామ మంత్రబీజమును నాటించుకొనిరి. గురువుల్లలలో ఈ మహామంత్ర దీక్షకొఱకై అనవరతము కృషిసలిపెదనని సూచివిరి.

ఆవిధముగా మంత్రదీక్షను పొంది నరసయ్యగారు సుమారు నాలుగు గంటల కాలములో 21,600 జపముచేయుచు, రోజునకు 10,000 రామనామమును వ్రాయుచుండిరి ధ్యానమున శ్రీరామచంద్రునినిలుపుకొనుచుండిరి.

ఇట్లుండ నొకనాడు బాలకృష్ణుడు నరసయ్యగారి స్వప్నమున గోచరించి కిలకిల నవ్వుచు నిల్లనెను.

"ఓ వత్సా! నీజపము సఫలమైనది. అని పలికి నిమేషమాత్రమున బాలముకుందమూర్తి వాసుదాసుగా రిచ్చినమంత్రాధిష్ఠాన దేవతయగు కోదండరాముడాయెను. శ్రీరామచంద్రుడు హనుమత్ సీతాలక్ష్మణ సమేతుడై సాక్షాత్కరించెను. అప్పుడు నరసయ్యగారి శరీరము పరవశమాయెను. అప్పుడె వారు 'గురుపూజా' విధానమను పుస్తకమును వ్రాసిరి. నేటికిని చాలామంది దాని సహాయమున వారివారి గురువులను పూజించుచుందురు.

నరసయ్యగారు ఉపాధ్యాయ వృత్తియందుండగా ఒంగోలునందు ఒకనాడు పేరులేని హరిజనుడొకడు వడదెబ్బతగిలి పడిపోయెను. నరసయ్యగారు మలభూయిష్టమైన అతనిపై వస్త్రమునుతీసి వారిపై యుత్తరీయమునాతనిపైగప్పి అతనిని వారి భుజములపై మోచుకొనివచ్చి సత్రమున శీతలోపచారములుచేసి, సేదదేరిన తరువాత నింటికి పంపిరి. ఇట్టి ఉదార స్వభావముతో వారు జగమంతయును రామమయముగా చూచుచు,

"శుని చైవ శ్వపాకేచ, పండితాః సమ దర్శినః" అను వాక్యమును వారు ప్రత్యక్ష ప్రమాణముచేసిరి.

నరసయ్యగారు యోగాభ్యాసము చేయసాగిరి. వారు సాత్వికాహారమును భుజించుచు రాత్రింబవళ్ళు 10 గం॥ల వరకు భజనచేయుచు, తెల్లవారు జామున 4 గంటలకులేచి యోగసాధన చేయుచుండిరి. ఇట్లు యోగసిద్ధి నొందియున్న నరసయ్యగారికి యోగమహిమలు కొన్ని గోచరించెను. శ్రీ వాసుదాస స్వామివారు తమ ప్రియశిష్యుని జూచు వేడుకతో నరసయ్య గారిదగ్గరకువచ్చి, సిద్ధులవలలో బడి సర్వసిద్ధులకు స్వామియైన శ్రీరామ చంద్రుని మరువవద్దని ఉపదేశించిరి. మహిమలు చూపుట అనర్థకమని వానిని ప్రదర్శింప వలదనిరి

శ్రీరామచంద్రునితో, నరసయ్యగారు సఖ్యభక్తి చేయుచుండిరి వారు శ్రీరామచంద్రమూర్తితో, ఆటపాట లాడుచుండి. ఒకనాటి రాత్రి నరసయ్యగారు పరుండియుండగా శ్రీరామచంద్రమూర్తి సఖుడై వారిప్రక్కనే నిదురించెను. నరసయ్యగారు నిద్రావివశులై కాలు రామచంద్రునిపైవేసిరి. వెంటనే శ్రీరామచంద్రమూర్తి లేచి, 'నరసయ్యా నేను నీయందలి నెయ్యమున నీ శయ్యయందుండగా నాపైన కాలువేయుట నీకు న్యాయమా ? అనిరి. నరసయ్యగారు ఎదుట కాన్పించిన శ్రీరామచంద్రునిజూచి ఆశ్చర్య మగ్నమానసులై ఆ ప్రభువుయొక్క తెల్లని ముఖముల్ తిలకించుచు శయ్యనుండిలేచి, ఆ పురుషోత్తమున కందించిరి. అత్తరిని నరసయ్య గారితో శ్రీరామచంద్రు డిట్లనెను. ఓ నరసయ్యా ! నన్నే నమ్మి భజించు సుజనుల చరణరజము నా కెంతయును సంతసమునుగూర్చు భస్మము. దాని ధారణకొరకే నేను నా భక్తులవెంట తిరుగుదును.

శ్రీ వాసుదాసస్వాముల వారి కోదండరామ సేవక వార్షికోత్సవములు జరుగుచుండెను. అందు నరసయ్యగారు నానా వాగ్గేయకారులు. శ్రీరామనామ క్షేత్రమునుండి శ్రీ రాగం అంటనేయులుగారు మున్నగువారు అప్పటకు

విచ్చేసిరి. అత్తరిని నరసయ్యగారు భక్తినిగూర్చి ఉపన్యసించిరి. సంకీర్తన గూడా చేసిరి. అదివిని శ్రీరామనామప్రేమ ప్రచారాభివృద్ధికి దోహదము చేయుడని ఆ శిష్యులుకోరిరి. నరసయ్యగారందుల కంగీకరించిరి. ఆ క్షేత్రము నందలి సాధనశాఖకు వీరే అధ్యక్షులు 'మోక్షసాధని' పత్రికకు వీరే ఎడిటరుగా నుండిరి.

తరువాత నరసయ్యగారు బుద్ధాములో కాపురము పెట్టి, వాసుదాస స్వామివారు వ్రాసిన మందరమునకు సాపు వ్రాసిరి.

ఇట్లుండ నొకనాడు నరసయ్యగారి భార్యయగు శేషమ్మగారు వారి అమ్మగారింటికివెళ్ళిరి. నరసయ్యగారు యథానియమముగా సహస్రగాయత్రి జపము 21,600 జపమును పూర్తిచేసుకొని స్వహస్తపాకమును భుజించి, కాలక్షేపము చేయుచుండిరి. ఒకనాడు ఇంటనేమియును లేకుండుటచే, ఒక్క పూటమాత్రము అసంపూర్తిగా భోజనముచేసిరి. రాత్రికేమియునులేదు. వారు శ్రీరామచంద్రుని కళ్యాణగుణములను స్మరించి, కరుణాకాకుత్స్థుని మనంబున నిల్పి, నిద్రపోయిరి. అత్తరిని నరసయ్యగారి స్వప్నమున శ్రీరామచంద్రుడు సాక్షాత్కరించెను. ఆ ప్రభువు శరీరమలసి యుండెను. ఒడలినుండి చెమట ధారాప్రవాహముగా ప్రవహించుచుండెను. ఒడలిపై తడసిన ఉత్తరీయముండెను. ప్రభువు ధరించిన ధావళి సగమువరకును ఊడియుండెను. అయన ఉచ్ఛ్వాస, నిశ్వాసములు ఉరవడిగా వచ్చుచుండెను. రామచంద్రప్రభువు ఒక క్షుత్క్షామార్థము పరుగుపరుగున వచ్చినట్లుండెను. నేత్రములనుండి అశ్రువులు వెలువడుచుండెను. వచ్చి నరసయ్యగారితో ఇట్లనెను.

ఓ వత్సా! ఆకలితో నీవెంత బాధపడుచుంటివోగదా! నేను నీవంటి ప్రేమాత్మికభక్తుల ఇంట బందీనగుటచే సత్వరమిటకు రాలేకపోతిని. నన్నే ఏడుగడగా నెంచుకొనువారిని నేను విడువజాలను. ఆకలితో అలమ

టించు నీ కాహారమును తెచ్చితిని. నరసయ్యా ! లేచి నేను నీకొఱకై తెచ్చిన ఆహారమును భుజింపుము అని ఆర్తత్రాణపరాయణుండగు శ్రీరామ చంద్రుడు తన దక్షిణహస్తమును నరసయ్యగారి కరమున నుంచెను. నరసయ్యగారా హస్తస్పర్శచే పేల్కాంచి చూడ ఆ పుంసాం మోహన మూర్తి అటలేడు. కాని ఇంటియొక్క ద్వారములు తెరువబడియుండెను. నరసయ్యగారు లేచిచూడగా అచ్చట నొక పళ్ళెమున నాలుగు గోధుమ రొట్టెలుగలవు. వానిపై వెన్నముద్ద గలదు. భగవానుని వాత్సల్యమున కుప్పొంగి ఆ వేడివేడి గోధుమ రొట్టెలను శ్రీరామచంద్రుని స్మరించుచు నరసయ్యగారు భుజించిరి.

1941 సంవత్సరమున త్రివేణీసంగమమున విరాట్ సంకీర్తన మును లోకశాంతికై శ్రీ శ్రీ శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారు ప్రారంభిం చిరి. అందు పాల్గొనుటకై శ్రీ సీతారామ సంకీర్తన సంఘమునకును అహ్వానము వచ్చెను. నరసయ్యగారికి సంకీర్తనమునందును, హిందీభాష యందును. ప్రావీణ్యముండుటచే వారు ఆ సంఘము తరపున ప్రయాగకు ప్రయాణమాయిరి. వారు సాధననుగూర్చి తెలుసుకొనవచ్చునని మహాత్ము లను దర్శించవచ్చునని సంతోషపడిరి. ఆ తీర్థరాజమున వారికొక మహా త్ముడు దర్శనమిచ్చెను. ఆ తేజశ్శాలిని నరసయ్యగారు నీ వెవరవని అడు గగా ఆ సాధువు శ్రీరామచంద్రమూర్తి పటమువంక జూచి చిరునవ్వు నవ్విరి. ఆ మహాపురుషుడు అదృశ్యుడాయెను. కార్యక్రమము పూర్తి యగుటచే నరసయ్యగారు ఇంటికివచ్చిరి. ఇంటికి వచ్చినతరి అందరును వారిని ఆచార్యపీఠమలంకరించుడని వేడిరి. వారందుల కంగీకరింపలేదు. అట్లుండ ఒకనాటి వాసుదాసస్వామివారు కలలో కాన్పించి ఇట్లనిరి.

ఓ వత్సా ! నీ సాధనలన్నియును చక్కగా నెరవేరినవి. నీవు సాధించిన మధురరసమును, లోకక్షేమమునకై ఉపయోగించుము. నేను నీకు మంత్రము నీయకున్న నీ మనస్సు ఎంత ఖిన్నతనొందునో నిన్ను గురువుగా కోరువారికి నీవు మంత్రమీయకుండిన అంత బాధయుండును.

చెప్పిన నీవు ఇటువంటి స్వప్నములచేత, శ్రీరామ నామప్రభావమును బోధించి ఆచార్యపీఠము నలంకరింపుము. ఇది నా ఆజ్ఞ గావున నీవు దీనిని నిరాకరింపకుమని ఆజ్ఞాపించి అంతర్ధానమాయెను.

గురుదేవుల ఆదేశానుసారము నరసయ్యగారు మంత్రపునశ్చరణ చేయదలచిరి.

రామరహస్యోపనిషత్తు — 'రామమంత్రాణాం కృత పునశ్చరణః రామచంద్రో భవతి' రామమంత్రమును పునశ్చరణ (అక్షర లక్షలు) చేసినవాడు రామచంద్రు డగుచున్నాడు.

మంత్రసిద్ధి అక్షరలక్షలు జపముచేసినగాని సిద్ధింపదు గావున తీర్థరాజమగు ప్రయాగకు పయనమాయిరి. మాఘమాసమున త్రివేణీ స్నానము ముక్తికి ద్వారమని ప్రతీతి. ముక్కోటి దేవతలు అప్పుడచట స్నాన మాచరింతురని నానుడి. శీతలమును కోర్చుకొని అచటచేయు తపము సద్యః ఫలదాయకము. నరసిదాసుగారు అచట నొక పందిరివేసుకొని మంత్ర పునశ్చరణ మొదలిడిరి.

అట్లు దీక్షనాచరించగా నరసయ్యగారికి ముందుసారి వచ్చినస్వప్నాంతర్ధానమైన సాధువు మరల దర్శనమిచ్చెను. వారు ఎప్పటివలెనె, పగలంతయు జపముచేసిరి. రోజునకు 80, 90 వేలదాకా జపముచేయగా ఆయన సాక్షాత్కరించెను.

ఆయన ఇట్లనెను — వత్సా! నీ జపము సిద్ధించినది. నీవు ధన్యుడవు అని పలికెను. ఆయన నరసయ్యగారి శరీరము నిమిరెను. వారాయనకై తన కమండలమును తీసుకొనివచ్చి ఆయన చరణములను గడిగి తీర్థమును శిరస్సుపై ధరించి మధురపదార్థములను నోటికి అందించిరి. ఆ మహాత్ముడు తన చేతితో దానిని తీసుకొనక, నరసయ్యగారు అందించిన

దానినే తినుచుండిరి. వారు నరసయ్యగారికున్న అన్నిసందేహములను తీర్చిరి. ఆయన సగుణ నిర్గుణ సమన్వయమునందు సంశయములను సులభముగ దీర్చెను. వారి హస్తమును నరసయ్యగారి మస్తకమున నుంచగా వారికి నిర్వికల్ప సమాధి కల్గెను. ఆ ఋషి, నరసయ్యగారికి "శ్రీరామ త్రయోదశాక్షరీ" మంత్రమును ఉపదేశించెను. నీవింక ఆచార్యపీఠమున నుండుట కర్హుడవని పలికెను.

ఆ తరువాత వారయోధ్యకువచ్చిరి. అందు సరయూతటమున "స్వర్గ ద్వారమున" ఆసీనులై మంత్రపునశ్చరణ మొదలిడిరి. శ్రీరామచంద్రుని మనంబుననిల్పి మంత్రపునశ్చరణ చేయగా శ్రీరామచంద్రమూర్తి సరయూ జలంబులనుండివచ్చి నరసయ్యగారి మస్తకమున తన హస్తము నుంచెను. వారాప్రభువు పాదపద్మములకు సాష్టాంగ నమస్కారముచేసిరి. అంత లోనే వారి ఎదుట అయోధ్యపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సియారఘునాథ శరణ్ గారను వారు "సీతారాం సీతారాం" అనుచు నిలచిరి. వారిట్లనిరి.

ఓ భక్తాగ్రగణ్యా! నీవుచేయు జపము ఫలించినది! అని నరసయ్యగారిని తన ఆశ్రమమునకు తీసుకొనిపోయి వారికి "శ్రీరామ పంచాయతన" మంత్రమునిచ్చిరి. నరసయ్యగారి ప్రాకృతదేహమును శ్రీరామ సాక్షాత్కార జ్ఞానాగ్నిచే దహింపజేసి వారికి దీక్షనిచ్చి నాటినుండియును "శ్రీరామశరణ్" అను దీక్షానామము నిచ్చిరి.

అచ్చటినుండి శ్రీరామశరణ్ గారు కాశికివచ్చిరి. వరుణ, అసీనదుల నడుమ ఉత్తరవాహినియై ప్రవహించు గంగాతీరమున గురుదేవులు శృంగేరీపీఠము నందలి మేడలో ఒకగది తీసుకొని శివపంచాక్షరీ మంత్రమును జపముచేయ మొదలిడిరి. కాశీక్షేత్రమున మంత్రపునశ్చరణపూర్తి కాగా పరమశివుడు ప్రత్యక్షమై ఇట్లనెను.

"ప్రభక్త్ర్త్రిత్నమా। నేను నిరంతరము చేయు రామనామమే నీయందు నిలచియున్నది. నీవు శ్రీరామచంద్రుని ప్రేమకు పాత్రుడవగు టచే నీవు నాకత్యంత సన్నిహితుడవు. నీవు రామనామమును ప్రచారము చేయునప్పుడు నా శివశక్తి నీయందు నిలచును. నీవు నాయనుగ్రహముచే రామనామ ప్రచారక రత్నము కాగలవు" అని ఆశీర్వదించి అంతర్ధాన మాయెను.

"శ్రీరామచరణ్" గారు తరువాత బృందావనమునకు చేరిరి. అందు నిర్వికల్పసమాధి నొందిన శ్రీ ఉడియా బాబావారి ఆశ్రమమున ఒకగుహ యందు మంత్రపునశ్చరణ మొదలిడిరి. ఇచ్చటగూడ పునశ్చరణ పూర్తి యగుసరికి రాధాకృష్ణులయొక్క దర్శనభాగ్యము లభించెను.

అచ్చటినుండి గోవర్ధనముచేరిరి. అందు కుసుమ సరోవరమువద్ద పునశ్చరణ పూర్తిచేయగా అచ్చటను రాధాకృష్ణుల దర్శనభాగ్యముకలిగెను.

తరువాత కలియుగ పరమపదద్వారమగు హరిద్వారమున శ్రీరామ చరణ్ గారికి శ్రీహరి హరానందకరపాత్రజీవారి దర్శనము లభించెను.

అచ్చటినుండి బుద్ధాముచేరి వారి తపః ఫలముచే వారి ఇంటి ఎదుట ప్రసన్నాంజనేయస్వామిని ప్రతిష్ఠించిరి. ఆ ప్రదేశము సామ్రయాగ యని వాసిగాంచెను. అందే వారు శ్రీ శ్రీ శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగా రిచ్చిన పాలరాతి రాధాకృష్ణ విగ్రహములను ప్రతిష్ఠించిరి. శ్రీరామశరణ్ గారు వక్తృప్రవాహమునందు నిమగ్నులై తులసీదాస విరచిత "రామచరిత మానస" మునందలి భక్తిజ్ఞాన కర్మయందలి మర్మములను ప్రవచనము చేయసాగిరి.

వారు మృదుమధురముగ కథా సంకీర్తనమును చేయగలరు. అం దును శబరి సంకీర్తన బహు రమ్యముగా, ఆర్తితోచేసి, ప్రజానీకముయొక్క

మన్ననలను బడసిరి. వేణుపత్రాకారముగా తిలకము దిద్దుకొని బంగారు ఛాయగల శరముతో రామనామ వస్త్రమును నడుమునకు కట్టుకొని, కాళ్ళకు గజ్జెలుకట్టుకొని, చేత చిటికలుధరించి కరములు చాచి ''రామా, రామా'' యనుచు సంకీర్తనచేయు శ్రీరామ శరణ్‌గారి దర్శనము సకలజన మనో రంజనము.

1946 నుండియును వారు రామనామ తండులభోజనమునే చేయు నియమము నేర్పరచుకొనిరి. శ్రీరామ యని ఒక్కొక్క బియ్యపుగింజనేరి వండిన భోజనమే వారు భుజింతురు.

శ్రీరామశరణ్‌గారి రచనలు :-

"అజస్మ్యబ్రహ్మచారులును'', అపర శుకమహర్షులును అగు ప్రభు దత్త బ్రహ్మచారిగారు వ్రాసిన భాగవతచరిత్రను సరళాంధ్రమున అనువ దించిరి. అది 60 భాగములుగానున్న 16 వేల పేజీల గ్రంథము. అది చిట్టుపా చేసినందులకు వారికి "భాగవత చరితవ్యాస'' యను బిరుదీయ బడెను.

ఆంధ్రమున ఎచ్చటికి పోయినను శ్రీరామచరణ్‌గారు భక్తి ప్రబో ధము చేసినారని విని శ్రీ ప్రభుదత్త బ్రహ్మచారిగారు వీరికి మహామండ లేశ్వర" యని బిరుదునిచ్చిరి.

శ్రీరామచరణ్‌గారికి, భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారితోను పరి చయమేర్పడెను. వారు గావించిన సప్తాహములో పాల్గొనుటకు శ్రీరామ శరణ్‌గారు వెళ్ళిరి. అప్పుడు శ్రీరామచరణ్‌గారు చేసిన ఉపన్యాసమును విని బాబావారు సంతసించి పట్టుబట్టలతోను, రెండువందల రూపాయలతోను సత్కరించిరి. శ్రీరామచరణ్‌గారు ''నామమహిమ'' యను గ్రంథమును రచించి బాబాగారికి కృతినిచ్చిరి. అత్తరిని బాబావారు వీరిని నీ కోరికచెప్పు

ఒకనాడు శ్రీరామశరణ్ గారు "స్వామీ" నాకు మీ స్మరణయే చాలును. మరియు మిమ్ము నమ్ముకొనియున్న శిష్యులకు మోక్షము ననుగ్రహింపుడని కోరెను. వారి మాటలకు సంతోషించి, శ్రీరామశరణ్ గారూ మీది ఉత్తమ ప్రపత్తియు, మీకు శిష్యవాత్సల్యము మెంతని కొనియాడి అటు లనే యగుగాక యని పలికిరి.

వీరు "రామమంత్రానుష్ఠానము" గ్రంథమును వ్రాసిరి. రామ తత్త్వమంతయు చక్కగా పొందుపరచబడినది. శ్రీ శ్రీ శ్రీ కంచికామకోటి పీఠాధిపతులుగూడా దానిని కొనియాడిరి. ఇంకను రామోపాసనా సర్వస్వము, హనుమన్నిష్ఠ, రామరహస్యోపనిషత్తు మున్నగునవి వారి కృతులు.

కంటిచూపు తగ్గినను, నేటికిని శ్రీరామనామ ప్రచారముచేయు గురుదేవుల పాదపద్మములకు సాష్టాంగ దండప్రణామములు.

శ్రీరామ కర్ణామృతము :-

శ్లో॥ శ్రీరామ భద్రాశ్రయ సద్గురూణాం
పాదారవిందం భజతాం గురూణాం
ఆరోగ్యమైశ్వర్య మనంత కీర్తిం
అంతే చ విష్ణోః పదమస్తి సత్యమ్.

తా॥ శ్రీరామచంద్రుని ఆశ్రయించిన వారికి, గురువుయొక్క పాదపద్మములను సేవించువారికి, ఆరోగ్యము, ఐశ్వర్యమును, అపరిమిత కీర్తియును, అంత్యకాలమునందు శాశ్వతమైన పరమపదమును లభించును.

—: సుందరం కావ్య మాసేవ్యతామ్ :—

సుబోధినీ సమర్పకులు

సుందరో రాఘవ స్సుందరీ జానకీ
సుందరో మారుతి స్సుందరా స్తస్య తే,
విక్రమా యత్ర సంప్రస్తుతా స్సుందరం
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 1

విశ్వ భాషాసు గీర్వాణ వాణీ వరా
తత్ర రామాయణం వేదవ త్పావనమ్,
తత్ర యత్ సారవ న్నిర్మితం మౌనినా
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 2

భీతికృ ద్రౌద్ర బీభత్స వీ రాద్భుతాః
యత్ర శృంగార కారుణ్య హాస్యా రసాః,
కుర్వతే చిత్త మానంద మగ్నం చిరం
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 3

ధర్మ సంబద్ధయో ర్భవ్య చారిత్రయో
ర్లోక సమ్మగ్నయో ర్జానకీ రామయోః,
దుఃఖనాశ క్రమో యత్ర సంవర్ణితః
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 4

క్రూర రక్షోగణైః పీడ్యమానా చిరం
శీల సంరక్షణే తత్పరా౽ నారతమ్,
క్ష్మాసుతా యత్ర దృష్టా క్షమారూపిణీ
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 5

దుష్టశీలస్య భాగ్యాని భోగాశ్చ యే
విభ్రమా స్తే హి నాశాయ తస్యేతి- తత్
సత్య ముద్ఘోషితం యత్ర వాల్మీకినా
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 6

లంఘయిత్వా మహాబ్ధిం మహీజాం చిరం
తీవ్ర మన్విష్య చానిశ్వసన్ మారుతిః,
అహ్వాయ న్నైకశో యత్ర దైత్యాన్ యుధి
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 7

యత్ర లోకోత్తరాం స్వ ప్రభో ర్వీరతాం
జష్టతాం రమ్యతాం కామ్యతాం నైకశః,
కీర్తయన్ పావని ర్నైవ తృప్తిం గతః
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 8

భక్త సంరక్షణా యావతీర్ణం క్షితౌ
రామ మామ్నాయ గమ్యం పరం వేధసమ్,
వేద తుల్యై ర్వచోభి ర్య దాఖ్యాతి నః
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 9

దుస్తర స్సాగరో గోష్పదో జాయతే
రామ భక్తస్య ఘో రాసురాః కీటకాః,
ఇష్టసిద్ధి ర్ధ్రువా చేతి య ద్వక్తి నః
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 10

ప్రాప్యతే చ లౌకికా నంద సిద్ధి ర్యతః
సద్గతి ద్యోతకో ధర్మబోధో యతః
లౌకికా చ్ఛోకజాలా చ్చ ముక్తి ర్యతః
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 11

బ్రహ్మనిష్ఠేన వాల్మీకి సన్మౌనినా
వశ్య వాచా సుధా స్యందిభి ర్య త్పదైః,
నిర్మితం సచ్చిదానంద సంధాయకం
తచ్ఛివం సుందరం కావ్య మాసేవ్యతామ్॥ 12

గాయత్రీ రామాయణము

తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్,
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకి ర్మునిపుంగవమ్॥ 1

సహత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః,
ఋషిభిః పూజిత స్సమ్యగ్యథేంద్రో విజయీ పురా॥ 2

విశ్వామిత్రస్తు ధర్మాత్మా శ్రుత్వా జనకభాషితమ్,
వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్॥ 3

తుష్టావాస్య తదా వంశం ప్రవిశ్య స విశాం పతేః,
శయనీయం నరేంద్రస్య తదా సాద్య వ్యతిష్ఠత॥ 4

వనవాసంహి సంఖ్యాయ వాసాంస్యాభరణాని చ,
భర్తార మనుగచ్ఛంత్యై సీతాయై శ్వశురో దదౌ॥ 5

రాజా సత్యం చ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్,
రాజా మాతా పితాచైవ రాజా హితకరో నృణామ్॥ 6

నిరీక్ష్య స ముహూర్తంతు దదర్శ భరతో గురుమ్,
ఉటజే రామ మాసీనం జటావల్కల ధారిణమ్॥ 7

యది బుద్ధిః కృతా ద్రష్టు మగస్త్యం తం మహామునిమ్,
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశాః॥ 8

భరత స్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో,
మృగరూప మిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి॥ 9

గచ్ఛ శీఘ్ర మితో రామ సుగ్రీవం తం మహాబలమ్,
వయస్యం తం కురు క్షిప్ర మితో గత్వాద్య రాఘవ॥ 10

దేశకాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియాప్రియే,
సుఖదుఃఖ సహః కాలే సుగ్రీవ వశగో భవ॥ 11

వంద్యా స్తేతు తపస్సిద్ధా స్తపసా వీతకల్మషాః,
ప్రష్టవ్యా స్తేపి సీతాయాః ప్రవృత్తిం వినయాన్వితైః॥ 12

స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీమ్,
విక్రమేణ మహాతేజా హనుమా న్మారుతాత్మజః॥ 13

ధన్యా దేవా స్స గంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః,
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనమ్॥ 14

మంగళాభిముఖీ తస్య సా తదాసీ న్మహాకపేః,
ఉపతస్థే విశాలాక్షీ ప్రయతా హవ్యవాహనమ్॥ 15

హితం మహార్థం మృదుపూర్వ సంహితమ్,
వ్యతీత కాలాయతి సంప్రతిక్షమమ్॥
నిశమ్య తద్వాక్య ముపస్థిత జ్వరః
ప్రసంగవా నుత్తరమేత దబ్రవీత్॥ 16

ధర్మాత్మా రక్షసాం శ్రేష్ఠ స్సంప్రాప్తోఽయం విభీషణః,
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమా నయం ప్రాప్నోత్య
కంటకమ్॥ 17

యో వజ్రపాతాశని సన్నిపాతా న్నచుక్షుభే నాపి చచాల రాజా
స రామబాణాభి హతో భృశార్త శ్చచాల చాపంచ ము
మోచ వీరః 18

యస్య విక్రమ మాసాద్య రాక్షసా నిధనం గతాః,
తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్॥ 19

నతే దదృశిరే రామం దహంత మరి వాహినీమ్,
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా॥ 20

ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ,
బద్ధాంజలిపుటా చేద మువా చాగ్నిసమీపతః॥ 21

చలనాత్పర్వతేంద్రస్య గణా దేవాశ్చ కంపితాః,
చచాల పార్వతీ చాపి తదా శ్లిష్టా మహేశ్వరమ్॥ 22

దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదన భాజనమ్,
సర్వ మే వావిభక్తం నో భవిష్యతి హరీశ్వర॥ 23

యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్,
తామేవ రాత్రిం సీతాఽపి ప్రసూతా దారకద్వయమ్॥ 24

ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీ బీజ సంయుతమ్,
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సర్వ పాపైః ప్రముచ్యతే॥
ఇతి శ్రీ గాయత్రీ రామాయణమ్.
హరిః ఓం తత్ సత్.

శ్రీ మత్సుందరకాండ

పారాయణఫలమ్.

బ్రహ్మాండపురాణే :-

తతోరావణ నీతాయా స్సీతాయా శ్శత్రుకర్శనః
ఇతి శ్లోకం సమారభ్య కార్యసిద్ధిం లభేన్నరః॥ 1

సుందరాదిమ సర్గస్థ హనూమ ద్విక్రమాదికమ్॥
శ్రుత్వా ఉపస్మారకుష్ఠాది భూత బేతాళ నాశనమ్, 2

స నిర్జిత్య పురీం శ్రేష్ఠా మితి శ్లోకాదిసత్తమమ్,
శ్రుత్వా బంధా ద్విముక్తస్సన్ బ్రహ్మభూయాయ కల్పతే. 3

సీతా సందర్శనం శ్రుత్వా వీతశోకో భవిష్యతి
శ్రుత్వాతు త్రిజటా స్వప్నం దుస్స్వప్నో నశ్యతి ధ్రువమ్॥ 4

శ్రీరామ ముద్రికాదానం యే శృణ్వంత్యాదరేణ తు,
నిర్జిత్య శత్రూన్ సంగ్రామే స్థిరం రాజ్యం వ్రజంతి తే॥ 5

ధన్యా దేవా స్సగంధర్వా స్సిద్ధా ఇత్యత్రిచాదిమమ్,
శ్రుత్వా చతుర్దశం వర్ణ మసంగో వాయువచ్చరేత్॥ 6

హనూమద్గ్రహణం శ్రుత్వా బంధాన్ముచ్యేత మానవః,
లంకాదాహాద్యను శ్రుత్వా తాపత్రయ హతి ర్భవేత్॥ 7

శ్రీ మత్సుందరకాండ

పారాయణ ఫలము

బ్రహ్మాండపురాణము :-

1. సుందరకాండము నందలి మొదటి శ్లోకమును వినినమాత్రమున నిర్విఘ్నముగ సర్వకార్యములు నెఱవేరును.

2. మొదటిసర్గము నందలి హనుమంతుని పరాక్రమాదులను వినిన నరునికి అపస్మారము, క్షయము మున్నగు రోగములును, భూతభయములును నశించును.

3. ''వసిష్ఠస్య'' అను శ్లోకము మొదటి అక్షరమును ఏకాగ్రతతో వినిన నరుడు కారాగృహ విముక్తుడై బ్రహ్మపదమునొందుట కర్హుడగును.

4. రాముడు సీతమ్మను జూచిన ఘట్టమును వినిన ఎల్లదుఃఖములు తొలగును. త్రిజటాస్వప్న వృత్తాంతమును వినిన దుస్స్వప్నములు నశించును.

5. అంగుళీయక ప్రదాన విధము సాదరముగ వినినవారు యుద్ధమున శత్రువులను జయించి స్థిరమైన రాజ్యమును బొందుదురు.

6. గాయత్రీ చతుర్దశాక్షరమైన "ధన్యాదేవా " అను శ్లోకము మొదటి అక్షరమును వినిన పాపసంగరహితుడై వాయువువలె పరిశుద్ధుడై వర్తించును.

7. హనుమకు కల్గిన బ్రహ్మాస్త్రబంధమును, విముక్తిని వినిన నరుడు బంధవిముక్తుడగును. లంకాదహనమును వినిన తాపత్రయవిముక్తి కలుగును.

సంగణే పఠతీ యస్మిన్ శ్లోకే యత్ప్రథమాక్షరమ్,
ఉద్గ్రియ శ్లోకః పంచదశం శ్రుత్వా మనూప్రవ భాగ్భవేత్॥ 8

శ్రుత్వాచ పంచమం కాండం హనూమ ద్విజయాంకితమ్,
ఆంజనేయ ప్రసాదేన బ్రహ్మలోకం సగచ్ఛతి॥ 9

కాండస్య సుందరాఖ్యస్య శ్రవణాత్ పఠనాదపి,
పరం ప్రాప్నుయా జ్జగద్ధేతుం నాత్ర సందేహ ఇష్యతే॥ 10

ఉమా సంహితాయామ్ :-

శ్రుత్వేమం సుందరం కాండం పురా వాల్మీకినా కృతమ్,
యత్ర ప్రవృత్తిం సీతాయా రామస్య చ నివేదనమ్॥ 1

సంతానార్థీ ధనార్థీవా సామ్రాజ్యార్థీ చ మానవః.
రాజబంధ విమోక్షార్థీ మోక్షార్థీ వాపి యో భవేత్ 2

ఇష్టఫల మవాప్నోతి సీతారామ ప్రసాదితః,
ఆవృత్త్యా చైక వింశత్యా పుత్రసంతాన మాప్నుయాత్॥ 3

పంచవింశతి సర్గాంశ్చ ప్రత్యహం పఠతే తు యః
[illegible]న మవాప్నోతి గృహం ధాన్యాదికం చ సః॥ 4

ప్రత్యహం సప్తసర్గాంశ్చ పఠిత్వావత్సరం నరః
మహాసామ్రాజ్యమవాప్నోతి పృథ్వ్యాం చైత్ర శ్య ప్రపూజ్యతే॥ 5

చతుస్త్రింశతి సర్గాంశ్చ పఠిత్వా యుగ్మకే దినే,
చావత్యా చైవ చావృత్త్యా రాజబంధా ద్విముచ్యతే॥ 6

8. గాయత్రీ పంచదశాత్మకమైన మంగళాభిముఖీ అను శ్లోకము మొదటిఅక్షరము వినిన వాడె (మహేశ్వరునివలె) శ్రీరామ ప్రియ భక్తుడై వెలయును.

9. ఆంజనేయుని విజయగాథయగు సుందరకాండమును శ్రద్ధతో వినిన వాడు హనుమ అనుగ్రహముపొంది బ్రహ్మలోకము నందగలడు.

10. సుందరకాండమును చదివినను, వినినను జగత్తునకు మూల మైనట్టి నన్ను (పరమేశ్వరుని) చేరును ఇందు సందేహము లేదు.

ఉమా సంహిత :-

1. 2. పూర్వము వాల్మీకిచే రచింపబడిన ఈ సుందరకాండము నంతటి రామునకు నివేదింపబడిన సీతావృత్తాంతమును విన్నవారు వారివారి కోర్కెల ననుసరించి సీతారాముల అనుగ్రహమువలన సంతానము, ధనము, రాజ్యాధిపత్యము, కారాగార బంధవిమోచనము మోక్షము మొదలగువానిని పొందెదరు.

3.4.5. ఇరువదియొక్కమారు సుందరకాండము నంతను పారాయణము చేసినవారికి పుత్రసంతానము కలుగును. ఇరువదియైదు సర్గల చొప్పున పారాయణము చేసిన గొప్ప ఐశ్వర్యమును, గృహములు, ధనధాన్యాధికములును లభించును. ప్రతిదినము ఏడుసర్గల చొప్పున ఒక సంవత్సరము పారాయణముచేసిన మండలాధిపత్యముపొంది, రాజులచేత గూడ పూజింపబడును.

6. దినమునకు ముప్పదినాలుగు సర్గలుచొప్పున అరువదినాల్గు దినములలో ముప్పదినాల్గు మారులు పారాయణముచేసినచో కారాగృహము నుండి విముక్తుడగును.

యథాశక్తి పరిత్యాజ్య యావజ్జీవం నరోత్తమః,
ఐహికం తు సుఖం ప్రాప్య మోక్ష మియాత్ పరత్రచ॥ 7

అనావృష్ట్యాం ప్రసృత్తాయా మవగ్రహ నివృత్తయే,
పరేచ్ఛ సుందరం కాండం సువృష్టిశ్చ తతో భవేత్॥ 8

కిం బహూక్తేన విధినా సర్వాభీష్ట ప్రదాయకమ్,
నాతోఽన్య ద్విద్యతే లోకే ఇహాముత్ర ఫలప్రదమ్॥ 9

విప్రశ్రేష్ఠాదికం కృత్వా శక్త్యా బ్రాహ్మణభోజనమ్,
పూజయేచ్చైవ చాచార్యం గో భూ వస్త్రాది భూషణైః॥ 10

7. బ్రతికియున్నంత కాలము ప్రతిదినము శక్తికొలది పారాయణము చేసినవాడు ఈ లోకమున సుఖములనుభవించి అంతమున మోక్షము నొందును.

8. అనావృష్టి యేర్పడినప్పుడు ఆ దోషనివారణముకొఱకు సుందరకాండము పఠింపబడెను దానివలన సువృష్టి కలుగును.

9. వేయేల? ఈ సుందరకాండ పారాయణముకంటె ఇహ పరములందు సర్వాభీష్టములనొసగు సాధనము వేఱేదియు లేదు.

10. ఉత్తమ విప్రునివలన ఈ సుందరకాండమును విని యథాశక్తిగా బ్రాహ్మణ సమారాధనముచేసి గో భూ వస్త్ర భూషణాదులచే గురువును సత్కరింపవలెను.

శ్రీ మత్సుందరకాండ పారాయణ విధానమున
అంగన్యాస కరన్యాసములు.

ఆచమ్య, దేశకాలాదికం సంకీర్త్య

గోత్రస్య నామధేయస్య సకుటుంబస్య మమ క్షేమ స్థైర్య విజయాభయాయు రారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం సర్వానిష్ట నివారణార్థం సర్వాభీష్ట సిద్ధ్యర్థం శ్రీ సుందరకాండ మహామంత్ర పారాయణం కరిష్యే॥

అస్య శ్రీ సుందరకాండ మహామంత్రస్య, వాల్మీకిః ఋషిః అనుష్టుప్ఛందః, ఆంజనేయో దేవతా, రామదూతాయకపయే ఇతి బీజమ్, నమో వాతాత్మజాయ ఇతి శక్తిః, సర్వానిష్ట నివారణార్థే సర్వాభీష్ట సిద్ధ్యర్థే సుందరకాండ పారాయణే జపే వినియోగః. ఉదధి క్రామిణే తుభ్యం నమో రాక్షసమర్దినే - అంగుష్ఠాభ్యాం నమః, ఛాయాగ్రహ వినాశాయ సురసామారకాయచ - తర్జనీభ్యాం నమః, మైనాకదర్శినే తుభ్యం మైనాకగిరిమానినే - మధ్యమాభ్యాం నమః, ఆకాశగామినే దేవమానినే సర్వదాయినే-అనామికాభ్యాం నమః, వాయుపుత్రాయ ధీరాయ లంకాదర్పాపహారిణే - కనిష్ఠికాభ్యాం నమః, అక్షహంత్రే నమస్తుభ్యం పుచ్ఛవహ్ని ప్రదీపినే-కరతలకరపృష్ఠాభ్యాంనమః, ఉదధి క్రామిణేతుభ్యం నమో రాక్షసమర్దినే-హృదయాయనమః, ఛాయాగ్రహ వినాశాయ సురసా మారకాయ చ-శిరసేస్వాహా, మైనాకదర్శినే తుభ్యం మైనాకగిరిమానినే - శిఖాయైవషట్, ఆకాశగామినే దేవమానినే సర్వదాయినే - కవచాయహుమ్ వాయుపుత్రాయ ధీరాయ లంకాదర్పాపహారిణే - నేత్రత్రయాయవౌషట్. అక్షహంత్రే నమస్తుభ్యం పుచ్ఛవహ్ని ప్రదీపినే - అస్త్రాయఫట్, అష్టమంత్రి సుతానాంచ గర్వభంగకృతేనమః - ఇతి దిగ్బంధః;

ధ్యానమ్॥ సర్వానిష్ట నివారకం శుభకరం పింగాక్ష మక్షాపహమ్
సీతాన్వేషణ తత్పరం కపివరం కోటీందు సూర్యప్రభమ్,
లంకాద్వీప భయంకరం సకలదం సుగ్రీవ సమ్మానినమ్
దేవేంద్రాది సమస్తదేవ వినుతం కాకుత్స్థ దూతం భజే॥
బుద్ధి ర్బలం యశో ధైర్యం నిర్భయత్వ మరోగతా,
అజాడ్యం వాక్పటుత్వం చ హనుమత్స్మరణాద్భవేత్॥

శ్రీ మత్సుందరకాండ
పారాయణోపక్రమము

స్మార్త సంప్రదాయము

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే॥ 1

వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే ।
యం నత్వా కృతకృత్యా స్స్యు స్తం నమామి గజాననమ్॥ 2

దోర్భిర్యుక్తా చతుర్భి స్స్ఫటికమణిమయీ మక్షమాలాం దధానా ।
హస్తేనైకేన పద్మం సితమపి చ శుకం పుస్తకం చాపరేణ ।
భాసా కుందేందు శంఖస్ఫటిక మణినిభా భాసమానాఽసమానా ।
సా మే వాగ్దేవతేయం నివసతు వదనే సర్వదా సుప్రసన్నా॥ 3

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్. 4
వాల్మీకే ర్మునిసింహస్య కవితా వనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాంగతిమ్॥ 5

యః పిబన్ సతతం రామచరితామృత సాగరమ్,
అతృప్త స్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్। 6

గోష్పదీకృత వారాశిం మశకీకృత రాక్షసమ్,
రామాయణ మహామాలా రత్నం వందే ఽనిలాత్మజమ్॥ 7

అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్ ,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్॥ 8

ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం
యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః।
ఆదాయ తే నైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలి రాంజనేయమ్॥ 9

ఆంజనేయ మతిపాటలాననం
కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాత తరుమూలవాసినం
భావయామి పవమాననందనమ్॥ 10

యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్॥ 11

మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్ ।
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥ 12

యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్యక్పిబ త్యాదరాత్
వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు,
జన్మవ్యాధి జరావిపత్తిమరణై రత్యంతసోపద్రవం
సంసారం స విహాయ గచ్ఛతి పుమా న్విష్ణోఃపదం శాశ్వతమ్॥ 13

తదుపగత సమాససంధియోగం
సమమధురోపనతార్థవాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం
దశశిరస శ్చ వధం నిశామయధ్వమ్॥ 14

వాల్మీకి గిరిసంభూతా రామసాగరగామినీ
పునాతు భువనం పుణ్యా రామాయణ మహానదీ॥ 15

శ్లోకసారసమాకీర్ణం సర్గకల్లోలసంకులమ్
కాండగ్రాహమహామీనం వందే రామాయణార్ణవమ్ ॥ 16

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే।
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా ॥ 17

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే
మధ్యేపుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్ ।
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్॥ 18

వామే భూమిసుతా పుర శ్చ హనుమాన్ పశ్చాత్సుమిత్రాసుతః.
శత్రుఘ్నో భరత శ్చ పార్శ్వదళయో ర్వాయ్వాదికోణేషు చ
సుగ్రీవ శ్చ విభీషణశ్చ యువరాట్ తారాసుతో జాంబవాన్
మధ్యే నీలసరోజకోమలరుచిం రామం భజే శ్యామలమ్॥ 19

నమోస్తు రామాయ సలక్ష్మణాయ
దేవ్యైచ తస్యై జనకాత్మజాయై।
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యో
నమోఽస్తు చంద్రార్కమరుద్గణేభ్యః॥ 20

---*---

శ్రీ వైష్ణవ సంప్రదాయము

శ్రీశైలేశదయాపాత్రం ధీ భక్త్యాది గుణార్ణవమ్,
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిమ్॥ 1

లక్ష్మీనాథసమారంభాం నాథయామునమధ్యమామ్,
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్ ॥ 2

యో నిత్య మచ్యుతపదాంబుజయుగ్మరుక్మ
వ్యామోహిత స్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే॥ 3

మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్,
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమ త్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥ 4

భూతం సరశ్చ మహదాహ్వయభట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతో ఽస్మి నిత్యమ్. 5

* * *

పితామహస్యాపి పితామహాయ ప్రాచేతసాదేశ ఫలప్రదాయ,
శ్రీభాష్యకారోత్తమ దేశికాయ శ్రీశైలపూర్ణాయ నమో నమస్తాత్ 6

యో నిత్య మచ్యుతపదాంబుజయుగ్మరుక్మ
వ్యామోహిత స్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురో ర్భగవతో ఽస్య దయైక సింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే. 7

రామానుజపదచ్ఛాయా గోవిందాహ్వానపాయినీ,
తదాయత్తస్వరూపా సా జీయాన్మద్విశ్రమస్థలీ। 8

శ్రీవత్సచిహ్నమిశ్రేభ్యో నమ ఉక్తిమధీమహే,
యదుక్తయస్త్రయీకంఠే యాంతి మంగళసూత్రతామ్॥ 9

శ్రీపరాశరభట్టార్యః శ్రీరంగేశపురోహితః
శ్రీవత్సాంకసుతః శ్రీమాన్ శ్రేయసే మేఽస్తు భూయసే. 10

నమో వేదాంతవేద్యాయ జగన్మంగళహేతవే,
యస్య వాగమృతాసార పూరితం భువనత్రయమ్. 11

వేదాంతవేద్యామృతవారిరాశేః
వేదార్థసారామృతపూరమగ్ర్యమ్,
ఆదాయ వర్షంతమహం ప్రపద్యే
కారుణ్యపూర్ణం కలివైరిదాసమ్॥ 12

శ్రీకృష్ణపాదపాదాబ్జే నమామి శిరసా సదా,
యత్ప్రసాదప్రభావేన సర్వసిద్ధిరభూన్మమ ॥ 13

శ్రీమత్కృష్ణసమాహ్వాయ నమో యామునసూనవే,
యత్కటాక్షైకలక్ష్యాణాం సులభః శ్రీధరస్సదా ॥ 14

లోకాచార్యాయ గురవే కృష్ణపాదస్య సూనవే,
సంసారభోగిసందష్టజీవజీవాతవే నమః॥ 15

నమః శ్రీశైలనాథాయ కుంతీనగరజన్మనే,
ప్రసాదలబ్ధపరమప్రాప్యకైంకర్యశాలినే. 16

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవమ్,
యతీంద్రప్రవణం వందే రమ్యజామాతరం మునిమ్ 17

రమ్యజామాతృ యోగీంద్ర పాదరేఖామయం సదా,
తదాయత్తాత్మసత్తాదిం రామానుజ మునిం భజే॥ 18

* * *

తతః స్వాచార్యశ్లోకానుసంధానమ్

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥ 19

వాల్మీకే ర్మునిసింహస్య కవితావనచారిణః
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాం గతిమ్॥ 20

యః పిబన్ సతతం రామచరితామృతసాగరమ్,
అతృప్త స్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్॥ 21

గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్
రామాయణ మహామాలా రత్నం వందే ఽనిలాత్మజమ్ ॥ 22

అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్ . 23

మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి. 24

ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం
యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః,
ఆదాయ తేనైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలి రాంజనేయమ్ ॥ 25

అంజనేయ మతిపాటలాననం
కాంచనాద్రికమనీయవిగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం
భావయామి పవమాననందనమ్॥ 26

యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్ . 27

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా॥ 28

తదుపగత సమాస సంధియోగం
సమమధురోపనతార్థ వాక్యబద్ధమ్,
రఘువరచరితం మునిప్రణీతం
దశశిరస శ్చ వధం నిశామయధ్వమ్॥ 29

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్,
ఆజానుబాహు మరవింద దళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి ॥ 30

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామండపే
మధ్యేపుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్॥ 31

—o—

మాధ్వసంప్రదాయము

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥ 1

లక్ష్మీనారాయణం వందే తద్భక్తప్రవరో హి యః,
శ్రీమదానందతీర్థార్యో గురు స్తం చ నమా మ్యహమ్॥ 2

వేదే రామాయణే చైవ పురాణే భారతే తథా,
ఆదా వందే చ మధ్యేచ విష్ణు స్సర్వత్ర గీయతే. 3

సర్వవిఘ్నప్రశమనం సర్వసిద్ధికరం పరమ్,
సర్వజీవప్రణేతారం వందే విజయదం హరిమ్. 4

సర్వాభీష్టప్రదం రామం సర్వారిష్ట నివారకమ్.
జానకీజాని మనిశం వందే మద్గురు వందితమ్ . 5

అభ్రమం భంగరహిత మజడం విమలం సదా,
ఆనందతీర్థ మతులం భజే తాపత్రయాపహమ్ . 6

భవతి యదనుభావా దేడమూకో ఽపి వాగ్మీ
జడమతి రపి జంతు, ర్జాయతే ప్రాజ్ఞ మౌళిః,
సకలవచన చేతో దేవతా భారతీ సా
మమ వచసి విధత్తాం సన్నిధిం మానసే చ. 7

విద్యాసిద్ధాంతదుర్ధ్వాంత విధ్వంసనవిచక్షణః
జయతీర్థాఖ్యతరణి ర్భాసతాం నో హృదంబరే ॥ 8

చిత్రైః పదైశ్చ గంభీరై ర్వాక్యై ర్మానై రఖండితైః
గురుభావం వ్యంజయంతీ భాతి శ్రీజయతీర్థవాక్ ॥ 9

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్ ।
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్ 10

వాల్మీకే ర్మునిసింహస్య కవితావనచారిణః,
శృణ్వన్ రామకథానాదం కో న యాతి పరాం గతిమ్ ॥ 11

యః పిబన్ సతతం రామచరితామృతసాగరమ్ ,
అతృప్త స్తం మునిం వందే ప్రాచేతస మకల్మషమ్॥ 12

గోష్పదీకృతవారాశిం మశకీకృతరాక్షసమ్,
రామాయణ మహామాలారత్నం వందే ఽనిలాత్మజమ్ ॥ 13

అంజనానందనం వీరం జానకీశోకనాశనమ్,
కపీశ మక్షహంతారం వందే లంకాభయంకరమ్ 14

మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్,
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి. 15

ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం
యః శోకవహ్నిం జనకాత్మజాయాః
ఆదాయ తే నైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలి రాంజనేయమ్ ॥ 16

ఆంజనేయ మతిపాటలాననం
కాంచనాద్రి కమనీయ విగ్రహమ్,
పారిజాతతరుమూలవాసినం
భావయామి పవమాననందనమ్ ॥ 17

యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్. 18

వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే,
వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా॥ 19

ఆపదా మపహర్తారం దాతారం సర్వ సంపదామ్ ,
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్. 20

తదుపగత సమాససంధియోగం
సమమధురోపనతార్థవాక్యబద్ధమ్ ,
రఘువరచరితం మునిప్రణీతం
దశశిరస శ్చ వధం నిశామయధ్వం ॥ 21

వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామండపే
మధ్యే పుష్పక మాసనే మణిమయే వీరాసనే సుస్థితమ్ ,
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్. 23

వందే వంద్యం విధిభవమహేంద్రాది బృందారకేంద్రైః
వ్యక్తం వ్యాప్తం స్వగుణగణతో దేశతః కాలత శ్చ,
ధూతా వద్యం సుఖచితిమయై ర్మంగళై ర్యుక్త మంగైః
సాన్నిధ్యం నో విదధ దధికం బ్రహ్మ నారాయణాఖ్యమ్. 23

భూషారత్నం భువనవలయ స్యాఖిలాశ్చర్య రత్నం
లీలారత్నం జలధిదుహిత ర్దేవతామౌళిరత్నం
చింతారత్నం జగతి భజతాం సత్సరోజద్యురత్నం
కౌసల్యాయా లసతు మమ హృన్మండలే పుత్రరత్నం 24

మహావ్యాకరణాంభోధి మంథమానస మందరమ్,
కవయంతం రామకీర్త్యా హనుమంత ముపాస్మహే, ॥ 25

ముఖ్యప్రాణాయ భీమాయ నమో యస్య భుజాంతరమ్,
నానావీరసువర్ణానాం నికషాశ్మాయితం భజే ॥ 26

స్వాంత స్థానంతశయ్యాయ పూర్ణజ్ఞానమహార్ణవే
ఉత్తుంగవాక్తరంగాయ మధ్వదుగ్ధాబ్ధయే నమః॥ 27

వాల్మీకే ర్గావః పునీయా న్నో మహీధరపదాశ్రయా,
యద్దుగ్ధ ముపజీవంతి కవయ స్తర్ణకా ఇవ॥ 28

సూక్తిరత్నాకరే రమ్యే మూలరామాయణార్ణవే
విహరంతో మహీయాంసః ప్రీయంతాం గురవో మమ॥ 29

హయగ్రీవ హయగ్రీవ హయగ్రీవేతి యో వదేత్,
తస్య నిస్సరతే వాణీ జహ్నుకన్యాప్రవాహవత్ ॥ 30

హరిః ఓం తత్ సత్

శ్రీమత్సుందరకాండ
పారాయణసమాపనక్రమము

స్మార్త సంప్రదాయము

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః ।
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాస్సమస్తాస్సుఖినో భవంతు ॥ 1

కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ ।
దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః ॥ 2

అపుత్రాః పుత్రిణస్సంతు పుత్రిణస్సంతు పౌత్రిణః ।
అధనాస్సధనాస్సంతు జీవంతు శరదాంశతమ్ ॥ 3

చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్ ।
ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతకనాశనమ్ ॥ 4

శృణ్వన్ రామాయణం భక్త్యా యః పాదం పదమేవ వా ।
స యాతి బ్రహ్మణస్స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా ॥ 5

రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే ।
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయే నమః ॥ 6

యన్మంగళం సహస్రాక్షే సర్వదేవనమస్కృతే ।
వృత్రనాశే సమభవత్తత్తే భవతు మంగళమ్ ॥ 7

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే ॥
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్ ॥ 8

యన్మంగళం సుపర్ణస్య వినతాऽకల్పయత్పురా। 9
అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మంగళమ్॥

అమృతోత్పాదనే దైత్యాన్ ఘ్నతో వజ్రధరస్య యత్,
అదితిర్మంగళం ప్రాదాత్ తత్తే భవతు మంగళమ్. 10

త్రీన్విక్రమాన్ ప్రక్రమతో విష్ణోరమితతేజసః,
యదాసీన్మంగళం రామ తత్తే భవతు మంగళమ్ ॥ 11

ఋతవః సాగరా ద్వీపా వేదా లోకా దిశశ్చ తే,
మంగళాని మహాబాహో దిశంతు తవ సర్వదా . 12

కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతేః స్వభావాత్,
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥ 13

శ్రీవైష్ణవసంప్రదాయము

ఏవ మేత త్పురావృత్త మాఖ్యానం భద్ర మస్తు వః,
ప్రవ్యాహరత విస్రబ్ధం బలం విష్ణోః ప్రవర్ధతామ్. 1

లాభ స్తేషాం జయ స్తేషాం కుత స్తేషాం పరాభవః,
యేషా మిందీవరశ్యామో హృదయే సుప్రతిష్ఠితః॥ 2

కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశో ఽయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః॥ 3

కావేరీ వర్ధతాం కాలే కాలే వర్షతు వాసవః,
శ్రీరంగనాథో జయతు శ్రీరంగశ్రీశ్చ వర్ధతామ్ ॥ 4

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు ॥ 5

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే,
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్ ॥ 6

వేదవేదాంతవేద్యాయ మేఘశ్యామలమూర్తయే
పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళమ్ ॥ 7

విశ్వామిత్రాంతరంగాయ మిథిలానగరీపతేః,
భాగ్యానాం పరిపాకాయ భవ్యరూపాయ మంగళమ్ ॥ 8

పితృభక్తాయ సతతం భ్రాతృభి స్సహ సీతయా,
నందితాఖిలలోకాయ రామభద్రాయ మంగళమ్ ॥ 9

త్యక్తసాకేతవాసాయ చిత్రకూటవిహారిణే,
సేవ్యాయ సర్వయమినాం ధీరోదారాయ మంగళమ్ 10

సౌమిత్రిణా చ జానక్యా చాపబాణాసిధారిణా, 11
సంసేవ్యాయ సదా భక్త్యా స్వామినే మమ మంగళమ్.

దండకారణ్యవాసాయ ఖండితామరశత్రవే
గృధ్రరాజాయ భక్తాయ ముక్తిదాయాస్తు మంగళమ్ 12

సాదరం శబరీదత్త ఫలమూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మంగళమ్. 13

హనుమత్సమవేతాయ హరీశాభీష్టదాయినే,
వాలిప్రమథనాయాస్తు మహావీరాయ మంగళమ్. 14

శ్రీమతే రఘువీరాయ సేతూల్లంఘితసింధవే,
జితరాక్షసరాజాయ రణధీరాయ మంగళమ్. 15

ఆసాద్య నగరీం దివ్యా మభిషిక్తాయ సీతయా,
రాజాధిరాజరాజాయ రామభద్రాయ మంగళమ్ ॥ 16

మంగళాశాసనపరైర్మదాచార్యపురోగమైః
సర్వైశ్చ పూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మంగళమ్॥ 17

హరిః ఓం తత్ సత్.

—||—

మాధ్వ సంప్రదాయము

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీం మహీశాః 1
గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు

కాలే వర్షతు పర్జన్యః పృథివీ సస్యశాలినీ,
దేశో ఒయం క్షోభరహితో బ్రాహ్మణా స్సంతు నిర్భయాః. 2

లాభస్తేషాం జయస్తేషాం కుత స్తేషాం పరాభవః, 3
యేషా మిందీవర శ్యామో హృదయే సుప్రతిష్ఠితః.

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్

కాయేన వాచా మనసేంద్రియై ర్వా
బుద్ధ్యా త్మనా వా ప్రకృతేః స్వభావాత్,
కరోమి యద్య త్సకలం పరస్మై
నారాయణా యేతి సమర్పయామి ॥ 13

—0—

శ్రీ ఆంజనేయాష్టకమ్

ఓం నమో వాయుపుత్రాయ - భీమరూపాయ ధీమతే।
నమస్తే రామదూతాయ - కామరూపాయ శ్రీమతే॥ 1

మోహశోక వినాశాయ - సీతాశోక వినాశినే,
భగ్నాశోక వనాయాస్తు - దగ్ధలంకాయ వాగ్మినే॥ 2

గతినిర్జిత వాతాయ - లక్ష్మణప్రాణదాయ చ।
వనౌకసాం వరిష్ఠాయ - వశినే వనవాసినే॥ 3

తత్త్వజ్ఞాన సుధాసింధు - నిమగ్నాయ మహీయసే।
ఆంజనేయాయ శూరాయ - సుగ్రీవ సచివాయ తే॥ 4

జన్మ మృత్యు భయఘ్నాయ - సర్వక్లేశ హరాయ చ।
నేదిష్ఠాయ ప్రేతభూత - పిశాచ భయహారిణే॥ 5

యాతనా నాశనాయాస్తు - నమో మర్కటరూపిణే।
యక్షరాక్షస శార్దూల - సర్ప వృశ్చిక భీహృతే॥ 6

మహాబలాయ వీరాయ - చిరంజీవిన ఉద్ధృతే।
హారిణే వజ్రదేహాయ - చోల్లంఘిత మహాబ్ధయే॥ 7

బలినా ముగ్రగణ్యాయ - నమో నః పాహి మారుతే।
లాభదోఽసి త్వమేవాశు - హనుమన్ రాక్షసాంతక
యశో జయంచ మే దేహి - శత్రూన్ నాశయ నాశయ॥ 8

స్వాశ్రితానా మభయదం - య ఏవం స్తౌతి మారుతిమ్।
హానిః కుతో భవేత్తస్య - సర్వత్ర విజయీ భవేత్॥

★

శ్రీ మహాంజనేయ పరబ్రహ్మణే నమః

అంభోధే ర్లంఘనేనాఽఽయుధిపతినగరే మాతురన్వేషణేన ।
లంకాయాం దారుణేన ప్రతిభట బలవద్దైత్య విద్రావణేన ।
ప్రఖ్యాతాత్మ ప్రభావ స్స హి మమ భవతా దాంజనేయః ప్రసన్నః
శ్రీ సీతారామ పాదాంబుజ మధులహరీ పానమత్త ద్విరేఫః॥

★

శ్రీరామాయ నమః

శ్రీరామ శరణ్ గురుభ్యోనమః

శ్రీ మ ద్వా ల్మీ కి రా మా య ణ ము

సుందర కాండము

ప్ర థ మ స ర్గ ము

శ్లో॥ తతో రావణ నీతాయా స్సీతాయా శ్శత్రుకర్శనః, 1
ఇయేష పదమన్వేష్టుం చారణా చరితే పథి.

పదచ్ఛేదము.- తతః - రావణ నీతాయాః - సీతాయాః - శత్రుకర్శనః - ఇయేష - పదం - అన్వేష్టుం - చారణా చరితే - పథి॥

అన్వయక్రమము:- తతః శత్రుకర్శనః (హనుమాన్) రావణ నీతాయాః సీతాయాః పదం అన్వేష్టుం చారణా చరితే పథి (గంతుం) ఇయేష.

ప్రతిపదార్థము:- తతః = అటుపిమ్మట. శత్రుకర్శనః = శత్రుమర్దనుడైన హనుమంతుడు: రావణ నీతాయాః = రావణునిచే. అపహరింపబడినట్టి, సీతాయాః = సీతాదేవియొక్క; పదం = ఉనికిని,

అన్వేష్టుం = వెదకుటకై, చారణాచరితే = చారణులను, దేవజాతి వారిచే. సంచరింపబడునట్టి, పథి = మార్గమైన ఆకాశమునందు, (గంతుం = పయనించుటకు), ఇయేష = కోరెను.

తాత్పర్యము :— జాంబవంతుడు, తన సామర్థ్య విశేషమును. ఎఱుక పరచి తనను ప్రోత్సహించిన అనంతరము మహేంద్ర పర్వతమును చేరి, శత్రుభయంకరుడైన హనుమంతుడు, సీతాదేవిని అపహరించిన రావణాసురు డామె నెందు దాచియుంచెనో. వెదకి తెలుసుకొనుటకై చారణులు మున్నగు దేవగణములు సంచరించు ఆకాశమార్గమునందు పయనించి లంకను చేరగోరెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

(1) గోవింద రాజీయము .- కిష్కింధా కాండమునందు శ్రీరాముని పరత్వమును తెలుపునట్టి అసాధారణ కళ్యాణ గుణములు వర్ణింపబడినవి ఈ కాండమునందు. అతని సర్వ సంహారిక శక్తి వర్ణింపబడుచున్నది వెనుకటి కాండమున సర్వ విధముల మిత్ర సంరక్షణమే కర్తవ్యమని తెలపబడినది ఈ కాండమునందు దూతయొక్కయు, పతివ్రత యొక్కయు, ప్రవర్తనము ఇట్లుండవలెనని ప్రతిపాదింపబడుచున్నది.

పూర్వకాండమున జగద్రక్షణ కార్య తత్పరుడైన శ్రీమహావిష్ణువునకు (శ్రీరామునకు) ఆచార్య రూపమైన పురుషకారము (హనుమంతుడు) లభించినట్లు చెప్పబడెను. ఇచ్చట ఆచార్యునియొక్క కార్యము చెప్పబడుచున్నది. ఈ ప్రథమ సర్గమునందు గురువు ఉపదేశింపదగినశిష్యుని వెదకుట గూర్చి చెప్పబడుచున్నది.

తతః = ముద్రిక నొసంగుట యను భగవదనుజ్ఞ లభించినపిమ్మట; శత్రుకర్శనః = "గు" శబ్దస్త్వంధకారస్స్యాత్, "రు" శబ్ద స్తన్నిరోధకః.

అంధకార నిరోధిత్వా ద్గురు రిత్యభి దీయతే" అను ప్రమాణము ననుసరించి అజ్ఞానరూప శత్రునివర్తన శీలుడైన గురువు, చారణా చరితే పథి = చారయంతి ఆచారయంతి ధర్మాన్ ఇతి చారణాః, పూర్వాచార్యులు; (వారిచే) ఆచరితే = అనుసరింపబడిన, పథి = మార్గమునందు, "మహాజనో యేన గత స్సపంథాః" అను సూక్తి ననుసరించి ధర్మముల నాచరింపచేయు నట్టి పూర్వాచార్యులు నడచునట్టి మార్గమున; రావణసీతాయాః = "రావయతి, అసత్ప్రలాపాన్ కారయతీతి రావణః, అవివేకః ఇత్యర్థః" అనగా అసత్ప్రలాపములు, గావించునట్టి అవివేకముచే స్వాధీనము చేసుకొనబడినట్టి; సీతాయాః = అనాది భగవత్పరతంత్రుడైన, జీవునియొక్క, ఇచ్చట 'సీత' యను పదమువలన అయోనిజత్వము, స్త్రీలింగముచేత పారతంత్ర్యమును చెప్పబడినది, ('స్త్రీప్రాయ మితరత్సర్వం' అనగా, భగవంతునికన్న వేరైనదంతయును స్త్రీ ప్రాయమే అని సాంప్రదాయము.) పదం = స్థానమును, సంసార మండలమును. లేక "శ్లో॥ విష్ణోః కటాక్షశ్చాద్వేషః ఆభిముఖ్యంచ సాత్త్వికైః, సంభాషణం షడేతాని హ్యాచార్య ప్రాప్తిహేతవః" అని చెప్పబడిన రీతిగా, ఆచార్య ప్రాప్తికి హేతువైన సాత్త్విక సంభాషణాది చిహ్నములు; లేక 'పదం' అను పదమునకు, ప్రయత్న మనియు అర్థమున్నది కాబట్టి ఏ జీవునికి భగవత్ప్రాప్తి కొఱకు, ప్రయత్నము గలదో, వానిని, అన్వేష్టుం = వెదకి తెలుసుకొనుటకు, ఇయేష = కోరెను

"చారణాచరితే పథి, పదం అన్వేష్టుం, ఇయేష" = హనుమంతు డాకాశమునందు గూడ సీతమ్మ ఉనికిని వెదుకగోరెను. దీనినిబట్టి హనుమంతునకు ఆకాశమునందు గూడ స్వేచ్ఛగా తిరుగ గల సామర్థ్యమును, బుద్ధి చాతుర్యమును, గలవని చెప్పబడుచున్నది. దీనిచేత శిష్యుడుండు ప్రదేశము వెదకుటయందు ఆసక్తి గల గురువుయొక్క స్వరూపము చెప్పబడుచున్నది.

ఈ శ్లోకమునకు పూర్వము పదునొకండువేల శ్లోకములు ముగిసినవి. ఈ శ్లోకము పండ్రెండవ వేయి యొక్క మొదటి శ్లోకము. ఇందు గాయత్రీ మంత్రముయొక్క పండ్రెండవ అక్షరము ప్రయుక్తమైనది. అది పండితులకు విదితము.

మహేశ్వర తీర్థీయము :- వెనుకటి కాండమున, "జగామ లంకాం మనసా మనస్వీ" అని మానసికమైన గమనమును కవి చెప్పి ప్రస్తుతము శారీరక గమనమునకు ఉద్యుక్తు డగుచున్నట్లు తెలుపుచున్నాడు. ఈ శ్లోకముయొక్క నాల్గవ అక్షరము 'వ' అనునది గాయత్రీ మంత్రము యొక్క పండ్రెండవ అక్షరము.

రామాయణ శిరోమణి:- జాంబవంతుడు హనుమను సాగర తరణమునకై ప్రోత్సహించిన తరువాత వృత్తాంతమును కవి ఇచట చెప్పుచున్నాడు. తతః = తన పరాక్రమమును జ్ఞాపకము చేసిన పిమ్మట.

రామానుజీయము - వెనుకటి కిష్కింధా కాండముయొక్క చివరి సర్గమున చెప్పిన లంకాగమన కథనము కేవలము మానసికమైనది. ఇచ్చట చెప్పబడునది శారీరక గమన వృత్తాంతము.

వాసుదాస స్వామి:- ఈ కాండమునందు ఆత్మావలోకన తత్పరు డైన యోగిచర్యయు, ఆత్మచేయు భగవదనుసంధాన విధము, ఆత్మ దర్శనము గల యోగి దేహాభిమాన త్యాగమును ధ్వనితము.

ఈ కాండము 'త'కారముతో ప్రారంభమై, 'త'కారముతోడనే ముగిసినది. ఇది 'తత్' అనుదానిని బోధించుచున్నది.

శ్లో॥ త ది త్యనభిసంధాయ ఫలం యజ్ఞ తపః క్రియాః
దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్షకాంక్షిభిః.

భగవద్గీత-17 అ-25 శ్లో

తా॥ మోక్షమును గోరువారు వేరుఫలమును గోరక 'తత్' అని ఉచ్చరించి అనేకవిధములైన యజ్ఞములు, దానములు, తపః క్రియలును చేయుచున్నారు.

సుందరకాండ పఠనమువలన భుక్తి ముక్తులు కలుగును. మానవుడు దీనిని భక్తియుతముగా పఠించవలెను. అర్థము తెలియక మనస్సు రంజిల్లదు. మనసు రంజిల్లక భక్తి కుదురదు. కావున దీనిని అర్థయుతముగానే చదువవలెను.

శ్లో॥ దుష్కరం నిష్ప్రతి ద్వంద్వం చికీర్షన్ కర్మ వానరః,
సముదగ్ర శిరోగ్రీవో గవాంపతి రి వాబభౌ. 2

పదచ్ఛేదము:- దుష్కరం - నిష్ప్రతిద్వంద్వం - చికీర్షన్ - కర్మ - వానరః; సముదగ్ర శిరోగ్రీవః-గవాం-పతిః-ఇవ-ఆబభౌ

అన్వయ క్రమము.- వానరః దుష్కరం నిష్ప్రతిద్వంద్వం కర్మ చికీర్షన్ సముదగ్ర శిరోగ్రీవః గవాంపతిః ఇవ ఆబభౌ.

ప్రతిపదార్థము:- వానరః = హనుమంతుడు, దుష్కరం = కఠినమైన, కర్మ = కార్యమును, నిష్ప్రతిద్వంద్వం = ఎదురులేనిరీతిగా, చికీర్షన్ = చేయగోరుచు, సముదగ్ర శిరోగ్రీవః = మీదికి చాచిన తలయును మెడయును గల, గవాం పతిః ఇవ = అబోతువలె, ఆ బభౌ = మిక్కిలి ప్రకాశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము:- నిష్ప్రతి ద్వంద్వం - సహాయాంతర రహితముగా. లేక ప్రతిబంధక రహితముగా.

భూషణము:- నిష్ప్రతి ద్వంద్వం - ఎదురు లేనట్టినదిగాను, అనితర సాధ్యముగాను

తా॥ మిక్కిలి కష్టమైనదియిని, ఇతరు లెవ్వరికిని సాధ్యముగాని రీతిగా చేయబూని, సముద్రమును దాటుటకు ఉద్యుక్తుడైన హనుమంతుడు, తన పరాక్రమాతిశయముతో శిరస్సును మెడను మీదికి ఎత్తి, ఉన్నతమైన శిరస్సు మెడయును గల వృషభరాజమువలె, ప్రకాశించెను.

శ్లో॥ అథ వైడూర్య వర్ణేషు శాద్వలేషు మహాబలః,
ధీర స్సలిల కల్పేషు విచచార యథాసుఖమ్. 3

పదచ్ఛేదము:- అథ - వైడూర్యవర్ణేషు - శాద్వలేషు - మహాబలః - ధీరః - సలిల కల్పేషు - విచచార - యథా సుఖమ్.

అన్వయక్రమము:- అథ, మహాబలః, ధీరః, (సః) వైడూర్యవర్ణేషు సలిల కల్పేషు యథా సుఖం విచచార

ప్రతిపదార్థము:- అథ = అంతట, మహాబలః = మహా బలాఢ్యుడును, ధీరః = మహాధీరుడును అగు, సః = ఆ హనుమంతుడు, వైడూర్యవర్ణేషు = వైడూర్య వర్ణము కలిగినట్టియు, సలిల కల్పేషు = నీటివలె నున్నట్టియును, శాద్వలేషు = పచ్చికబయళ్ళయందు, యథాసుఖం = సుఖముగా, విచచార = సంచరించెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

భూషణము - సలిల కల్పేషు = వైడూర్య వర్ణము, కలిగియుండుటచే ఆచ్చటి పచ్చికబయళ్ళు నీళ్ళవలె గోచరించెను జలభ్రాంతిని కల్పించుట. వైడూర్య రత్నమునకు, సహజమైన లక్షణము

రామానుజీయము:- వైడూర్యవర్ణము - ఆకుపచ్చ వర్ణముతో కూడిన శుక్లవర్ణము శాద్వలములు సలిలములవలె కనిపించుటకు హేతువు అందలి శైత్యము, మార్దవము, మొదలగు లక్షణములచేతనే.

తా॥ కడు బలవంతుడును, ధైర్యవంతుడును అగు హనుమంతుడు మరకతచ్ఛాయ కలిగి నీటివలె మెఱయుచున్న అచ్చటి పచ్చికబయళ్ళ యందు కొద్దికాలము స్వేచ్ఛగా ఇటునటు తిరిగెను.

శ్లో॥ ద్విజా న్విత్రాసయన్ ధీమా నురసా పాదపాన్ హరన్,
మృగాంశ్చ సుబహూన్ నిఘ్నన్ ప్రవృద్ధ ఇవ కేసరీ. 4

పదచ్ఛేదము :- ద్విజాన్ - విత్రాసయన్ - ధీమాన్ - ఉరసా - పాదపాన్ - హరన్ - మృగాన్ - చ - సుబహూన్ - నిఘ్నన్-ప్రవృద్ధః- ఇవ - కేసరీ

అన్వయక్రమము:- ధీమాన్ (సః), ద్విజాన్ విత్రాసయన్ ఉరసా పాదపాన్ హరన్, సుబహూన్ మృగాన్ నిఘ్నన్ చ ప్రవృద్ధః కేసరీ ఇవ విచచార.

ప్రతిపదార్థము - ధీమాన్ = ధీశాలియైన హనుమః ద్విజాన్ విత్రాసయన్ = పక్షులను భయపెట్టుచు, ఉరసా = రొమ్ముతో, పాదపాన్ హరన్ = వృక్షములను కూల్చుచు, సుబహూన్ మృగాన్ = పెక్కు మృగములను, నిఘ్నన్ చ = సంహరించుచును, ప్రవృద్ధః కేసరీ ఇవ = విజృంభించిన సింహామువలె, విచచార = సంచరించెను.

తా॥ ధీశాలియైన హనుమంతుడు, అచట పక్షులను భయపెట్టుచు, తన రొమ్ముతో, వృక్షములను కూల్చుచు, పెక్కు మృగములను సంహరించుచు, చెలరేగిన సింహామువలె సంచరించెను.

శ్లో॥ నీలలోహితమాంజిష్ఠ పత్రవర్ణై స్సితాసితైః.
స్వభావ విహితై శ్చిత్రై ర్ధాతుభి స్సమలంకృతమ్. 5

శ్లో॥ కామరూపిభి రావిష్ట మభీక్ష్ణం సపరిచ్ఛదైః.
యక్షకిన్నర గన్ధర్వై ర్దేవకల్పైశ్చ పన్నగైః. 6

శ్లో॥ స తస్య గిరివర్యస్య తలే నాగవరాయుతే.
తిష్ఠన్ కపివర స్తత్ర హ్రదే నాగ ఇ వాబభౌ. 7

పదచ్ఛేదము:- నీల లోహిత మాంజిష్ఠ పత్రివర్ణైః-సితాసితైః - స్వభావవిహితైః - చిత్రైః - ధాతుభిః - సమలంకృతమ్.

కామరూపిభిః - ఆవిష్టం - అభీక్ష్ణం - సపరిచ్ఛదైః - యక్షకిన్నర గంధర్వైః - దేవకల్పైః - చ - పన్నగైః - సః - తస్య - గిరివర్యస్య - తలే - నాగవరాయుతే - తిష్ఠన్ - కపివరః - తత్ర - హ్రదే - నాగః - ఇవ - ఆబభౌ.

అన్వయక్రమము:- నీల లోహిత మాంజిష్ఠ పత్రివర్ణైః సితాసితైః స్వభావవిహితైః చిత్రైః ధాతుభిః సమలంకృతం, సపరిచ్ఛదైః కామరూపిభిః యక్షకిన్నర గంధర్వైః దేవకల్పైః పన్నగైశ్చ అభీక్ష్ణం యత్ ఆవిష్టం: నాగవరాయుతే తస్య గిరివర్యస్య తలే తిష్ఠన్ (సః) కపివరః హ్రదే నాగః ఇవ ఆబభౌ

ప్రతిపదార్థము.- నీల లోహిత మాంజిష్ఠ పత్రివర్ణైః = నలుపు. ఎరుపు, పసుపుపచ్చ, ఆకుపచ్చ రంగులు కలిగినట్టియు: సితాసితైః = తెలుపు, నలుపు రంగులు కలిగినట్టియు-స్వభావ విహితైః = స్వతస్సిద్ధములైన

రంగులతో ఒప్పుచున్నదియును అగు. చిత్రైః ధాతుభిః = వివిధ వర్ణములు గల మణి శిలాది ధాతువులచే, సమలంకృతం = అలంకరింపబడినట్టియును: సంవిప్పదైః = అలంకరించుకొన్నట్టివారును, కామరూపిభిః = కామరూపు లైనట్టివారును అగు; యక్షకిన్నర గంధర్వైః = యక్షులచేతను, కిన్నరుల చేతను, గంధర్వుల చేతను; దేవకల్పైః పన్నగైశ్చ = దేవతలతో సమాను లైన నాగులచేతను, అభీక్ష్ణం = మిక్కిలిగా (యత్ = ఏ ప్రదేశము) ఆవిష్టం = నిండియున్నదో, నాగవరాయుతే = నాగశ్రేష్ఠములతో నిండిన, తస్య గిరివరస్య తలే = ఆ గిరిరాజము యొక్క చరియపై, తిష్ఠన్ = నిలచిన వాడై, (సః) కపివరః = ఆ హనుమంతుడు, హ్రదే నాగః ఇవ = మడుగు నందు మదగజమువలె, అబభౌ = మిక్కిలి ప్రకాశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - ఇచ్చట పర్వతమునందు తటాక సామ్యము శ్యామ వర్ణముచేత మాత్రమే. 'పత్రపర్ణ' - 'పద్మవర్ణము' అని పాఠాంతరము స్వభావ విహితైః - స్వభావసిద్ధైః అని పాఠాంతరము.

తాత్పర్యము:- నలుపు, ఎరుపు, పసుపుపచ్చ, ఆకుపచ్చ వన్నెలు కల్గినట్టియును, చిత్రము లైనట్టియు, స్వభావసిద్ధము లైనట్టియు, మణి శిలాది ధాతువులచే అలంకరింపబడినట్టియు, కామరూపులును అలంకృతులు నగు యక్ష కిన్నర గంధర్వుల చేతను, దేవతలతో సమానులగు నాగుల చేతను నిండినట్టి ఆ మహేంద్రగిరియొక్క చరియపై నిలచి హనుమంతుడు పెద్ద మడుగునందున్న ఏనుగువలె ప్రకాశించెను.

శ్లో॥ స సూర్యాయ మహేంద్రాయ పవనాయ స్వయంభువే,
భూతేభ్య శ్చాంజలిం కృత్వా చకార గమనే మతిమ్. 8

పదచ్ఛేదము.- సః - సూర్యాయ - మహేంద్రాయ - పవనాయ - స్వయంభువే - భూతేభ్యః-చ-అంజలిం కృత్వా-చకార-గమనే-మతిమ్

అన్వయక్రమము:- సః సూర్యాయ మహేంద్రాయ పవనాయ స్వయంభువే భూతేభ్యశ్చ అంజలిం కృత్వా గమనే మతిం చకార.

ప్రతిపదార్థము.- సః - ఆ హనుమంతుడు, సూర్యాయ = సూర్యునకును, మహేంద్రాయ = దేవేంద్రునకును, పవనాయ = వాయుదేవునకును, స్వయంభువే = బ్రహ్మకును, భూతేభ్యశ్చ = భూతములకును, (అనగా పంచమహా భూతములకును) అంజలిం కృత్వా = ప్రణమిల్లి; గమనే మతిం చకార = పయనమున కుద్యుక్తు డాయెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము:- స్వయంభువే పవనాయ = తన జ్ఞానముచే యోగి బృందమును పావనము చేయునట్టి, ప్రత్యక్ తత్వభూతుడైన భగవంతుడైన రామునకును, ఈ స్తుతిచేత సకలవిఘ్న నివారణకొఱకై ఇష్టదేవతా ప్రార్థన పూర్వకముగనే యాత్ర సలుపవలయునను సదాచారము ఇచ్చట బోధింపబడినది.

'పవన' శబ్దమునకు ఈ శ్లోకమున శ్రీరాముడనియును, మీది శ్లోకమున వాయుదేవుడనియును విశేషణ భేదముచే అర్థము గ్రహింపవలెను

తాత్పర్యము - అంతట హనుమంతుడు తన గురువగు సూర్యునకును మహేంద్రునకును, వాయుదేవునకును, బ్రహ్మకును, పంచ మహాభూతములకును అంజలి ఘటించి పయనమున కుద్యుక్తు డాయెను.

శ్లో॥ అంజలిం ప్రాఙ్ముఖః కుర్వన్ పవనా యాత్మయోనయే,
తతోఽభివ వృధే గంతుం దక్షిణో దక్షిణాం దిశమ్. 9

పదచ్ఛేదము:- అంజలిం - ప్రాఙ్ముఖః - కుర్వన్ - పవనాయ - ఆత్మయోనయే - తతః-అభివవృధే - గంతుం-దక్షిణః - దక్షిణాం-దిశమ్.

అన్వయక్రమము:- ప్రాఙ్ముఖః ఆత్మయోనయే పవనాయ అంజలిం కుర్వన్ తతః దక్షిణః (సః) దక్షిణాం దిశం గంతుం అభివవృధే.

ప్రతిపదార్థము:- ప్రాఙ్ముఖః = తూర్పున కభిముఖుడై; ఆత్మయోనయే పవనాయ = తన జనకుడగు వాయుదేవునకు; అంజలిం కుర్వన్ = దోసిలి ఒగ్గినవాడై (ప్రణమిల్లుచు) తతః = పిమ్మట; దక్షిణః (సః) = సమర్థుడైన ఆ ఆంజనేయుడు, దక్షిణాం దిశం గంతుం = దక్షిణ దిక్కు మొగముగా పోవుటకు; అభివవృధే = శరీరమును పెంచుకొనెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

గోవిందరాజీయము:- హనుమంతుడు దక్షిణ దిక్కుగనే నిలచి తన అంజలిని మాత్రము తూర్పు దిక్కునకు త్రిప్పి నమస్కరించెను.

తాత్పర్యము:- సమర్థుడైన హనుమ ప్రాఙ్ముఖముగా తిరిగి తన తండ్రియైన వాయుదేవునకు ప్రణమిల్లుచు పిమ్మట దక్షిణ దిశగా పయనింపగోరి తన శరీరమును చక్కగా పెంచుకొనెను.

శ్లో॥ ప్లవంగ ప్రవరై ర్దృష్టః ప్లవనే కృతనిశ్చయః,
వవృధే రామ వృద్ధ్యర్థం సముద్ర ఇవ పర్వసు. 10

పదచ్ఛేదము .- ప్లవంగ ప్రవరైః - దృష్టః - ప్లవనే - కృత నిశ్చయః - వవృధే - రామ వృద్ధ్యర్థం - సముద్రః - ఇవ - పర్వసు.

అన్వయక్రమము:- ప్లవంగ ప్రవరైః దృష్టః ప్లవనేకృత నిశ్చయః (సః) పర్వసు సముద్రః ఇవ రామవృద్ధ్యర్థం వవృధే.

ప్రతిపదార్థము:- ప్లవంగ ప్రవరైః = వానర వీరులచే, దృష్టః = దర్శింపబడుచున్నవాడై ; ప్లవనే = సముద్ర లంఘమునందు, కృతనిశ్చయః (సః) = స్థిరనిశ్చయము కల్గిన ఆ హనుమంతుడు, పర్వసు సముద్రః ఇవ = పూర్ణిమాది పర్వములందు సముద్రమువలె, రామవృద్ధ్యర్థం = శ్రీరాముని కార్యసాధనముకొఱకు; వవృధే = శరీరమును పెంచుకొనెను

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము:— 'రామ వృద్ధర్థ్యం' = రామాభ్యుదయము కొఱకు;

భూషణము:- 'రామ వృద్ధర్థ్యం' = రాముని ప్రయోజనమును గూర్చి,

తాత్పర్యము:— వానరవీరులు తనను చూచుచుండగా, సాగరమును లంఘింప నిశ్చయించినవాడై హనుమంతుడు రాముని వృద్ధిని కోరుచు పర్వకాలమునందు పొంగునట్టి సముద్రమువలె తన శరీరమును పెంచుకొనెను.

శ్లో॥ నిశ్రప్రమాణ శరీరస్సన్ లిలంఘయిషు రర్ణవమ్,
బాహుభ్యాం పీడయామాస చరణాభ్యాం చ పర్వతమ్ ॥

పదచ్ఛేదము:— విష్ప్రమాణ శరీరః - సన్ - లిలంఘయిషుః - అర్ణవం - బాహుభ్యాం - పీడయామాస - చరణాభ్యాం-చ-పర్వతమ్.

అన్వయక్రమము:— అర్ణవం లిలంఘయిషుః (సః) విప్రమాణ శరీరః (సన్) బాహుభ్యాం చరణాభ్యాం చ పర్వతం పీడయామాస

ప్రతిపదార్థము:— అర్ణవం = సముద్రమును; లిలంఘయిషుః సః = లంఘింప కోరినట్టి ఆ హనుమః నిష్ప్రమాణ శరీరః (సన్) = అపరిమిత

మైన దేహము గలవాడై: బాహుభ్యాం = చరణాభ్యాంచ = రెండు పాదములతోడను రెండు చేతులతోడను, పర్వతం పీడయామాస = పర్వతమును అదిమెను

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయము

రామాయణ శిరోమణి:- 'బాహుభ్యాం' - వానరుడు కాబట్టి తన పాదములను చేతులనుగూడ లంఘనమున కుపయోగించెను.

తాత్పర్యము:- తన శరీరమును అపరిమితముగా పెంచి, సముద్రమును లంఘింప కోరినవాడై హనుమంతుడు తన చేతులతోను. పాదములతోను ఆ పర్వతమును బలముగా అదిమెను.

శ్లో॥ స చ చాలా చలశ్చాపి ముహూర్తం కపి పీడితః,
తరూణాం పుష్పితాగ్రాణాం సర్వం పుష్పమశాతయత్. 12

పదచ్ఛేదము:- సః-చచాల - అచలః - చ - అపి-ముహూర్తం - కపిపీడితః - తరూణాం - పుష్పితాగ్రాణాం - సర్వం-పుష్పం-అశాతయత్

అన్వయక్రమము:- అచలశ్చాపి సః కపి పీడితః (సన్) ముహూర్తం చచాల.పుష్పితాగ్రాణాం తరూణాం సర్వం పుష్పం అశాతయత్.

ప్రతిపదార్థము:- అచలశ్చ అపి = సహజముగా చలన రహితమైనదై నప్పటికిని: సః = ఆ పర్వతము, కపిపీడితః = (సన్) = హనుమంతునిచే పీడింపబడినదై: ముహూర్తం = రెండు క్షణముల కాలము చచాల = కంపించెను. పుష్పితాగ్రాణాం తరూణాం = పూచియున్న వృక్షములయొక్క, సర్వం పుష్పం = పుష్ప సమూహము నంతను, అశాతయత్ = రాల్చివేసెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము:— 'అశాతయత్' - కొండయే పాదఘట్టనవల్ల పుష్పములను రాల్చెను.

తాత్పర్యము:— సహజముగా అచలమయ్యును ఆ పర్వతము హనుమంతునిచే పీడింపబడి అప్పుడు ముహూర్త కాలము చలించెను. పుష్పించియున్న వృక్షజాలములపై నున్న పుష్పములన్నియును వెంటనే రాలిపోయెను.

శ్లో॥ తేన పాదపముక్తేన పుష్పౌఘేణ సుగంధినా,
సర్వతః సంవృతశ్శైలో బభౌ పుష్పమయో యథా. 13

పదచ్ఛేదము:— తేన - పాదపముక్తేన - పుష్పౌఘేణ-సుగంధినా-సర్వతః - సంవృతః - శైలః - బభౌ - పుష్పమయః - యథా.

అన్వయక్రమము:- పాదపముక్తేన సుగంధినా తేన పుష్పౌఘేణ సర్వతః సంవృతః (సః) శైలః పుష్పమయో యథా బభౌ.

ప్రతిపదార్థము:- పాదప ముక్తేన = చెట్లనుండి రాలిన, సుగంధినా = పరిమళవంతమైన, తేనపుష్పౌఘేణ = ఆ పువ్వుల సమూహముచే; సర్వతః సంవృతః = అంతటను కప్పబడియున్నట్టి, సశైలః = ఆమహేంద్ర పర్వతము, పుష్పమయో యథా = పువ్వుల కొండవలె, బభౌ = ప్రకాశించెను.

తాత్పర్యము:— చెట్లనుండి రాలిన సువాసనలు గల ఆ పూల రాశిచే నిండుగా కప్పడినదై యా మహేంద్రగిరి ఒకానొక పుష్ప పర్వతము వలె ప్రకాశించెను.

శ్లో॥ తేన చోత్తమ వీర్యేణ పీడ్యమానస్స పర్వతః,
సలిలం సంప్ర సుస్రావ మదం ను త్త ఇవ ద్విపః. 14

పదచ్ఛేదము:- తేన - చ - ఉత్తమ వీర్యేణ - పీడ్యమానః - సః - పర్వతః - సలిలం - సంప్రసుస్రావ - మదం - మత్తః - ఇవ - ద్విపః

అన్వయ క్రమము:- ఉత్తమ వీర్యేణ తేన పీడ్యమానః స పర్వతః మత్తద్విపః మదం ఇవ సలిలం సంప్రసుస్రావ.

ప్రతిపదార్థము:- ఉత్తమ వీర్యేణ తేన = మహావీరుడైనట్టి యా హనుమచే: పీడ్యమానః స పర్వతః = పీడింపబడినట్టి ఆ పర్వతము: మత్తః ద్విపః = మదించినట్టి ఏనుగు, మదం ఇవ = మదజలమునువలె: సలిలం సంప్రసుస్రావ = నీటిని వెడల గ్రక్కెను.

తాత్పర్యము:— బలాఢ్యుడైన హనుమంతునిచే పీడింపబడిన యా పర్వతము మదించిన ఏనుగు మదజలమును స్రవింపజేసినట్లు జలధారలను స్రవింపజేసెను.

శ్లో॥ పీడ్యమానస్తు బలినా మహేంద్రస్తేన పర్వతః,
రీతీ ర్నిర్వ ర్తయామాస కాంచనాంజన రాజతీః. 15

పదచ్ఛేదము:- పీడ్యమానః - తు - బలినా - మహేంద్రః - తేన - పర్వతః - రీతీః - నిర్వర్తయామాస - కాంచనాంజన రాజతీః.

అన్వయ క్రమము;- బలినా తేన పీడ్యమానః మహేంద్రః పర్వతః కాంచనాంజన రాజతీః రీతీః నిర్వర్తయామాస

ప్రతిపదార్థము - బలినాతేన = మహాబలాఢ్యుడైన ఆ హనుమచే: పీడ్యమానః పీడింపబడుచున్నదై, (సః) మహేంద్రః పర్వతః = ఆ మహేంద్రి పర్వతము: కాంచనాంజన రాజతీః = బంగారము కాటుక

వెండి అను వానియొక్క: రీతీః = మెరపులను నిర్వర్తయామాస = ప్రకాశింపజేసెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము:- ఆయా రంగులు గల జలధారలను ప్రసరింపజేసెను. ఆ వర్ణములు వాటి వాటి క్రిందనున్న రాళ్ళచే కలిగెను.

భూషణము:- కాంచనాంజన రజతవర్ణములైన శిలలు బ్రద్దలై వచ్చిన నీరు అట్లు వేరు వేరు రంగులతో చూపట్టెను (రీతీఃకి బదులుగా ధారాః యని పాఠాంతరము.)

తాత్పర్యము:— బలశాలియైన హనుమపీడింపగా ఆ పర్వతమున బంగారు రాళ్ళు వెండి కాటుక రాళ్ళు పగిలి ఆయా ధాతువులయొక్క వివిధ వర్ణములు గల జలధారలను చిమ్ముచుండెను.

శ్లో॥ ముమోచ చ శిలాశ్శైలో విశాలా స్సమన శ్శిలాః,
మధ్యమే నార్చిషా జుష్టో ధూమరాజీ రివాఽనలః. 16

పదచ్ఛేదము:- ముమోచ - చ - శిలాః - శైలః - విశాలాః - సమనశ్శిలాః - మధ్యమేన - అర్చిషా - జుష్టః - ధూమరాజీః - ఇవ - అనలః

అన్వయక్రమము:- శైలః సమనశ్శిలాః విశాలాః శిలాః మధ్యమేన అర్చిషా జుష్టః అనలః ధూమరాజీః - ఇవ - ముమోచ.

ప్రతిపదార్థము:- (సః) శైలః = (ఆ) మహేంద్రపర్వతము. సమనశ్శిలాః = మణి శిలలతో కూడినట్టి: విశాలాః శిలాః = పెద్ద పెద్ద శిలలను: మధ్యమేన అర్చిషా జుష్టః = నడుమ జ్వాలలు కలిగినట్టి: అనలః = అగ్ని, ధూమరాజీః ఇవ = ధూమ సముదాయములనువలె: ముమోచ = వెడలగ్రక్కుచుండెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

భూషణము :- మధ్యమునగల జ్వాలయే, పొగను వెదజిమ్మును. పార్శ్వమున జ్వాల యున్నప్పుడు, ధూమము వెలువడదు.

మహేశ్వర తీర్థులు – "మధ్యమేన అర్చిషాజుష్టః" అనగా మధ్యమజ్వాలతో నిండినది. మొత్తము అగ్నిజ్వాలలు ఏడు. అగ్నిచేపుడు సప్తజిహ్వుడు. కాళీ, కరాళీ, విస్ఫులింగినీ, ధూమ్రవర్ణా, విశ్వరుచిః, లోహితా, మనోజవా, అను సప్తనామములు గలవి. ఇందు మధ్యమజ్వాలకు, ధూమ్రవర్ణయని పేరు)

తాత్పర్యము :- కాళి, కరాళి, విస్ఫులింగిని, ధూమ్రవర్ణ, విశ్వరుచి, లోహిత, మనోజవ యను సప్తనామములు గల సప్తజిహ్వలలో, నడిమిదైన ధూమ్రజ్వాలతో, కూడిన అగ్నినుండి, పొగల వరుసలు బయలువెడలు నట్లు, హనుమంతుడు కదిలించుటచే ఆ మహేంద్ర పర్వతమునుండి, మణిశిల మున్నగు పచ్చని గైరిక ధాతువులు, నల్లని శిలలు, బయలు వెడలెను.

శ్లో॥ గిరిణా పీడ్యమానేన పీడ్యమానాని సర్వతః
గుహావిష్టాని భూతాని వినేదుర్వికృతైః స్వరైః 17

పదచ్ఛేదము :- గిరిణా - పీడ్యమానేన - పీడ్యమానాని - సర్వతః - గుహావిష్టాని - భూతాని - వినేదుః - వికృతైః - స్వరైః

అన్వయక్రమము :- పీడ్యమానేన, (తేన) గిరిణా, సర్వతః, పీడ్యమానాని, గుహావిష్టాని, భూతాని, వికృతైః, స్వరైః, వినేదుః.

ప్రతిపదార్థము — పీడ్యమానేన (తేన) గిరిణా = పీడింపబడు చున్న ఆ పర్వతముచే, సర్వతః = అన్ని మూలలయందును, పీడ్యమానాని = పీడింపబడుచున్నట్టి; గుహావిష్టాని = గుహలలోపల నున్నట్టి; భూతాని = భూతములు, వికృతైఃస్వరైః = వికృతములైన ధ్వనులతో, వినేదుః = ఆక్రోశించినవి.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము — 'గిరినా'కు బదులుగా, "హరిణా" యని పాఠాంతరము. అనగా కపివరునిచేత; "భూతాని" అను పదమునకు బదులుగా, "సత్త్వాని" అని పాఠాంతరము. అనగా, ప్రాణులు అని అర్థము.

గోవిందరాజీయము.— 'వికృతైః' = దైన్యవ్యంజకములైనట్టి, స్వరములచే.

తాత్పర్యము :— ఆ పర్వతమట్లు పీడింపబడగా, అందలి గుహలలోని వివిధములైన ప్రాణులు, పంచభూతములును, బాధనొందినవై, వికృతములైన స్వరములతో, మిక్కిలిగా, ఘోషపెట్టెను.

శ్లో॥ స మహాసత్త్వ సన్నాదః శైలపీడా నిమిత్తజః,
పృథివీం పూరయామాస దిశశ్చోపవనాని చ. 18

పదచ్ఛేదము :— సః – మహాసత్త్వ సన్నాదః – శైలపీడా నిమిత్తజః – పృథివీం – పూరయామాస – దిశః – చ – ఉపవనాని – చ.

అన్వయక్రమము :— శైలపీడా నిమిత్తజః, స మహాసత్త్వ సన్నాదః, పృథివీం, దిశశ్చ, ఉపవనానిచ, పూరయామాస.

ప్రతిపదార్థము :- శైలపీడా నిమిత్తజః = పర్వతముయొక్క పీడనము వలన జనించినట్టి; స మహాసత్త్వసన్నాదః = ఆ మహా సత్త్వముల ఆక్రోశము, పృథివీం = భూమండలమును, దిశశ్చ = (సమస్త) దిక్కులను, ఉపవనానిచ = (అన్ని) ఉద్యానవనములను, పూరయామాస = నింపివైచెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – 'మహాసత్త్వ సన్నాదః'-'మహాన్‌సత్వసన్నాదః' అని పాఠాంతరము.

గోవిందరాజీయము :- మహాసత్త్వాః = మహాభూతాః

మహేశ్వర తీర్థులు :- మహాసత్త్వాః = మహాజంతువులు.

తాత్పర్యము – ఆ పర్వత పీడనము వలన గలిగినట్టి భూతములయొక్క ఘోషము, భూమి అంతయునునిండి సకలదిక్కుల యందును, ఉద్యానవనములయందును, వ్యాపించెను.

శ్లో॥ శిరోభిః పృథుభిః సర్పా వ్యక్తస్వస్తిక లక్షణైః
వమంతః పావకం ఘోరం దదంశుర్దశనైశ్శిలాః 19

పదచ్ఛేదము – శిరోభిః – పృథుభిః – సర్పాః – వ్యక్తస్వస్తికలక్షణైః – వమంతః – పావకం – ఘోరం – దదంశుః – దశనైః – శిలాః –

అన్వయక్రమము :- సర్పాః, వ్యక్తస్వస్తిక లక్షణైః, పృథుభిః, శిరోభిః, ఘోరం, పావకం, వమంతః, దశనైః, శిలాః, దదంశుః.

ప్రతిపదార్థము :- సర్పాః-(ఆ పర్వతమునందలి) సర్పములు వ్యక్త స్వస్తికలక్షణైః = కనబడుచున్న స్వస్తిక చిహ్నములుగల, పృథుభిః శిరోభిః = విశాలమైన పడగలచే, ఘోరం పావకం వమంతః = భీకరమైన అగ్నిని గ్రక్కుచున్నవై, దశనైః = (తమ) కోరలచే; శిలాః = (ఆ కొండలమీది) రాతిబండలను దదంశుః = కాటు వేయసాగెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- స్వస్తికః = పడగపైనున్న నల్లనిరేఖ,

దదంశుః = తమ పీడచేకలిగిన కోపమువలన కరచినవని భావము.

గోవిందరాజీయము :- స్వస్తిక మనగా, పాము పడగపై కనబడెడి అర్థచంద్రాకారముతో నుండు గుర్తు.

తాత్పర్యము :- స్వస్తిక చిహ్నములతో గూడిన తమ పెద్ద పడగలతో నిప్పులను గ్రక్కుచు, సర్పములు తమ కోరలచే శిలలను గాఢముగా కరచెను.

శ్లో॥ తాస్తదా సవిషైర్దష్టాః కుపితైస్తైర్మహాశిలాః ।
జజ్వలుః పావకోద్దీప్తాః బిభిదుశ్చ సహస్రధా॥ 20

పదచ్ఛేదము :- తాః - తదా - సవిషైః - దష్టాః - కుపితైః - మహాశిలాః - జజ్వలుః, పావకోద్దీప్తాః - బిభిదుః - చ - సహస్రధా.

అన్వయక్రమము :- సవిషైః, కుపితైః తైః దష్టాః, తాః మహాశిలాః, పావకోద్దీప్తాః, జజ్వలుః; సహస్రధా - బిభిదుశ్చ.

ప్రతిపదార్థము :- సవిషైః = విషముతోగూడినట్టియును, కుపితైః = క్రోధము నొందియున్నవియునగు తైః = ఆ సర్పములచే,

దష్టాః = కాటు వేయబడినట్టి; తాః మహాశిలాః = ఆ పర్వతమునందలి మహాశిలలు; పావకోద్దీప్తాః = అగ్నిచే రగుల్కొల్పబడినవై, జజ్వలుః = ప్రజ్వలించినవి. సహస్రధా = వేయిముక్కలుగా విభిదుశ్చ = బ్రద్దలై పోయినవి గూడను.

తాత్పర్యము :- ఆ విషసర్పములచే, కఱువబడిన ఆ శిలలు రగులుకొని మండెను. మఱియును అవి, వేయి తునకలుగా ఛిన్నములైనవి గూడను.

శ్లో॥ యాని చౌషధజాలాని తస్మిన్ జాతాని పర్వతే।
విషఘ్నాన్యపి నాగానాం న శేకు శ్శమితుం విషమ్॥

పదచ్ఛేదము :- యాని - చ - ఔషధజాలాని - తస్మిన్ - జాతాని - పర్వతే - విషఘ్నాని - అపి - నాగానాం - న - శేకుః - శమితుం - విషమ్.

అన్వయక్రమము :- తస్మిన్ పర్వతే జాతాని ఔషధజాలాని యాని (సంతి) - (తాని) విషఘ్నాని అపి, నాగానాం విషం - శమితుం న శేకుః.

ప్రతిపదార్థము: - తస్మిన్ పర్వతే = ఆ మహేంద్రపర్వతమునందు, జాతాని = మొలచినట్టి, యాని ఔషధజాలాని (సంతి) ఏ యోషధుల సమూహములున్నవో (తాని = అవి) విషఘ్నాని అపి = విష సంహారకములైనప్పటికిని, నాగానాం విషం = ఆ సర్పముల విషమును శమితుం = హరించుటకు; న శేకుః = సమర్థములు గాకపోయెను.

తాత్పర్యము - ఆ కొండయందు పుట్టిన యోషధుల సమూహములలో ఎన్నియో విషసంహారకము లైనవి ఉన్నప్పటికిని, అవి ఆ సర్పముల విషమును పోగొట్టలేకపోయినవి.

శ్లో॥ భిద్యతేఽయం గిరి ర్భూతై రితి మత్వా తపస్వినః।
త్రస్తా విద్యాధరా స్తస్మాదుత్పేతుః స్త్రీగణైః సహ॥

పదచ్ఛేదము :- భిద్యతే - అయం - గిరిః - భూతైః - ఇతి - మత్వా - తపస్వినః - త్రస్తాః - విద్యాధరాః - తస్మాత్ - ఉత్పేతుః - స్త్రీగణైః - సహ.

అన్వయక్రమము :- భూతైః అయంగిరిః భిద్యతే ఇతిమత్వా తపస్వినః, విద్యాధరాః, తస్మాత్, స్త్రీగణైః. సహ, ఉత్పేతుః.

ప్రతిపదార్థము :- భూతైః = (అచ్చటి) భూతములచే, అయం గిరిః = ఈ పర్వతము, భిద్యతే = బ్రద్దలుకొట్టబడుచున్నది; ఇతి మత్వా= అని తలంచి, తపస్వినః విద్యాధరాః = అమాయకులైన విద్యాధరులు, త్రస్తాః = భీతిని పొందినవారై; స్త్రీగణైస్సహ = తమ భార్యలతోగలసి, తస్మాత్ = ఆ పర్వతమునుండి, ఉత్పేతుః = (ఆకసమునకెగిరిపోయిరి.)

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- భూతైః = బ్రహ్మరక్షః ప్రభృతి మహాభూతములచే,

రామాయణ శిరోమణి :- భూతైః = (భువితైఃవ్యాప్తైః) అనగా భూమియందుండెడి దేవవిశేషములు.

మహేశ్వర తీర్థులు — భూతైః — పృథివ్యాది పంచమహా భూతములతో, (కలసి, బద్ధలగుచున్నది.)

తాత్పర్యము :— భూతములచే ఆ గిరి, పగులగొట్టబడుచున్న దని తలచి, విద్యాధరులు తమ భార్యలతో గూడ, ఆ పర్వతమునుండి ఆకసమున కెగసిరి.

శ్లో॥ పానభూమిగతం హిత్వా హైమ మాసవ భాజనం,
పాత్రాణి చ మహార్హాణి కరకాంశ్చ హిరణ్మయాన్.

శ్లో॥ లేహ్యానుచ్చావచాన్భక్ష్యాన్ మాంసాని వివిధానిచ,
ఆర్షభాణిచ చర్మాణి ఖడ్గాంశ్చ కనకత్సరూన్. 24

శ్లో॥ కృతకంఠగుణాః క్షీబా రక్తమాల్యానులేపనాః,
రక్తాక్షాః పుష్కరాక్షాశ్చ గగనం ప్రతిపేదిరే. 25

పదచ్ఛేదము :— పానభూమిగతం - హిత్వా - హైమం - ఆసవభాజనమ్ - పాత్రాణి - చ - మహార్హాణి - కరకాన్ - చ హిరణ్మయాన్॥ లేహ్యాన్ - ఉచ్చావచాన్ - భక్ష్యాన్ - మాంసాని - వివిధాని - చ - ఆర్షభాణి - చ - చర్మాణి - ఖడ్గాన్ - చ - కనకత్సరూన్॥ కృతకంఠగుణాః - క్షీబాః - రక్తమాల్యానులేపనాః - రక్తాక్షాః - పుష్కరాక్షాః - చ - గగనం - ప్రతిపేదిరే.

అన్వయక్రమము :— పానభూమిగతం, హైమం, ఆసవభాజనం, మహార్హాణి, పాత్రాణి చ, హిరణ్మయాన్, కరకాంశ్చ, ఉచ్చావచాన్, లేహ్యాన్, భక్ష్యాన్, వివిధాని మాంసాని చ, ఆర్షభాణి, చర్మాణి చ, కనకత్సరూన్, ఖడ్గాంశ్చ, హిత్వా, కృతకంఠగుణాః, క్షీబాః, రక్తమాల్యానులేపనాః, రక్తాక్షాః, పుష్కరాక్షాః చ (సంతః) గగనం, ప్రతిపేదిరే.

ప్రతిపదార్థము :— పానభూమిగతం = పానభూమియందు న్నట్టి, హైమం ఆసవభాజనం - బంగారు మద్యపాత్రలను, మహార్హాణి పాత్రాణిచ = మిక్కిలి విలువైన పాత్రలను, హిరణ్మయాన్ కరకాంశ్చ= బంగారు కలశములను, ఉచ్చావచాన్ = వివిధములైన, లేహ్యాన్ = లేహ్యములను భక్ష్యాన్ = పిండివంటలను, వివిధాని మాంసాని చ = పలు విధములగు మాంసాహారములను ఆర్షభాణి చర్మాని చ=వృషభచర్మముతో నిర్మింపబడిన డాలులను, కనకత్సరూన్ ఖడ్గాంశ్చ= బంగారు పిడులుగల ఖడ్గములను, హిత్వా = విడిచిపెట్టి, కృతకంఠగుణాః = కంఠహారము లను ధరించిన వారును, క్షీబాః = మత్తిల్లి యున్నవారును, రక్తమాల్యాను లేపనాః = ఎఱ్ఱని గంధమును, మాలికలను, ధరించినవారును, రక్తాక్షాః= ఎఱ్ఱని కన్నులు గలవారును, పుష్కరాక్షాః చ = తామర పుష్పములవలె, విశాలమైన నేత్రములు కలిగియున్న వారునగు, విద్యాధరులు, గగనం ప్రతిపేదిరే = ఆకసమును చేరుకొనిరి.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి :— కృతకంఠగుణాః = వెల్లడించిన కంఠస్వరము గలవారును.

తాత్పర్యము :— ఆ విద్యాధరులు, పానశాలయందలి, స్వర్ణ పాత్రలను, మిక్కిలి విలువైన ఇతర పాత్రలను, వివిధములైన, లేహ్య ములను, భక్ష్యములను, మాంసములనేగాక, తమ డాలులను, బంగారు పిడులుగల ఖడ్గములను, ఎక్కడివి అక్కడ విడిచిపెట్టి, మంచి కంఠ హారములను, ఎఱ్ఱని గంధమాల్యాదులను ధరించి యున్నట్టి వారందరును మద్యపానముచే ఎఱ్ఱబడిన విశాల నేత్రములతో మీదికి ఎగసి ఆకాశ మును చేరుకొనిరి.

శ్లో॥ హారనూపురకేయూర పారిహార్యధరా స్త్రియః
విస్మితా స్సస్మితా స్తస్థు రాకాశే రమణై స్సహ.

పదచ్ఛేదము — హారనూపురకేయూరపారిహార్యధరాః — స్త్రియః — విస్మితాః — సస్మితాః — తస్థుః — ఆకాశే — రమణైః — సహ.

అన్వయక్రమము :— హారనూపుర కేయూర- పారిహార్యధరాః- స్త్రియః - రమణైస్సహ - ఆకాశే విస్మితాః - సస్మితాః - తస్థుః

ప్రతిపదార్థము :— హార = హారములను నూపుర = అందెలను కేయూర = (అంగదములను) భుజకీర్తులను పారిహార్య = కంకణములను, ధరాః = ధరించి యున్నట్టి, స్త్రియః = విద్యాధరస్త్రీలు రమణైస్సహ = తమ ప్రియులతోగూడి ఆకాశే = గగనము నందు, విస్మితాః = విస్మయము నొందుచున్నవారును, సస్మితాః = చిరునవ్వుతో గూడినవారు నగుచు తస్థుః = నిలచియుండిరి.

తాత్పర్యము :— కంఠహారములను, అందెలను, భుజకీర్తులను మురుగులను ధరించిన విద్యాధర వనితలు, విస్మయము నొంది, చిరునగవుగల మోములతో, తమ భర్తలతో గలసి, ఆకాశమున నిలచిరి.

శ్లో॥ దర్శయంతో మహావిద్యాం విద్యాధర మహర్షయః।
సహితా స్తస్థు రాకాశే వీక్షాం చక్రుశ్చ పర్వతమ్. 27

పదచ్ఛేదము — దర్శయంతః — మహావిద్యాం — విద్యాధర మహర్షయః — సహితాః — తస్థుః — ఆకాశే — వీక్షాం చక్రుః చ — పర్వతమ్ —

అన్వయక్రమము .— విద్యాధర మహర్షయః - మహావిద్యాం- దర్శయంతః- ఆకాశే సహితాః - తస్థుః - పర్వతం - వీక్షాంచక్రుశ్చ.

ప్రతిపదార్థము - విద్యాధర మహర్షయః = మహాఋషుల వంటి, యావిద్యాధరులు మహావిద్యాం = అణి మాది యోగ విద్యలను దర్శయంతః = ప్రదర్శించు చున్నవారై సహితాః = తామెల్లరును గలసి, ఆకాశేతస్థుః=ఆకాశమునందు నిలచిపోయిరి. పర్వతం = ఆ మహేంద్ర పర్వతమును వీక్షంచ్రకుశ్చ=వింతగా చూచుచుండిరి.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి :- మహా విద్యాం = నిరవలంబన స్థితి రూపమైన స్వశక్తిని.

గోవిందరాజీయము :- మహావిద్యాం — అణిమాది అష్ట మహాసిద్ధి రూపమైన విద్యను.

తాత్పర్యము :- ఆ విద్యాధరులు, తమ యోగ విద్యలను, ఉపయోగించి ఆకసమునం దొక చోటకు చేరి, యా పర్వతమును తిల కించు చుండిరి.

శ్లో॥ శుశ్రువుశ్చతదా శబ్దమృషీణాం భావితాత్మనామ్,
చారణానాంచ సిద్ధానాం స్థితానాం విమలేఽమ్బరే

పదచ్ఛేదము :- శుశ్రువుః - చ - తదా-శబ్దం-ఋషీణాం - భావితాత్మనామ్-చారణానాం - చ - సిద్ధానాం - స్థితానాం - విమలే - అంబరే.

అన్వయక్రమము :- విమలే అంబరే - స్థితానాం - భావితాత్మనామ్ - ఋషీణాం చారణానాం - సిద్ధానాం - చ - శబ్దమ్ - శుశ్రువుః

ప్రతిపదార్థము - విమలే అంబరే=నిర్మలమైన ఆకాశము నందు, స్థితానాం = ఉన్నట్టి, భావితాత్మనాం ఋషీణాం - ఆత్మ జ్ఞాన సంపన్నులగు, మహర్షుల యొక్క-యు చారణానాం=చారణుల యొక్క-యు సిద్ధానాం = సిద్ధుల యొక్క-యు శబ్దం = పలుకులను, తదా = అప్పుడు శుశ్రువుః చ = వినిరి(కూడను)

తాత్పర్యము .- నిర్మలమైన ఆకాశము నందుండి, ఆత్మ నిష్ఠాపరులైన మునులయొక్క-యు, సిద్ధుల యొక్క-యు, చారణుల యొక్క-యు, వచనములను ఈ రీతిగ వినియుండిరి.

శ్లో॥ ఏష పర్వత సంకాశో హనుమాన్ మారుతాత్మజః
తితీర్షతి మహావేగః సముద్రం మకరాలయమ్ ॥ 29

పదచ్ఛేదము .- ఏషః - పర్వత సంకాశః - హనుమాన్ - మారుతాత్మజః తితీర్షతి - మహావేగః - సముద్రం - మకరాలయమ్.

అన్వయక్రమము :- మహావేగః - మారుతాత్మజః - పర్వత సంకాశః - ఏషః - హనుమాన్ - మకరాలయం సముద్రం-తితీర్షతి.

ప్రతిపదార్థము :- మహావేగః = అమితమైన వేగము గల వాడును, మారుతాత్మజః = వాయుదేవుని పుత్రుడును పర్వత సంకాశః= పర్వతమును బోలియున్న వాడును అగు ఏషః హనుమాన్ = ఈ హను మంతుడు, మకరాలయం సముద్రం = జల జంతువులచే భీకరమైన సాగరమును తితీర్షతి = లంఘింప గోరుచున్నాడు.

తాత్పర్యము .- పర్వతమువంటి మేనుగల, యా వాయు నందనుడు, మహావేగముతో, మకరములచే భీకరమైయున్న, యా సాగర మును దాట గోరుచున్నాడు.

శ్లో॥ రామార్థం వానరార్థం చ చికీర్షన్ కర్మదుష్కరమ్ ।
సముద్రస్య పరం పారం దుష్ప్రాపం ప్రాప్తుమిచ్ఛతి ॥

పదచ్ఛేదము :- రామార్థం - వానరార్థం -చ- చికీర్షన్ - కర్మ - దుష్కరమ్ - సముద్రస్య - పరంపారం - దుష్ప్రాపం - ప్రాప్తుం - ఇచ్ఛతి.

అన్వయక్రమము - రామార్థం - వానరార్థం చ - దుష్కరమ్ - కర్మ - చికీర్షన్ - సముద్రస్య - దుష్ప్రాపం - పరం పారం ప్రాప్తుం ఇచ్ఛతి.

ప్రతిపదార్థము :- రామార్థం = శ్రీరాముని కొఱకును వానరార్థం చ = వానరుల కొరకును దుష్కరం కర్మ = కఠినమైన కార్యమును చికీర్షన్ = చేయగోరినవాడై, దుష్ప్రాపం = చేరుటకు కష్టమైన, సముద్రస్యపరంపారం = సముద్రముయొక్క అవలియొడ్డును, ప్రాప్తుం ఇచ్ఛతి = చేర గోరుచున్నాడు.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

మహేశ్వర తీర్థులు :- వానరార్థం = రామకార్యమునందు వానరులు, అత్యాసక్తులై యుండుటచే, సముద్రలంఘనము వానరులకు సంతోషము కలిగించునదేయని భావము.

తాత్పర్యము :- పరుల కసాధ్యమైన, ఈ దుష్కర కార్యమును చేయబూని శ్రీరాముని కొఱకును, వానరుల కొఱకును, ఈతడు సముద్రము యొక్క, అవలి యొడ్డునకు చేరగోరుచున్నాడు.

శ్లో॥ ఇతి విద్యాధరాశ్రుత్వా వచ స్తేషాం మహాత్మనామ్
తమప్రమేయం దదృశుః పర్వతే వానరర్షభమ్.

పదచ్ఛేదము - ఇతి - విద్యాధరాః - శ్రుత్వా - వచః - తేషాం - మహాత్మనామ్ - తం - అప్రమేయం - దదృశుః - పర్వతే - వానరర్షభమ్.

అన్వయక్రమము - ఇతి తేషాం - మహాత్మనాం - వచః - శ్రుత్వా - విద్యాధరాః - పర్వతే - తం - అప్రమేయం - వానరర్షభమ్ దదృశుః.

ప్రతిపదార్థము:- ఇతి = ఈ విధముగా (పలికిన) తేషాం మహాత్మనాం = ఆ మహాత్ముల యొక్క వచః = వచనములను, శ్రుత్వా = విని విద్యాధరాః = ఆ విద్యాధరులు పర్వతే = ఆ పర్వతమునందు, అప్రమేయం = అపరిమిత శరీరము కలిగినట్టి, తం వానరర్షభమ్ = ఆ వానర శ్రేష్ఠుని, దదృశుః = చూచిరి.

తాత్పర్యము.- ఆ మహాత్ములు పలికిన వచనములను విని, విద్యాధరులు ఆ పర్వతముపై మహాకాయుడైన హనుమంతుని గాంచిరి.

శ్లో|| దుధువేచ స రోమాణి చకంపేచాచలోపమః,
ననాద సుమహానాదం సుమహానివ తోయదః

పదచ్ఛేదము :- దుధువే - చ - సః - రోమాణి - చ కంపే చ - అచలోపమః - ననాద - సుమహానాదం - సుమహాన్ - ఇవ తోయదః.

అన్వయక్రమము :- సః - రోమాణి-దుధువే. అచలోపమః (సః)- చకంపే చ - సుమహాన్ - తోయదః ఇవ - సుమహానాదం - ననాద.

ప్రతిపదార్థము – సః = హనుమంతుడు రోమాణి = శరీరము పై గల రోమములను, దుధువే = విదిర్చెను, అచలోపమః = పర్వతముపలె నున్న యాతడు, చకంపే చ = కంపించెను. మహామేఘః ఇవ = గొప్పదైన మేఘమువలె సుమహానాదం = గొప్పధ్వని కల్గునట్లుగా ననాద (చ) = గర్జించెను కూడ.

తాత్పర్యము :– పర్వత సదృశుడైన, యా హనుమంతుడు అప్పుడు తన రోమములను విదిల్చెను. అటు నిటు యూగెను. గొప్పదైన మేఘముపలె, పెద్దధ్వని కలుగునట్లుగా గర్జించెను.

శ్లో॥ ఆనుపూర్వ్యేణ వృత్తం చ లాంగూలం రోమభిశ్చితం,
ఉత్పతిష్యన్ విచిక్షేప పక్షిరాజ ఇవోరగమ్.

పదచ్ఛేదము :– ఆనుపూర్వ్యేణ – వృత్తం – చ–లాంగూలం– రోమభిః – చితమ్ – ఉత్పతిష్యన్ – విచిక్షేప – పక్షిరాజః – ఇవ – ఉరగమ్.

అన్వయక్రమము :– ఉత్పతిష్యన్ సః – ఆనుపూర్వ్యేణ వృత్తం – రోమభిః – చితమ్ – లాంగూలం – పక్షిరాజః –ఉరగం ఇవ విచిక్షేప.

ప్రతిపదార్థము :– ఉత్పతిష్యన్ (సః) = ఆకసమున కెగురబోవు హనుమ ఆను పూర్వ్యేణ = క్రమముగా వృత్తం = వర్తులమై యున్నట్టియును రోమభిః చితమ్ = దట్టమైన, రోమములతో కూడినదియునగు, లాంగూలం = తన తోకను, పక్షిరాజః ఉరగం ఇవ = గరుత్మంతుడు సర్పమును వలె, విచిక్షేప = విదల్చెను.

తాత్పర్యము :- ఆ హనుమంతుడు, ఆకసమున కెగుర బోవుచు రోమభరితమై, ఆపుతోక రూపముగా నున్నట్టి తన వాలమును, గరుత్మంతుడు పెద్ద సర్పమును విదిల్చినట్లు విదర్చెను.

శ్లో॥ తస్య లాంగూలమావిద్ధ మాత్త వేగస్య పృష్ఠతః ।
దదృశే గరుడేనేవ హ్రియమాణో మహోరగః

పదచ్ఛేదము .- తస్య - లాంగూలం - ఆవిద్ధం - ఆత్తవేగస్య - పృష్ఠతః - దదృశే - గరుడేన - ఇవ - హ్రియమాణః మహోరగః.

అన్వయక్రమము :- ఆత్తవేగస్య - తస్య - పృష్ఠతః - ఆవిద్ధం - లాంగూలం - గురుడేన హ్రియమాణః - మహోరగః - ఇవ దదృశే.

ప్రతిపదార్థము :- ఆత్తవేగస్య =మహావేగము కలిగియున్న తస్య = ఆ హనుమంతుని యొక్క పృష్ఠతః = పృష్ఠభాగమున, ఆవిద్ధంలాంగూలం = వంకరగా వ్రేలాడుచున్న అతని వాలము గరుడేన= గరుత్మంతునిచే, హ్రియమాణః=తన్నుకొని పోబడుచున్న మహోరగ ఇవ = పెద్ద సర్పమువలె దదృశే = కనుపట్టెను.

తాత్పర్యము :- మహావేగముతో, పోవుచున్నట్టి, యాతని పృష్ఠభాగమున, వంకరగానున్న, ఆ వాలము గరుడునిచే కొనిపోబడు చున్న మహా సర్పమువలె నుండెను.

శ్లో॥ బాహూ సంస్తంభయామాస, మహాపరిఘ సన్నిభౌ।
ససాద చ కపిః కట్యాం చరణౌ సంచుకోచ చ॥ 35

పదచ్ఛేదము :- బాహూ - సంస్తంభయామాస - మహా పరిఘ సన్నిభౌ - ససాద - చ - కపిః - కట్యాం - చరణౌ - సంచుకోచ - చ

అన్వయక్రమము :- కపిః - మహాపరిఘ సన్నిభౌ బాహూ సంస్తంభయామాస కట్యాంససాదచ - చరణౌ - సంచుకోచ - చ

ప్రతిపదార్థము - కపిః = హనుమంతుడు మహా పరిఘ సన్నిభౌ=పెద్ద ఇనుప గుదియవలె నున్న, బాహూ = తన రెండు బాహువులను, సంస్తంభయామాస = స్తంభింప జేసెను, కట్యాం ససాదచ = నడుమును, సన్నగిల్లునట్లు చేసెను. చరణౌ సంచుకోచ చ = పాదములను ముడుచుకొనెనుకూడ.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- హనుమంతుడు తన బొమ్మను తలను ముందుకు చాచి, పాదములను, పృష్ఠమును సంకుచింపజేసి, లంఘన సన్నాహము చేసికొనెను.

రామాయణ శిరోమణి :- కట్యాం ససాదచ - అతి సంకుచిత శరీరుడయ్యెను.

తాత్పర్యము :- పిమ్మట హనుమంతుడు తన ఇనుప గడియలవంటి, బాహువులను స్తంభింపజేసి ఊపిరిని బిగియబట్టి, తన పాదములను ముడుచు కొనెను.

శ్లో॥ సంహృత్య చ భుజౌ శ్రీమాన్ తథైవ చ శిరోధరామ్,
తేజస్సత్త్వం తథా వీర్యమావివేశ స వీర్యవాన్ ॥

పదచ్ఛేదము :- సంహృత్య - చ - భుజౌ - శ్రీ మాన్ కథా - ఏవ -చ-శిరోధరామ్-తేజః-సత్వం-తథా-వీర్యం-అవివేశ - సః-వీర్యవాన్

అన్వయక్రమము .- శ్రీమాన్ - వీర్యవాన్ - సః - భుజౌచ శిరోధరాంచ - సంహృత్య - తేజః సత్వం - తథా వీర్యం - అవివేశ

ప్రతిపదార్థము .- శ్రీ మాన్ = మహాశోభా వంతుడును, వీర్యవాన్ = పరాక్రమ వంతుడునగు, సః = ఆ హనుమంతుడు భుజౌ = తన రెండు భుజములను, శిరోధరామ్ = కంఠమును, సంహృత్య = బిగియబట్టి తేజః = గొప్ప ఉత్సాహమును, సత్వం = గొప్పబలమును, తథా = వీర్యం = అట్లె గొప్ప పరాక్రమమును, అవివేశ = సమకూర్చుకొనెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - తేజః=ఇతరులను అణచగలిగిన సామర్థ్యము. సత్వం - శారీరక బలమును· వీర్యం = ఆంతర బలమును.

రామానుజీయము - తేజః = శత్రువుల నెదుర్కొను సామర్థ్యము సత్వం = బలమును, వీర్యను = ఆకాశమలందు ప్రయాణము చేయు సామర్థ్యము

తాత్పర్యము .- శ్రీమంతుడును, వీర్యవంతుడును అగు నా హనుమంతుడు, తన భుజములను, కంఠమును, సంకుచింపజేసి తనలో తేజమును, సత్వమును వీర్యమును, అపారముగా సమకూర్చుకొనెను.

శ్లో॥ మార్గమాలోకయన్ దూరాదూర్ధ్వం ప్రణిహి తేక్షణః
రురోధ హృదయే ప్రాణానాకాశ మవలోకయన్.

పదచ్ఛేదము – మార్గం – ఆలోకయన్ – దూరాత్–ఊర్ధ్వం – ప్రణిహితేక్షణః – రురోధ – హృదయే – ప్రాణాన్ – ఆకాశం – అవలోకయన్.

అన్వయక్రమము :– ఊర్ధ్వం, ప్రణిహితేక్షణః (సః) దూరాత్– మార్గం ఆలోకయన్ – ఆకాశం అవలోకయన్ – హృదయే ప్రాణాన్ – రురోధ.

ప్రతిపదార్థము :– ఊర్ధ్వం ప్రణిహితేక్షణః – మీదికి తన చూపును నిగిడించి దూరాత్ మార్గం ఆలోకయన్ = దూరమునుండియే ముందు మార్గమును విలోకించుచు ఆకాశం, అవలోకయన్ = ఆకాశమువంక జూచుచు, హృదయే ప్రాణాన్ రురోధ = తన హృదయమునందు ప్రాణవాయువును నిరోధించెను.

వ్యాఖ్యాతల అభిప్రాయములు విశేషార్థములు.

తిలకము :– హృదయము = ప్రాణ ప్రతిష్ఠా స్థానము

రామాయణ శిరోమణి :– ఆలోకయన్ = అనగా చూచుట కని ఇచ్చట చెప్పబడెను.

భూషణము :– ప్రాణాన్ = ఉచ్ఛ్వాస రూపములయిన వాయువులను – ప్రాణ నిరోధము వ్యోమోత్పతన సాధనమైనది.

గోవిందరాజీయము :– "హృదయే ప్రాణాన్ రురోధ" = ఉచ్ఛ్వాస వాయువును, హృదయమునందు నిరోధించి ఆకాశగమన సామర్థ్యమును సంపాదించెనని భావము.

తాత్పర్యము - హనుమంతుడు దూరముగా ఎదురుగానున్న దారిని చూచుచు ఊర్థ్వముగా దృష్టిని ప్రసరింపజేసి, ఆకాశమును చూచుచు, తన హృదయమునందు ప్రాణవాయువును బిగబట్టెను.

శ్లో॥ పద్భ్యాం దృఢమవ స్థానం కృత్వా స కపి కుంజరః
నికుంచ్య కర్ణౌ హనుమానుత్పతిష్యన్మహాబలః
వానరా న్వానర శ్రేష్ఠ ఇదం వచన మబ్రవీత్.

పదచ్ఛేదము - పద్భ్యాం - దృఢం - అవస్థానం - కృత్వా- సః - కపి కుంజరః - నికుంచ్య-కర్ణౌ - హనుమాన్ - ఉత్పతిష్యన్ - మహాబలః - వానరాన్ - వానరశ్రేష్ఠః- ఇదం - వచనం అబ్రవీత్.

అన్వయక్రమము :-స కపికుంజరః-వానరశ్రేష్ఠః-హనుమాన్ పద్భ్యాం-దృఢం - అవస్థానం - కృత్వా - మహాబలః - కర్ణౌ నికుంచ్య, ఉత్పతిష్యన్ - వానరాన్ - ఇదం వచనం అబ్రవీత్.

ప్రతిపదార్థము -మహాబలః=మహాబలాఢ్యుడును వానరశ్రేష్ఠః= వానరోత్తముడునగు స కపికుంజరః=ఆవానరశ్రేష్ఠుడైనహనుమ పద్భ్యాం= తన రెండుపాదములతోను దృఢం అవస్థానం కృత్వా = బలముగా అను కొని కర్ణౌనికుంచ్య = చెవులను సంకోచింపజేసి ఉత్పతిష్యన్ = ఆకస మున కెగురబోవుచున్నవాడై వానరాన్ = తనవారైన వానరులను గూర్చి ఇదం వచనం అబ్రవీత్ = ఈ మాటలను బలికెను.

తాత్పర్యము :- హనుమంతుడు తన చరణములను పర్వతము పై దృఢముగా నిలిపి, తన రెండు చెవులను సంకోచింపజేసి మహాబలముతో ఎగురబోవుచు, అంగద జాంబవత్ ప్రముఖులతో నిట్లని పలికెను.

శ్లో॥ యథా రాఘవ నిర్ముక్తశ్శర శ్శ్వసన విక్రమః।
గచ్ఛేత్తద్వద్గమిష్యామి లంకాం రావణపాలితామ్. 39

పదచ్ఛేదము - యథా - రాఘవ నిర్ముక్తః - శరః -శ్వసన విక్రమః - గచ్ఛేత్ - తద్వత్ - గమిష్యామి - లంకాం - రావణ పాలితామ్.

అన్వయక్రమము - యథా - రాఘవనిర్ముక్తః శరః - శ్వసనవిక్రమః గచ్ఛేత్ - తద్వత్-రావణపాలితాం- లంకాంగమిష్యామి·

ప్రతిపదార్థము .- రాఘవనిర్ముక్తః=శ్రీరామునిచే విడువబడినట్టి శరః = బాణము, శ్వసనవిక్రమః = వాయువేగముగలదై, యథాగచ్ఛేత్ = ఏరీతిగా చొచ్చుకొని పోవునో, రావణపాలితాం లంకాం = రావణుడు పాలించు లంకను తద్వత్ = అట్టివిధముగనే గమిష్యామి = పోవగలను

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము -తద్వద్గమిష్యామి=రామబాణమువలెనే, కృతకృత్యుడనై రాగలనని సూచితము.

రామానుజీయము ·- రాఘవశర దృష్టాంతముచే తన ప్రయత్నమునందు అవిలంబత్వమును, అప్రతిహతత్వమును అమోఘత్వము మున్నగు గుణములు ఉన్నవని సూచించెను.

తాత్పర్యము ·- వాయుతుల్య పరాక్రమము కలిగి, రఘురాము నిర్ముక్తమైన బాణమెట్లు చూసికొనిపోగలదో అట్లే నేనును రావణ పాలితమైన లంకకు పోయెదను.

శ్లో॥ నహి ద్రక్ష్యామి యదితాం లంకాయాం జనకాత్మజామ్
అనేనైవహి వేగేన గమిష్యామి సురాలయమ్. 40

పదచ్ఛేదము – న – హి – ద్రక్ష్యామి – యది – తాం – లంకాయాం–జనకాత్మజామ్–అనేన – ఏవ – హి – వేగేన–గమిష్యామి – సురాలయమ్.

అన్వయక్రమము :– లంకాయాం – తాం జనకాత్మజాం – యది హి నద్రక్ష్యామి – అనేనహి – వేగేన–ఏవ–సురాలయం గమిష్యామి

ప్రతిపదార్థము :– లంకాయాం = లంకానగరమునందు తాంజనకాత్మజామ్ = ఆ సీతమ్మను యదిహి నద్రక్ష్యామి = చూడలేక పోయినట్లయిన అనేనహి వేగేన ఏవ = ఈ వేగము తోడనే సురాలయం గమిష్యామి = స్వర్గలోకమునకు బోయెదను.

తాత్పర్యము :– ఆ లంకయందు నేను ఒకవేళ సీతమ్మను కనుగొనలేకపోయినచో, ఇదే వేగముతో నాకలోకమునకు బోయెదను.

శ్లో॥ యదివా త్రిదివే సీతాం నద్రక్ష్యామ్యకృతశ్రమః,
బద్ధ్వా రాక్షసరాజాన మానయిష్యామి రావణమ్. 41

పదచ్ఛేదము :– యది – వా – త్రిదివే – సీతాం – న – ద్రక్ష్యామి – అకృతశ్రమః – బద్ధ్వా రాక్షసరాజానం – ఆనయిష్యామి – రావణమ్

అన్వయక్రమము :– త్రిదివే – వా – సీతాం – నద్రక్ష్యామి – యది – అకృత శ్రమః–రాక్షసరాజానం – రావణం–బద్ధ్వా ఆనయిష్యామి.

ప్రతిపదార్థము :– త్రిదివే = సర్వలోకమునందు, వా=ఒకవేళ

సీతాం న ద్రక్ష్యామి యది = సీతమ్మను నేను చూడలేక పోయిన యెడల అకృతశ్రమః = శ్రమను నేను లెక్కచేయక, రాక్షసరాజానం రావణం = రాక్షసరాజైన రావణుని, బద్ధ్వా=బంధించి ఆనయిష్యామి = తీసికొని వచ్చెదను.

తాత్పర్యము – ఒకవేళ ఆ స్వర్గమునందుగూడ మా సీతమ్మను చూడలేక పోయినచో. నేను అలసట నొందక దానవరాజైన రావణునే బంధించితెచ్చెదను.

శ్లో॥ సర్వథాకృతకార్యోఽహమేష్యామి సహ సీతయా
ఆనయిష్యామి వా లంకాం సముత్పాట్య సరావణాం. 42

పదచ్ఛేదము :– సర్వథా – కృతకార్యః – అహం – ఏష్యామి – సహ–సీతయా – ఆనయిష్యామి – వా–లంకాం సముత్పాట్య–స రావణాం.

అన్వయక్రమము – సర్వథా – అహం – కృతకార్యః సీతయా సహ – ఏష్యామివా – సరావణామ్ లంకాం – సముత్పాట్య – ఆనయిష్యామి

ప్రతిపదార్థము – సర్వథా = సర్వవిధముల అహం – నేను కృతకార్యః = కార్యమును సాధించినవాడనై, సీతయాసహ = సీతమ్మతో కలసి, ఏష్యామి = తిరిగి వచ్చెదను వా = లేక, స రావణాం = రావణునితో కూడిన లంకాం = లంకానగరమునే, సముత్పాట్య – పెల్లగించి, ఆనయిష్యామి = తీసికొని రాగలను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .— సముత్పాట్య = ఓషధి పర్వతమును పెల్లగించినట్లుగానని భావము.

తాత్పర్యము .— ఏరీతిగా నైనను నేను తలపెట్టిన కార్యమును సాధించి సీతమ్మను దీసుకొనియే మరలివచ్చెదను. లేదా రావణ సహితముగా, లంకనే పెకలించుకొని వచ్చెదను.

శ్లో॥ ఏవ ముక్త్వాతు హనుమాన్ వానరాన్వానరోత్తమః
ఉత్పపాతాథ వేగేన వేగవా నవిచారయన్
సుపర్ణమివ చాత్మానం మేనే స కపికుంజరః 43

పదచ్ఛేదము .— ఏవం - ఉక్త్వా - తు - హనుమాన్ - వానరాన్ వానరోత్తమః - ఉత్పపాత - అథ - వేగేన - వేగవాన్ - అవిచారయన్ సుపర్ణం - ఇవ - చ - ఆత్మానం - మేనే - సః-కపికుంజరః

అన్వయక్రమము — వానరోత్తమః - హనుమాన్-వానరాన్ ఏవం ఉక్త్వా - అథ - వేగవాన్ - అవిచారయన్ - వేగేన-ఉత్పపాత కపికుంజరః - సః - ఆత్మానం - సుపర్ణమివ - చ - మేనే.

ప్రతిపదార్థము :— వానరోత్తమః హనుమాన్ = వానరశ్రేష్ఠుడైన హనుమ వానరాన్ ఏవం ఉక్త్వా = వానరులను గూర్చి ఇట్లు పలికి అథ = పిమ్మట, వేగవాన్ = మహావేగ సంపన్నుడై, అవిచారయన్ = ఏవియు నాలోచింపక, వేగేనఉత్పపాత = రివ్వునపైకి ఎగసెను, కపికుంజరః సః = వానరశ్రేష్ఠుడైన యాతడు ఆత్మానం = తనను, సుపర్ణం ఇవ మేనే = గరుత్మంతునిగనే భావించుకొనెను.

తాత్పర్యము .— హనుమంతుడు వానరులతో నిట్లుపలికి ఇక ఏమియు నాలోచింపక మహావేగముతో ఆకసమున కెగసెను. అప్పుడు అతడు తనను గరుత్మంతునిగనే భావించుకొనెను.

శ్లో॥ సముత్పతతి తస్మింస్తు వేగాత్తే నగరోహిణః।
సంహృత్య విటపాన్ సర్వాన్ సముత్పేతుస్సమంతతః॥44

పదచ్ఛేదము – సముత్పతతి – తస్మిన్ – తు – వేగాత్ – తే – నగరోహిణః – సంహృత్య – విటపాన్ – సర్వాన్ – సముత్పేతుః – సమంతతః –

అన్వయక్రమము .– తస్మిన్ – వేగాత్ – సముత్పతతి – తే – నగరోహిణః – సర్వాన్ – విటపాన్ – సంహృత్య – సమంతతః – సముత్పేతుః.

ప్రతిపదార్థము·– తస్మిన్ = ఆ హనుమంతుడు వేగాత్ = వేగముగా, సముత్పతతి = ఎగురుచుండగా, తే, నగరోహిణః = పర్వతములందు మొలచినట్టి యా వృక్షములు, సర్వాన్ విటపాన్ = కొమ్మల నన్నింటిని, సంహృత్య = వంచుకొని, సమంతతః = అన్ని వైపులనుండియును సముత్పేతుః = వెంబడించి, ఎగిరినవి.

తాత్పర్యము :– మారుతి మిక్కిలి వేగముతో ఆకసమున కెగురుచుండగా, అకొండమీదగల చెట్లు అన్నియును, తమ కొమ్మల నన్నింటిని వంచుకొని ఆతని వెంబడి పైకి ఎగిరినవి.

శ్లో॥ సమత్తకోయష్టిభకాన్ పాదపాన్ పుష్పశాలినః,
ఉద్వహన్నూరు వేగేన జగామవిమలేఽంబరే. . 45

పదచ్ఛేదము – సః – పత్తకోయష్టి మకాన్ – పాదపాన్ – పుష్పశాలినః – ఉద్వహన్ – ఊరువేగేన – విమలే అంబరే – జగామ.

అన్వయక్రమము - సః-పుష్పశాలినః-మత్తకోయష్టికాన్-పాదపాన్-ఉద్వహన్-ఊరువేగేన-విమలే అంబరే-జగామ.

ప్రతిపదార్థము - సః=ఆ హనుమంతుడు పుష్పశాలినః=పుష్పములతో నిండినట్టి, మత్తకోయష్టికాన్=చీకుకొక్కెరలతో గూడినట్టి, పాదంపాన్=వృక్షములను ఉద్వహన్ = తనతో వహించుచు, విమలే అంబరే= విమలమైన ఆకాశమునందు ఊరువేగేన = తన యూరువులయొక్క బలముతో జగామ = వెడలెను.

తాత్పర్యము - వివిధములైన పక్షులతోడను, పుష్పములతోడను ప్రకాశించునట్టి అచ్చటి వృక్షములను హనుమ తన తొడల వేగముచే పైకి ఎగజేయుచు ఆ నిర్మలాకాశమునందు పయనించెను.

శ్లో॥ ఊరువేగోద్ధతా వృక్షా ముహూర్తం కపి మన్వయుః
ప్రస్థితా దీర్ఘమధ్వానం స్వబంధుమివ బాంధవాః 46

పదచ్ఛేదము :- ఊరు వేగోద్ధతా ,-వృక్షాః -ముహూర్తం - కపిం - అన్వయుః-ప్రస్థితాః - దీర్ఘం - అధ్వానం - స్వబంధుం - ఇవ బాంధవాః.

అన్వయక్రమము .- దీర్ఘం - అధ్వానం - ప్రస్థితం-స్వబంధుం - బాంధవాః - ఇవ, ఊరువేగోద్ధతాః - వృక్షాఃముహూర్తం - కపిం అన్వయః -

ప్రతిపదార్థము .- దీర్ఘం, అధ్వానం ప్రస్థితం = దీర్ఘప్రయాణమునకై బయలుదేరినట్టి స్వబంధుం=తమ చుట్టమును బాంధవాః ఇవ=

బందుగులవలె ఊరువేగోద్ధతాః=(అతని) ఊరు బలముచే పైకి ఎగసిన వృక్షాః=అచటి వృక్షములు ముహూర్తం=ఒక మొహూర్తకాలము,కిపం అన్వయుః=హనుమంతుని, వెంబడించినవి.

తాత్పర్యము - దీర్ఘప్రయాణమునకై, బయలుదేరిన ఒ. బంధువును వెంట నడుచుచు. సాగనంపు బంధువులవలె నాటి తొడల మే ముచే మీదికిలేచిన వృక్షములు, రెండుక్షణముల కాల మాతనిని వె డించి ఎగిరినవి.

శ్లో॥ తమూరువేగోన్మథితా, స్సాలాశ్చాన్యేనగోత్తమాః।
అనుజగ్ముర్హనూమంతం, సైన్యాఇవమహీపతిమ్. 45

పదచ్ఛేదము - తం - ఊరువేగోన్మథితాః - సాలాః చ అన్యే - నగోత్తమాః=అనుజగ్ముః - హనూమంతం - సైన్యాః - ఇః మహీపతిమ్.

అన్వయక్రమము - మహీపతిం - సైన్యాః ఇవ-తం హను మంతం - ఊరువేగోన్మథితాః - సాలాః - అన్యేనగోత్తమాశ్చ - అను జగ్ముః.

ప్రతిపదార్థము - మహీపతిం = మహారాజును సైన్యాః ఇవ=(అతని) సైనికులు వలె, తం హనూమంతం=అ(ఎగురుచున్న)హను మను ఊరువేగోన్మథితాః = తొడలవేగముచే పెల్లగించ బడిన సాలాః- మద్దిచెట్లును, అన్యేనగోత్తమాశ్చ=ఇతరమైన పెద్ద పెద్ద చెట్లును అను జగ్ముః = (అతనిని) వెంబడించి వెళ్లెను.

తాత్పర్యము - హనుమ, ఊరు వేగమువలన పైకి ఎగిరిన. మద్దిచెట్లును మిగిలిన పెద్దపెద్ద వృక్షములను సైన్యము, మహా రాజును అనుసరించి నట్లుగా, వెంబడించినవి.

శ్లో॥ సుపుష్పితాగ్రైర్బహుభిః పాదపైరన్వితః కపిః
హనూమాన్పర్వతాకారో, బభూవాద్భుతదర్శనః 48

పదచ్ఛేదము – సుపుష్పితాగ్రైః – బహుభిః – పాదపైః – అన్వితః – కపిః – హనుమాన్ – పర్వతాకారః – బభూవ – అద్భుతదర్శనః

అన్వయక్రమము – బహుభిః, సుపుష్పితాగ్రైః పాదపైః అన్వితః కపిః హనుమాన్ పర్వతాకారః (సన్) అద్భుతదర్శనః బభూవః

ప్రతిపదార్థము – బహుభిః = లెక్కలేనన్ని సుపుష్పితాగ్రైః పాదపైః = చక్కగాపూచి యున్నట్టి వృక్షములతో, అన్వితః = కూడి యున్నట్టి, కపిఃహనుమాన్ = ఆహనుమంతుడు పర్వతాకారః(సన్) = గొప్ప పర్వతమువంటి ఆకారము గలవాడై, అద్భుతదర్శనః = అద్భుతముగా కనబడుచున్నవాడు, బభూవ = అయ్యెను.

తాత్పర్యము – చక్కగా పూచిన పెక్కు వృక్షములచే పరివేష్టితుడైన, హనుమంతుడు పర్వతమువంటి ఆకారముతో మహాద్భుతముగా గానవచ్చెను.

శ్లో॥ సారవంతోఽథ యే వృక్షా న్యమజ్జన్ లవణాంభసి।
భయాదివ మహేంద్రస్య పర్వతా వరుణాలయే. 49

పదచ్ఛేదము – సారవంతః – అథ – యే – వృక్షాః – న్యమజ్జన్ – లవణాంభసి – భయాత్ – ఇవ – మహేంద్రస్య – పర్వతాః – వరుణాలయే.

అన్వయక్రమము – అథ, మహేంద్రస్య, భయాత్ పర్వతాః వరుణాలయే ఇవ యే సారవంతః, వృక్షాః (తే) లవణాంభసి, న్యమజ్జన్–

ప్రతిపదార్థము .– అథ=అప్పుడు మహేంద్రస్య భయాత్= దేవేంద్రుని భయముచే, పర్వతాః = పర్వతములు వరుణాలయే ఇవ = సముద్రమునందువలె (పడినరీతిగా) సారవంతః యే వృక్షాః=బలమైనట్టి, ఏవృక్షములున్నవో తే = ఆ వృక్షములు, లవణాంభసి న్యమజ్జన్ = ఆ మహాసముద్రమునందు (బడి) మునిగిపోయెను.

తాత్పర్యము :– ఇంద్రుని భయముచే, కొండలు సముద్రమునందు మునిగి, దాగికొన్నట్లుగా సారవంతమైన అచటి పెద్ద వృక్షములు తమ బరువుచే భారము భోలేక సముద్రమునందు పడిపోయినవి.

శ్లో॥ సనానా కుసుమైః కీర్ణః కపిస్సాంకుర కోరకైః
శుశుభే మేఘసంకాశః ఖద్యోతైరివ పర్వతః 50

పదచ్ఛేదము – సః – నానా కుసుమైః–కీర్ణః–కపిః–సాంకుర కోరకైః–శుశుభే–మేఘ సంకాశః – ఖద్యోతైః – ఇవ – పర్వతః

అన్వయక్రమము :– సాంకుర కోరకైః నానాకుసుమైః, కీర్ణః, మేఘ సంకాశః – సకపిః ఖద్యోతైః పర్వతః ఇవ శుశుభే

ప్రతిపదార్థము – సాంకురకోరకైః = చిగుళ్ళతోడను, మొగ్గలతోడను, నానాకుసుమైః = పలువిధములగు పుష్పాలతోను, కీర్ణః = వ్యాపించియుండిన మేఘ సంకాశః= మేఘములతో, సమానమైయున్న, సకపిః = ఆ హనుమ ఖద్యోతైః=మిణుగురు పురుగులతో, పర్వత ఇవ =పర్వతము వలె శుశుభే = శోభిల్లెను.

తాత్పర్యము :– చిగుళ్లతోను, మొగ్గలతోను, వివిధ పుష్పములతోను నిండి, మేఘమువలె ప్రకాశించుచున్న ఆ హనుమంతుడు,

మిణుగురు పురుగులలో రాత్రికాలమున ప్రకాశించు కొండవలె చూడ ముచ్చటగా నుండెను.

శ్లో॥ విముక్తాస్తస్య వేగేన ముక్త్వాపుష్పాణి తే ద్రుమాః
అవ శీర్యంత సలిలే నివృత్తాస్సుహృదోయథా 51

పదచ్ఛేదము .— విముక్తాః - తస్య - వేగేన - ముక్త్వా - పుష్పాణి- తే- ద్రుమాః అవశీర్యంత-సలిలే-నివృత్తాః-సుహృదః-యథా.

అన్వయక్రమము — తస్య వేగేన విముక్తాతే ద్రుమాః పుష్పాణి ముక్త్వా, నివృత్తాః సుహృదో యథా, సలిలే అవశీర్యంత.

ప్రతిపదార్థము : తస్యవేగేన = ఆ హనుమంతుని వేగముచే విముక్తాః=విడివడినట్టి, తే ద్రుమాః = ఆ వృక్షములు పుష్పాణి ముక్త్వా = పువ్వులను రాల్చి నివృత్తాః సుహృదః యథా = వెనుతిరిగి పోవుచున్న స్నేహితులవలే, సలిలే అవశీర్యంత = (ఆ సముద్ర) జలమున మునిగి పోయినవి.

విశేషార్థములు- వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజుడు. వెడలిపోవుచున్న మిత్రులను సాగనంపి తిరిగివచ్చుచు కన్నీటిని విడుచుచు శోకసాగరమున నిమగ్నులగు ఉత్తమ మిత్రుల విష యము ఇచట ధ్వనించుచున్నది.

భూషణము · "ఉదకాంతాత్ స్నిగ్ధో బంధుం అనువ్రజేత్ " అను ఆర్ష వాక్యమును అనుసరించి, ఆ హనుమను చెట్లు మిత్రునివలె సాగ నంపి నీటిని చేరినవి.

తాత్పర్యము · ఆ చెట్లు పూవులు రాల్చుచు వెనుకకుతగ్గి సము ద్రమున బడినవి. అట్టి ఆ చెట్లు దూరదేశమున కేగుచున్న మిత్రుని సాగ

నంపుచు నీటిపట్టుపరకు వెళ్ళి కన్నీరు గార్చుచు దుఃఖప అప్తులవలె, కనిపించెను

శ్లో॥ లఘుత్వే నోపపన్నం తద్విచిత్రం సాగరేఽ
ద్రుమాణాం వివిధం పుష్పం కపివాయు స

పదచ్ఛేదము. లఘుత్వేన - ఉపపన్నం - త సాగరే - అపతత్ - ద్రుమాణాం - వివిధం - పుష్పం - రితమ్

అన్వయక్రమము. కపివాయు సమీరితమ్ ఉపపన్నం, ద్రుమాణాం తత్ వివిధం పుష్పం విచిత్రం

ప్రతిపదార్థము : కపివాయు సమీరితమ్ - (వేగముచే కలిగిన) వాయువుచే చెదరగొట్టబడి లఘుత్వేన తేలికగా నున్న ద్రుమాణాం తత్ వివిధం పుష్పం - చెట్ల విధములైనట్టి, ఆ పుష్పసమూహము విచిత్రం = విచిత్రమ తత్ - సముద్రమున బడెను.

తాత్పర్యము. ఆ చెట్లయొక్క పువ్వులు వలన ఆ హనుమంతుని వేగమువలన కల్గిన గాలిచేత, నిని వెంబడించి తుదకు అవి సముద్రమున బడెను

శ్లో॥ తారాశత మివాకాశం ప్రబభౌ సమహార్ణవః।
పుష్పౌఘే నానుబద్ధేన నానా వర్ణేన వాన
బభౌ మేఘ ఇవాకాశే విద్యుద్గణ విభూషిత

పదచ్ఛేదము : తారాశతం - ఇవ - ఆకాశం - మహార్ణవః - పుష్పౌఘేణ - అనుబద్ధేన నానా - వర్ణేన - మేఘః - ఇవ - ఆకాశే - విద్యుద్గణ - విభూషితః

అన్వయక్రమము సమహార్ణవః తారాశతం ఆకాశం ఇవ ప్రబభౌ అనుబద్ధైన నానావర్ణేన పుష్పౌఘేణ - సవానరః ఆకాశే విద్యు ద్గణ విభూషితః మేఘ ఇవ బభౌ

ప్రతిపదార్థము సః మహార్ణవః = (ఆ పువ్వులతో కూడిన) మహాసముద్రము. తారాశతం ఆకాశం ఇవ = వందలకొలది నక్షత్రము లతోకూడిన ఆకాశమువలె ప్రబభౌ = మిక్కిలి ప్రకాశించెను. అనుబద్ధేన= తనను అంటి పెట్టుకొనియున్న, నానావర్ణేణపుష్పౌఘేణ = పలువిధము లగు వర్ణములతో కూడియున్న పుష్పసమూహముతో సవానరః=ఆ హను మంతుడు ఆకాశే = ఆకాశమునందు విద్యుద్గణ విభూషితః = మెరపు తీగలతో ప్రకాశించుచున్న, మేఘఃఇవ=మేఘమువలె బభౌ =విరాజిల్లెను.

తాత్పర్యము : అప్పుడా సముద్రము తనపైనున్న పుష్పము లతోఅనేక నక్షత్రములతో గూడి యున్నట్టి ఆకాశమువలె ప్రకాశించెను. చిత్రవిచిత్ర వర్ణములుగల పుష్పములచే నిండిన దేహముగల యా హనుమంతుడు, మెరపులతో నిండిన మేఘమువలె ఆకాశమునందు ప్రకాశించుచుండెను.

శ్లో॥ తస్యవేగ సమాధూతైః పుష్పైస్తోయమదృశ్యత
తారాభి రభిరామాభి రుదితాభి రివాంబరమ్। 54

పదచ్ఛేదము తస్య - వేగసమాధూతైః - పుష్పైఃతోయం - అదృశ్యత - తారాభిః-అభిరామాభిః - ఉదితాభిః - ఇవ - అంబరమ్

అన్వయక్రమము : తస్యవేగసమాధూతైః పుష్పైఃతోయం ఉదితాభి అభిరామాభిః తారాభిః అంబర, ఇవ, అదృశ్యత.

ప్రతిపదార్థము : తస్య = ఆ హనుమంతునియొక్క వేగ సమాధూతైః = వేగముచే రాల్చబడిన పుష్పైః = పువ్వులతో, తోయం=ఆ

(సముద్ర) జలము ఉదితాభిః=(అప్పుడే) ఉదయించినట్టి, అభిరామాభిః తారాభిః = సుందరములైన నక్షత్రములలో, అంబు ంఇవ=ఆకాశమువలె, అదృశ్యత=గోచరించెను.

తాత్పర్యము ఆ చెట్లయందలి పుష్పములు, సముద్రజలము నందు రాలియుండగా ఆ జలము అప్పుడే ఉదయించి ప్రకాశించుచున్న నక్షత్రములతో విరాజిల్లుచున్న ఆకాశమువలె కనబడెను.

శ్లో॥ తస్యాంబర గతౌ బాహూ దదృశాతే, ప్రసారితౌ।
పర్వతాగ్రా ద్వినిష్క్రాంతౌ పంచాస్యావివపన్నగౌ 55

పదచ్ఛేదము : తస్య-అంబరగతౌ-బాహూ-దదృశాతే, ప్రసారితౌ - పర్వతాగ్రాత్ - వినిష్క్రాంతౌ - పంచాస్యౌ - ఇవ - పన్నగౌ

అన్వయక్రమము తస్య ప్రసారితౌ అంబరగతౌబాహూ పర్వతాగ్రాత్, వినిష్క్రాంతౌ, పంచాస్యౌ పన్నగౌ ఇవ ,దదృశాతే.

ప్రతిపదార్థము . తస్య = ఆ హనుమంతుని యొక్క ప్రసారితౌ=ముందునకు చాచబడినట్టి, అంబరగతౌ బాహూ- ఆకాశము నందు వ్యాపించియున్న , రెండు భుజములును, పర్వతాగ్రాత్ = కొండ కొననుండి , వినిష్క్రాంతౌ=వెలుపలికి వచ్చినట్టి, పంచాస్యౌ పన్నగౌ ఇవ= ఐదునోళ్ళుగల, రెండు సర్పములవలె, దదృశాతే = చూపట్టినవి

తాత్పర్యము . హనుమంతుడు, పర్వతమునుండి ఎగురుచు తన చేతులను పొడవుగా చాపగా, అప్పుడా బాహువులు పర్వతమునుండి పైకిలేచిన ఐదునోరులుగల రెండు సర్పములవలె కనుపించినవి.

శ్లో॥ పిబన్నివ బభౌ చాపి సోర్మిజాలం మహార్ణవమ్ ।
పిపాసురివ చాకాశం దదృశే స మహాకపిః 56

పదచ్ఛేదము పిబన్ - ఇవ - బభౌ - చ - అపి - సోర్మి జాలం - మహార్ణవమ్ - పిపాసుః - ఇవ - చ - ఆకాశం - దదృశే - సః మహాకపిః.

అన్వయక్రమము : స మహాకపిః, సోర్మిజాలం మహార్ణవం, పిబన్నివ బభౌ ఆకాశం పిపాసుః ఇవచ, దదృశే.

ప్రతిపదార్థము ; స మహా కపిః = ఆ హనుమ, సోర్మిజాలం = తరంగములతోగూడిన మహార్ణవమ్ = ఆ మహాసముద్రమును పిబన్నివ బభౌ = త్రాగివేయుచున్నట్లుగా, విరాజిల్లెను. (మఱియు) ఆకాశం పిపాసుః ఇవ చ = ఆకాశమును, త్రాగివేయ గోరుచున్నట్లుగా గూడ దదృశే = కాన్పించెను

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకను - పిబన్నివ = హనుమ నోరు తెరచుకొని యుం డుటచే, సముద్రమును త్రాగివేయుచున్నట్లుండెనని భావము. అతడు తన ముఖమును క్రిందికివంచి యున్నప్పుడిట్లు గాన్పించెను. తిరిగి తన ముఖ మును అతడు పైకి ఎత్తినపుడు ఆకాశమునే త్రాగివేయ గోరుచున్నట్లుగా కనుపించెను.

భూషణము .- మహార్ణవమును, ఆకాశమును త్రాగగోరినట్లు న్నదనుటచే అతని ఉద్యమముయొక్క గొప్పతనము సూచింపబడు చున్నది. వేగముచే అతడు ముందునకు వచ్చుచుండగా గడచిన సముద్ర మును ఆకాశమును హనుమచే ఆకలితో త్రాగివేయబడినట్లుగనే యుండె నని భావము.

తాత్పర్యము - హనుమంతుడు సముద్రజలమును సమీపించి పోవుచున్నపుడు సముద్రమును త్రాగివేయుచున్నట్లుగను మీదికెగయుచు ఆకసముపైపు చూచుచుండగా, ఆకాశమునే మింగఁబోవు చున్నట్లుగను, చూచువారికి కన్పట్టెను.

శ్లో॥ తస్య విద్యుత్ప్రభాకారే, వాయుమార్గాను సారిణః
నయనే విప్రకాశేతే, పర్వతస్థావివానలౌ 57

పదచ్ఛేదము .- తస్య - విద్యుత్ప్రభాకారే - వాయుమార్గాను సారిణః - నయనే విప్రకాశేతే - పర్వతస్థౌ-ఇవ-అనలౌ.

అన్వయక్రమము - వాయుమార్గానుసారిణః, తస్య విద్యుత్ప్రభాకారే - నయనే-పర్వతస్థౌ అనలౌ ఇవ విప్రకాశేతే.

ప్రతిపదార్థము - వాయుమార్గానుసారిణః అకాశమునందు, పయనించుచున్న తస్య=అహనుమంతునియొక్క-విద్యుత్ ప్రభాకారే- మెరపుల కాంతులను బోలినట్టి నయనే=అతని రెండు కన్నులును పర్వతస్థౌ అనలౌ ఇవ=పర్వతముపైగల రెండు అగ్నులవలె, విప్రకాశేతే = ప్రకాశించుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి .- పర్వతస్థౌ అనలౌ = దావాగ్ని పలె నున్నదని భావము.

తాత్పర్యము - అంతరిక్షమునందు ఉగ్రరూపుడై పోవుచున్న యా హనుమంతుని విద్యుల్లతలవంటి నేత్రములు, కొండపై నున్నట్టి అగ్నులవలె ప్రకాశించెను.

శ్లో. పింగే పింగాక్షముఖ్యస్య బృహతీ పరిమండలే,
చక్షుషీ సంప్రకాశేతే చంద్రసూర్యావివోదితౌ. 58

పదచ్ఛేదము — పింగే-పింగాక్ష ముఖ్యస్య-బృహతీ-పరిమండలే చక్షుషీ- సంప్రకాశేతే - చంద్రసూర్యౌ - ఇవ-ఉదితౌ

అన్వయక్రమము — పింగాక్ష ముఖ్యస; (తస్య) బృహతీ పరిమండలే చక్షుషీ ఉదితౌ చంద్రసూర్యౌ ఇవ-సంప్రకాశేతే.

ప్రతిపదార్థము :— పింగాక్షముఖ్యస్యతస్య = వానర శ్రేష్ఠుడైన యీ హనుమంతునియొక్క బృహతీ=పెద్దవియును పరిమండలే = వర్తులములును అగు, చక్షుషీ=రెండుకన్నులును ఉదితౌ=అప్పుడే ఉదయించినట్టి చంద్ర సూర్యౌ ఇవ = చంద్రసూర్యులవలె సంప్రకాశేతే= మిక్కిలి ప్రకాశించుచుండెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :— పరిమండలే = ప్రథామండలమునందు, పరివేషముతోనున్న అని, చంద్రసూర్యులకు విశేషణముగా చెప్పవచ్చును, సూర్యచంద్రు లిరువురును ఒకే పర్వతమునందు ఉదయించుటచే, పింగళవర్ణము గల మండలముతో నుండిరని భావము గ్రాహ్యము.

భూషణము :— చంద్రసూర్యు లిరువురును ఒకేపర్వతమునందు ఒక మారుదయించి నట్లుండెననుట అభూతోపమాలంకారముగా ఎన్నబడును.

తాత్పర్యము :— వానరోత్తముడైన, యీ హనుమంతుని యొక్క కన్నులు గుండ్రముగానుండి పింగళవర్ణముతో గొప్పగా, వెలు

29412

గుచు ఒకేమారు పర్వతముపై నుదయించిన సూర్యచంద్రులవలె ప్రకాశించెను.

శ్లో. ముఖం, నాసికాయా తస్య తామ్రయా తామ్రమాబభౌ
సంధ్యయా సమభిస్పృష్టం యథాతత్సూర్యమండలమ్ 59

పదచ్ఛేదము .- ముఖం - నాసికయా - తస్య-తామ్రయా - తామ్రం - ఆబభౌ-సంధ్యయా - సమభిస్పృష్టం - యథా - తత్ - సూర్యమండలమ్,

అన్వయక్రమము - తస్య తామ్రయా నాసికయా తామ్రం ముఖం; సంధ్యయా సమభిస్పృష్టం తత్ సూర్యమండలం యథా ఆబభౌ.

ప్రతిపదార్థము - తస్య=ఆహనుమంతుని యొక్క తామ్రయా నాసికయా-ఎఱ్ఱనైన నాసికచే తామ్రం ముఖమ్ = ఎఱ్ఱనై యున్న ముఖము సంధ్యయా సమభిస్పృష్టం = ఎఱ్ఱని సంధ్యాకాంతిచే ఆవరింపబడిన తత్ సూర్యమండలం యథా = ఆ సూర్యబింబమువలె ఆబభౌ = మిక్కిలి ప్రకాశించెను.

తాత్పర్యము .- ఎఱ్ఱని నాసికయొక్క కాంతిచేత, ఎఱ్ఱగ నున్నటి ఆ హనుమంతుని ముఖము సంధ్యాకాలపు అరుణిమతో కూడిన సూర్యమండలమువలె ప్రకాశించెను.

శ్లో. లాంగూలంచ సమావిద్ధం ప్లవమానస్య శోభతే
అంబరే వాయుపుత్రస్య శక్రధ్వజ ఇవోచ్ఛ్రితః 60

పదచ్ఛేదము - లాంగూలం - చ - సమావిద్ధం - ప్లవమానస్య - శోభతే-అంబరే వాయుపుత్రస్య - శక్రధ్వజః-ఇవ - ఉచ్ఛ్రితః.

అన్వయక్రమము – అంబరే ప్లవమానస్య వాయుపుత్రస్య సమావిద్ధం లాంగూలం ఉచ్ఛ్రితః శక్రధ్వజః ఇవ శోభతే.

ప్రతిపదార్థము :– అంబరే ప్లవమానస్య = ఆకాశమునందెగురుచున్నట్టి, వాయుపుత్రస్య = హనుమంతునియొక్క సమావిద్ధం లాంగూలం = ఎత్తబడియున్నట్టి వాలము ఉచ్ఛ్రితః శక్రధ్వజః ఇవ = ఉన్నతముగ నున్న ఇంద్రుని ధ్వజమువలె, శోభితే = ప్రకాశించుచుండెను.

విశేషార్థములు – వ్యాఖ్యాతల అభిప్రాయములు

శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యస్వామి :–

ప్రక్కనుండి హనుమను జూచినచో పైకి ఎత్తబడితలకు తాకునట్లు వంచబడిన తోక ఇంద్రధనుస్సువలె కనుపించును.

తాత్పర్యము – సముద్రమును దాటుచున్నప్పుడు పైకి ఎత్తబడిన హనుమంతుని వాలము, ఉన్నతమైన దేవేంద్రుని ధ్వజమువలె ప్రకాశించెను.

శ్లో. లాంగూల చక్రేణ మహాన్ శుక్లదంష్ట్రోఽనిలాత్మజః।
వ్యరోచత మహాప్రాజ్ఞః పరివేషీవ భాస్కరః ॥ 61

పదచ్ఛేదము – లాంగూల చక్రేణ – మహాన్ – శుక్లదంష్ట్రః – అనిలాత్మజః – వ్యరోచత – మహాప్రాజ్ఞః – పరివేషీ – ఇవ భాస్కరః

అన్వయక్రమము .– మహాప్రాజ్ఞః శుక్లదంష్ట్రః మహాన్ అనిలాత్మజః లాంగూలచక్రేణ, పరివేషీ భాస్కరః ఇవ, వ్యరోచత

ప్రతిపదార్థము :- మహాప్రాజ్ఞః = మహాప్రాజ్ఞుడైనట్టి శుక్లదంష్ట్రః = తెల్లని కోరలలో ప్రకాశించుచున్న మహాన్ = అనిలాత్మజః = మహాత్ముడైన హనుమంతుడు, లాంగూల చక్రేణ = వర్తులాకారముతో నున్న తనయొక్క వాలముచే పరివేష భాస్కరః ఇవ = పరివేషములో కూడిన సూర్యునివలె, వ్యరోచత = ప్రకాశించెను.

తాత్పర్యము :- తెల్లని కోఱలుగల మహాత్ముడైన యా హనుమంతుడు తనపై గుండ్రముగ చుట్టబడియున్న వాలముచే పరివేషముతో కూడియున్న సూర్యునివలె ప్రకాశించెను.

శ్లో॥ స్ఫిగ్దేశేనాభితామ్రేణ రరాజ సమహాకపిః
మహాతా దారితేనేవ గిరిః గైరిక ధాతునా 62

పదచ్ఛేదము :- స్ఫిగ్దేశేన - అభితామ్రేణ - రరాజ సః - మహాకపిః = మహతా - దారితేనేవ = ఇవ - గిరిః - గైరికధాతునా

అన్వయక్రమము :- సః, మహాకపిః, అభితామ్రేణ స్ఫిగ్దేశేన దారితేన మహతా గైరికధాతునా గిరిః ఇవ, రరాజ

ప్రతిపదార్థము :- అభితామ్రేణ = మిక్కిలి ఎఱ్ఱనైనట్టి స్ఫిగ్దేశేన = పృష్ఠప్రదేశముచేత సః మహాకపిః = ఆ హనుమంతుడు దారితేన = బద్దలు కొట్టబడిన మహతా గైరిక ధాతునా = గొప్పదైన గైరికధాతు శిలతోడ, గిరిః ఇవ = పర్వతమువలె రరాజ = ప్రకాశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - స్ఫిగ్దేశేన = ఎఱ్ఱని, కటి ప్రదేశములో అని భావము.

తాత్పర్యము .— వానరశ్రేష్ఠుడైన యాంజనేయుడు మిక్కిలి ఎఱ్ఱనైన తన వాలమూల ప్రదేశముతో పగిలియున్న ఎఱ్ఱని, గైరికాది ధాతువులతో కూడిన పర్వతమువలె ప్రకాశించెను.

శ్లో॥ తస్య వానరసింహస్య ప్లవమానస్య సాగరమ్
కక్షాంతర గతో వాయుర్జీమూత ఇవ గర్జతి 63

పదచ్ఛేదము :- తస్య - వానరసింహస్య - ప్లవమానస్య - సాగరమ్ - కక్షాంతర గతః-వాయు -జీమూతః - ఇవ - గర్జతి.

అన్వయక్రమము - సాగరంప్లవమానస్య, తస్య వానర సింహస్య, కక్షాంతరంగతః వాయుః జీమూత ఇవ గర్జతి.

ప్రతిపదార్థము :- సాగరం ప్లవమానస్య = సముద్రమును దాటుచున్నట్టి తస్యవానరసింహస్య=ఆ వానరశ్రేష్ఠునియొక్క కక్షాంతర గతః = బాహుమూలముల ప్రవేశించినట్టి వాయుః = గాలి, జీమూతః ఇవ = మహామేఘమువలె గర్జతి = గర్జించుచున్నది.

తాత్పర్యము :- హనుమంతు డతివేగముతో సముద్రమును దాటుచుండగా అతని బాహుమూలములయందు ప్రవేశించిన వాయువు యొక్క శబ్దము మేఘము గర్జించినట్టుండెను.

శ్లో॥ ఖేయథా నిపతంత్యుల్కాహ్యుత్తరాంతాద్వినిస్సృతా
దృశ్యతే సానుబంధా చ తథా స కపికుంజరః 64

పదచ్ఛేదము .— ఖే - యథా - నిపతతి - ఉల్కాహి - ఉత్తరాంతత్ - వినిస్సృతా - దృశ్యతే సానుబంధా - చ - తథా సః - కపి కుంజరః

అన్వయక్రమము – ఉత్తరాంతాత్. వినిస్సృతా సానుబంధా, ఉల్కా ఖే యథా నిపతతి, తథా సః. కపికుంజరః దృశ్యతే.

ప్రతిపదార్థము – ఉత్తరాంతాత్ = ఉత్తరపుకొననుండి విని స్సృతా = దక్షిణమునకు బయలు వెడలిన సానుబంధా = పుచ్ఛముతో కూడిన ఉల్కా = తోకచుక్క ఖే = ఆకాశమునందు యథానిపతతి = ఎట్లుపడుచుండునో (పోవుచుండునో) తథా = ఆరీతిగా సఃకపికుంజరః =ఆ వానరశ్రేష్ఠుడగు హనుమ (వాలయుక్తుడై)దృశ్యతే = (దక్షిణదిక్కు పోవుచు) కనుపించెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – సానుబంధా = ఇతరములగు, సూక్ష్మమగు ఉల్కలచే అనుబద్ధమై

రామాయణ శిరోమణి :– సానుబంధా = పుచ్ఛాకృతి తేజో విశేషయుక్తమైనదై

భూషణము – తోకచుక్క, పుచ్ఛయుక్తమై పడును.

రామానుజీయము :– హనుమంతుని గమనము ఉల్కా పాతముతో పోల్చి వర్ణించుటచే రావణునకు భావికాలమున కలుగబోవు అశుభము సూచింపబడుచున్నది

తాత్పర్యము :– ఉత్తర దిక్కునుండి, దక్షిణ దిక్కునకు వెడలుచున్నట్టి హనుమంతుడు రావణానర్థ సూచకముగా పొడమిన తోక చుక్కవలె ఆకసమునందు గాన్పించుచుండెను.

శ్లో॥ స తత్పతంగ సంకాశో వ్యాయతశ్శుశుభే కపిః
ప్రవృద్ధ ఇవ మాతంగః కక్ష్యయా బధ్యమానయా॥ 65

పదచ్ఛేదము. పతత్ పతంగ సంకాశః - వ్యాయతః - శుశుభే - కపిః - ప్రవృద్ధః ఇవ - మాతంగః - కక్ష్యయా - బధ్యమానయా

అన్వయక్రమము .- బధ్యమానయా, కక్ష్యయా ప్రవృద్ధః, మాతంగః ఇవ వ్యాయతః (సః) కపిః. పతత్ పతంగసంకాశః (సన్) శుశుభే.

ప్రతిపదార్థము.- బధ్యమానయా కక్ష్యయా = నడుమునకు కట్టబడిన పటకాతో ప్రవృద్ధః = దీర్ఘ రూపముతో నున్న, మాతంగఃఇవ= మదగజమువలె వ్యాయతః (సః) కపిః = ముందునకు సాగియున్నట్టి ఆ హనుమంతుడు, పతత్ పతంగ సంకాశః = ముందునకు పోవు సూర్యునితో సమానుడై శుశుభే = విరాజిల్లెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- పతత్ పతంగ సంకాశః = ముందునకు పోవుచున్న సూర్యునితో సమానుడై, కక్ష్య = ఏనుగు నడుముకు బంధించిన బంధన రజ్జువు.

రామాయణ శిరోమణి :- ఇచ్చట హనుమంతుని లాంగూల ముపకటుగా గ్రహించవలెను (వ్యాయతః, అనుటచే) ప్రవృద్ధః = మహాకాయుడైన

తాత్పర్యము :- సూర్య సదృశుడై, మహోన్నతాకారుడై ముందునకు పోవుచున్న హనుమ నడుమునకు తోలుపటకా కట్టబడి యున్న, గజేంద్రమువలె ప్రకాశించుచుండెను.

(8)

శ్లో॥ ఉపరిష్టాచ్ఛరీరేణ ఛాయయా చావగాఢయా
సాగరే మారుతావిష్టా నౌరివాసీత్తదాకపిః 66

పదచ్ఛేదము – ఉపరిష్టాత్ – శరీరేణ – ఛాయయా చ–అవగాఢయా –సాగరే – మారుతా విష్టా – నౌః – ఇవ–ఆసీత్–తదా–కపిః

అన్వయక్రమము :– సాగరే ఉపరిష్టాత్ శరీరేణ అవగాఢయా ఛాయయాచ తదా కపిః మారుతావిష్టా, నౌః ఇవ – ఆసీత్.

ప్రతిపదార్థము .– సాగరే = సముద్రమునందు ఉపరిష్టాత్= పైభాగమున శరీరేణ తన దేహముచేత, అవగాఢయా=నీటిలో ప్రతిబింబించిన, ఛాయయా చ=తన నీడచేతను తదా = ఆసమయమునందు, కపిః = హనుమంతుడు, మారుతావిష్టా = గాలిచే నింపబడిన (తెరచాపగల) నౌః ఇవ = ఓడవలె, ఆసీత్ = ఉండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .– వాయువశముచే, ఓడ వేగముగా పోవును. కావున నీటిపైనున్న హనుమంతుని కాయము, తెరచాపతో పోల్చబడినట్లు వర్ణింపబడినది.

తాత్పర్యము – హనుమ ఆకసమునందు పయనించుచుండగా, అతని నీడ సముద్రమునందు పడియుండెను. నీటి పైభాగమున నల్లని నీడయు, ఆకసమునందు ప్రకాశవంతమైన హనుమంతుని దేహమును, మహావేగములో ముందునకు పోవుచుండగా పెద్దగాలితో నింపబడిన తెరచాపగల పెద్ద ఓడ మహావేగములో సముద్రముపై పోవుచున్నట్లుండె.

శ్లో॥ యం యం దేశం సముద్రస్య జగామ స మహాకపిః,
సస తస్యోరువేగేన సోన్మాద ఇవ లక్ష్యతే. 67

పదచ్ఛేదము :- యం యం - దేశం-సముద్రస్య - జగామ- సః- మహాకపిః - సః - సః - తస్య - ఊరువేగేన - సోన్మాదః - ఇవ లక్ష్యతే.

అన్వయక్రమము - సః మహాకపిః, సముద్రస్య యం యం దేశం జగామ తస్య ఊరువేగేన సః సః (దేశః) సోన్మాదఃఇవ లక్ష్యతే.

ప్రతిపదార్థము .- సమహాకపిః = వానర శ్రేష్ఠుడైన, యీ హనుమ సముద్రస్య = సాగరముయొక్క, యం యం దేశం = ఏయే ప్రదేశము, జగామ = చేరెనో సః సః (దేశః) ఆయా ప్రదేశము తస్య =అతనియొక్క, ఊరువేగేన = తొడలయొక్క వేగముచే సోన్మాదః ఇవ = పిచ్చిఎక్కినదివలె లక్ష్యతే - కాన్పించుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - సోన్మాదః = అపస్మారరోగివలె గుండ్రముగ తిరుగుట, నురుగులు గ్రక్కుట, వింతధ్వనులు చేయుట మున్నగు వికారములవల్ల,

రామాయణ శిరోమణి .- సోన్మాదః = పెట్టి ఆనందమును పొందినదానివలె

తాత్పర్యము :-హనుమంతుని గమనవేగము తగిలిన సముద్ర ప్రదేశమెల్లను, సుడులతోను, నురుగులతోను శబ్దములతోడను,

బాడినపై ఉన్మత్తుని చేష్టలతో గూడినట్లుగా వింతగా గోచరించు చుండెను.

శ్లో॥ సాగరస్యోర్మి జాలానామురసా శైలవర్ష్మణామ్
అభిఘ్నంస్తు మహావేగః పుప్లువే స మహాకపిః 68

పదచ్ఛేదము .- సాగరస్య-ఊర్మి జాలానాం - ఉరసా-శైల వర్ష్మణామ్-అభిఘ్నన్ - తు-మహావేగః-పుప్లువే-సః-మహాకపిః.

అన్వయక్రమము .- సాగరస్య, శైల వర్ష్మణామ్ ఊర్మి జాలానాం-ఉరసా - అభిఘ్నన్-స మహాకపిః మహావేగః పుప్లువే

ప్రతిపదార్థము .- శైల వర్ష్మణాం = పర్వతములె స్థూలమైనట్టి సాగరస్య ఊర్మిజాలానాం = సముద్రముయొక్క తరంగ సమూహమును, ఉరసా=తన రొమ్ముతో అభిఘ్నన్=అదుముచు స మహాకపిః = ఆ వానరశ్రేష్ఠుడు మహావేగః = తీవ్రమైన వేగము గలవాడై పుప్లువే = ఎగురు చుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

మహేశ్వరతీర్థులు .- శైలవష్మణా, ఉరసా, ఊర్మి జాలాని ఇతి పాఠాంతరము పర్వతమువలెస్థూలమైన తన రొమ్ముతో హనుమ సముద్రముయొక్క ఉన్నతమైన తరంగములను, క్రిందికి అణచి వేయుచుండెనని భావము.

తాత్పర్యము .- ఆంజనేయు డతివేగముగా ముందునకు పోవుచు శైలమువలె ఉన్నతములైనట్టి సాగర తరంగములను తన రొమ్ముచేత క్రిందకు అదిమివేయు చుండెను.

శ్లో॥ కపివాతశ్చ బలవాన్ మేఘవాతశ్చ నిస్సృతః
సాగరం భీమ నిర్ఘోషం కంపయామాసతుర్భృశమ్ 69

పదచ్ఛేదము :- కపివాతః - చ-బలవాన్-మేఘవాతః - చ - నిస్సృతః-సాగరం-భీమనిర్ఘోషం - కంపయామాసతుః భృశమ్.

అన్వయక్రమము :- నిస్సృతః కపివాతశ్చ బలవాన్, మేఘ వాతశ్చ భీమనిర్ఘోషం, సాగరం భృశమ్, కంపయామాసతుః.

ప్రతిపదార్థము :- నిస్సృతః = (అప్పుడు) బయలు వెడలిన కపివాతశ్చ = హనుమంతుని (వేగముచే కలిగిన) వాయువును, బలవాన్ = తీవ్రమైనట్టి మేఘవాతశ్చ = మేఘమువలన కలిగినవాయువును భీమని ర్ఘోషం = భీకర ధ్వనులతోకూడియున్న సాగరం = ఆ సముద్రమును, భృశమ్ = గాఢముగా కంపయామాసతుః = కలచివైచినవి.

తాత్పర్యము :- అప్పుడు హనుమ వేగముచే జనించినట్టి వాయువును, మేఘమండలము నందలి వాయువును కలిసి, భీకరమైన ధ్వనితో సాగరమును తీవ్రముగా కలచివేయుచుండెను.

శ్లో॥ వికర్షన్నూర్మి జాలాని బృహంతి లవణాంభసి
పుప్లువే కపి శార్దూలో వికిరన్నివరోదసీ 70

పదచ్ఛేదము :- వికర్షన్ - ఊర్మి జాలాని - బృహంతి లవణాంభసి - పుప్లువే - కపి శార్దూలః - రోదసీ వికిరన్ ఇవ - పుప్లువే.

అన్వయక్రమము :- లవణాంభసి, బృహంతి ఊర్మిజాలాని, వికర్షన్ (సః) కపిశార్దూలః రోదసీ వికిరన్ఇవ, పుప్లువే.

ప్రతిపదార్థము :- లవణాంభసి = ఆ మహాసముద్రమున బృహంతి ఊర్మిజాలాని = పెద్దవైన కెరటముల గుంపులను, వికర్షన్ = ప్రక్కలకు నెట్టివేయుచు, సః కపి శార్దూలః = ఆ వానర శ్రేష్ఠుడు రోదసి = భూమి ఆకాశములను వికిరన్ ఇవ = వేరుచేయుచున్నట్లుగా, పుప్లువే = ఎగురుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి :- భూమిని ఆకాశమును, సముద్రపు జలమునందు, పదవేయుచున్నట్లుగా హనుమంతుడు ముందునకు పోవు చుండెను.

భూషణము :- భూమిని, ఆకాశమును వేరుచేయుచున్నట్లుగా నుండెను.

తాత్పర్యము :- హనుమంతుడు సముద్రమును దాటు నప్పుడు తనగొప్పతనము చూపుచు, నిండుతరగల గుంపులను ప్రక్కలకు తోసివేయుచు, ఆకాశమునకును, భూమికిని ఎల్లలు ఏర్పాటు చేయు చున్నాడో అను నట్లుండెను.

శ్లో॥ మేరు మందర సంకాశా నుద్ధతాన్ సమహార్ణవే.
అతిక్రామన్మహావేగ స్తరంగా న్గణయన్నివ. 71

పదచ్ఛేదము :- మేరుమందర సంకాశాన్ - ఉద్ధతాన్ - సః - మహార్ణవే అతిక్రామత్ - మహావేగః - తరంగాన్ - గణయన్ - ఇవ.

అన్వయక్రమము :- మహార్ణవే ఉద్ధతాన్ మేరుమందర సంకాశాన్ తరంగాన్ గణయన్నివ సః అతిక్రామత్,

ప్రతిపదార్థము :- మహార్ణవే = ఆ మహా సముద్రమునందు ఉద్ధతాన్=మీదికి ఎగయుచున్న, మేరుమందర సంకాశాన్ = మేరుపర్వతముతోడను, మందర పర్వతముతోడను సమానమైన, తరంగాన్ = కెరటములను, గణయన్ ఇవ = లెక్క పెట్టుచున్నట్లుగా, సః = ఆ హనుమంతుడు అతిక్రామత్ = ముందునకు సాగిపోవుచుండెను.

తాత్పర్యము . హనుమంతు డతివేగముగా సముద్రమును లంఘించుచుండగా, మిక్కిలి ఎత్తుగానున్న ఆ సముద్ర తరంగముల నన్నిటిని లెక్క పెట్టుచు పోవుచున్నట్లుగా కనిపించెను.

శ్లో॥ తస్య వేగ సముద్ధూతం జలం సజలదం తదా,
అంబరస్థం విబ్రాజ శారదాభ్ర మివాతతమ్. 72

పదచ్ఛేదము :- తస్య - వేగసముద్ధూతం - జలం సజలదం తదా - అంబరస్థం - విబ్రాజ - శారదాభ్రం - ఇవ - ఆతతమ్.

అన్వయక్రమము :- తదా, తస్య వేగసముద్ధూతం సజలదం జలం అంబరస్థం ఆతతమ్, శారదాభ్రం ఇవ విబ్రాజ.

ప్రతిపదార్థము - తదా = ఆ సమయమున తస్య = ఆ హనుమంతునియొక్క వేగ సముద్ధూతం = వేగముచే మీదికెగురు గొట్టబడిన సజలదంజలం = మేఘములతో గూడిన జలము అంబరస్థం = ఆకాశముపై నున్నదై ఆతతమ్ = విశాలమైనట్టి శారదాభ్రంఇవ = శరత్కాలమందలి మేఘమువలె విబ్రాజ = మిక్కిలి ప్రకాశించుచుండెను.

తాత్పర్యము :- అప్పుడా హనుమంతుని వేగముచే ఓదికి చిమ్మబడిన తెల్లనైన సముద్రజలము మేఘమండలము వరకును వ్యాపించి అచ్చట శరత్కాలమేఘ బృందమువలె ప్రకాశించెను.

శ్లో॥ తిమినక్ర ఝషాః కూర్మాదృశ్యన్తే వివృతా స్తదా,
వస్త్రా విక ర్షణేనేవ, శరీరాణి శరీరిణామ్. 73

పదచ్ఛేదము :- తిమినక్ర ఝషాః - కూర్మాః-దృశ్యంతే - వివృతాః-తదా- వస్త్రావికర్షణేన-ఇవ-శరీరాణి-శరీరిణామ్

అన్వయక్రమము :- తదా, వివృతాః తిమినక్రఝషాః, కూర్మాః వస్త్రావికర్షణేన శరీరిణాం శరీరాణి ఇవ దృశ్యంతే.

ప్రతిపదార్థము :- తదా = (నీరు తొలగింపబడియున్నట్టి) ఆ సమయమునందు వివృతాః = వెల్లడియై యున్నట్టి తిమినక్రఝషాః కూర్మాః = తిమింగలములు, మొసళ్లు, చేపలు, తాబేళ్లు, శరీరిణాం = మనుష్యులయొక్క వస్త్రావకర్షణేన = వస్త్రములను లాగివేయుటచే (అగుపడు) శరీరాణి ఇవ = (నగ్న) శరీరములవలె దృశ్యంతే = కానవచ్చుచుండెను.

తాత్పర్యము :- వస్త్రమును లాగివేయుటచే, నగ్నశరీరము నందు మనుజుల అవయవములు స్పష్టముగా కానవచ్చునట్లు హనుమవేగముచే సముద్రజలము చెదిరి (పక్కలకు తొలంగి) ఆకసమున కెగయగా, లంపరి చేపలు, మొసళ్ళు, తాబేళ్ళు, స్పష్టమైన ఆకారముతో కాన్పించెను.

శ్లో॥ ప్లవమానం సమీక్ష్యాథ భుజంగా స్సాగరాలయాః.
వ్యోమ్ని తం కపి శార్దూలం సుపర్ణ ఇతిమేనిరే. 74

పదచ్ఛేదము :- ప్లవమానం - సమీక్ష్య - అథ - భుజంగాః సాగరాలయాః-వ్యోమ్ని-తం-కపిశార్దూలం - సుపర్ణః-ఇతి-మేనిరే.

అన్వయక్రమము - అథ వ్యోమ్ని ప్లవమానం తం కపి శార్దూలం సమీక్ష్య సాగరాలయాః భుజంగాః సుపర్ణ ఇతిమేనిరే.

ప్రతిపదార్థము - అథ=అప్పుడు వ్యోమ్ని=ఆకాశమున ప్లవమానం=ఎగురుచున్నట్టి తం కపి శార్దూలం = ఆ హనుమంతుని సమీక్ష్య= చూచి, సాగరాలయాః=సముద్రమునందు నివసించుచున్న, భుజంగాః = సర్పములు సుపర్ణః ఇతి=గరుత్మంతుడేమోయని మేనిరే = భావించిరి.

తాత్పర్యము - సముద్రమునందలి సర్పములు ఆకాశము నందు మహావేగముతో బోవు హనుమంతుని విలోకించి తమపై ఎగురు చున్నది గరుత్మంతుడేమోయని భీతిచెందెను.

శ్లో॥ దశయోజన విస్తీర్ణా, త్రింశద్యోజన మాయతా
ఛాయా వానర సింహస్య, జలే చారుతరాఽభవత్. 75

పదచ్ఛేదము :- దశయోజన విస్తీర్ణా - త్రింశద్యోజనం ఆయతా - ఛాయా - వానర సింహస్య - జలే - చారుతరా - అభవత్.

అన్వయక్రమము :- దశయోజన విస్తీర్ణా, త్రింశద్యోజనం ఆయతా వానరసింహస్య ఛాయా చారుతరా అభవత్.

ప్రతిపదార్థము - జలే=జలమునందు దశయోజన విస్తీర్ణా-పది యోజనములు వెడల్పుగలిగినదియును, త్రింశత్ యోజనం ఆయతా = ముప్పదియోజనములు పొడవును గలిగినట్టి వానరసింహస్య = హనుమం

మనియొక్క ఛాయా నీది చారుతరా అభవత్ = మిక్కిలి రమణీయమై సిద్దై యుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము — ఛాయాప్రమాణ వర్ణనముచే హనుమంతుని శరీర ప్రమాణముగూడ వర్ణింపబడినట్లయ్యెను. ఈ నీడ మధ్యాహ్న కాలమం దుండే యని చెప్పవలెను.

రామాయణ శిరోమణి — 'జలే' అను పదమునకు 'జవే' యని పాఠాంతరము. అందుచేత అతని వేగమునందు కూడ అతని నీడ పెంపుముగా నున్నదని భావము.

భూషణము — ముప్పదియోజనముల పొడవు హనుమంతునకు సహజముగనే యున్నచో, నాల్గవ అడుగు వేయకయే అతడు లంకలో చేర గలడు. మైనాక సంవాదము సురసాసంవాదము మున్నగు ఘట్టములతో విరోధముగూడ ప్రాప్తించును. బింబముకంటె ప్రతిబింబము యొక్క పొడవు ఇంత అధికముగా ఎట్లుండునని శంకింప నవసరములేదు. ఉదయ కాలము నందతని నీడ మిక్కిలి దీర్ఘముగా నుండుట సంభవమే. హను మంతుడు సముద్రతరణమును ఉదయముననే ప్రారంభించెను. అప్పుడు అతని నీడ దీర్ఘమైయుండునుగదా.

తాత్పర్యము — ఆ హనుమంతునియొక్క పది యామడల వెడల్పు ముప్పదియామడల పొడవును గల శరీరము నీడ నీటపైబడి, మిక్కిలి సుందరముగా ప్రకాశించెను

శ్లో॥ శ్వేతాభ్రఘన రాజీవ వాయుపుత్రానుగామినీ
తస్య సా శుశుభే ఛాయా వితతా లవణాంభసి. 76

పదచ్ఛేదము - శ్వేతాభ్రఘనరాజీ-ఇవ-వాయుపుత్రాను గామినీ - తస్య-సా-శుశుభే = ఛాయా-వితతా-లవణాంభసి.

అన్వయక్రమము -లవణాంభసి వితతా వాయుపుత్రానుగామినీ తస్య ఛాయా శ్వేతాభ్రఘనరాజీవ శుశుభే

ప్రతిపదార్థము .— లవణాంభసి = సాగరజలమునందు వితతా = విస్తరించియున్నట్టి వాయుపుత్రానుగామినీ = హనుమంతుని వెంబడించి పోవుచున్నట్టి తస్యఛాయా=అతని నీడ శ్వేతాభ్రఘనరాజీవ = తెల్లనైన మేఘములయొక్క పెద్దవరుసలవలె శుశుభే= ప్రకాశించెను.

తాత్పర్యము - సముద్రమునందు వ్యాపించియున్నట్టియా హనుమంతుని నీడ, అతనిని వెంబడించి పోవుచున్నదై, తెల్లనైనట్టి మేఘములయొక్క దట్టమైన పంక్తివలె ప్రకాశించెను.

శ్లో॥ శుశుభే సమహాతేజా మహాకాయో మహాకపిః,
వాయుమార్గే నిరాలంబే పక్షవానివ పర్వతః 77

పదచ్ఛేదము — శుశుభే - సః- మహాతేజాః - మహాకాయ - మహాకపిః - వాయుమార్గే - నిరాలంబే - పక్షవాన్ - ఇవ - పర్వతః

అన్వయక్రమము - సః మహాకాయః మహాతేజాః మహాకపిః నిరాలంబే, వాయుమార్గే పక్షవాన్ పర్వతః ఇవ శుశుభే.

ప్రతిపదార్థము -మహాకాయః=గొప్ప శరీరము గల్గినట్టివాడును మహాతేజాః = అపరిమితమైనతేజస్సుగలవాడునగు సమహాకపిః=ఆ వానర శ్రేష్ఠుడైన హనుమ నిరాలంబే వాయుమార్గే = ఆధారరహితమైనట్టి ఆకాశ

మార్గమునందు పక్షవాన్ పర్వతః ఇవ = రెక్కలుగల్గినట్టి కొండవలె శుశుభే=ప్రకాశించెను

తాత్పర్యము - గొప్ప శరీరము గొప్పతేజస్సుగల ఆ మారు రాత్మజుడు, నిరాధారమగు ఆకాశమునం దుడుచు రెక్కలలో గూడియున్న పర్వతమువలె శోభిల్లెను.

శ్లో॥ యేనాసౌ యాతి బలవాన్ వేగేన కపికుంజరః,
తేన మార్గేణ సహసా ద్రోణీకృత ఇవార్ణవః. 78

పదచ్ఛేదము. యేన - అసౌ - యాతి - బలవాన్ వేగేన - కపికుంజరః తేన మార్గేణ - సహసా - ద్రోణీకృతః-ఇవ-అర్ణవః

అన్వయక్రమము - అసౌ బలవాన్ కపి కుంజరః వేగేన యేన మార్గేణయాతి తేనమార్గేణ అర్ణవః సహసా ద్రోణీకృతః ఇవ ఆసీత్.

ప్రతిపదార్థము - బలవాన్ = మహాబలాఢ్యుడైన అసౌకపి కుంజరః = ఈహనుమ వేగేన = మహావేగముతో యేనమార్గేణయాతి = ఏమార్గమున పోవుచుండెనో తేనమార్గేణ = ఆ మార్గమున, అర్ణవః = సముద్రము సహసా = తక్షణమే ద్రోణీకృత ఇవ = దొన్నెగా చేయబడి నదివలె ఆసీత్ = ఉండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - ద్రోణీ = ఇండ్లయందు నీరు వెడలుటకై నిర్మించ బడిన కాష్ఠయంత్రము (తూము) ఆకాశమునందు ఎగురుచున్న హనుమం తుడు మేఘములను తాకుటచే, అలని ఒత్తిడికి మేఘములలో నుండు నీరు నీటి గొట్టములలో నుండి వచ్చు నీటివలె ప్రక్కకు చిమ్మబడు చుండెను.

భూషణము — ద్రోణీ = కటాహము లేక గంగాళము

తాత్పర్యము — బలవంతుడైన, హనుమంతుడు వేగముగా బోవు ఆమార్గమంతయును, దోనెవలె నడుమ భాగమున పల్లమును, ఇవలావలను ఎత్తుగాగలదై, త్రవ్వించిన కాలువవలె కానవచ్చెను.

శ్లో॥ ఆపాతే పక్షి సంఘానాం, పక్షిరాజ ఇవ వ్రజన్,
హనూమాన్ మేఘజాలాని ప్రకర్షన్ మారుతో యథా 79

పదచ్ఛేదము :— ఆపాతే - పక్షిసంఘానాం - పక్షిరాజః - ఇవ - వ్రజన్ - హనుమాన్ మేఘజాలాని - ప్రకర్షన్ - మారుతః - యథా.

అన్వయక్రమము :— పక్షి సంఘానాం ఆపాతే పక్షిరాజః ఇవ మేఘ జాలాని మారుతః యథా ప్రకర్షన్, హనుమాన్, యయౌ.

ప్రతిపదార్థము .— పక్షిసంఘానాం ఆపాతే = పక్షుల సమూహముయొక్క మార్గమునందు పక్షిరాజః ఇవ=గరుత్మంతుడువలె మేఘజాలాని = మేఘముల గుంపులను మారుతః యథా = వాయువువలెనే ప్రకర్షన్ = త్రోసివేయుచు హనుమాన్ = హనుమంతుడు యయౌ = ముందునకు పోవుచుండెను.

తాత్పర్యము :— ఆకాశమార్గమున హనుమ మేఘశ్రేణిని ఒరయుచు, మేఘములను చెదరగొట్టుచు పక్షుల నడుమ గరుత్మంతునివలె ముందునకు పోవుచుండెను.

శ్లో॥ పాండురారుణ వర్ణాని నీలమాంజిష్ఠకానిచ,
కపినా కృష్యమాణాని మహాభ్రాణి చకాశిరే. 80

పదచ్ఛేదము :- పాండురారుణ వర్ణాని - నీల మాంజిష్ఠకాని- చ - కపినా - ఆకృష్యమాణాని మహాభ్రాణి-చకాశిరే.

అన్వయక్రమము - కపినా ఆకృష్యమాణాని మహాభ్రాణి పాండురారుణ వర్ణాని నీలమాంజిష్ఠకానిచ చకాశిరే.

ప్రతిపదార్థము .- కపినా = హనుమంతునిచే ఆకృష్యమాణాని = ఆకర్షింప బడుచున్నట్టి మహాభ్రాణి = పెద్ద పెద్ద మేఘములు పాండురారుణ వర్ణాని = తెల్లని, ఎఱ్ఱని వర్ణములుగలవియును నీలమాంజిష్ఠకానిచ = నల్లని, పచ్చని రంగులుగలవిగాను చకాశిరే = ప్రకాశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .- ఆకృష్యమాణాని = మేఘములు గాలిచే ఆకర్షింప బడినట్లుండెనని భావము.

తాత్పర్యము .- హనుమంతునిచే ఆకర్షింప బడినట్టి మేఘములు, అతని శరీరాభరణ విశేషములచే తెలుపు, ఎరుపు, నలుపు, పసుపు రంగులు గలవై ముచ్చటగా ప్రకాశించుచుండెను.

శ్లో॥ ప్రవిశన్నభ్రజాలాని నిష్పతంశ్చ పునః పునః,
ప్రచ్ఛన్నశ్చ, ప్రకాశశ్చ, చన్ద్రమా ఇవ లక్ష్యతే. 81

పదచ్ఛేదము :- ప్రవిశన్ - అభ్రజాలాని - నిష్పతన్ -చ- పునః-పునః ప్రచ్ఛన్నః - చ- ప్రకాశః - చ - చంద్రమాః- ఇవలక్ష్యతే.

అన్వయక్రమము - పునః పునః అభ్రజాలాని ప్రవిశన్ నిష్పతన్చ (సః హనుమాన్) ప్రచ్ఛన్నః ప్రకాశః చంద్రమా ఇవ లక్ష్యతే

ప్రతిపదార్థము - సః హనుమాన్ = ఆ హనుమంతుడు పునః పునః = మరల మరల అభ్రజాలాని = మేఘముల గుంపులను ప్రవిశన్ = ప్రవేశించుచు విష్కృతన్ చ = వెలుపడుచును, ప్రచ్ఛన్నః- మరుగుపడియున్నవాడును, ప్రకాశః చ (కనబడును) వెలుగు చున్న వాడును అగు చంద్రమాః ఇవ=చంద్రునివలె లక్ష్యతే=కానవచ్చుచుండెను.

తాత్పర్యము :- ఆ హనుమంతుడు మేఘశ్రేణిని ప్రవేశించుచు మరల అందుండి వెలువడుచు, కొద్దిసేపు మబ్బులచాటునను, కొద్దిసేపు ఆకసమునందును గోచరించునట్టి చంద్రునివలె గన్పట్టెను.

శ్లో॥ ప్లవమానం తు తం దృష్ట్వా ప్లవంగం త్వరితం తదా,
వవర్షుః పుష్ప వర్షాణి, దేవ గంధర్వ దానవాః. 82

పదచ్ఛేదము - ప్లవమానంతు - తం - దృష్ట్వా - ప్లవంగం-త్వరితం - తదా - వవర్షుః - పుష్పవర్షాణి - దేవగంధర్వదానవాః

అన్వయక్రమము.- తదా, త్వరితం, ప్లవమానంతంప్లవంగం-దృష్ట్వా - దేవ గంధర్వదానవాః పుష్పవర్షం, వవర్షుః.

ప్రతిపదార్థము : తదా = ఆ సమయమున త్వరితం = మహా వేగముగా ప్లవమానం = ఎగిరిపోవుచున్నట్టి తం ప్లవంగం=ఆ హనుమంతుని, దృష్ట్వా = చూచి దేవగంధర్వదానవాః= దేవతలును, గంధర్వులును, దానవులును పుష్పవర్షం వవర్షుః=పుష్పవర్షమును గురిపించిరి.

తాత్పర్యము - సముద్రమును అద్భుతమైన శక్తితో, మహా వేగముగా దాటుచున్న యా హనుమంతునిగాంచి దేవ గంధర్వ దానవులు ఆనందాశ్చర్యములలో అతనిపై పూలవాన గురిపించిరి.

శ్లో॥ తత్రాప న హితం సూర్యః ప్లవంతం వానరోత్తమం,
సిషేవే చ తదా వాయూ రామ కార్యార్థ సిద్ధయే. 83

పదచ్ఛేదము – తత్రాప – న–హి–తం – సూర్యః–ప్లవంతం– వానరోత్తమం – సిషేవే చ – తదా – వాయుః – రామకార్యార్థసిద్ధయే.

అన్వయక్రమము – రామకార్యార్థ సిద్ధయే ప్లవంతం తం వానరోత్తమం తదా–సూర్యః–నహితతాప వాయుః చ– సిషేవే.

ప్రతిపదార్థము – రామకార్యార్థ సిద్ధయే = శ్రీరాముని కార్యమును సిద్ధింపజేయుటకై ప్లవంతం = (ఆకాశమున) ఎగిరి పోవుచున్నట్టి తం వానరోత్తమమ్ = ఆ వానర శ్రేష్ఠుడైన హనుమను తదా = ఆ సమయమునందు సూర్యః = సూర్యుడు, నహితతాప = ఏమియు తాపము కలుగనీయకుండెను. వాయుఃచ = వాయువుగూడ సిషేవే = (శ్రమతొలగునట్లు వీచి) సేవించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – వాయుదేవుడు తన పుత్రుడైన హనుమకు శ్రమ కలుగకుండ సుఖకరముగా, వీచెను అని సేవించెనను పదమునకు భావము.

రామాయణ శిరోమణి .– తన వంశము వాడైన శ్రీరాముని కార్య సాధనకై వెడలుచున్నాడు కాబట్టి, ఆ హనుమకు సూర్యుడు తాపము కలుగకుండ చేసెనని భావము.

తాత్పర్యము :– శ్రీరాముని కార్యమును సాధించుటకై ఆకసమునందు పయనించుచున్న హనుమకు తాపము కలుగకుండ సూర్యభగ

వాయుడు చల్లగనే ప్రకాశించెను. అట్లే వాయుదేవుడును హనుమంతునకు శ్రమతొలగునట్లుగా సుఖకరముగా వీచుచుండెను.

శ్లో॥ ఋషయస్తుష్టువు శ్చైనం ప్లవమానం విహాయసా,
జగుశ్చ దేవ గంధర్వాః ప్రశంసంతో మహౌజసమ్. 84

పదచ్ఛేదము — ఋషయః-తుష్టువుః-చ-ఏనం-ప్లవమానం-విహాయసాజగుః-చ-దేవగంధర్వాః-ప్రశంసంతః-మహౌజసమ్.

అన్వయక్రమము :- విహాయసా ప్లవమానం ఏనం ఋషయః తుష్టువుః చ; మహౌజసం తం ప్రశంసంతః దేవగంధర్వాః జగుః చ.

ప్రతిపదార్థము - విహాయసా = ఆకాశమార్గమున ప్లవమానం = ఎగురుచున్న ఏనం = ఈ హనుమంతుని ఋషయః = మహర్షులు తుష్టువుః చ = స్తుతించిరి కూడను. మహౌజసం తం = మహాప్రతాపశాలియైన అతనిని, దేవగంధర్వాః = దేవతలును, గంధర్వులును ప్రశంసంతః = మిక్కిలి శ్లాఘించుచున్నవారై జగుః చ = (కీర్తి)గానమును, చేసిరి కూడను.

తాత్పర్యము :- ఆకాశమార్గమున అట్లు పయనించుచున్న ఆ హనుమను మహర్షులు మిక్కిలి స్తుతించుచుండిరి. అట్లే మహాప్రతాప సంపన్నుడైన అతనిని దేవతలును గంధర్వులును గొప్పగా శ్లాఘించుచు అతని కీర్తిని గానముచేయుచుండిరి.

శ్లో॥ నాగాశ్చతుష్టువుర్యక్షా రక్షాంసి విబుధాః ఖగాః,
ప్రేక్ష్య సర్వే కపివరం సహసా విగతక్లమమ్. 85

పదచ్ఛేదము – నాగాః-చ- తుష్టువుః-యక్షరక్షాంసి-విబుధాః-ఖగాః ప్రేక్ష్య-సర్వే-కపివరం-సహసా-విగత క్లమమ్.

అన్వయక్రమము – విగతక్లమమ్, (తం), కపివరం ప్రేక్ష్య సహసా సర్వేనాగాః యక్ష రక్షాంసి విబుధాః ఖగాశ్చ తుష్టువుః.

ప్రతిపదార్థము – విగతక్లమమ్ = శ్రమనుఎరుగనట్టి (తం) కపివరం = ఆ హనుమంతుని ప్రేక్ష్య = చూచి సహసా=వెంటనే సర్వే నాగాః =నాగులందరును, యక్షరక్షాంసి=యక్షులును, రాక్షసులును విబుధాః దేవతలును ఖగాశ్చ = పక్షులును తుష్టువుః స్తుతించిరి.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము – 'రక్షాంసి' అః రాక్షసులు దిక్పాలకులలోని, నైఋతి దిక్కును పాలించు రక్షోగణము

తాత్పర్యము –. శ్రమను ఎరుగకుండ అద్భుతమైన ఆకాశగమనము చేయుచున్న ఆ హనుమంతునిగాంచి అప్పటి నాగులు, యక్షులు రాక్షసులు, దేవతలు మున్నగువారు ఎల్లరును ఆనందముతో, అతనిని ప్రశంసించిరి.

శ్లో॥ తస్మిన్ ప్లవగ శార్దూలే ప్లవమానే హనూమతి
ఇక్ష్వాకుల మానార్థీ చింతయామాస సాగరః 86

పదచ్ఛేదము :– తస్మిన్ – ప్లవగశార్దూలే-ప్లవమానే-హనూమతి-ఇక్ష్వాకు కులమానార్థీ – చింతయామాస-సాగరః

అన్వయక్రమము .– తస్మిన్ప్లవగ శార్దూలే హనూమతి ప్లవమానే (సతి) ఇక్ష్వాకుల మానార్థీ సాగరః చింతయామాస.

ప్రతిపదార్థము :- తస్మిన్ ప్లవగ శార్దూలే=ఆ వానర శ్రేష్ఠుడై నట్టి హనూమతి = హనుమంతుడు ప్లవమానే (సతి) = (సముద్రము) దాటుచుండగా ఇక్ష్వాకు కులమానార్థీ = ఇక్ష్వాకువంశముయొక్క గౌరవ మును కోరునట్టి సాగరః = సముద్రుడు చింతయామాస = (ఇట్లు) అలో చించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల, అభిప్రాయములు

తిలకము -
రా. శిరోమణి .-
భూషణము :-
సాగరః = ఇక్ష్వాకు వంశీయుడైన, సగరునిచే నిర్మింపబడినవాడని సముద్రుని పూర్వవృత్తాంత ఓ పదముచే సూచితము అద్దానినే ఇతడు ఇక్ష్వాకుకులమానార్థియయ్యెను. ఇచ్చటమానము అనగా బహుమానము అని పూజయని వివిధ వ్యాఖ్యాతలు నుడివిరి.

తాత్పర్యము - ఆంజనేయుడు సముద్రమును దాటుచుం డగా సముద్రుడు తానుఇక్ష్వాకు వంశమువాడైన సగరుని పుత్రులచే పెంచ బడినవాడగుటచే ఇక్ష్వాకు వంశముయొక్క శ్రేయస్సును కోరునవాడై తన మనస్సునందిట్లని యోచించెను.

శ్లో॥ సాహాయ్యం వానరేంద్రస్య యది నాహం హనూమతః
కరిష్యామి భవిష్యామి సర్వవాచ్యోవివక్షతామ్. 87

పదచ్ఛేదము - సహాయ్యం-వానరేంద్రస్య యది-న-అహం- హనూమతః కరిష్యామి-భవిష్యామి-సర్వవాచ్యః వివక్షతామ్.

అన్వయక్రమము - వానరేంద్రస్య హనూమతః సాహాయ్యం అహం న కరిష్యామి యది (తదా) వివక్షతాం సర్వవాచ్యః భవిష్యామి.

ప్రతిపదార్థము - వానరేంద్రస్య = వానర శ్రేష్ఠుడైన హనూ మతః హనుమంతునికి సాహాయ్యం-సహాయమును అహం = నేను న చేరి

ష్యామి యది = చేయక పోయినచో (ఇదానిః విషయమున) వివక్షతాం= మంచి చెడ్డలు చెప్పుకొనులోకులకు సర్వవాచ్యః = అన్నివిధములుగను నింద్యుడను భవిష్యామి=కాగలను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

భూషణము – వివక్షతాం=కుత్సితమైన అపవాదులు వేయు జనులకు

తాత్పర్యము:- ప్రస్తుతము హనుమంతునికి నేను సహాయము చేయకపోయినచో మంచిచెడ్డలు విమర్శించి మాటలాడునట్టి లోకులకు నేను సర్వవిధములు నింద్యుడను కాగలను గదా!

శ్లో॥ అహమిక్ష్వాకు నాథేన సగరేణ వివర్ధితః,
ఇక్ష్వాకు సచివశ్చాయం నావసీదితు మర్హతి. 88

పదచ్ఛేదము :- అహం-ఇక్ష్వాకునాథేన సగరేణ – వివర్ధితః ఇక్ష్వాకు సచివః – చ – అయం-న-అవసీదితుం – అర్హతి.

అన్వయక్రమము :- ఇక్ష్వాకునాథేన సగరేణ అహం వివర్ధితః ఇక్ష్వాకు సచివః అయం అవసీదితుం న అర్హతి.

ప్రతిపదార్థము – అహం = నేను ఇక్ష్వాకు నాథేన=ఇక్ష్వాకు వంశశ్రేష్ఠుడైన సగరేణ=సగరమహారాజుచేత వివర్ధితః=పెంపొందింపబడి తిని ఇక్ష్వాకు సచివః=ఇక్ష్వాకురాజుకార్యార్థియైన అయం=ఈహనుమంతుడు. అవసీదితుం= మిక్కిలి శ్రమపడుటకు న అర్హతి = తగడు.

తాత్పర్యము – ఇక్ష్వాకు వంశమునందు శ్రేష్ఠుడైన సగరునిచే నేను పెంపబడితిని. ఆ వంశజుడైన శ్రీరాముని కార్యార్థియై పోవుచున్న ఇతడు కష్టపడు చుండగ చూచి నేనూరకుండజాలను.

శ్లో॥ తథామయా విధాతవ్యం విశ్రమేత యథాకపిః
శేషం చ మయి విశ్రాన్తస్సుఖేనాతిపతిష్యతి. 89

పదచ్ఛేదము :- తథా-మయా-విధాతవ్యం-విశ్రమేత - యథా కపిః-శేషం-చ-మయి-విశ్రాంతః-సుఖేన-అతి పతిష్యతి

అన్వయక్రమము :- కపిః యథా విశ్రమేత మయా తథా విధాతవ్యం మయివిశ్రాంతః శేషం సుఖేన అతి పతిష్యతి.

ప్రతిపదార్థము - కపిః = ఈ హనుమంతుడు యథా విశ్రమేత = ఏవిధముగ విశ్రాంతి తీసుకొనగలడో, మయా = నాచేత తదా విధాతవ్యం = ఆరీతిగా చేయబడవలసియున్నది. మయి విశ్రాంతః = నాయందు విశ్రమించినట్టివాడై శేషం = మిగిలినట్టి దూరము సుఖేన = అనాయాసముగా అతిపతిష్యతి దాటిపోగలడు.

తాత్పర్యము :- సముద్రుడు తన మనంబున తాను ఇట్లు యోచించెను. ఇప్పుడు ఈ హనుమంతుడు ఏవిధముగ విశ్రాంతి తీసుకొనగలడో ఆరీతిగా నేను అతడు శ్రమతీర్చుకొనుటకు చేయవలసియున్నది. అతడు నాయందు విశ్రమించినట్టివాడై మిగిలిన దూరమును సునాయాసముగా పోగలడు.

శ్లో॥ ఇతి కృత్వామతిం సాధ్వీం సముద్రశ్ఛన్నమమ్భసి
హిరణ్యనాభం మైనాక మువాచ గిరి సత్తమమ్. 90

పదచ్ఛేదము :- ఇతి-కృత్వా-మతిం - సాధ్వీం - సముద్రః ఛన్నం - అంభసి-హిరణ్యనాభం-మైనాకం-ఉవాచ-గిరిసత్తమమ్

అన్వయక్రమము :- ఇతి సాధ్వీంమతిం కృత్వా సముద్రః అంభసిఛన్నం హిరణ్యనాభం గిరిసత్తమం మైనాకం ఉవాచ

ప్రతిపదార్థము :- ఇతి (అని) ఈరీతిగా సాధ్వీంమతింకృత్వా = ఉత్తమమైన ఆలోచనచేసి సముద్రః = సముద్రుడు అంబసిభన్నం = తననీటియందు దాగియున్నట్టి హిరణ్యనాభం = స్వర్ణశృంగములు కల్గినట్టి గిరిసత్తమం = పర్వతశ్రేష్ఠుడగు మైనాకం = మైనాకుని గూర్చి ఉవాచ = పలికెను.

తాత్పర్యము :- ఇట్లు హనుమంతునికి సహాయము చేయదల చిన ఆలోచనతో, తనయందే దాగియున్న పర్వతశ్రేష్ఠుడైన మైనాకుని గూర్చి సముద్రుడు ఇట్లు పలికెను.

శ్లో॥ త్వామిహాసుర సంఘానాం పాతాళతల వాసినామ్.
దేవరాజ్ఞా గిరిశ్రేష్ఠ పరిఘః సన్నివేశితః. 91

పదచ్ఛేదము :- త్వం-ఇహ-అసురసంఘానాం -పాతాళ తల వాసినామ్-దేవరాజ్ఞా గిరిశ్రేష్ఠ పరిఘః= సన్నివేశితః

అన్వయక్రమము :- హే! గిరిశ్రేష్ఠ! త్వం దేవరాజ్ఞాపాతాళ వాసినాం - అసుర సంఘానాం - ఇహ-పరిఘఃసన్నివేశితః.

ప్రతిపదార్థము - హేగిరిశ్రేష్ఠ = ఓపర్వతరాజమా! త్వం= నీవు దేవరాజ్ఞా = దేవేంద్రునిచే పాతాళతలవాసినాం = పాతాళలోకనివాసు లగు అసుర సంఘానాం=రాక్షస సమూహమునకు ఇహ =ఈ సముద్రము నందు పరిఘః = అడ్డుగడియగా; సంనివేశితః = ఏర్పాటు చేయబడితివి

తాత్పర్యము :- ఓ పర్వత శ్రేష్ఠుడా! నీవు పాతాళ నివాసు లగు రాక్షసులనుండి రక్షణ కొఱకు పాతాళద్వారమునకు ఇనుపగడియగా దేవేంద్రునిచే నిలిపియుంచ బడితివి.

శ్లో॥ త్వమేషాం జాతవీర్యాణాం పునరేవోత్పతిష్యతామ్
పాతాళస్యాప్రమేయస్య ద్వారమావృత్యతిష్ఠసి. 92

పదచ్ఛేదము – త్వం-ఏషాం-జాతవీర్యాణాం- పునః- ఏవ - ఉత్పతిష్యతామ్-పాతాళస్య-అప్రమేయస్య-ద్వారం-ఆవృత్య-తిష్ఠసి.

అన్వయక్రమము .– త్వం జాతవీర్యాణాం పునరేవ ఉత్పతిష్యతాం ఏషాం అప్రమేయస్య పాతాళస్య ద్వారం ఆవృత్య తిష్ఠసి.

ప్రతిపదార్థము – త్వం=నీవు జాతవీర్యాణాం = పరాక్రమవంతులైనట్టియు పునరేవ ఉత్పతిష్యతామ్ = తిరిగి (మీది లోకమునకు) ఎగురబోవుచున్నట్టి ఏషాం=ఈరాక్షసులయొక్క అప్రమేయస్యపాతాళస్య= = అనంతమైనట్టి ఈపాతాళ లోకముయొక్క ద్వారం = ద్వారమును ఆవృత్య=అడ్డగించి తిష్ఠసి = నిలువబడియున్నావు.

తాత్పర్యము :- పరాక్రమవంతులై తిరిగి పైలోకమునకు, ఎగురబోవునట్టి రాక్షసుల పాతాళద్వారమునకు నీ స్థూలమైన శరీరముతో నీవు అడ్డుగడియవలె నిలచి యున్నావుగదా!

శ్లో॥ తిర్యగూర్ధ్వమధశ్చైవ శక్తిస్తే శైలవర్ధితుమ్
తస్మాత్సంచోదయామి త్వాముత్తిష్ఠ గిరిసత్తమ 93

పదచ్ఛేదము :- తిర్యక్ - ఊర్ధ్వం - అధః-చ-ఏవ-శక్తిః- తే-శైల-వర్ధితుమ్-తస్మాత్ - సంచోదయామి - త్వాం- ఉత్తిష్ఠ - గిరిసత్తమ.

అన్వయక్రమము :- హే శైల! తే, తిర్యక్ ఊర్ధ్వం, అధశ్చ వర్ధితుమ్ శక్తిః అస్తి తస్మాత్ త్వాం సంచోదయామి హే గిరిసత్తమ ఉత్తిష్ఠ!

ప్రతిపదార్థము :- హేశైల! ఓపర్వతోత్తమా! తే = నీకు తిర్యక్=అడ్డముగాను ఊర్ధ్వమ్ = పొడుగాను అధశ్చ = క్రిందుగను వర్ధితుం = పెరుగుటకు శక్తిః అస్తి=సామర్థ్యముగలదు. తస్మాత్= అందుచే త్వామ్ = నిన్ను సంచోదయామి = ప్రోత్సహించుచున్నాను. హే గిరిసత్తమ! ఓ పర్వతశ్రేష్ఠమా ఉత్తిష్ఠ=లెమ్ము!

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము.- వర్ధితుం శక్తిః అస్తి అనుటచే నీవు పాతాళద్వారమునుండి విడచి రాకుండగనే మీదికి పెరిగి రావలసియున్నదని సూచించుచున్నారు.

మహేశ్వరతీర్థులు — తనయొక్క పక్షములు ఛేదింపబడునను భయముచే మైనాకుడు, సముద్రమునందు దాగియున్న, తరువాత దేవేంద్రుడు పాతాళవాసులైన రాక్షసులను అడ్డగించు కార్యమును మైనాకునకు నియోగించెనని తెలియుచున్నది

తాత్పర్యము .- నీవు అడ్డముగను పొడవుగను క్రిందుగను యథేచ్ఛముగా పెరిగి ఎంతమేరకైనను విస్తరించుటకు శక్తిగలిగియున్నావు. అందుచేతనే నిన్ను నేను ప్రోత్సాహపరుచుచున్నాను కావున నీవు దయచేసి మీదికిలెమ్ము!

శ్లో॥ స ఏషకపిశార్దూల స్త్వాముపర్యేతి వీర్యవాన్
హనుమాన్రామ కార్యార్థం భీమకర్మాఖమాప్లుతః. 94

పదచ్ఛేదము :- సః-ఏషః-కపి శార్దూలః-త్వాం-ఉపరి-ఏతి-వీర్యవాన్-హనుమాన్-రామకార్యార్థం-భీమకర్మా-ఖం-ఆప్లుతః.

దండాన్వయము .- వీర్యవాన్ కపిశార్దూలః సః ఏషః త్వాం ఉపరిఏతి భీమకర్మా హనుమాన్ రామకార్యార్థం, ఖం ఆప్లుతః.

ప్రతిపదార్థము – వీర్యవాన్=పరాక్రమవంతుడును కపిశార్దూలః=వానరశ్రేష్ఠుడునగు సః ఏషః=అదిగో ఈ హనుమంతుడు. త్వాం ఉపరి=నీకు మీదుగా (ఆకసమునందు) ఏతి=పోవుచున్నాడు. భీమకర్మా హనుమాన్=భయంకరమైన కార్యమును చేయబూనినట్టి ఈ హనుమంతుడు రామకార్యార్థం = శ్రీరాముని కార్యమును సాధించుటకై ఖం అప్లుతః =ఆకసమున పయనించుచున్నాడు.

తాత్పర్యము – ఓ మైనాకా! ఈ హనుమంతుడు ఇప్పుడు నీకు మీదుగా పయనించుచున్నాడు. ఈతడు శ్రీరాముని కార్యమును సాధింపగోరినవాడై భీకరమైన కృత్యమును పూని, ఇట్లు ఆకాశమార్గమున వెడలుచున్నాడు.

శ్లో॥ అస్య సాహ్యం మయా కార్య మిక్ష్వాకుకుల వర్తినః
మమ హీక్ష్వాకవః పూజ్యాః పరంపూజ్యతమా స్తవ 95

పదచ్ఛేదము — అస్య-సాహ్యం-మయా-కార్యం-ఇక్ష్వాకుకులవర్తినః, మమ-హి-ఇక్ష్వాకవః-పూజ్యాః-పరం-పూజ్యతమాః - తవ

అన్వయక్రమము :- ఇక్ష్వాకుకులవర్తినః అస్య మయా సాహ్యం కార్యం మమ ఇక్ష్వాకవః పూజ్యాః పరం=పూజ్యతమాః

ప్రతిపదార్థము :- ఇక్ష్వాకుకులవర్తినః = ఇక్ష్వాకు కులమందలి రాజులయొక్క క్షేమమునకై ప్రవర్తించుచున్నట్టి అస్య = ఈతనికి, మయా = నాచేత సాహ్యం కార్యం = సహాయము తప్పక చేయబడవలెను. మమ = నాకు ఇక్ష్వాకవః=ఇక్ష్వాకువంశపురాజులు, పూజ్యాహి = పూజనీయులుగదా! తవ = నీకు పరం = మరియును పూజ్యతమాః = మిక్కిలి పూజనీయులగుదురు సుమా!

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము. పూజ్యతమాః = అనగా నీ విచట నివాసము చేయగల్గుచున్నావు. కాబట్టి ఇక్ష్వాకువంశపురాజు లెల్లరును నాకంటెను నీకు పూజ్యతములగుదురు.

తాత్పర్యము :- ఇక్ష్వాకువంశమువారి కార్యముపై పయనించుచున్న యీతనికి నేను తప్పక సహాయము చేయవలసియున్నది. నాకు ఇక్ష్వాకు వంశీయులెల్లరును పూజ్యులే! అట్లే నాకంటెను కూడ వారు నీకు పూజనీయులగుదురు సుమా!

శ్లో॥ కురుసాచివ్య మస్మాకం న నః కార్యమతిక్రమేత్,
కర్తవ్య మకృతం కార్యం సతాంమన్యుముదీరయేత్ 96

పదచ్ఛేదము .- కురు-సాచివ్యం-అస్మాకం-న-నః-కార్యం-అతిక్రమేత్- కర్తవ్యం - అకృతం-కార్యం-సతాం-మన్యుం- ఉదీరయేత్.

అన్వయక్రమము — అస్మాకం, సాచివ్యం కురు నః కార్యం న అతిక్రమేత్, కర్తవ్యం కార్యం అకృతం (చేత్) సతాం మన్యుం ఉదీరయేత్.

ప్రతిపదార్థము :- అస్మాకం = మాకు సాచివ్యం= సహాయము కురు = చేయుము. నః కార్యం = మన కర్తవ్యమైన పని న అతిక్రమేత్ - అతిక్రమింపగూడదు కర్తవ్య కార్యం = చేయవలసియున్నట్టి కార్యము అకృతంచేత్ = చేయబడకుండినచో సతాం = సత్పురుషులకు మన్యుం=కోపమును ఉదీరయేత్=కలిగింపవచ్చును.

తాత్పర్యము :- మేము తలచినకార్యము మీరిపోవకుండగా

నీవు మాకు సహాయము చేయుము. చేయవలసియున్న సత్కార్యము చేయకున్నచో, సజ్జనులకు కోపము వచ్చును.

శ్లో॥ సలిలాదూర్ధ్వ ముత్తిష్ఠతిష్ఠ త్వేషకపి స్త్వయి,
అస్మాక మతిథిశ్చైవ పూజ్యశ్చ ప్లవతాం వరః 97

పదచ్ఛేదము – సలిలాత్-ఊర్ధ్వం-ఉత్తిష్ఠ - తిష్ఠతు-ఏషః-కపిః-త్వయి అస్మాకం-అతిథిః-చ-ఏవ-పూజ్యః-చ-ప్లవతాం-వరః.

అన్వయక్రమము – సలిలాత్ ఊర్ధ్వం ఉత్తిష్ఠ ఏషః కపిః త్వయితిష్ఠతు; ఏషః ప్లవతాంవరః అస్మాకం, అతిథిశ్చ, పూజ్యః చ.

ప్రతిపదార్థము:– సలిలాత్ = జలమునుండి ఊర్ధ్వం – మీదికి ఉత్తిష్ఠ=లెమ్ము; ఏషఃకపిః = ఈ హనుమంతుడు త్వయి=నీపై తిష్ఠతు= (కొద్దిసేపు) నిలచియుండుగాక. ప్లవతాంవరః (ఏషః)=వానరులలో ఘనుడైన ఈతడు, అస్మాకం=మనకు అతిథిశ్చ=అతిధియును పూజ్యః చ = పూజింప దగినవాడునుగూడ.

తాత్పర్యము :— అందుచేత, నీవు నీటిమీదికి రమ్ము. ఈతడు నీపై కొంతసేపు విశ్రమించుగాక; ఈ హనుమంతుడు నేడు మనకు అతిధియేగాక; మిక్కిలి పూజనీయుడు గూడనుసుమా;

శ్లో॥ చామీకర మహానాభ దేవ గన్ధర్వ సేవిత,
హనుమాం స్త్వయి విశ్రాన్త స్తత శ్శేషం గమిష్యతి 98

పదచ్ఛేదము .– చామీకరమహానాభః-దేవగంధర్వ సేవితః-హనుమాన్-త్వయి-విశ్రాంతః-తతః-శేషం-గమిష్యతి.

అన్వయక్రమము –. చామీకర మహానాభః దేవ గంధర్వ

సేవితః హనుమాన్, త్వయి విశ్రాంతః, తతః శేషం-గమిష్యతి.

ప్రతిపదార్థము — చామీకరమహానాభ = సువర్ణశిఖరములతో ప్రకాశించునట్టి వాడవును దేవగంధర్వసేవిత = దేవతలచేతను గంధర్వుల చేతను సేవింపబడువాడవును అగు, ఓ పర్వత శ్రేష్ఠమా! హనుమాన్ = ఈ హనుమంతుడు త్వయి విశ్రాంతః= నీపై విశ్రమించినవాడై తతః = తరువాత శేషం=మార్గశేషమును గమిష్యతి=సుఖముగా పోగలడు.

తాత్పర్యము .— ఓ పర్వతశ్రేష్ఠుడా! నీవు స్వర్ణశిఖరములతో విరాజిల్లుచు దేవ గంధర్వులచే సేవింపబడునట్టివాడవు. ఈ హనుమంతుడు నీపై కొంతసేపు విశ్రమించి పిమ్మట తనదారిని సుఖముగా సాగిపోవును.

శ్లో॥ కాకుత్థస్యానృశంస్యంచ మైథిల్యాశ్చవివాసనమ్
శ్రమంచ ప్లవగేన్ద్రస్య సమీక్ష్యోత్థాతు మర్హసి. 99

పదచ్ఛేదము :— కాకుత్థస్య - అనృశంస్యం-చ-మైదిల్యాః-చ-వివాసనం-శ్రమం-చ-ప్లవగేంద్రస్య-సమీక్ష్య-ఉత్థాతుం-అర్హసి.

అన్వయక్రమము :— కాకుత్థస్య, అనృశంస్యం మైథిల్యాః వివాసనం చ - ప్లవగేంద్రస్య-శ్రమంచ సమీక్ష్య ఉత్థాతుం అర్హసి.

ప్రతిపదార్థము — కాకుత్థస్య=శ్రీరామునియొక్క అనృశంస్యం=దయాశీలతయు మైథిల్యాః= జానకీదేవియొక్క, వివాసనమ్ చ= పరదేశవాసమును, ప్లవగేంద్రస్య = హనుమయొక్క శ్రమంచ = క్లేశమును సమీక్ష్య = గమనించి ఉత్థాతుం అర్హసి=పైకి రావలయును.

తాత్పర్యము .— శ్రీరాముని దయా విశేషమును జానకిమ్మ

యొక్క వరదేశవాసమున్ను గమనించి హనుమంతునికి సహాయముచేయు టకై నీవిప్పుడు తప్పక లేచి రావలెను.

శ్లో॥ హిరణ్యనాభో మైనాకో నిశమ్య లవణాంభసః
ఉత్పపాత జలాత్తూర్ణం మహాద్రుమ లతాయుతః 100

పదచ్ఛేదము :— హిరణ్యనాభః - మైనాకః - నిశమ్య - లవణాంభసః - ఉత్పపాత - జలాత్-తూర్ణం-మహాద్రుమ లతాయుతః.

అన్వయక్రమము :- హిరణ్యనాభః మైనాకః లవణాంభసః (వచనం) నిశమ్య- మహాద్రుమలతాయుతః జలాత్-తూర్ణం - ఉత్పపాత

ప్రతిపదార్థము :- హిరణ్య నాభః = సువర్ణశిఖరుడైన మైనాకః = మైనాకుడు లవణాంభసః=సముద్రునియొక్క వచనం = మాటను నిశమ్య=విని మహాద్రుమలతాయుతః=మహావృక్షములతోడను లతలతోడను కూడినవాడై తూర్ణం=శీఘ్రముగా జలాత్=సముద్రమునుండి ఉత్పపాత = మీదికి వచ్చెను.

తాత్పర్యము :- ఈప్రకారము సముద్రుడు పలికిన మాటలు విని మైనాకుడు శీఘ్రమే సముద్రజలమునుండి మీదికి లేచెను.

శ్లో॥ స సాగర జలంభిత్త్వా బభూవాభ్యుత్థిత స్తదా
యథా జలధరం భిత్త్వా దీప్తరశ్మిర్దివాకరః 101

పదచ్ఛేదము :- సః-సాగరజలం-భిత్త్వా- బభూవ-అభ్యుత్థితః-తదా - యథా-జలధరం-భిత్త్వా-దీప్తరశ్మిః-దివాకరః.

అన్వయక్రమము :- జలధరం భిత్త్వా - దీప్తరశ్మిః, దివాకరః యథా, సః సాగరజలంభిత్త్వా తదా అభ్యుత్థితః

ప్రతిపదార్థము :- జలధరం భిత్వా = మేఘమును భేదించి దీప్తరశ్మిః=తీక్ష్ణమైన ప్రకాశముగల దివాకరః యథా=సూర్యుడువలె సః = ఆ మైనాకుడు సాగరజలం=సముద్రజలమును భిత్వా = భేదించుకొని తదా= అప్పుడు అభ్యుత్థితః = మీదికి వచ్చెను.

తాత్పర్యము - అప్పుడు మైనాకుడు మేఘమండలమును భేదించుకొని. వెలుపలికివచ్చు సూర్యునివలె సముద్రజలమును భేదించుకొని వెలుపలికి వచ్చెను.

శ్లో॥ స మహాత్మా ముహూర్తేన పర్వతస్సలిలా వృతః
దర్శయామాస శృంగాణి సాగరేణ నియోజితః 102

శ్లో॥ శాతకుంభమయైః శృంగైః స కిన్నరమహోరగైః
ఆదిత్యోదయ సంకాశైః ఆలిఖద్భిరివాంబరమ్ 103

పదచ్ఛేదము :- సః-మహాత్మా-ముహూర్తేన- పర్వతః-సలిలా వృతః-దర్శయామాస-శృంగాణి-సాగరేణ-నియోజితః శాతకుంభమయైః - శృంగైః-స కిన్నరమహోరగైః-ఆదిత్యోదయ సంకాశైః - ఆలిఖద్భిః - ఇవ-అంబరమ్.

అన్వయక్రమము :- సాగరేణ, నియోజితః సలిలావృతః మహాత్మా స పర్వతః, అంబరం ఆలిఖద్భిః; ఆదిత్యోదయ సంకాశైః స కిన్నరమహోరగైః శాతకుంభమయైః శృంగైః (అభ్యుత్థితః) శృంగాణి దర్శయామాస.

ప్రతిపదార్థము :- సాగరేణనియోజితః = సముద్రునిచే, నియోగింపబడినవాడై సలిలావృతః = నీటిలో మునిగియున్నట్టి మహాత్మా స పర్వతః = మహనీయుడైన ఆ మైనాకుడు అంబరం ఆలిఖద్భిః =

ఆకాశము నొఱయుచున్నట్టియును, ఆదిత్యోదయ సంకాశైః=ఉదయించు చున్న, సూర్యునితో సమానమైనట్టియును స కిన్నరమహోరగైః=కిన్నరుల తోడను మహోరగముల తోడను కూడినట్టియును శాతకుంభమయైః శృంగైః = సువర్ణమయమైనట్టి, శిఖరములతోడను (అభ్యుత్థితః=పైకి వచ్చిన వాడై) శృంగాణి = శిఖరములను దర్శయామాస = (హనుమంతునకు) ప్రదర్శించెను

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి .- ఆదిత్యోదయ సంకాశైః = సూర్యోదయమువలె, ప్రకాశించుచున్న లేదా ఉదయకాలపు సూర్యునివలె ప్రకాశించుచున్నట్టివి

తాత్పర్యము .- సముద్రునిచే ప్రేరితుడై నీటినుండి బయలు వెడలిన మహాత్ముడైన మైనాకుడు యక్షకిన్నరాదులకు నివాసమైనట్టియును, ఆకసము నంటియుండునట్లగపడుటచే ఉదయకాలపు సూర్యునివలె ప్రకాశించుచున్నట్టివియును అగు శృంగములతో మీదికివచ్చి, తన శిఖరముల హనుమంతునకు ప్రదర్శించెను.

శ్లో॥ తప్త జాంబూనదైః శృంగైః పర్వతస్య సముత్థితైః
ఆకాశం శస్త్ర సంకాశ మభవత్కాంచనప్రభమ్. 104

పదచ్ఛేదము .- తప్తజాంబూనదైః- శృంగైః-పర్వతస్య - సముత్థితైః-ఆకాశం-శస్త్ర సంకాశం-అభవత్-కాంచన ప్రభమ్

అన్వయక్రమము:- సముత్థితైః తప్తజాంబూనదైః పర్వతస్య శృంగైః శస్త్ర సంకాశం ఆకాశం కాంచనప్రభమ్, అభవత్.

ప్రతిపదార్థము :- సముత్థితైః = మీదికి లేచియున్న తప్త

ద్రవైః = కరిగిపోయిన బంగారు మయమైన పర్వతస్యశృంగైః = పర్వతము యొక్క శిఖరములచే, శస్త్రసంకాశం—లోహ శస్త్రములవలె. (నల్లగ నుండు) ఆకాశం = ఆకాశము కాంచనప్రభం = సువర్ణచ్ఛాయగలదిగా అభవత్ = ఆయెను.

తాత్పర్యము — అప్పుడాకాశము స్వతస్సిద్ధముగా నల్లని దైనను, మైనాకుని బంగారు శిఖరములకాంతి దట్టముగ వ్యాపించుటచే అది బంగారుఛాయ గలదిగనే కన్పట్టెను.

శ్లో॥ జాతరూపమయై శ్శృంగైర్భ్రాజమానై స్స్వయంప్రభైః.
ఆదిత్య శత సంకాశ స్సో౽భవద్గిరి సత్తమః 105

పదచ్ఛేదము .— జాతరూపమయైః-శృంగైః - భ్రాజమానైః-స్వయంప్రభైః-ఆదిత్య శతసంకాశః-సః-అభవత్- గిరి సత్తమః

అన్వయక్రమము .— భ్రాజమానైః, స్వయం ప్రభైః జాతరూపమయైః శృంగైః, సః, గిరిసత్తమః-ఆదిత్యశతసంకాశః అభవత్.

ప్రతిపదార్థము — భ్రాజమానైః = మిక్కిలి ప్రకాశించు చున్నట్టియును స్వయంప్రభైః = సహజముగనే గొప్పకాంతి, గలిగినట్టియును జాతరూపమయైః = సువర్ణమయమైన శృంగైః = శిఖరములతో గూడినట్టి సః గిరిసత్తమః = ఆ పర్వతశ్రేష్ఠము ఆదిత్య శతసంకాశం = నూర్గురు సూర్యులతో సమానమైనదిగా అభవత్ = ఆయెను.

తాత్పర్యము — మిక్కిలి కాంతిగల బంగారు శిఖరములతో నొప్పిన, ఆ మైనాక పర్వతము ఒక్కమారుగా ఉదయించిన నూరుగురు సూర్యుల సమానమువలె అమితమైన తేజస్సుతో ప్రకాశించెను.

శ్లో॥ తముత్థిత మసంగేన హనుమానగ్రతః స్థితమ్
మధ్యేలవణతోయస్య, విఘ్నోయమితి నిశ్చితః 106

పదచ్ఛేదము -తం-ఉత్థితం-అసంగేన-హనుమాన్-అగ్రతః-స్థితమ్ - మధ్యేలవణ తోయస్య-విఘ్నః-అయం-ఇతి నిశ్చితః.

అన్వయక్రమము - లవణతోయస్యమధ్యే ఉత్థితం, అగ్రతః స్థితం తం అసంగేన వీక్ష్య అయంవిఘ్నః ఇతి నిశ్చితః.

ప్రతిపదార్థము - లవణతోయస్యమధ్యే=ఆ మహాసముద్రమునొక్క మధ్యమందు, ఉత్థితం=పైదికి లేచినట్టియు అగ్రతః స్థితం=ఎదుట (అడ్డముగా) నున్నట్టియు తం=ఆ మైనాకపర్వతమును అసంగేన=నిర్లక్ష్యముగా, వీక్ష్య=చూచి అయంవిఘ్నః= (నాకిది) ఒక అడ్డము లేక అవరోధము, ఇతి నిశ్చితః=అని భావించెను

తాత్పర్యము -, అట్లు పొడవుగా ఎట్టఎదుట నిలచియున్నట్టి ఆ మైనాకపర్వతమును హేలగాచూచి, ఆంజనేయుడు సముద్రమధ్యమునందు నా పయనమునకు ఇదియొక విఘ్నము కాబోలునని తలంచెను.

శ్లో॥ సతముచ్ఛ్రిత మత్యర్థం మహావేగో మహాకపిః
ఉరసా పాతయామాస జీమూత మివమారుతః 107

పదచ్ఛేదము -సః-తం-ఉచ్ఛ్రితం అత్యర్థం-మహావేగః-మహాకపిః-ఉరసా - పాతయామాస-జీమూతం-ఇవ-మారుతః.

అన్వయక్రమము - సః మహావేగః మహాకపిః అత్యర్థం ఉచ్ఛ్రితం తం మారుతః జీమూతం-ఇవ ఉరసా పాతయామాస.

(12)

ప్రతిపదార్థము – మహావేగః=అమిత వేగముతో పోవుచున్నట్టి, సః మహాకపిః=ఆ హనుమంతుడు, అత్యర్థం=మిక్కిలిగా ఉచ్ఛ్రితమ్=ఉన్నతమైనట్టి తం=ఆ మైనాకమును మారుతిః=వాయువు జీమూతం ఇవ=మేఘమువలె ఉరసా పాతయామాస=(లన) రొమ్ముతో పడగొట్టెను.

తాత్పర్యము :– అప్పుడాంజనేయుడు మబ్బుగుంపులను వాయువు ఎగురగొట్టునట్లు ఆ మైనాకపర్వతమును తన రొమ్ముతో అదిమి క్రిందికి పడద్రోసెను.

శ్లో॥ సతదా పాతితస్తేన కపినా పర్వతోత్తమః
బుద్ధ్వా తస్యకపేర్వేగం జహర్ష చ ననంద చ. 108

పదచ్ఛేదము – సః – తదా – పాతితః – తేన–కపినా–పర్వతో త్తమః – బుద్ధ్వా – తస్య – కపేః వేగం – జహర్ష చ – ననంద – చ

అన్వయక్రమము – తదా తేనకపినా పాతితః పర్వతోత్తమః తస్యకపేః వేగంబుద్ధ్వా జహర్షచ – ననందచ.

ప్రతిపదార్థము – తదా = అప్పుడు, తేన కపినా = ఆ హనుమంతునిచే పాతితః = పడగొట్టబడినట్టి, పర్వతోత్తమః = పర్వతశ్రేష్ఠము తస్యకపేః = ఆ హనుమంతునియొక్క వేగం = వేగమును బుద్ధ్వా = గ్రహించి జహర్ష చ = హర్షమునొందెను, మఱియు ననందచ = గొప్ప ఆనందమునుగూడ పొందెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

బొంబాయి ప్రతి 'జహర్షచ ననందచ' బదులుగా 'జహర్షచ ననాదచ' అని పాఠాంతరము. 'ననాద' = శబ్దమును చేసెను.

రామానుజీయము – 'జహర్షచ, ననందచ' యను పదద్వయముచే శారీరకముగను, మానసికముగను గూడ మైనాకుడానందించెనని గ్రహించవలెను.

తాత్పర్యము.– అప్పుడారీతిగా హనుమచే పడగొట్టబడినట్టి పర్వతశ్రేష్ఠుడైన మైనాకుడు హనుమ వేగవిశేషమును గ్రహించి, ఆనందాశ్చర్యములను పొందెను.

శ్లో॥ త మాకాశగతం వీర మాకాశే సముపస్థితః,
ప్రీతో హృష్టమనా వాక్యమబ్రవీత్పర్వతః కపిమ్,
మానుషం ధారయన్ రూపమాత్మనశ్శిఖరేస్థితః. 109

పదచ్ఛేదము :– తం – ఆకాశగతం – వీరం – ఆకాశే – సముపస్థితః – ప్రీతః – హృష్టమనాః వాక్యం – అబ్రవీత్ – పర్వతః – కపిమ్ – మానుషం – ధారయన్ – రూపం – ఆత్మనః – శిఖరే – స్థితః

అన్వయక్రమము :– ఆకాశగతం, వీరం తం కపిం, ఆకాశే సముపస్థితః ప్రీతః హృష్టమనాః వాక్యం అబ్రవీత్.

ప్రతిపదార్థము :– ఆకాశగతం=ఆకాశమునందున్నట్టి, వీరం=మహావీరుడైన, తంకపిం=ఆ హనుమంతుని, ఆకాశే=ఆకాశమునందే, సముపస్థితః=ఉన్నవాడును, మానుషంరూపం=మానవ శరీరమును, ధారయన్=ధరించినవాడై, ఆత్మనః=తనయొక్క, శిఖరే = శిఖరమునందే, స్థితః=ఉన్నవాడునగు మైనాకుడు, ప్రీతః=ప్రీతినొందినవాడై, హృష్టమనాః=హర్షముగల మనస్సుగలవాడు అగుచు, వాక్యం=ఈ వచనములను, అబ్రవీత్=పలికెను.

తాత్పర్యము - ఆ మైనాకుడు ఆంజనేయుని పరాక్రమాతిశయమునకు మిక్కిలి సంతసించి తన శిఖరమునందు నిలచి ఆకసమునందున్న హనుమతో నిట్లు బలికెను.

శ్లో॥ దుష్కరం కృతవాన్కర్మ త్వమిదం వానరోత్తమ
నిపత్య మమ శృంగేషు విశ్రమస్వ యథా సుఖమ్. 110

పదచ్ఛేదము .- దుష్కరం - కృతవాన్ - కర్మ - త్వం - ఇదం - వానరోత్తమ - నిపత్య - మమ - శృంగేషు - విశ్రమస్వ - యథా సుఖమ్.

అన్వయక్రమము - హే వానరోత్తమ! త్వం ఇదం దుష్కర కర్మ కృతవాన్ మమ శృంగేషు నిపత్య యథాసుఖమ్ విశ్రమస్వ.

ప్రతిపదార్థము - హే వానరోత్తమ=ఓ వానరశ్రేష్ఠుడా త్వం= నీవు, ఇదం=ఈ, దుష్కరం = దుస్సాధ్యమైన, కర్మ=మహాకార్యమును, కృతవాన్ = సాధించియుంటివి మమ= నాయొక్క, శృంగేషు = శిఖరములందు నిపత్య = దిగి యథాసుఖమ్=సుఖముగా విశ్రమస్వ = విశ్రాంతి తీసికొనుము.

తాత్పర్యము - ఓ వానరశ్రేష్ఠుడా! ఎవ్వరికిని సాధ్యముగాని ఈ సముద్రలంఘనము నీవు చేయుచున్నావు. కొద్దిసేపు నా శిఖరమున నీవు సుఖముగ విశ్రమింపుము.

శ్లో॥ రాఘవస్య కులే జాతైరుదధిః పరివర్ధితః
స త్వాం రామహితే యుక్తం ప్రత్యర్చయతి సాగరః 111

పదచ్ఛేదము :- రాఘవస్య - కులే - జాతైః - ఉదధిః పరివర్ధితః - సః - త్వాం - రామహితే యుక్తం - ప్రత్యర్చయతి - సాగరః.

అన్వయక్రమము — రాఘవస్యకులేజాతైః ఉదధిః పరివర్ధితః రామహితేయుక్తం త్వాం సః సాగరః ప్రత్యర్చయతి.

ప్రతిపదార్థము :— ఉదధిః=సాగరుడు, రాఘవస్య=శ్రీరాముని యొక్క కులే=వంశమునందు, జాతైః=(పూర్వము) ఉద్భవించిన, రాజుల చేత, పరివర్ధితః = పెంపబడియుండెను. సః సాగరః=అ సముద్రుడు, రామహితే=శ్రీరామునియొక్క, ప్రియమునందు యుక్తం=నిమగ్నుడవై యున్నట్టి, త్వాం = నిన్ను, ప్రత్యర్చయతి = ప్రత్యుపకారముగా సేవించుచున్నాడు.

తాత్పర్యము :— ఈ సముద్రుడు శ్రీరాముని పూర్వులచే పెంపొందింపబడియున్నాడు. కాబట్టి, నేడు శ్రీరాముని కార్యమునందు నిమగ్నుడవై యున్న నిన్ను సేవించి ప్రత్యుపకారము చేయదలచి యున్నాను.

శ్లో॥ కృతేచ ప్రతికర్తవ్య మేషధర్మస్సనాతనః
సోఽయం త్వత్ప్రతికారార్థీ త్వత్త స్సమ్మానమర్హతి. 112

పదచ్ఛేదము — కృతే — చ — ప్రతికర్తవ్యం — ఏషః — ధర్మః సనాతనః; సః — అయం — త్వత్ప్రతికారార్థీ — త్వత్తః — సమ్మానం — అర్హతి.

అన్వయక్రమము :— కృతే ప్రతికర్తవ్యం (భవతి) ఏషః సనాతనః ధర్మః, త్వత్ప్రతికారార్థీ సః అయం త్వత్తః సమ్మానం అర్హతి.

ప్రతిపదార్థము :— కృతే = ఉపకారముచేసినప్పుడు, ప్రతికర్తవ్యం = ప్రత్యుపకారము చేయవలసియున్నది. ఏషః=ఇది, సనాతనః ధర్మః = ప్రాచీనమైన ఉత్తమధర్మము. త్వత్ప్రతికారార్థీ = నీకు ప్రత్యుప

కారము చేయఁబోవుచున్నట్టి సః అయం = ఆ యితడు, త్వత్తః = నీనుండి సమ్మానం — గౌరవమును = పొందుటకు (అర్హతి) తగును.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము — సమ్మానం రాఘవకుల పూజా రూపమైనట్టి గౌరవ మని భావము

గోవిందరాజీయము :— సమ్మానం - అతడు చేయు సత్కారమును స్వీకరించుటయే అతనిని గౌరవించుట యని భావము.

తాత్పర్యము —. లోకమునందు ఉపకారము చేసినవారికిప్రత్యుపకారము చేయుట ప్రాచీన ధర్మము. శ్రీరామునకు ప్రత్యుపకారము చేయగోరియున్న ఈ సముద్రుడు నీకు చేయు సమ్మానమును స్వీకరించి యాతనిని గౌరవింపుము.

శ్లో॥ త్వన్నిమిత్తమనేనాహం బహుమానాత్ప్రచోదితః
తిష్ఠత్వంకపిశార్దూల! మయివిశ్రమ్యగమ్యతామ్. 113

శ్లో॥ యోజనానాంశతంచాపి కపిరేష సమాప్లుతః
తవసానుషు విశ్రాంతశ్శేషం ప్రక్రమతామితి. 144

పదచ్ఛేదము .— త్వన్నిమిత్తం - అనేన-అహం - బహుమానాత్-ప్రచోదితః-తిష్ఠ-త్వం-కపిశార్దూల -మయి-విశ్రమ్య - గమ్యతామ్. యోజనానాం-శతం-చ-అపి - కపిః-ఏషః-సమాప్లుతః - తవ- సానుషు - విశ్రాంతః-తతః-శేషం-ప్రక్రమతాం-ఇతి.

అన్వయక్రమము ,— ఏషః కపిః యోజనానాం శతం చ, సమాప్లుతః; తవ సానుషు విశ్రాంతః (సన్) శేషం ప్రక్రమతామితి,

త్వన్నిమిత్తం అనేన బహుమానాత్ అహం ప్రచోదితః హేకపిశార్దూల। తిష్ఠ, మయి విశ్రమ్య గమ్యతాం.

ప్రతిపదార్థము – యోజనానాం శతంచాపి=నూరుయోజనములు గూడ సమాప్లుతః దాటబోవుచున్నట్టి ఏషః కపిః=ఈ హనుమంతుడు తవ సానుషు=నీయొక్క చరియలపై విశ్రాంతః (సన్)–విశ్రమించినట్టివాడై శేషం = మార్గశేషమును, ప్రక్రమతాం = పయనించుగాక। ఇతి = అని త్వన్నిమిత్తం =నీయొక్క సౌకర్యమునుగూర్చి బహుమానాత్ = (నీపై) గౌరవమువలన అనేన = ఈ సముద్రునిచే అహం నేను ప్రచోదితః = ప్రేరేపింపబడియుంటిని హేకపిశార్దూల। ఓవానరశ్రేష్ఠుడా త్వం–నీవు తిష్ఠ = నిలువుము. మయి=నా (చరియ) పై విశ్రమ్య=విశ్రాంతిగైకొని గమ్యతాం=పోవుదువుగాక।

తాత్పర్యము – ఈ హనుమంతుడు నూరు యోజనముల సముద్రముదాటి పోవుచున్నాడు. నీసానువులందు కొద్దిసేపు విశ్రమించి మిగిలిన మార్గము సుఖముగా దాటిపోవుగాక। అని గౌరవముతో నిన్ను గూర్చి సముద్రుడు నన్ను ప్రేరేపించెను. కాబట్టి ఓ వానర శ్రేష్ఠుడా। నీవు కొద్దిసేపు ఆగి నాపై విశ్రాంతి తీసుకొని వెడలవలెను

శ్లో॥ తదిదం గంధవత్స్వాదు కందమూలఫలం బహు
తదాస్వాద్య హరిశ్రేష్ఠ! విశ్రాంతోను గమిష్యసి. 115

పదచ్ఛేదము:– తత్-ఇదం - గంధవత్-స్వాదు కందమూల ఫలం-బహు-తత్-ఆస్వాద్య-హరిశ్రేష్ఠ।-విశ్రాంతః-అనుగమిష్యసి

అన్వయక్రమము :–తత్ హే హరిశ్రేష్ఠ। ఇదం గంధవత్ స్వాదు బహు కందమూలఫలం (యత్ విద్యతే)తత్ఆస్వాద్య విశ్రాంతః అను గమిష్యసి.

ప్రతిపదార్థము .- తత్=అకారణముచే హే హరిశ్రేష్ఠః = ఓ వానరశ్రేష్ఠుడా! ఇదం = ఇచ్చటగల గంధవత్=పరిమళయుక్తమై యున్నదియును స్వాదు = రుచికరమైనట్టిదియును బహు=అధికముగ నున్నట్టిదియును అగు కందమూలఫలం = దుంపలు, వేరులు, పండ్లు యున్నగునవి (యత్ విద్యతే = ఏదియున్నదో) తత్ దానిని అస్వాద్య = అరగించి విక్రాంతః=విశ్రమించి అనుగమిష్యసి=వెడలిపోవగలవు.

తాత్పర్యము - అందుచే ఓ నరోత్తమా! సుగంధములును మధురములును, అగు నిచ్చటి కందమూల ఫలములను అరగించి విశ్రమించి ముందునకు పోవుదువుగాక!

శ్లో॥ అస్మాకమపి సంబంధః కపిముఖ్యత్వయాస్తి వై
ప్రఖ్యాతస్త్రిషు లోకేషు మహాగుణ పరిగ్రహః 116

పదచ్ఛేదము -: అస్మాకం = అపి సంబంధః-కపిముఖ్య - త్వయా - అస్తి-వై ప్రఖ్యాతః-త్రిషు-లోకేషు-మహాగుణపరిగ్రహః

అన్వయక్రమము - హే కపిముఖ్య! త్వయా అస్మాకమపి సంబంధః అస్తివై మహాగుణపరిగ్రహః త్రిషులోకేషు ప్రఖ్యాతః

ప్రతిపదార్థము :- హే కపిముఖ్య! ఓ వానర శ్రేష్ఠుడా! త్వయా = నీతోడ అస్మాకమపి = మాకుగూడ సంబంధః=సంబంధము (బంధుత్వము) అస్తివై = ఉన్నదిసుమా! మహాగుణపరిగ్రహః= పెద్దల యొక్క ఘనకార్యములు త్రిలోకేషు=ముల్లోకములందును ప్రఖ్యాతః= ప్రసిద్ధమై యుండును.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- మహాగుణపరిగ్రహః=పెద్దవారి సహచరుడు.

తాత్పర్యము – మహాత్మా! నీతో సంబంధము మాకును గూడ ఉన్నది సుమా! మహాగుణసంపన్నుడ వైన నీవు త్రిలోకములందును ప్రసిద్ధుడవు.

శ్లో॥ వేగవంతః ప్లవంతో యే ప్లవగా మారుతాత్మజ
తేషాం ముఖ్యతమం మన్యే త్వామహం కపికుంజర 117

పదచ్ఛేదము :– వేగవంతః–ప్లవంతః–యే–ప్లవగాః–మారుతాత్మజ – తేషాం–ముఖ్యతమం – మన్యే–త్వాం – అహం కపి కుంజర

అన్వయక్రమము – హే మారుతాత్మజ! కపికుంజర యే వేగవంతః ప్లవంతః ప్లవగాః (విద్యన్తే) తేషాం త్వాం ముఖ్యతమం అహం మన్యే.

ప్రతిపదార్థము – హే మారుతాత్మజ ఓ వాయుపుత్రా! కపికుంజర!=ఓ వానరశ్రేష్ఠుడా! వేగవంతః=మహావేగముగలవియును ప్లవంతః = గాలిలో ఎగురగలవియును యే ప్లవంగాః విద్యంతే = యే వానరము లున్నవో తేషాం=వారిలో త్వాం=నిన్ను ముఖ్యతమం = సర్వశ్రేష్ఠునిగా అహం = నేను మన్యే=భావించుచున్నాను.

తాత్పర్యము :— ఓ వానరోత్తమా లోకములోగల వేగ సంపన్నులయిన వానరు లందరిలోను నీవే ముఖ్యడవని నేను భావించు చున్నాను.

శ్లో॥ అతిథిః కిలపూజార్హః ప్రాకృతోఽపి విజానతా
ధర్మం జిజ్ఞాస మానేన కిం పునస్త్వాదృశో మహాన్. 118

పదచ్ఛేదము · అతిథిః–కిల–పూజార్హః–ప్రాకృతః అపి–విజానతా–ధర్మం–జిజ్ఞాస మానేన–కిం–పునః–త్వాదృశః–మహాన్.

అన్వయక్రమము .– విజ్ఞానతాధర్మం జిజ్ఞాసమానేన ప్రాకృతః అపి అతిధిః పూజార్హః కిల. త్వాదృశః మహాన్ పునః కిం?

ప్రతిపదార్థము .– ధర్మం = ధర్మమును విజానతా = తెలిసినవానికి జిజ్ఞాసమానేన = తెలిసికొనన కోరిక గలవారికిన్ని ప్రాకృతః అపి = పామరుడైనప్పటికిని అతిథిః = అతిధియగువాడు, పూజార్హః కిల = పూజనీయుడేయగును సుమా। త్వాదృశః మహాన్ నీబోటిమహాత్ముడు(అతిధియైనచో పునః కిం? = తిరిగి చెప్పవలసినదేమున్నది.

తాత్పర్యము – అతిధియైనవాడు ఎంత పామరుడైనను, ధర్మము తెలిసినట్టి పండితునకు పూజార్హుడే। అట్టిచో నీవంటి మహాత్ముడే అతిధిగవచ్చినప్పుడు ఇంక చెప్పవలసినదేమున్నది?

శ్లో॥ త్వం హి దేవవరిష్ఠస్య మారుతస్య మహాత్మనః
పుత్రస్తస్యైవ వేగేన సదృశః కపికుంజర. 119

పదచ్ఛేదము — త్వం-హి-దేవవరిష్ఠస్య-మారుతస్య మహాత్మనః -పుత్రః -తస్య-ఏవ-వేగేన-సదృశః-కపికుంజర

అన్వయక్రమము .– హేకపికుంజర। త్వం దేవవరిష్ఠస్యమహాత్మనః మారుతస్య పుత్రః హి, వేగేన తస్య సదృశః ఏవ (భవసి)

ప్రతిపదార్థము – హే కపికుంజర। = ఓ వానరశ్రేష్ఠుడా। త్వం=నీవు దేవవరిష్ఠస్య =దేవతలలో అగ్రగణ్యుడైనట్టి మహాత్మనః మారుతస్య = మహనీయుడైన వాయుదేవునకు పుత్రః హి – పుత్రుడవుగదా। వేగేన = వేగాతిశయముతో తస్యఏవ – ఆ వాయుదేవునకే, సదృశః = సాటియైనవాడవు.

తాత్పర్యము – ఓ వానరోత్తమా! దేవశ్రేష్ఠుడైన మహాత్ముడగు వాయుదేవుని పుత్రుడవుగదా! నీవు వేగమునందు నీవానిలో సర్వవిధముల సమానుడవే!

శ్లో॥ పూజితేత్వయిధర్మజ్ఞ పూజాం ప్రాప్నోతి మారుతః
తస్మాత్త్వం పూజనీయో మే శృణుచాప్యత్రకారణమ్ 120

పదచ్ఛేదము – పూజితే-త్వయి-ధర్మజ్ఞ పూజాం-ప్రాప్నోతి-మారుతః-తస్మాత్ - త్వం - పూజనీయః-మే-శృణు-చ- అపి - అత్ర కారణమ్.

అన్వయక్రమము – హే! ధర్మజ్ఞ! త్వయి పూజితే (సతి) మారుతః పూజాం ప్రాప్నోతి తస్మాత్ త్వం మే పూజనీయః

ప్రతిపదార్థము :– హేధర్మజ్ఞ! = ఓధర్మజ్ఞుడా! త్వయిపూజితే (సతి) = నీవు పూజింపబడినవాడవై యుండగా మారుతః = వాయుదేవుడు పూజాం = సత్కారమును ప్రాప్నోతి = పొందుచున్నాడు. తస్మాత్ = ఆ కారణముచేత త్వం=నీవు మే= నాకు పూజనీయః (భవసి)= పూజింపదగినవాడవగుచున్నావు అత్ర=(మిమ్ము పూజించు) ఈ విషయమున కారణం చ అపి = ఇతర కారణములనుగూడ శృణు = వినుము.

తాత్పర్యము :– నిన్ను పూజించినయెడల వాయుదేవునే పూజించినట్లగును. ఓధర్మజ్ఞుడా! అందుచేతనే నీవు మాకు పూజనీయుడవగుచున్నావు. నిన్ను పూజించుట కింకొకకారణము గూడ నున్నది. వినుము.

రామానుజీయము :– అతిథియైన నిన్ను పూజించిన మాకోరిక

చెసెనేమను. ఇంతియేగాక వాయువునకు గూడ ప్రత్యుపకారము చేసినవా మగుదుము.

శ్లో॥ పూర్వం కృతయుగే తాతపర్వతాః పక్షిణోఽభవన్
తేహి జగ్ముర్దిశస్సర్వాః గరుడానిలవేగినః 121

పదచ్ఛేదము – పూర్వం-కృతయుగే-తాత-పర్వతాః-పక్షిణః-అభవన్- తే-హి-జగ్ముః-దిశః-సర్వాః-గరుడానిలవేగినః

అన్వయక్రమము .- హే తాత! పూర్వంకృతయుగే పర్వతాః పక్షిణః అభవన్ తే, గరుడానిల వేగినః సర్వాః దిశః జగ్ముః హి

ప్రతిపదార్థము – హే తాత = నాయనా! పూర్వం=పూర్వకాలమున కృతయుగే=అదియుగమున పర్వతాః = పర్వతములన్నియును పక్షిణః = రెక్కలుగలవిగా అభవన్ = ఉండెడివి. తే = అవి, గరుడానిలవేగినః= గరుత్మంతుని యొక్కయును వాయువుయొక్కయు వేగముగలవై సర్వాః దిశః=అన్ని దిక్కులనుగూర్చి జగ్ముర్హి=వెడలిపోవు చుండెడివి

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- కృతయుగే=ఉత్పత్తి కాలమునందు గరుడానిల వేగినః = గరుడా ఇవ వేగినః' అని పాఠాంతరము సుప్రదము

తాత్పర్యము – నాయనా! కృతయుగమునందు పర్వతములకు రెక్కలుండెడివి. అవి గరుత్మంతునివలెను వాయువువలెను మహావేగముతో సకల దిక్కులకును ఎగిరిపోవు చుండెడివి.

శ్లో॥ తతస్తేషు ప్రయాతేషు దేవసంఘాస్సహర్షిభిః
భూతానిచ భయం జగ్ముస్తేషాం పతనశంకయా. 122

పదచ్ఛేదము :— తతః – తేషు – ప్రయాతేషు – దేవసంఘాః సహర్షిభిః భూతాని – చ – భయం – జగ్ముః – తేషాం – పతన శంకయా

అన్వయక్రమము :— తతః తేషు ప్రయాతేషు తేషాం పతన శంకయా సహ – ఋషిభిః దేవసంఘాః భూతాని – చ – భయం జగ్ముః.

ప్రతిపదార్థము – తతః = పిమ్మట తేషు ప్రయాతేషు (సత్సు) = ఆ పర్వతములు (ఇటునటు) పయనించుచుండగా తేషాం = ఆ పర్వతముల యొక్క – పతనశంకయా = పతనమునందలి శంకతో ఋషిభిః సహ = మహర్షుల తోడగూడ దేవసంఘాః – దేవబృందములున్నూ భూతానిచ = భూతములున్న (అనగా ఇతర ప్రాణులు) భయంజగ్ముః = భీతిని పొందినవి

తాత్పర్యము :— అప్పుడాపర్వతములు నలుమూలలందునను సంచరించుచుండగా ఋషులు, దేవతలు సమస్తప్రాణులును ఆ పర్వతములు తమపైబడునను భయముతో మిక్కిలి వ్యాకులత నొందుచుండెను.

శ్లో॥ తతః క్రుద్ధస్సహస్రాక్షః పర్వతానాం శతక్రతుః
పక్షాన్ చిచ్ఛేద వజ్రేణ తత్రతత్ర సహస్రశః 123

పదచ్ఛేదము :— తతః – క్రుద్ధః – సహస్రాక్షః – పర్వతానాం – శతక్రతుః – పక్షాన్ – చిచ్ఛేద – వజ్రేణ – తత్ర – తత్ర – సహస్రశః

అన్వయక్రమము :— తతః సహస్రాక్షః శతక్రతుః క్రుద్ధః సన్ తత్ర – తత్ర సహస్రశః పర్వతానాం పక్షాన్ వజ్రేణ చిచ్ఛేద.

ప్రతిపదార్థము :- తతః=పిమ్మట, సహస్రాక్షః = వేయి కన్నులుగల, శతక్రతుః=దేవేంద్రుడు, క్రుద్ధః (సన్) = కోపించినవాడై తతస్తతః=అచ్చటచ్చట(గల) పర్వతానాం=పర్వతములయొక్క, పక్షాన్=రెక్కలను, సహస్రశః=వేలకొలది పర్యాయములు, వజ్రేణ=వజ్రాయుధముచే, చిచ్ఛేద = ఛేదించివైచెను.

బొంబాయి పాఠము .- తతస్తతః సహస్రశః కి బదులుగా తతః శతసహస్రశః అని పాఠాంతరము.

తాత్పర్యము :- అప్పుడు వేయికన్నుల వేల్పయిన దేవేంద్రుడు అత్యంతమిత క్రోధమునొంది తన వజ్రాయుధముతో ఆ పర్వతములను వెదకి వెదకి వాని రెక్కలను వేయితునుకలుగా ఖండించి వైచెను.

శ్లో॥ సమామపాగతః క్రుద్ధో వజ్రముద్యమ్య దేవరాట్
తతోఽహం సహసాక్షిప్తః శ్వసనేన మహాత్మనా 124

పదచ్ఛేదము : సః - మాం - ఉపాగతః - క్రుద్ధః - వజ్రం- ఉద్యమ్య - దేవరాట్ - తతః - అహం - సహసా- క్షిప్తః - శ్వసనేన - మహాత్మనా.

అన్వయక్రమము :- తతః క్రుద్ధః సః దేవరాట్ వజ్రం ఉద్యమ్య మాం ఉపాగతః; తతః - అహం - మహాత్మనా - శ్వసనేన - సహసాక్షిప్తః

ప్రతిపదార్థము :- క్రుద్ధః=క్రోధమునొందియున్న, సః దేవరాట్ = ఆ దేవేంద్రుడు, వజ్రం=వజ్రాయుధమును, ఉద్యమ్య= (చేత) పూని మాం, ఉపాగతః = నాపైదికివచ్చెను. తతః = అప్పుడు, అహం =

నేను, మహాత్మనా=మహానుభావుడైన, శ్వసనేన=వాయుదేవునిచే, సహసా= వెంటనే, క్షిప్తః=(దూరముగా)త్రోసివేయబడితిని.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – క్షిప్తః=ఆకాశమున మీదికెగుర గొట్టబడెనని భావము.

తాత్పర్యము :– దేవేంద్రుడు తీవ్రమైన క్రోధముతో వజ్రాయుధమును ధరించి నామీదికి రాగా మహాత్ముడైన వాయుదేవుడు మిక్కిలి వేగముగా నన్ను దూరమునకు గొనిపోయెను.

శ్లో॥ అస్మిన్ లవణతోయేచ ప్రక్షిప్తః ప్లవ గోత్తమ
గుప్తపక్ష సమగ్రశ్చ తవపిత్రాభి రక్షితః 125

పదచ్ఛేదము – అస్మిన్ – లవణతోయే – చ – ప్రక్షిప్తః – ప్లవగోత్తమ – గుప్తపక్షసమగ్రః – చ – తవ – పిత్రా – అభిరక్షితః.

అన్వయక్రమము :– హే ప్లవగోత్తమ! అస్మిన్ లవణతోయే ప్రక్షిప్తః గుప్తపక్షసమగ్రః అభిరక్షితః – చ.

ప్రతిపదార్థము :– హేప్లవగోత్తమ! = ఓ వానరశ్రేష్ఠుడా! అస్మిన్ లవణతోయే=ఈ సముద్రజలమునందు, ప్రక్షిప్తః = పడవేయబడినవాడనై, తవ=నీయొక్క, పిత్రా=తండ్రి(యైనవాయుదేవుని)చే, గుప్తపక్ష సమగ్రః=భద్రముగనుంచబడిన రెక్కలుగలవాడనై అభిరక్షితః చ=(సుఖముగ) రక్షింపబడితిని గూడ.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము .- గుప్తపక్షసప్రగః = నా రెక్కలు చెక్కుచెదరకుండ చక్కగా రక్షింపబడితిని. సముద్రమునందు నన్ను అట్లు త్రోసి నీ తండ్రి నాకు గొప్ప ఉపకారమును చేసెను.

తాత్పర్యము - అప్పుడు పూజ్యాత్ముడైన నీ తండ్రిచే ఈ సముద్ర జలమునందు చేర్చబడి నా రెక్కలన్నిటితోడను నేను భద్రముగా రక్షింపబడియుంటిని.

శ్లో॥ తతోఽహం మానయామి త్వాం మాన్యోహి మమ మారుతః
త్వయా మే హ్యేష సంబంధః కపిముఖ్య మహాగుణః 126

పదచ్ఛేదము :- తతః - అహం - మానయామి - త్వాం మాన్యః - హి - మమ - మారుతః - త్వయా - మే - హి - ఏషః - సంబంధ కపిముఖ్య - మహాగుణః.

అన్వయక్రమము - తతః త్వాం అహం మానయామి మమ మారుతః మాన్యః హి; హే కపిముఖ్య! త్వయా మహాగుణః మే సంబంధః ఏషః హి.

ప్రతిపదార్థము .- తతః = ఆ కారణముచే, అహం = నేను, త్వాం = నిన్ను మానయామి = గౌరవించుచున్నాను. మమ = నాకు మారుతః = (నీ తండ్రియైన) వాయుదేవుడు మాన్యః హి = గౌరవింపదగినవాడు సుమా! హే కపిముఖ్య = ఓ వానరశ్రేష్ఠుడా! త్వయా = నీతో మహాగుణః = గొప్పవిశేషము కల్గిన మే = నాయొక్క సంబంధః = బాంధవ్యము ఏషః హి = ఇదియే సుమా!

తాత్పర్యము :- అందుచేత నిన్నిప్పుడు నేను గౌరవించు

చున్నాను. నీ తండ్రియైన వాయుదేవుడు నాకెంతయును గౌరవార్హుడు గదా! ఓ వానర శ్రేష్ఠుడా నీతో నాకుగల సంబంధము ఇంత గొప్పది సుమా!

శ్లో॥ అస్మిన్నేవంగతే కార్యే సాగరస్య మమైవచ
ప్రీతిం ప్రీతమనాః కర్తుం త్వమర్హసి మహాకపే 127

పదచ్ఛేదము – అస్మిన్-ఏవం-గతే-కార్యే- సగరస్య మమ-ఏవ-చ-ప్రీతిం-ప్రీతమనాః-కర్తుం-త్వం-అర్హసి-మహాకపే.

అన్వయక్రమము — ఏవంగతే అస్మిన్ కార్యే హేమహాకపే ప్రీతమనాః-త్వం-సాగరస్య, మమైవచ ప్రీతిం కర్తుం అర్హసి.

ప్రతిపదార్థము :- ఏవంగతే అస్మిన్కార్యే = ఈరీతిగా నున్నట్టి ప్రస్తుతకార్యమునందు హేమహాకపే=ఓనరశ్రేష్ఠుడా! ప్రీతమనాః = సంతోషించిన మనస్సుగలవాడవై నర్వం=నీవు సాగరస్య=సముద్రము నకును మమైవచ = నాకును ప్రీతిం=సంతోషమును కర్తుం అర్హసి= సమ కూర్పదగియున్నావు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకను.- ఏవంగతేకార్యే = బంధుత్వము నీవు తెలుసుకొంటివిగాబట్టి

తాత్పర్యము :- మనకుగల సంబంధము నీవుచక్కగా తెలుసుకొంటివి. కాబట్టి నీవు సంతోషముతో నాకును సముద్రునకును గూడ ప్రీతికరముగా నా అతిథ్యమును స్వీకరించి సంతోషము గలిగింపవలసి యున్నదిసుమా!

శ్లో॥ శ్రమం మోక్షయ పూజాంచ గృహాణకపిసత్తమ
ప్రీతించ, బహుమన్యస్వ ప్రీతోఽస్మితవదర్శనాత్. 128

పదచ్ఛేదము .- శ్రమం-మోక్షయ-పూజాం-చ-గృహాణ- కపిసత్తమ-ప్రీతిం-చ-బహుమన్య స్వ-ప్రీతః-అస్మిన్-తవ-దర్శనాత్

అన్వయక్రమము:- హేకపిసత్తమః శ్రమంమోక్షయ;పూజాంచ గృహాణ; ప్రీతించ బహుమన్యస్వ; తవదర్శనాత్ ప్రీతః అస్మి.

ప్రతిపదార్థము :- హే కపిసత్తమః - ఓ వానరోత్తముడా శ్రమం=(నీ) బడలికను మోక్షయ=తొలగించుకొనుము. పూజాంచ=(మా) ఆతిథ్యమును గృహాణ=స్వీకరింపుము ప్రీతించ = (మా) స్నేహమును బహుమన్య స్వ=మన్నింపుము. తవ=నీయొక్క- దర్శనాత్ = దర్శనము వలన ప్రీతిః అస్మి=ఎంతయో సంతోషించితిని.

తాత్పర్యము - ఓవానరశ్రేష్ఠుడా! నాశిఖరముపై విశ్రమించి నీశ్రమను తొలగించుకొనుము. మేమొసగు ఆతిథ్యమును స్వీకరింపుము. నాకు నీపైగల ప్రేమను గౌరవముతో గ్రహింపుము. నిన్ను జూచుటవలన నాకెంతయో ఆనందము కలిగినది.

శ్లో॥ ఏవముక్తః కపిశ్రేష్ఠస్తం న గోత్తమ మబ్రవీత్
ప్రీతోఽస్మి కృతమాతిథ్యంమన్యురేషోఽపనీయతామ్ 129

పదచ్ఛేదము :- ఏవం-ఉక్తః-కపిశ్రేష్ఠః-తం-న గోత్తమం-అబ్రవీత్-ప్రీతః అస్మికృతం-ఆతిథ్యం-మన్యుః-ఏషః-అపనీయాతామ్.

అన్వయక్రమము - ఏవం ఉక్తః కపిశ్రేష్ఠః తం న గోత్తమం అబ్రవీత్. ప్రీతః అస్మి; కృతం, ఆతిథ్యః; ఏషః మన్యుః అపనీయతామ్.

ప్రతిపదార్థము .— ఏవం=ఈరీతిగా ఉక్తః = చెప్పబడినట్టి కపిశ్రేష్ఠః=హనుమంతుడు తం నగోత్తమం = ఆపర్వతమును గూర్చి అబ్రవీత్= (ఇట్లు) పలికెను. ప్రీతః అస్మి= సంతుష్టుడనయితిని. ఆతిథ్యం = అతిథిసత్కారము కృతం= (చక్కగా) చేయబడినది ఏషః మన్యుః= ఈ కోపము అపనీయతామ్=తొలగింపబడుగాక.

తాత్పర్యము — ఈరీతిగా మైనాకుడు ప్రీతితో బలికినమాటలు విని హనుమంతుడు అతనితో నిట్లనెను. ఓ పూజ్యుడా! ప్రేమ గౌరవము లతో నీవు బలికిన వచనములకు నేను మిక్కిలి సంతసించితిని. నీ ఆతిథ్య మును స్వీకరించి నట్లే తలచుము. నీకోరినను మన్నింపలేదని కోపము బూనకుము.

శ్లో॥ త్వరతే కార్య కాలో మే అహశ్చాప్యతివర్తతే
ప్రతిజ్ఞాచ మయాదత్తా న స్థాతవ్య మిహాన్తరే. 130

పదచ్ఛేదము :— త్వరతే-కార్యకాలః-మే- అహః చ- అపి- అతివర్తతే-ప్రతిజ్ఞా-చ మయా-దత్తా-న-స్థాతవ్యం-ఇహ-అంతరే.

అన్వయక్రమము :— మే-కార్యకాలః త్వరతే అహః చ- అపి-అతివర్తతే మయా ప్రతిజ్ఞాచ-దత్తా అంతరే ఇహ న స్థాతవ్యం.

ప్రతిపదార్థము :— మే=నాకు కార్యకాలః=కర్తవ్యమునకు సమయము త్వరతే=వేగిరపెట్టుచున్నది అహః చ అపి = పగటి భాగము గూడ అతివర్తతే=గడచి పోవుచున్నది. మయా = నాచేత ప్రతిజ్ఞాచ — వాగ్దానముగూడ దత్తా=ఈయబడినది. అంతరే ఇహ = మధ్యలో ఇచ్చట నస్థాతవ్యం=నిలువరాదదు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము అహః అతివర్తతే=లంకాద్వీప ప్రవేశ యోగ్యమైన పగటి భాగము మించిపోవుచున్నదని భావము ప్రతిజ్ఞా=యథా రాఘవ నిర్ముక్తః శరః=నేను శ్రీరాముడు విడిచిపెట్టిన బాణమువలె పోవుదును. అని నేను చేసిన ప్రతిజ్ఞ.

తాత్పర్యము – నాకార్యమునకు వేళమీరుచున్నది. ప్రొద్దు పోవుచున్నది. కార్యము సాధించువరకును విశ్రమించనని నేను ప్రతిజ్ఞ చేసితిని. కావున మధ్యలో నేను నిలువగూడదు.

శ్లో॥ ఇత్యుక్త్వాపాణినా శైల మాలభ్య హరిపుంగవః
జగామాకాశ మావిశ్య వీర్యవాన్ ప్రహసన్నివ. 131

పదచ్ఛేదము :– ఇతి–ఉక్త్వా–పాణినా–శైలం–ఆలభ్య–హరిపుంగవః–జగామ అకాశం–ఆవిశ్య–వీర్యవాన్–ప్రహసన్–ఇవ

అన్వయక్రమము – హరిపుంగవః ఇతి ఉక్త్వాపాణినా శైలం ఆలభ్య వీర్యవాన్ (సః) ప్రహసన్నివ అకాశం ఆవిశ్య, జగామ.

ప్రతిపదార్థము :– హరిపుంగవః= హనుమంతుడు ఇతి ఉక్త్వా = ఈ రీతిగా పలికి పాణినా=తనచేతితో, శైలంఆలభ్య=మైనాకుని మేను నిమిరి వీర్యవాన్ (సః)=పరాక్రమశాలియైన అతడు ప్రహసన్నివ= చిరునవ్వునవ్వుచు ఆకాశం ఆవిశ్య = ఆకాశములోనికి చొచ్చుకొనిపోయి జగామ = వెడలెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

గోవిందరాజీయము – ప్రహసన్నివ = ప్రసన్న ముఖుడై నవ్వుచున్నాడని భావము

తిలకము - ప్రహసన్నివ=మిక్కిలిప్రసను (మైనాకసముద్రులు) నేను చేసిన ఈ చిన్న కార్యమునకే నాకు శ్రమము కలుగుచున్నదని నన్నుగూర్చి ప్రయాసపడుచున్నారని హనుమ చెప్పుచున్నాడనిభావము

తాత్పర్యము — హనుమంతుడట్లు పలికి తనచేతితో ప్రేమగా మైనాకుని శరీరమును నిమిరి తన పరాక్రమమును జూపుచు మింటి నభో మండలమున కెగసి చిరునవ్వు చిందుచున్న మోముతో పోవదొడగెను.

శ్లో॥ స పర్వత సముద్రాభ్యాం బహుమనాదవేక్షితః
పూజితశ్చోపపన్నాభిరాశీర్భిరనిలాత్మజః 133

పదచ్ఛేదము - సః-పర్వత సముద్రాభ్యాం - బహుమానాత్-అపేక్షితః పూజితః-చ-ఉపపన్నాభిః-ఆశీర్భిః-అనిలాత్మజ.

అన్వయక్రమము .- సః అనిలాత్మజః పర్వత సముద్రాభ్యాం బహుమానాత్-అపేక్షితః ఉపపన్నాభిః ఆశీర్భిః పూజితశ్చ.

ప్రతిపదార్థము .- సః అనిలాత్మజః = ఆ హనుమంతుడు పర్వతసముద్రాభ్యాం=మైనాకుని చేతను సముద్రుని చేతను బహుమానాత్ గౌరవమువలన అపేక్షితః = సత్కరింపబడినవాడనగుచు ఉపపన్నాభిః= సముచితములైన ఆశీర్భిః = ఆశీర్వాదములచే పూజితశ్చ (ఉన్) = పూజింపబడినవాడనగుచు,

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజుడు - ఉపపన్నాభిః=రామకార్యార్థ సిద్ధికి సముచితములైనట్టి

తిలకము -: 'ఉపపన్నాభిః'=తత్కాలమునకు యుక్తములైనట్టి ఆశీస్సులచే

తాత్పర్యము :- హనుమంతుడు ఆ పర్వత సముద్రములచే గౌరవపూర్వకముగా సత్కరింపబడి సత్కారోపయుక్తములైన ఆశీర్వచనములచే అభినందింపబడినవాడై (పై శ్లోకముతో అన్వయము)

శ్లో॥ అథోర్ధ్వం దూరముత్ప్లుత్యహిత్వాశైలమహార్ణవౌ
పితుః పంథానమాస్థాయ జగామ విమలేఽంబరే 133

పదచ్ఛేదము :- అథ-ఊర్ధ్వం-దూరం-ఉత్ప్లుత్య-శైలమహార్ణవౌ - పితుః-పంథానం-ఆస్థాయ - జగామ-విమలే-అంబరే.

అన్వయక్రమము :- అథశైల మహర్ణవౌ హిత్వా ఊర్ధ్వం దూరం ఉత్ప్లుత్య పితుః పంథానం ఆస్థాయ విమలే అంబరే జగామ.

ప్రతిపదార్థము - అథ=అప్పుడు, శైలమహార్ణవౌ=పర్వత సముద్రులనిరువురను, హిత్వా=విడిచిపెట్టి, ఊర్ధ్వం = ఊర్ధ్వదిశగా, దూరంఉత్ప్లుత్య=దూరముగా ఎగసి, పితుఃపంథానం = తన తండ్రియైన వాయుదేవుని యొక్క మార్గమును, ఆస్థాయ=చేరి, విమలే=నిర్మలమైన, అంబరే=ఆకాశమునందు, జగామ=ముందునకు పోవుచుండెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు :

గోవిందరాజీయము :- శైలమహార్ణవౌ-అనినప్పుడు మనుష్యరూపములోనున్న పర్వతసముద్రులనని భావము.

భూషణము - 'శైలమహార్ణవౌ'-తనను సత్కరించుటకు వచ్చియున్న పర్వత సముద్రులను అని భావము.

తాత్పర్యము - పిదప హనుమంతుడు అట్లు తన్ను సత్కరించుటకై మనుష్యరూపములో వచ్చియున్నట్టి ఆ శైలసాగరములను విడిచి ఎత్తుగా పైకి ఎగిరి వాయుమార్గముగా నిర్మలాకాశమున బోవసాగెను.

శ్లో॥ భూయశ్చోర్ధ్వగతిం ప్రాప్య గిరిం తమవలోకయన్
వాయుసూనుర్నిరాలంబే జగామ విమలేఽంబరే 134

పదచ్ఛేదము — భూయః - ఊర్ధ్వగతిం - ప్రాప్య - గిరిం - తం - అవలోకయన్ - వాయుసూనుః - నిరాలంబే - జగామ - విమలే - అంబరే.

అన్వయక్రమము .— భూయః ఊర్ధ్వగతిం ప్రాప్య తం గిరిం అవలోకయన్ వాయుసూనుః నిరాలంబే విమలే అంబరే జగామ.

ప్రతిపదార్థము — భూయః=తిరిగి, ఊర్ధ్వగతిం ప్రాప్య = ఆకాశము వైపు ముఖముగనే, గమనమును సాగించి, తం గిరిం అవలోకయన్= ఆ మైనాక పర్వతమును తిలకించుచు, వాయుసూనుః= వాయు పుత్రుడు, నిరాలంబే=ఆధారరహితమైనట్టి, విమలే అంబరే= నిర్మలమైన ఆకాశమున, జగామ = వెడలెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము :— తంగిరిం అవలోకయన్=తనకు క్రిందుగా నున్న పర్వతమును చూచుచు అని భావము.

భూషణము :— గిరిం తం - అమైనాకుని సమాదృతిని.

బొంబాయి ప్రతి — నిరాలంబే జగామ విమలే అంబరే కి బదులుగా నిరాలంబో జగామ కపికుంజరః అని పాఠాంతరము. హనుమంతుడాధార రహితుడుగనే పయనము సాగించుచుండెను.

తాత్పర్యము — హనుమంతుడు ఇంకను ఎత్తునకు ఎగిరి

తనకు క్రింద గాన్పించుచున్న మైనాకుని జూచుచు నిరాలంబమగు ఆకాశ మార్గమున ప్రయాణము సాగించెను.

శ్లో॥ తద్ద్వితీయం హనుమతో దృష్ట్వా కర్మ సుదుష్కరమ్
ప్రశశంసు స్సురాస్సర్వే సిద్ధాశ్చ పరమర్షయః 135

పదచ్ఛేదము:- తత్ - ద్వితీయం - హనుమతః - దృష్ట్వా - కర్మ - సుదుష్కరం - ప్రశశంసుః - సురాః - సర్వే - సిద్ధాః చ - పరమర్షయః.

అన్వయక్రమము - హనుమతః తత్ ద్వితీయం సుదుష్కర కర్మ దృష్ట్వా సర్వేసురాః సిద్ధాః పరమఋషయశ్చ ప్రశశంసుః.

ప్రతిపదార్థము .- హనుమతః=హనుమంతునియొక్క, తత్ ద్వితీయం=ఆరెండవదియైన, సుదుష్కరంకర్మ=అతికఠినమైనట్టి కృత్యమును, దృష్ట్వా=చూచి, సర్వేసురాః=దేవతలందరును,సిద్ధాః= సిద్ధులును పరమఋషయశ్చ=మహాఋషులెల్లరును,ప్రశశంసుః = మిక్కిలిగా శ్లాఘించిరి.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము - 'తద్వితీయం'= పర్వతఛయరూపమైనిట్టి కృత్యమును.

మహేశ్వరతీర్థులు - మైనాకగిరియందు విశ్రమింపకుండ సాగిపోవుట రెండవ దుష్కరకృత్యము.

తిలకము :- 'ద్వితీయం' = విశ్రమింపకుండగనే మిక్కిలి ఊర్ధ్వముగా ఎగురుటయను దుష్కరకృత్యము

తాత్పర్యము — హనుమంతుడు మైనాక పర్వతమునందు విశ్రమింపకుండగనే, ముందునకు పోవుచుండుటయను ఆ రెండవదుష్కర కార్యమును గాంచి, శ్లాఘించి సకల దేవతలును, సిద్ధులును మహాఋషులును అతనిని మిక్కిలి ప్రశంసించిరి.

శ్లో॥ దేవతాశ్చాభవన్ హృష్టా స్తత్రస్థాస్తస్య కర్మణా
కాంచనస్య సునాభస్య సహస్రాక్షశ్చ వాసవః 136

శ్లో॥ ఉవాచ వచనం ధీమాన్ పరితోషాత్సగద్గదమ్
సునాభం పర్వతశ్రేష్ఠం స్వయమేవ శచీపతిః 137

పదచ్ఛేదము.— దేవతాః-చ-అభవన్-హృష్టాః-తత్రస్థాః-తస్య-కర్మణా-కాంచనస్య-సునాభస్య-సహస్రాక్షః-చ-వాసవః ఉవాచ-వచనం-ధీమాన్-పరితోషాత్-సగద్గదమ్-సునాభం-పర్వతశ్రేష్ఠం-స్వయం- ఏవ - శచీపతిః

అన్వయక్రమము :— కాంచనస్య సునాభస్య తస్య కర్మణా తత్రస్థాః దేవతాః హృష్టాః అభవన్ ధీమాన్ సహస్రాక్షః శచీపతిః వాసవః పరితోషాత్ పర్వతశ్రేష్ఠం సగద్గదం స్వయమేవ ఇదం వచనం ఉవాచ.

ప్రతిపదార్థము .— కాంచనస్య సునాభస్య = సువర్ణశిఖరములతో శోభితుడైన తస్య = ఆ మైనాకునియొక్క కర్మణా = కృత్యముచేత తత్రస్థాః అచటగల దేవతాశ్చ = దేవతలెల్లరును హృష్టా అభవన్ = హర్షము నొందినవారైరి. సహస్రాక్షః = వేయికన్నులుగలవాడును శచీపతిః పల్లభుడును ధీమాన్ = ప్రజ్ఞావంతుడును అగు వాసవః=

దేవేంద్రుడు పరితోషాత్=ఆనందాతిశయముతో పర్వతశ్రేష్ఠం సునాభం = పర్వతశ్రేష్ఠుడైన మైనాకుని సగద్గదం=డగ్గుత్తికపడిన కంఠముతో స్వయమేవ =స్వయముగనే ఇదం వచనం ఉవాచ = ఈ మాటలను పలికెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి .— 'తస్యకర్మణా' = అతని పనిచేత విశ్రాంతి తీసుకొనుమని ప్రార్థించుట యున్నగు కృత్యముచేత తత్రస్థాః = అక్కడనున్నట్టి హనుమంతుని కృత్యము నవలోకించుటకై కూడా యున్నట్టి దేవతలు.

బొంబాయి ప్రతి అన్వయము .— హనుమంతుని కర్మను జూచి దేవతలును సహస్రాక్షుడైన వాసవుడుగూడ సంతసించిన వారాయిరి వాసవుడు గూడ సంతసించినవాడాయెను. అని ప్రత్యేకముగా గూడ అన్వయించుట రామానుజీయము గోవిందరాజీయము కూడా అంగీకరించెను.

తాత్పర్యము .— ఆంజనేయుని విషయమునందు మైనాకుడొనర్చిన కృత్యమునకు దేవతలెల్లరును మిక్కిలిగ సంతసించిరి. వేయి కన్నుల వేల్పయిన దేవేంద్రుడుగూడ మిక్కిలి సంతోషముతో డగ్గుత్తిక నొందిన కంఠముతో మైనాకుని జూచి ఈ విధముగ బలికెను.

శ్లో॥ హిరణ్యనాభ శైలేంద్ర పరితుష్టోఽస్మి తేభృశమ్
అభయంతే ప్రయచ్ఛామి తిష్ఠ సౌమ్య యథాసుఖమ్.

పదచ్ఛేదము :— హిరణ్యనాభ-శైలేంద్ర-పరితుష్టః-అస్మి-తే-భృశమ్-అభయం-తే-ప్రయచ్ఛామి-తిష్ఠ-సౌమ్య-యథాసుఖమ్.

అన్వయక్రమము – హే హిరణ్యనాభ! శైలేంద్ర! భృశమ్ పరితుష్టః అస్మి తే అభయం ప్రయచ్ఛామి, హే సౌమ్య యథా సుఖమ్ తిష్ఠ।

ప్రతిపదార్థము :– హే హిరణ్యనాభ! శైలేంద్ర! ఓ మైనాక పర్వత శ్రేష్ఠుడా తే= నీయెడ, భృశమ్= మిక్కిలిగ పరితుష్టః అస్మి = సంతోషించినవాడనైతిని. తే= నీకు అభయం ప్రయచ్ఛామి= అభయ ప్రదానము చేయుచున్నాను. హే సౌమ్య!= ఓ ఉత్తముడా యథా సుఖమ్ తిష్ఠ= సుఖముగ నుండుము

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :– అభయమ్=తాను రెక్కలను ఖండించునను శంక వలన భయము లేకుండగా నని భావము.

తాత్పర్యము –: ఓ శైలేంద్ర! నీవొనర్చిన కృత్యమునకు నే నత్యంతముగ సంతసించితిని. నేను నీ కభయ మొసంగుచున్నాను. ఇక నీవు నిర్భయముగ సుఖముగా నుండుము.

శ్లో॥ సాహ్యం కృతం తే సుమహాద్విక్రాన్తస్య హనూమతః
క్రమతో యోజనశతం నిర్భయస్య భయేసతి. 139

పదచ్ఛేదము :– సాహ్యం-కృతం-తే-సుమహత్ - విక్రాంతస్య-హనూమతః-క్రమతః-యోజనశతం-నిర్భయస్య-భయేసతి

అన్వయక్రమము :– భయేసతి నిర్భయస్య యోజనశతం క్రమతః విక్రాంతస్య హనుమతః తే సుమహత్ సాహ్యంకృతం.

ప్రతిపదార్థము – భయేసతి= (అమితమగు) భయమేర్పడి యుండగా నిర్భయస్య=భయరహితుడై యున్నవాడును యోజనశతం క్రమితః = నూఱుయోజనములు ప్రయాణముఁజేని యున్నవాడును విక్రాంతస్య = అమిత విక్రమము ప్రదర్శించుచున్నవాడగు హనూమతః= హనుమంతునకు త్వే=నీచేత సుమహత్‌సాహ్యంకృతం= మిక్కిలి గొప్పదైన సహాయము చేయబడినది.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణశిరోమణి –'భయేసతి'-సుగ్రీవుని వలన వానర సమూహమున కంతకును శిక్షరూపమగు భయము తటస్థించి యుండగా

గోవిందరాజీయము – భయేసతి సముద్ర లంఘనమునందు ఈ హనుమంతునికేమి ఆపదవాటిల్లునో యని దేవతలమగు మేము భయపడుచుండగా

మహేశ్వరతీర్థులు – 'భయేసతి' నేను రెక్కలు తెగ గొట్టుదు నేమో యను భయము బాధించు చున్నప్పటికిని

బొంబాయిప్రతి -'విక్రాంతస్య'కి బదులుగా, 'విక్రాంతస్య' యని ఆ ప్రతియందు పాఠాంతరము గలదు.

తాత్పర్యము – పరాక్రమ శాలియగు హనుమంతునకు నీవు గొప్ప సహాయము చేసితివి. అతి భయంకరమైన నూఱు యోజనముల సముద్రమును నితడు నిర్భయుడై దాటుచున్నాడు గదా!

శ్లో॥ రామస్యైవహి దూత్యేన యాతి దాశరథేర్హరిః
సత్క్రియాం కుర్వతాతస్య తోషితో౽స్మి దృఢం త్వయా 140

పదచ్ఛేదము. –రామస్య–ఏవ–హి–దూత్యేన–యాతి–దాశరథేః హరిః–సత్క్రియాం–కుర్వతా–తస్య–తోషితః–అస్మి–భృశం–త్వయా.

అన్వయక్రమము :– దాశరథేః, రామస్య ఏవ – దూత్యేన, హరిః యాతి–హ్యేతస్య సత్క్రియాం కుర్వతా త్వయాదృఢం తోషితః అస్మి.

ప్రతిపదార్థము :– దాశరథేః రామస్య = దశరథపుత్రుడైన శ్రీరామునియొక్క–దూత్యేన–ఏవ=దూతకృత్యముతోడనే హరిః=ఈ హనుమంతుడు యాతి = (ఇట్లు) పయనించుచున్నాడు. తస్య=అట్టి అతనికి సత్క్రియాంకుర్వతా=సత్కారమును చేయుచున్నట్టి త్వయా = నీ చేత దృఢం = మిక్కిలి అధికముగా తోషితః అస్మి=సంతోషపెట్టబడిన వాడనైతిని.

బొంబాయి ప్రతియందున్న పాఠము

రామస్యైష హితాయైవయాతిదాశరథేఃకపిః
సత్క్రియాం కుర్వతా శక్త్యాతోషితోఽస్మిదృఢంత్వయా

పదచ్ఛేదము :– రామస్య–ఏషః–హితాయ–ఏవ–యాతి– దాశరథేః–కపిః–సత్క్రియాంకుర్వతా–శక్త్యా–తోషితః–అస్మి–దృఢం–త్వయా.

ప్రతిపదార్థము .–రామస్య హితాయ=రామునియొక్క ప్రియముకొఱకు శక్త్యా=నీవు శక్తితో (అతనికి సమస్కరించితివి గావున)

తాత్పర్యము :– ఈ హనుమంతుడు దశరథరాముని మాత్రమై ఈరీతిగ పోవుచున్నాడు. ఇతనికి సహాయ మొనర్పబూనిన నిన్ను జూచి నేను మిక్కిలి సంప్రీతుడనైతివి

శ్లో॥ తతః ప్రహర్ష మగమద్విపులం పర్వతోత్తమః
దేవతానాం పతిం దృష్ట్వా పరితుష్టం శతక్రతుమ్ 141

పదచ్ఛేదము : తతః-ప్రహర్షం - అగమత్ - విపులం - పర్వతోత్తమః-దేవతానాం-పతిం-దృష్ట్వా-పరితుష్టం శతక్రతుమ్.

అన్వయక్రమము - తతః పర్వతోత్తమః దేవతానాం పతిం శతక్రతుం పరితుష్టం దృష్ట్వా విపులం ప్రహర్షం అగమత్.

ప్రతిపదార్థము - తతః=అంతట పర్వతోత్తమః= పర్వత శ్రేష్ఠుడైన మైనాకుడు దేవతానాం పతిం=దేవతలకు ప్రభువైనట్టి శతక్రతుం= వాసవుని పరితుష్టం దృష్ట్వా=సంతుష్టుడైనవానినిగా తెలుసుకొని విపులం ప్రహర్షం అగమత్=అమితమైన సంతోషము నొందెను.

తాత్పర్యము :- అట్లు సంతుష్టినొంది యున్న దేవేంద్రుని జూచి మైనాకుడు అమితమైన ఆనందమునొందెను.

శ్లో॥ సవై దత్తవరః శైలో బభూవావస్థిత స్తదా
హనుమాంశ్చ ముహూర్తేన వ్యతి చక్రామసాగరమ్ 142

పదచ్ఛేదము :- సః-వై- దత్తవరః-శైలః-బభూవ అవస్థితః-తదా-హనుమాన్-చ ముహూర్తేన వ్యతిచక్రామ-సాగరమ్.

అన్వయక్రమము - సః శైలః తదా దత్తవరః (సన్) అవస్థితః బభూవ హనుమాన్ చ, ముహూర్తేన-సాగరం వ్యతి చక్రామ

ప్రతిపదార్థము - సః శైలః=ఆ మైనాకగిరి తదా = ఆ నాడు దత్తవరః = దేవేంద్రునిచే ఇవ్వబడిన అభయము గలదై అవస్థితః బభూవ=సముద్రజలమునందు సుఖముగ నున్నదాయెను. హనుమాన్ చ =

హనుమంతుడును ముహూర్తేన=కొద్దిక్షణములలో సాగరం వ్యతిచక్రామ
=ఆ సాగరప్రదేశమును అతిక్రమించి ముందుకు సాగెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజీయము :- అవస్థితః = అనగా స్వస్థచిత్తుడాయెనని భావము.

తిలకము – సాగరమ్ - మైనాకాధిష్ఠిత సాగరప్రదేశము నని భావము.

తాత్పర్యము :- అప్పుడు మైనాకు డట్లు దేవేంద్రునిచే వరము ను బడసి స్వస్థ చిత్తుడాయెను. హనుమంతుడును కొద్ది క్షణములలోనే ఆ ప్రదేశము దాటి ముందునకు సాగిపోయెను.

శ్లో॥ తతో దేవాస్సగంధర్వాస్సిద్ధాశ్చపరమర్షయః
అబ్రువన్సూర్యసంకాశాం సురసాం నాగమాతరమ్ 143

పదచ్ఛేదము :- తతః-దేవాః -స గంధర్వాః-సిద్ధాః చ-పరమర్షయః-అబ్రువన్-సూర్యసంకాశాం-సురసాం - నాగమాతరమ్.

అన్వయక్రమము :- తతః స గంధర్వాః దేవాః సిద్ధాః పరమర్షయః చ సూర్య సంకాశం నాగమాతరం సురసాం అబ్రువన్.

ప్రతిపదార్థము :- తతః = అటు పిమ్మట స గంధర్వాః = గంధర్వులతో గూడియున్న దేవాః=దేవతలున్ను సిద్ధాః=సిద్ధులున్ను పరమర్షయశ్చ = మహా ఋషులును సూర్యసంకాశాం=సూర్యునితో సమానమైన తేజస్సు కలిగినట్టి నాగమాతరం సురసాం=నాగమాతయైన సురసనుగూర్చి అబ్రువన్=(ఈరీతిగా) బలికిరి

తాత్పర్యము :- అటుపిమ్మట దేవతలును గంధర్వులును సిద్ధులును, మహర్షులును, మహాతేజోవంతులైన నాగజననియగు సురసతో నిట్లు బలికిరి.

శ్లో॥ అయంవాతాత్మజ శ్శ్రీమాన్, ప్లవతే సాగరోపరి
హనుమన్నామ తస్యత్వం ముహూర్తం విఘ్న మాచర

శ్లో॥ రాక్షసం రూపమస్థాయ సుఘోరం విఘ్నమాచర
దంష్ట్రాకరాళం పింగాక్షం వక్త్రం కృత్వానభస్సమమ్.

పదచ్ఛేదము :- అయం-వాతాత్మజః-శ్రీమాన్-ప్లవతే-సాగరోపరి-హనుమాన్ నామ, తస్య త్వం ముహూర్తం-విఘ్నం, ఆచర రాక్షసం రూపం-ఆస్థాయ-సుఘోరం - పర్వతోపమమ్ దంష్ట్రాకరాళం-పింగాక్షం వక్త్రం కృత్వా నభస్సమమ్.

అన్వయక్రమము :-అయం శ్రీమాన్ హనుమాన్ నామ వాతాత్మజః సాగరో పరిప్లవతే; త్వం సుఘోరం, పర్వతోపమం రాక్షసం రూపం ఆస్థాయ దంష్ట్రాకరాళం పింగాక్షం నభస్సమం వక్త్రమ్కృత్వా తస్య ముహూర్తం విఘ్నం ఆచర

ప్రతిపదార్థము :- అయం =ఈ, శ్రీమాన్ = సర్వశుభలక్షణ సమన్వితుడును హనుమాన్ నామ=హనుమంతుడను పేరుగలవాడనగు వాతాత్మజః=వాయుపుత్రుడు సాగరోపరి = సముద్రముమీదుగా ప్లవతే= ఎగురుచు పోవుచున్నాడు. త్వం = నీవు సుఘోరం = మిక్కిలిభయంకరమైనదియును పర్వతోపమం=పర్వతసదృశమైనట్టియును అగు రాక్షసం రూపం =రాక్షసాకారమును ఆస్థాయ=ధరించి దంష్ట్రాకరాళం = కోరలతో భీకరముగ నున్నట్టిదియును పింగాక్షం = పచ్చని కన్నులు గలదియును

నభస్సమం = ఆకాశము వంటిదియునగు, వక్త్రమ్ = నోటిని, కృత్వా = ధరించి అస్య = ఆ హనుమంతునకు, ముహూర్తం = రెండు క్షణముల కాలము విఘ్నం అవర = విఘ్నమును కలిగింపుము.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజీయము – 'శ్రీమాన్'=అతిమాత్ర సముద్ర లంఘనమునందుగూడ అంత కింతకు బలము అభివృద్ధి నొందినట్టి "సుషమ" యను శక్తిగల వాడని భావము.

తాత్పర్యము – వాయుపుత్రుడగు హనుమ సముద్రమును దాటుచున్నాడు. ఎంతమూర మేగినను అతని కాంతి పెరుగుచున్నదేగాని, వాడుట లేదు. నీ వాతనికి ఒక్కసారి విఘ్నమును గలిగించుము ఘోరమగు రాక్షస రూపమును దాల్చి పర్వతముపైని త్రోవలో అడ్డముగ నిలచి కోరలతో భీకరమైన నోటిని ఆకాశమంతగా పెంచి అతనిని అడ్డు కొనుము.

శ్లో॥ బలమిచ్ఛామహే జ్ఞాతుం భూయశ్చాస్యపరాక్రమమ్
త్వాం విజేష్యత్యుపాయేన విషాదం వాగమిష్యతి. 146

పదచ్ఛేదము .— బలం – ఇచ్ఛామహే–జ్ఞాతుం– భూయః–చ–అస్యపరాక్రమమ్ – త్వాం–విజేష్యతి–ఉపాయేన–విషాదం– వాగమిష్యతి.

అన్వయక్రమము :– త్వాం ఉపాయేన విజేష్యతివా విషాదం గమిష్యతి వా (ఇతి) భూయః అస్యబలం పరాక్రమమ్ జ్ఞాతుం ఇచ్ఛామహే.

ప్రతిపదార్థము – త్వాం = నిన్ను ఉపాయేన= ఉపాయముగా

విజేష్యతివా = జయించునో లేక విషాదం = చింతను గమిష్యతివా = పొందునో (ఇతి-అని) భూయః తిరిగి అస్య=ఈ హనుమంతుని యొక్క-బలం = శక్తిని పరాక్రమం=విక్రమమును జ్ఞాతుం ఇచ్ఛామహే = తెలిసి కొనగోరుచున్నాము.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి :- బలం=జ్ఞానేంద్రియ సామర్థ్యము పరాక్రమం = శత్రువిఘాతకమైన శక్తి జయమువలన శక్తియు, విషాదమువలన అతని శక్తిలోపమును కనుగొన గలమని ఆ దేవతల భావము

శ్రీమాన్ తెన్నరం రంగాచార్యులుగారు .-

భూయం = అనగా పుట్టినది మొదలు సూర్య భక్షణాది కార్యములచే ఈతని సామర్థ్యము అసామాన్యమైనదని జగత్ప్రసిద్ధము. అయినను ఆనాటి సామర్థ్య మిప్పుడున్నదో లేదో యను సందేహనివృత్తి కొరకు తిరిగి అతని సామర్థ్యమును తెలుసు కొనదలచిరి.

తాత్పర్యము :- ఈ హనుమంతుడు లిగు ఉపాయముతో నిన్ను జయించగలడా? లేక నిన్నుజూచి భీతిచే చింతాగ్రస్తుడగునా యని ఇతని బలమును గూర్చి పరాక్రమమును గూర్చియును ఇంకొకమారు తెలుసుకొన గోరుచున్నాము.

శ్లో॥ ఏవముక్త్వాతు సా దేవీ దైవతైరభి సత్కృతా
సముద్రమధ్యే సురసా బిభ్రతీ రాక్షసం వపుః 147

శ్లో॥ వికృతం చ విరూపం చ సర్వస్య చ భయావహాం
ప్లవమానం హనూమన్తమావృత్యేద మువాచహ 148

పదచ్ఛేదము – ఏవం-ఉక్తాతు- సా – దేవీ – దైవతైః అభి సత్కృతా-సముద్రమధ్యే-సురసా-బిభ్రతీ-రాక్షసం-వపుః॥ వికృతం- చ- విరూపం-చ-సర్వస్య-చ – భయావహమ్-ప్లవమానం- హనూమంతం – ఆవృత్య-ఇదం-ఉవాచ-హ.

అన్వయక్రమము :- దైవతైః ఏవం ఉక్త్వా అభిసత్కృతా సాదేవీ సురసా సముద్రమధ్యే వికృతం విరూపం సర్వస్యవపుః బిభ్రతీ, ప్లవమానం హనూమంతం ఆవృత్య ఇదం ఉవాచ.

ప్రతిపదార్థము – దైవతైః-దేవతలచేత అభిసత్కృతా = మిక్కిలి గౌరవింపబడినదై ఏవం ఉక్తా= ఈరీతిగా చెప్పబడినదై సా దేవీ సురసా = పూజ్యురాలైన ఆ సురస సముద్రమధ్యే =ఆ సాగరమధ్యమందు వికృతం విరూపంచ = వికారముగా నున్నదియును విలక్షణముగ నున్నదియును, సర్వస్య చ భయావహం = ఎల్లరకును భీతి గొల్పునదియును రాక్షసం వపుః= రాక్షస రూపమైన శరీరమును బిభ్రతీ = ధరించినదై ప్లవమానం హనూమంతం=ఎగిరిపోవుచున్న హనుమను ఆవృత్య అడ్డగించి ఇదం ఉవాచ=ఈరీతిగా బలికెను.

తాత్పర్యము .— మిక్కిలి గౌరవముతో దేవతలు,ఓనను ఈ రీతిగా అడుగగా సురసాదేవి వికారముగాను అసహ్యముగాను సర్వభయంకరముగాను ఉండునట్టి రాక్షసరూపమును ధరించినదై సముద్రముపై ఎగిరిపోవుచున్న హనుమంతుని మార్గమధ్యమున అడ్డగించి ఇట్లు బలికెను.

శ్లో॥ మమ భక్షః ప్రదిష్టస్త్వ మీశ్వరైర్వానరర్షభ
అహం త్వాం భక్షయిష్యామిప్రవిశేదంమమాననమ్ 149

పదచ్ఛేదము – మమ-భక్షః- ప్రదిష్ట -త్వం-ఈశ్వరైః వానరర్షభ-అహం-త్వాం-భక్షయిష్యామి-ప్రవిశ-ఇదం-మమ-ఆననమ్.

అన్వయక్రమము .- హే వానరర్షభ! త్వం మమ ఈశ్వరైః భక్షః ప్రదిష్టః అహం త్వాం భక్షయిష్యామి ఇదం - మమ ఆననం ప్రవిశ.

ప్రతిపదార్థము -హే వానరర్షభః=ఓ వానరశ్రేష్ఠుడా! త్వం= నీవు మమ=నాకు ఈశ్వరైః=దేవతలచేత భక్షఃప్రదిష్టః = ఆహారముగా పంపబడితివి. అహం=నేను త్వాం=నిన్ను భక్షయిష్యామి భక్షించెదను. ఇదం మమ ఆననం=ఈ నాముఖమును ప్రవిశ = ప్రవేశింపుము.

తాత్పర్యము :- ఓ వానరశ్రేష్ఠుడా! నీవు నాకు దేవతలచేత ఆహారముగా పంపబడియున్నావు. కావున నేనుఇప్పుడే నిన్నుభక్షించెదను. ఇదిగో వెంటనే నా నోటిలో ప్రవేశింపుము.

శ్లో॥ వర ఏష పురాదత్తో మమ ధాత్రేతి సత్వరా
వ్యాదాయ విపులం వక్త్రంస్థితా సా మారుతేః పురః 150

(ఈ శ్లోకము ఒక్క బొంబాయి ప్రతియందు మాత్రమేగలదు)

పదచ్ఛేదము - వరః - ఏషః - పురా-దత్తః - మమ-ధాత్రా- ఇతి-సత్వరా--వ్యాదాయ విపులం-వక్త్రం-స్థితా-సా-మారుతేః-పురః.

అన్వయక్రమము - పురా మమ ధాత్రా ఏషః వరః దత్తః ఇతి సత్వరా సా విపులం వక్త్రం వ్యాదాయ మారుతేః పురః స్థితా.

ప్రతిపదార్థము .- పురా=పూర్వకాలమునందు మమ = నాకు ధాత్రా=బ్రహ్మదేవునిచేత ఏషవరః దత్తః = ఈ వరమొసగ బడినది. ఇతి=అని (పలికి) సత్వరాసా = వేగిరపాటు కలిగినదైనట్టి ఆ సురస విపులం వక్త్రం =(తన) విశాలమైన నోటిని వ్యాదాయ = తెరచుకొని మారుతేఃపురః=హనుమంతుని ఎదుట స్థితా = నిలువబడెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – ఏషవతః=ఎదుటబడినవాడు తన నోటిలోనికి ప్రవేశించునట్టివరను '

రామాయణ శిరోమణి :- ఏషవరః–ఎదుటికి వచ్చిన వానిని మాత్రమే తిని జీవించి యుండగల శక్తి.

తాత్పర్యము :– పూర్వము బ్రహ్మదేవుడు నాకీవరమొసంగి యున్నాడు. అని పలికి ఆమె అతి వేగముగా తన నోటిని తెరచుకొని హనుమంతుని ఎదుటికిపోయి లద్దముగా నిలువబడెను.

శ్లో॥ ఏవముక్తస్సురసయా ప్రాంజలిర్వానరర్షభః
ప్రహృష్ట వదన శ్శ్రీమానిదం వచనమబ్రవీత్ 151

పదచ్ఛేదము :– ఏవం–ఉక్తః–సురసయా –ప్రాంజలిః వానరర్షభః–ప్రహృష్టవదనః–శ్రీమాన్–ఇదం–వచనం–అబ్రవీత్.

అన్వయక్రమము.– సురసయా ఏవం ఉక్తః శ్రీమాన్ వానరర్షభః ప్రహృష్టవదనం ప్రాంజలిః (సన్) ఇదం వచనం అబ్రవీత్.

ప్రతిపదార్థము .– సురసయా=సురసచే ఏవం ఉక్తః = ఈ రీతిగా చెప్పబడిన శ్రీమాన్ వానరర్షభః = శుభలక్షణ సమన్వితుడైన, ఆ వానరశ్రేష్ఠుడు ప్రహృష్టవదనః=హర్షాతిశయముగల ముఖము గలవాడును, ప్రాంజలిః (సన్)=దోసిలి యొగ్గిన వాడునయి ఇదం వచనం అబ్రవీత్ = ఈ మాటను బలికెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- ప్రహృష్టవదనం = ఆమెకు భక్షించు వరమున్న ప్పటికిని తనకు ఆ యపాయమును తొలగించుకొను ఉపాయము గలదని సహర్ష వదనుడయ్యెనని భావము.

రామానుజీయము .- ఇచ్చట శ్రీ శబ్దము చేత అతి దూర సముద్ర లంఘనమునందుగూడ ఓదుమిక్కిలి బలాభివృద్ధిని గూర్చెడి "మషమ" యను శక్తి గలవాడని భావము.

తాత్పర్యము -: సురస ఇట్లు పలికిన పలుకులు విని వానర శ్రేష్ఠుడైన హనుమ మహాసంతోషముతో వినయపూర్వకముగా, ఆమెతో నిట్లు బలికెను.

శ్లో॥ రామో దాశరథిర్నామ ప్రవిష్టో దణ్డకావనమ్
లక్ష్మణేన సహ భ్రాత్రా వైదేహ్యా చాపి భార్యయా152

పదచ్ఛేదము .- రామః-దాశరథిః-నామ-ప్రవిష్టః - దండకా వనం - లక్ష్మణేన-సహ-భ్రాత్రా-వైదేహ్యా-చ-అపి-భార్యయా.

అన్వయక్రమము - రామోనామ-దాశరథిః, భ్రాత్రా లక్ష్మణేన భార్యయా వైదేహ్యా-చ-అపి-సహ దండకావనం ప్రవిష్టః.

ప్రతిపదార్థము — రామః నామ=శ్రీరాముడను పేరుగల దాశరథిః =దశరథుని కుమారుడు భ్రాతాలక్ష్మణేన = తమ్ముడైన లక్ష్మణునితోను భార్యయా వైదేహ్యా చ, అపి సహ = భార్యయైన సీతతోడను గూడ దండకావనం = దండకారణ్యమును ప్రవిష్టః=ప్రవేశించి యుండెను.

తాత్పర్యము :- దశరథుని పుత్రుడైన శ్రీరాముడను వాడు లక్ష్మణుడను తమ్మునితోడను, సీతయను, భార్యతోడను గలసి దండకా రణ్యమునకు వచ్చెను.

శ్లో॥ అన్యకార్య విషక్తస్య బద్ధవైరస్య రాక్షసైః
తస్య సీతాహృతా-భార్యా- రావణేన యశస్వినీ. 153

పదచ్ఛేదము .- అన్యకార్యవిషక్తస్య-బద్ధవైరస్య-రాక్షసైః-తస్య-సీతా-హృతా భార్యా=రావణేన-యశస్వినీ.

అన్వయక్రమము ,- అన్యకార్య విషక్తస్య రాక్షసైః బద్ధవైరస్య తస్య యశస్వినీ భార్యా సీతా రావణేన హృతా.

ప్రతిపదార్థము - అన్యకార్య విషక్తస్య=వేఱు పనిలో నిమగ్నుడై యున్నవాడును (అనగా మాయామృగము నన్వేషించుచు దానిని కొని తెచ్చుటకై దూరమునకు బోయి యుండగా) రాక్షసైః బద్ధవైరస్య = రాక్షసులతో విరోధము కల్గియున్న వాడునగునట్టి తస్య - ఆ శ్రీరామునియొక్క యశస్వినీ = ఉత్తమురాలని పన్నెకెక్కినట్టి భార్యా సీతా= భార్యయగు సీతాదేవి రావణేన రావణుని చేత హృతా= దొంగిలింపబడినది.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము : అన్యకార్యవిషక్తుడు-మాయా మృగ వధయందు నిమగ్నుడై యున్నవాడని భావము.

బద్ధవైరుడు :- శూర్పణఖ ముక్కు-చెవులు గోయుటచే ఆగ్రహము పూనిన రాక్షసులతో వైరము గల్గినవాడు

గోవింద రాజీయము - అన్యకార్యవిషక్తస్య=మారీచ మృగమును గ్రహించుటయందు నిమగ్నుడై యుండగా

మహేశ్వరతీర్థులు ·— అన్యకార్య విషక్తస్య = మాయా మృగ వధ కొఱకై దూరముగ చనియుండగా

తాత్పర్యము – శ్రీరాముడు ఇతర కార్యములందు నిమగ్నుడై దూరముననుండగా రాక్షసులను సంహరించుచున్నాడని విరోధ భావము గాని రావణుడు పరమ పతివ్రతయగు సీతయను పేరుగల అతని భార్యను అపహరించెను.

శ్లో॥ తస్యాస్సకాశం దూతోఽహం గమిష్యే రామశాసనాత్
కర్తుమర్హసి రామస్య సాహ్యం విషయవాసిని. 154

పదచ్ఛేదము :– తస్యాః–సకాశం–దూతః అహం గమిష్యే–రామశాసనాత్ – కర్తుం–అర్హసి–రామస్య–సాహ్యం–విషయవాసిని.

అన్వయక్రమము .– రామశాసనాత్ అహం దూతః (సన్) తస్యాః సకాశం గమిష్యే హే విషయవాసిని! రామస్య సాహ్యం కర్తుం అర్హసి.

ప్రతిపదార్థము – రామశాసనాత్ శ్రీరాముని ఆజ్ఞవలన అహం = నేను తస్యాః సకాశం = ఆమె కడకు దూతః (సన్) = దూతనగుచు గమిష్యే--పోవుచున్నాను. హే విషయవాసిని = (అతని) రాజ్యమునందున్నట్టి ఓ ఉత్తమురాలా! త్వం = నీవు రామస్య = శ్రీరామునికి సాహ్యం కర్తుం అర్హసి = సహాయము చేయదగియున్నావు.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు .

తిలకము :– విషయవాసిని = రాముడు సర్వాధిపతి గావున సురస యున్నది గూడ శ్రీరాముని రాజ్యమే.

గోవిందరాజీయము – విషయవాసిని=రామరాజ్యవాసిని.

మహోత్సాహశ్రీసులు :- విషయవాసిని-రామరాజ్యవాసిని అనగా శ్రీరాముడు త్రిలోకనాథుడై యుండుటవలన.

తాత్పర్యము -శ్రీరామునిఆజ్ఞప్రకారము నేను మాత కృత్యము బూని సేటయున్న చోటికి పోవుచున్నాను. నీవును శ్రీరాముని రాజ్యము నందే నివసించుచున్నదానవు కాబట్టి అతనికి సహాయము చేయవలసిన దానవే గదా!

శ్లో॥ అథవామైథిలీం దృష్ట్వా రామంచా క్లిష్టకారిణమ్
ఆగమిష్యామి తే వక్త్రం సత్యం ప్రతి శ్రుణోమి తే 155

పదచ్ఛేదము - అథవా-మైథిలీం-దృష్ట్వా-రామం-చ- అక్లిష్ట కారిణమ్-ఆగమిష్యామి-తే-వక్త్రం-సత్యం-ప్రతి శుణోమి తే.

అన్వయక్రమము :— అథవా మైథిలీం-అక్లిష్టకారిణంరామం- చ- దృష్ట్వా-తే-వక్త్రం-ఆగమిష్యామి, తే సత్యం ప్రతిశృణోమి

ప్రతిపదార్థము :- అథవా = లేక మైథిలీం= సీతను అక్లిష్ట కారిణం రామంచ = ఎల్లరకును క్షేమమును గూర్చునట్టి శ్రీరాముని దృష్ట్వా = దర్శించి తే వక్త్రం ఆగమిష్యామి-- నీ నోటికడకు రాగలను తే సత్యంప్రతి శ్రుణోమి = నీకు ప్రమాణముచేసి సత్యమును చెప్పుచున్నాను.

తాత్పర్యము :- శ్రీరామునికి సహాయము చేయనందువలన నే నిప్పుడేపోయి సీతాదేవిని వెదకి కనుగొని మహాత్ముడైన శ్రీరామునికి సీత విషయము నివేదించి వెంటనే నీకు ఆహారముగా నీ కడకు వచ్చి

వేయుదును నేను ప్రమాణ పూర్వకముగా నీ కిది చెప్పుచున్నాను.

శ్లో॥ ఏవముక్తా హనుమతా సురసా కామరూపిణీ
అబ్రవీ న్నాతివర్తేత కశ్చిదేష వరో మమ. 156

పదచ్ఛేదము - ఏవం-ఉక్తా-హనుమతా-సురసా-కామరూపిణీ-అబ్రవీత్-న-అతివర్తేత్-కః-చిత్-ఏషః-వరః-మమ.

అన్వయక్రమము - హనుమతా ఏవం ఉక్తా కామరూపిణీ సురసా అబ్రవీత్, కశ్చిత్ న అతివర్తేత-మమ ఏషః వరః

ప్రతిపదార్థము - హనుమతా=హనుమంతునిచే ఏవం ఉక్తా = ఈరీతిగా చెప్పబడినదై కామరూపిణీ సురసా=కామరూపిణి యగు ఆ సురస అబ్రవీత్ = (ఇట్లు) పలికెను. కశ్చిత్ = ఎవ్వడును న అతివర్తేత = నన్ను మీరిపోవుటకు వీలులేదు. మమ = నాకు ఏషః వరః = ఇదివరముగ నీయబడినది).

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

రామాయణ శిరోమణి - ఏషః మమవరః = బ్రహ్మ దేవునిచే ఈయబడినట్టివని భావము.

తాత్పర్యము - హనుమంతుడిట్లు చెప్పగా విని కామరూపిణి యైన సురస అతనితో నిట్లు పలికెను ఎవ్వరికిని నన్ను మీరి పోవుటకు శక్యముగాదు. నాకీవరమును దేవత లిచ్చిరి.

శ్లో॥ తం ప్రయాంతం సముద్వీక్ష్య సురసావాక్యమబ్రవీత్
బలం జిజ్ఞాసమానా సా నాగమాతా హనూమతః 157

పదచ్ఛేదము - తం - ప్రయాంతం-సముద్వీక్ష్య సురసా - వాక్యం - అబ్రవీత్-బలం-జిజ్ఞాసమానా-సా-నాగమాతా-హనూమతః

అన్వయక్రమము - ప్రయాంతం తం సముద్వీక్ష్య సా నాగ మాతా సురసా హనూమతః బలంజిజ్ఞాసమానా వాక్యం అబ్రవీత్.

ప్రతిపదార్థము - ప్రయాంతం = వెడలిపోవుచున్నట్టి తం = ఆ హనుమను సముద్వీక్ష్య=చూచి సా నాగమాతా సురసా= నాగమాతయైన ఆ సురస హనూమతః= హనుమంతునియొక్క బలం=శక్తిని జిజ్ఞాసమానా = తెలిసికొన గోరినదై వాక్యం అబ్రవీత్=ఈ వాక్యమును బలికెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము-: ప్రయాంతం=వరదాన విషయమును విని గూడ వెడలిపోవుచున్నట్టి వాడని భావము.

మహేశ్వరతీర్థులు :- బ్రహ్మ తన కిచ్చిన వరదాన విషయమును విని గూడా వెడలిపోవుచున్నాడని సురస అతనితో తిరిగి పలికెనని భావము.

తాత్పర్యము - తనకు జవాబు చెప్పుచు ముందునకు పోవుచున్నట్టి హనుమంతుని జూచి ఆ సురస అతని శక్తి ఎంతటిదో తెలిసికొనవలసియున్నది. కాబట్టి అతనితో ఇట్లు బలికినది.

శ్లో॥ నివిశ్య వదనం మేఽద్య గంతవ్యం వానరోత్తమ
వరఏష పురాదత్తో మమధాత్రేతి సత్వరా
వ్యాదాయ విపులం వక్త్రంస్థితా సా మారుతేః పురః 158

పదచ్ఛేదము :- నివిశ్య-వదనం-మే - అద్య - గంతవ్యం-వానరోత్తమ-వరః ఏషః-పురా-దత్త-మమ-ధాత్రా - ఇతి - సత్వరా-వ్యాదాయ-విపులం-వక్త్రం-స్థితా-సా-మారుతేః పురః

అన్వయక్రమము - హే! వానరోత్తమ! అద్యమే వదనం నివిశ్య గంతవ్యం; ఏషః వరః ధాత్రా పురా మమ దత్తః ఇతి సత్వరా సా విపులవక్త్రం వ్యాదాయ మారుతేః పురః స్థితా

ప్రతిపదార్థము .- హే వానరోత్తమః= ఓ వానర శ్రేష్ఠుడా! అద్య = ఇప్పుడు మేవదనం నివిశ్య = నా నోటిలోనికి ప్రవేశించి గంతవ్యం = వెళ్ళవలసియున్నది. ఏషః వరః = ఈ వరము ధాత్రా= బ్రహ్మదేవునిచేత పురా = పూర్వకాలమున మమ దత్తః = నాకు ఈయబడినది. ఇతి=అనివలికి సత్వరా = వేగముతోడ సా=ఆ సురస విపులం వక్త్రం= పెద్దదైన (తన) నోటిని వ్యాదాయ = తెరచి మారుతేః పురః = హనుమంతుని ఎదుట స్థితా = నిలువబడెను.

నోటు - కొన్ని ప్రతులలో ప్రవిశ్య అని గలదు

తాత్పర్యము - ఓ వానరశ్రేష్ఠుడా!ఇప్పుడు నీవు నానోటిలో ప్రవేశించకుండగ ముందునకు పోవుటకు వీలులేదు. ఇది నాకు పూర్వము బ్రహ్మదేవు డొసగిన వరము అని పలుకుచు ఆమె పెద్దదైనట్టి తన నోటిని మిక్కిలి వెడల్పుగాతెరచి హనుమకు ఎదుటగ నిలువబడెను.

శ్లో॥ ఏవము_క్త స్సురసయా క్రుద్ధో వానర పుంగవః
అబ్రవీత్కురుపై వక్త్రం యేన మాం విషహిష్యసే 159

పదచ్ఛేదము - ఏవం = ఉక్తః సురసయా - క్రుద్ధః - వానరపుంగవః-అబ్రవీత్- కురుపై-వక్త్రం యేన-మాం- విషహిష్యసే.

అన్వయక్రమము - సురసయా ఏవం ఉక్తః వానరపుంగవః క్రుద్ధః (సన్) అబ్రవీత్ యేన మాం విషహిష్యసే తం వక్త్రం కురు.

ప్రతిపదార్థము — సురసయా=సురసచే ఏవం ఉక్తః =ఈ విధముగా చెప్పబడినట్టి వానరపుంగవః= హనుమంతుడు క్రుద్ధః (సన్) = క్రోధము నొందినవాడై అబ్రవీత్=(ఇట్లు)పలికెను. యేన=ఎట్టినోటితో మాం =నన్ను విషహిష్యసే భరింపగలవో (తం) వక్త్రం=అట్టి నోటిని కురు—చూపుము.

తాత్పర్యము — సురస అట్లు పలుకగనే హనుమంతుడు క్రుద్ధుడై ఆమెతో ఇట్లు పలికెను. అయినచో నన్ను మింగగలిగినంతగా నీ నోరు తెరువుము.

శ్లో॥ ఇత్యుక్త్వా సురసాం క్రుద్ధో దశయోజన మాయతః
దశయోజన విస్తారో హనుమానభవత్తదా 160

పదచ్ఛేదము — ఇతి-ఉక్త్వా-సురసాం-క్రుద్ధః-దశయోజనం-ఆయతః-దశ యోజన విస్తారః-హనుమాన్-అభవత్-తదా

అన్వయక్రమము :— ఇతి సురసాం ఉక్త్వా హనుమాన్ క్రుద్ధః సన్ తదా దశయోజన ఆయతః, దశయోజన విస్తారః అభవత్.

ప్రతిపదార్థము —సురసాం=సురసను ఇతి ఉక్త్వా=ఇట్లు పలికి క్రుద్ధః కోపించియున్నట్టి హనుమాన్=హనుమ తదా =అప్పుడు దశయోజన మాయతః=దశయోజనములు పొడవుగలవాడును దశయోజన విస్తారః=దశయోజనముల వెడల్పుగలవాడును అభవత్=ఆయెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజీయము : దశయోజన మాయతః = ఇంతకు ముందు దశయోజన విస్తీర్ణా త్రింశత్ యోజనమాయతా ఛ్ఛాయా వానర సింహస్య, అని వర్ణింపబడిన ఆ పరిమాణము సురసాదర్శనమునకు

పూర్వమే సంక్షేపించుకొని ఆకసమునందు హనుమ ఎగురుచుండెనని గ్రహించవలెను.

తాత్పర్యము – హనుమంతుడట్లు చెప్పి కోపముతో తాను గూడ దశయోజనముల పొడవును వెడల్పు గల శరీరముతో అపు ముందుండెను.

శ్లో॥ తందృష్ట్వా మేఘ సంకాశం దశయోజన మాయతమ్
చకార సురసాప్యాస్యం వింశద్యోజన మాయతమ్ 161

పదచ్ఛేదము . తం-దృష్ట్వా-మేఘ సంకాశం-దశయోజనం-ఆయతమ్-చకార-సురసా-అపి- ఆస్యం-వింశద్యోజనం-ఆయతమ్.

అన్వయక్రమము .– మేఘ సంకాశం తం దశయోజనం ఆయతమ్ దృష్ట్వా సురసాఅపి ఆస్యం వింశద్యోజనం ఆయతం చకార.

ప్రతిపదార్థము – మేఘసంకాశం తం=మహా మేఘముతో సమానుడై యున్న అతనిని దశయోజనం ఆయతం దృష్ట్వా=పది యామడల పొడవై యున్న వానినిగా జూచి సురసా అపి – సురసగూడ అస్యం = (తన) నోటిని వింశద్యోజనం ఆయతం = ఇరువది యామడల పొడవు గల దానినిగా చకార=చేసెను.

తాత్పర్యము :– పెద్ద మేఘమువలె పదియామడల పొడవైన శరీరముతో నున్న ఆ హనుమంతునిజూచి సురస వెంటనే తన నోటిని ఇరువది ఆమడల పొడవైనదిగా చేసెను.

శ్లో॥ హనుమాం స్తుతతః క్రుద్ధ స్త్రింశద్యోజన మాయతః
చకార సురసావక్త్రం చతుర్వింశ త్తథోచ్ఛ్రితమ్. 162

పదచ్ఛేదము :- హనుమాన్-తు-తతః-క్రుద్ధః - త్రింశద్యో జనం-ఆయతః-చకార-సురసా-వక్త్రం-చత్వారింశత్- తథా-ఉచ్ఛ్రితమ్.

అన్వయక్రమము - హనుమాన్ తు క్రుద్ధః తతః త్రింశద్యోజనం ఆయతః (అభవత్) సురసా (అపి) తథా వక్త్రం, చతుర్వింశత్ ఉచ్ఛ్రితమ్ చకార.

ప్రతిపదార్థము - హనుమాన్ తు = హనుమంతు డప్పుడు క్రుద్ధః=కోపించినవాడై తతః=వెంటనే త్రింశద్యోజనం=ముప్పది యామడల ఆయతః (అభవత్)= పొడవైనవాడయ్యెను. సురసా (అపి)= సురస (గూడ) తథా=అప్రకారముగనే వక్త్రం=(తన) నోటిని చతుర్వింశత్ ఉచ్ఛ్రితమ్= నలుబదియామడల పొడవుగా చకార = చేసెను.

తాత్పర్యము .- హనుమంతు డప్పుడు కోపించి వెంటనే తన దేహమును ముప్పది యామడల పొడవుగా పెంచెను. అది చూచి సురస గూడ తన నోటిని నలుబది యోజనముల పొడవుచేసెను.

శ్లో॥ బభూవ హనుమాన్వీరః పంచాశద్యోజనోచ్ఛ్రితః
చ కారసురసా వక్త్రం షష్టింయోజనముచ్ఛ్రితమ్. 163

పదచ్ఛేదము — బభూవ - హనుమాన్ - వీరః పంచాశద్యో జనోచ్ఛ్రితః-చకార-సురసా వక్త్రం- షష్టిం-యోజనం - ఉచ్ఛ్రితః.

అన్వయక్రమము .- వీరః హనుమాన్ పంచాశద్యోజనోచ్ఛ్రితః బభూవ సురసా, వక్త్రం షష్టియోజనం ఉచ్ఛ్రితమ్ చకార

ప్రతిపదార్థము :- వీరః హనుమాన్ = వీరుడైన హనుమం

మదు పంచాశద్యోజనోచ్ఛ్రితః- ఏబదియోజనముల పొడవుగా బభూవ - అయెను సురసా = సురసయు వక్త్రం = (తన) నోటిని షష్టియోజనం ఉచ్ఛ్రితం = అరువది యోజనములు పొడవైనదిగా చకార - చేసెను.

తాత్పర్యము :- వీరుడైన హనుమంతుడపుడు తాను ఏబది యామడల పొడవరిగా పెరిగెను. వెంటనే సురస తన నోటిని అరువది యామడల పొడవైనదానిగా చేసెను.

శ్లో॥ తద్దైవ హనుమాన్ వీరః సప్తతిం యోజనోచ్ఛ్రితః
చకార సురసావక్త్రం అశీతిం యోజనోచ్ఛ్రితమ్ 164

పదచ్ఛేదము :- తదా-ఏవ-హనుమాన్ వీరః-సప్తతిం-యోజనోచ్ఛ్రితః- చకార సురసా-వక్త్రం- అశీతిం-యోజనోచ్ఛ్రితమ్.

అన్వయక్రమము :- వీరః హనుమాన్ తదైవ సప్తతిం యోజనోచ్ఛ్రితః (అభవత్) సురసావక్త్రం అశీతిం యోజనోచ్ఛ్రితం చకార

ప్రతిపదార్థము - వీరః హనుమాన్ = వీరుడైన హనుమంతుడు తదైవ = వెంటనే సప్తతిం యోజనోచ్ఛ్రితః డెబ్బది యోజనముల పొడగరి (అభవత్ = అయెను) సురసా = సురస వక్త్రం నోటిని అశీతిం యోజనోచ్ఛ్రితం = ఎనుబది యోజనముల పొడవుగ చకార = చేసెను.

తాత్పర్యము - మహావీరుడైన హనుమ అప్పుడు డెబ్బది యామడల పొడవైన రూపమును పూనియుండెను. అంతట సురస తన నోటిని ఎనుబది యోజనములపొడవునకు పెంచెను.

శ్లో॥ హనుమానచల ప్రఖ్యోనవతిం యోజనోచ్ఛ్రితః
చకార సురసావక్త్రం శతయోజన మాయతమ్. 165

పదచ్ఛేదము .- హనుమాన్-అచలప్రఖ్యః-నవతిం - యోజనోచ్ఛ్రితః - చకార-సురసా-వక్త్రం-శతయోజనం - ఆయతమ్.

అన్వయక్రమము - అచలప్రఖ్యః హనుమాన్ నవతిం యోజనోచ్ఛ్రితః (అభవత్) సురసా వక్త్రం శతయోజనం ఆయతం చకార.

ప్రతిపదార్థము - అచలప్రఖ్యః హనుమాన్=పర్వతసన్నిభుడైన హనుమ నవతిం యోజనోచ్ఛ్రితః = తొంబది యోజనముల ఉన్నతుడు (అభవత్=అయ్యెను) సురసా=సురస వక్త్రం = నోటిని శతయోజనం ఆయతం చకార = నూరామడల పొడవు చేసెను.

తాత్పర్యము- పర్వతాకారుడైన ఆంజనేయుడు తన దేహమును తొంబది యోజనముల పొడవుగావించెను. వెంటనే సురస తన నోటిని శతయోజనముల విశాలమును జేసెను.

శ్లో॥ తద్దృష్ట్వా వ్యాదితంత్వాస్యం వాయుపుత్రస్సుబుద్ధిమాన్
దీర్ఘజిహ్వం సురసయా సుఘోరం నరకోపమమ్. 166

శ్లో॥ స సంక్షిప్యాత్మనః కాయం జీమూత ఇవ మారుతిః
తస్మిన్ ముహూర్తే హనుమాన్ బభూవాంగుష్ఠమాత్రకః

పదచ్ఛేదము.- తత్ - దృష్ట్వా-వ్యాదితం-తు-ఆస్యం- వాయుపుత్రః-సుబుద్ధిమాన్ దీర్ఘజిహ్వం - సురసయా - సుఘోరం - నరకోపమమ్-సః-సంక్షిప్య -ఆత్మనః-కాయం-జీమూతః-ఇవ-మారుతిః-తస్మిన్-ముహూర్తే- హనుమాన్-బభూవ-అంగుష్ఠమాత్రకః.

అన్వయ క్రమము .— వాయుపుత్రః సుబుద్ధిమాన్ మారుతిః సః హనుమాన్ సురసయా వ్యాదితం దీర్ఘజిహ్వం సుఘోరం నరకోపమం తత్ ఆస్యం దృష్ట్వా తస్మిన్ ముహూర్తే ఆత్మనః కాయం జీమూతః ఇవ సంక్షిప్య అంగుష్ఠమాత్రకః బభూవ.

ప్రతిపదార్థము .— వాయుపుత్రః=వాయునందనుడును సుబుద్ధిమాన్= గొప్ప ప్రజ్ఞగలవాడును మారుతిః=మారుతాత్మజుడునగు సః హనుమాన్ = ఆ హనుమంతుడు. సురసయా వ్యాదితం = సురసచే తెరువబడియున్నట్టి దీర్ఘజిహ్వం =పొడవైన నాలుక గలదియును సుఘోరం= మిక్కిలి భీకరమైనదియును నరకోపమం = నరకలోకమును బోలియున్నదియునగు తత్ ఆస్యం = ఆ నోటిని దృష్ట్వా = చూచి తస్మిన్ ముహూర్తే = ఆక్షణమునందే ఆత్మనః కాయం = తన శరీరమును జీమూతః ఇవ = మేఘమువలె సంక్షిప్య = సంకోచింపజేసి అంగుష్ఠమాత్రికః = బొటనవ్రేలి యంతటివాడు బభూవ = అయ్యెను.

తాత్పర్యము – గొప్పప్రజ్ఞాశాలియైన ఆంజనేయుడు నరలోకమువలె భీకరమైయున్న ఆ సురస నోటిని చూచి తత్క్షణమే తన దేహమును మేఘము తన రూపమును కుదింపచేసినట్లుగా సంకోచింప జేసుకొని కేవలము ఒక బొటనవ్రేలంతటి వాడుగా నయ్యెను.

శ్లో॥ సో ఽ భిపద్యాథ తద్వక్త్రం నిష్పత్య చ మహాబలః
అంతరిక్షే స్థిత శ్శ్రీమా నిదం వచన మబ్రవీత్. 168

పదచ్ఛేదము –, సః-అభిపద్య-అథ-తద్వక్త్రం- నిష్పత్య - చ-మహాబలః- అంతరిక్షే-స్థితః-శ్రీమాన్-ఇదం-వచనం-అబ్రవీత్.

అన్వయక్రమము – మహాబలః శ్రీమాన్ సః తద్వక్త్రం అభిపద్య అథ - నిష్పత్య చ-అంతరిక్షే స్థితః (సన్) ఇదం వచనం అబ్రవీత్.

ప్రతిపదార్థము:- మహాబలః బలశాలియును శ్రీమాన్ = శుభ లక్షణ సమన్వితుడును అగు సః=ఆ హనుమంతుడు తద్వక్త్రం=ఆ సురస నోటిలోనికి అభిపద్య = ప్రవేశించి అథ=పిమ్మట నిష్పత్య చ = బయటికి వచ్చివేసి అంతరిక్షే స్థితః = (సన్) = ఆకాశమున నిలచినవాడై ఇదం వచనం అబ్రవీత్= ఈవాక్యమును బలికెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

సో ఒ భి పద్యాథతద్వక్త్రం.... .

సోఒభిపత్యాసు అని తెలుగు ప్రతులందు గలదు.

సో ఒ భి పత్యాశ అని బొంబాయి పాఠము.

(అథ=అనంతరము) ఆశు=శీఘ్రముగా)

గోవిందరాజీయము :- 'సుబుద్ధిమాన్' అను విశేషణముచే అతి విస్తృతమైన ఆమె నోటిలోనికి సూక్ష్మరూపముతో ప్రవేశించి శ్రమ లేకుండగనే బయట పడవచ్చునని గ్రహించినవాడు అని సూచింప బడు చున్నది

(166 శ్లో॥ తద్దృష్ట్వా.. ..చూడుము)

తాత్పర్యము :- అమిత బలాఢ్యుడైన హనుమ ఆ సురస నోటిలోనికి ప్రవేశించి తిరిగి ఇవతలికివచ్చి ఆకాశమున నిలచి ఆమెతో నిట్లు పలికెను.

శ్లో॥ ప్రవిష్టోస్మి హి తేవక్త్రం దాక్షాయణి నమోస్తుతే
గమిష్యే యత్రవై దేహి సత్యశ్చాసీద్వరస్తవ. 169

పదచ్ఛేదము — ప్రవిష్టః అస్మి-హి-తే-వక్త్రం- దాక్షాయణి -నమః-అస్తు-తే-గమిష్యే- యత్ర-వై దేహీ-సత్యః-చ-ఆసీత్ వరం-తవ

అన్వయక్రమము – హే దాక్షాయణి! తే వక్త్రం ప్రవిష్ట అస్మి తే నమః అస్తు. యత్ర వై దేహీ (వర్తతే తత్ర) గమిష్యే తవ వరః సత్యః, ఆసీత్

ప్రతిపదార్థము – హే దాక్షాయణి!=దక్షప్రజాపతి పుత్రికవైన ఓ సురసా దేవీ తే వక్త్రం=నీ నోటిలోనికి ప్రవిష్టః అస్మి = ప్రవేశించి యుంటిని తే నమః అస్తు=నీకు నమస్కారము యత్ర వై దేహీ (వర్తతే)= సీతమ్మ ఎచ్చట (నుండునో) (తత్ర) గమిష్యే =(అచ్చటికి) బోయెదను తవ వరః=నీకుగల వరము లేక నీయొక్క వరము సత్యః ఆసీత్= నెరవేరినయ్యెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము – దాక్షాయణీ=దక్షప్రజాపతి కుమార్తె యగుటచేతనే హనుమంతుడు నమస్కరించెనని గ్రహింపవలెను.

గోవిందరాజీయము .– } హనుమంతునకు తన వరప్రదా
రామానుజీయము –. } నమును గూర్చి చెప్పుచున్న
ప్పుడే సురస తాను దక్షుని కుమార్తెనని హనుమంతునకు తెలిపినది.

తాత్పర్యము :– దక్షపుత్రికవైన ఓ సురసాదేవీ! నీవు కోరినట్లు నీ నోటిలోనికి ప్రవేశించితినిగదా! నా నమస్కారమును స్వీకరింపుము ఇక నేను సీతమ్మ ఎచ్చట నుండెనో అక్కడికి వెడుకుచు పోయెదను నీకు బ్రహ్మ యొసగిన వరమును నేను నిజము చేసితినిగదా!

శ్లో॥ తం దృష్ట్వా వదనాన్ముక్తం చన్ద్రం రాహుముఖాదివ
అబ్రవీత్సురసా దేవీ స్వేనరూపేణ వానరమ్. 170

పదచ్ఛేదము:- తం-దృష్ట్వా-వదనాత్-ముక్తం- చంద్రం - రాహుముఖాత్-ఇవ అబ్రవీత్ - సురసా-దేవీ-స్వేన-రూపేణ- వానరమ్.

అన్వయక్రమము - రాహుముఖాత్ ముక్తం చంద్రం ఇవ వదనాత్ ముక్తం తం దృష్ట్వా దేవీ సురసా స్వేన రూపేణ, వానరం అబ్రవీత్

ప్రతిపదార్థము :- రాహుముఖాత్ ముక్తం= రాహువు నోటి నుండి విడిపడిన చంద్రం ఇవ (స్థితమ్)=చంద్రునివలె నున్నట్టి తం = ఆ హనుమంతుని వదనాత్ ముక్తం దృష్ట్వా (తన) నోటినుండి విడి వడిన వానినిగా జూచి దేవీ సురసా = పూజ్యురాలైన ఆ సురస స్వేన రూపేణ = (తన) నిజరూపముతో వానరం అబ్రవీత్ = హనుమంతునితో నిట్లు పలికెను.

తాత్పర్యము -. రాహువు నోటినుండి విడివడిన చంద్రుని వలె యున్నట్టి తన నోటినుండి తిరిగి బయలకి వచ్చియున్న ఆ హనుమంతునిగాంచి సురసాదేవి(తన) నిజరూపముతో నిలచి ఇట్లు పలికెను.

శ్లో॥ అర్థసిద్ధ్యై హరిశ్రేష్ఠ గచ్ఛ సౌమ్య యథాసుఖమ్
సమానయ చ వైదేహీం రాఘవేణ మహాత్మనా 171

పదచ్ఛేదము :- అర్థసిద్ధ్యై-హరిశ్రేష్ఠ-గచ్ఛ- సౌమ్య- యథా సుఖమ్- సమానయ - చ-వైదేహీం- రాఘవేణ మహాత్మనా

అన్వయక్రమము ;- హే సౌమ్య! హరిశ్రేష్ఠ! యథా సుఖమ్ అర్థసిద్ధ్యైగచ్ఛ; వైదేహీం మహాత్మనా రాఘవేణ సమానయ చ.

ప్రతిపదార్థము :- హే సౌమ్య హరిశ్రేష్ఠ!=ఉత్తముడ వైనట్టి

ఓ వానరశ్రేష్ఠా, యథా సుఖం = మహా సుఖముగా అర్థసిద్ధ్యై = (వీ) ప్రయోజనము సాధించుకొనుటకు గచ్ఛ = సాగిపొమ్ము. వైదేహీం = జానకీదేవిని మహాత్మనా రాఘవేణ = మహావీరుడైన శ్రీరాముడితో సహ = కలిసి కొనునట్లుచేయుము.

తాత్పర్యము :- ఓ వానరోత్తమా! నీవు పూనిన కార్యమును సిద్ధింప చేసుకొనుటకు గాను సుఖముగా సాగిపొమ్ము! జానకిదేవిని శ్రీరామునితో కలుపునట్టి ఘనకార్యము నెరవేర్చుము.

శ్లో॥ తత్తృతీయం హనుమతో దృష్ట్వాకర్మ సుదుష్కరమ్
సాధు సాధ్వితి భూతాని ప్రశశంసుర్మహాకపిమ్. 172

పదచ్ఛేదము - తత్-తృతీయం-హనుమతః-దృష్ట్వా-కర్మ-సుదుష్కరమ్-సాధు-సాధు-ఇతి-భూతాని-ప్రశశంసుః మహాకపిమ్

అన్వయక్రమము :- హనుమతః సుదుష్కరంతత్తృతీయం కర్మ దృష్ట్వా మహాకపిం సాధు ఇతి భూతాని ప్రశశంసుః.

ప్రతిపదార్థము :- హనుమతః = హనుమంతుని యొక్క సుదుష్కరం = మిక్కిలి కఠినమైనట్టి తత్ తృతీయం కర్మ = ఆ మూడవ కార్యమును దృష్ట్వా = చూచి భూతాని = ప్రాణులన్నియును సాధు సాధు ఇతి = మేలు మేలు అని మహాకపిం = హనుమంతుని ప్రశశంసుః = శ్లాఘించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- తృతీయకర్మ = సురస నోటినుండి వెలువడి వచ్చుటయను మూడవ దుష్కర కార్యము.

తాత్పర్యము :- హనుమంతుడొనర్చిన ఈ సురసా విజయ రూపమైన మూడవ దుష్కరకార్యమును చూచిన ప్రాణులన్నియును మేలు మేలని హనుమంతుని శ్లాఘించెను.

శ్లో॥ స సాగర మనాధృష్యమభ్యేత్య వరుణాలయమ్
జగామాకాశ మావిశ్య వేగేన గరుడోపమః 173

పదచ్ఛేదము :- సః-సాగరం-అనాధృష్యం-అభ్యేత్య-వరుణా లయమ్-జగామ-ఆకాశం-ఆవిశ్య-వేగేన- గరుడోపమః

అన్వయక్రమము :- సః అనాధృష్యం వరుణాలయం సాగర మభ్యేత్య ఆకాశం ఆవిశ్య వేగేన గరుడోపమః (సన్) జగామ.

ప్రతిపదార్థము - సః= ఆ హనుమంతుడు అనాధృష్యం = చేర భయంకరమైనట్టి వరుణాలయం సాగరం=వరుణుని నిలయమైన సము ద్రమును అభ్యేత్య=సమీపించి ఆకాశం అవిశ్య=ఆకాశమును ప్రవేశించి వేగేన=వేగముతో గరుడోపమః (సన్) = గరుత్మంతుని బోలినవాడై జగామ=పోవుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- ఆకాశగమన మతి దుష్కరమైనదని సూచించుటచే ఆకాశ స్వరూపమును ఇటుపై నేడు శ్లోకములతో వర్ణించు చున్నాడు.

తాత్పర్యము :- భయంకరమైన సముద్రునిపై బోవుచు హను మంతుడు గరుత్మంతునితో సమానమైన వేగముతో ఆకాశమునందు పయనించు చుండెను.

శ్లో॥ సేవితే వారిధారాభిః పతగైశ్చ నిషేవితే
చరితే కైశికాచార్యైః ఐరావత నిషేవితే 174

పదచ్ఛేదము — సేవితే-వారిధారాభిః-పతగైః - చ-నిషేవితే- చరితే -కైశికాచార్యైః ఐరావత నిషేవితే.

అన్వయక్రమము .— వారిధారాభిః సేవితే పతగైః నిషేవితే కైశికాచార్యైః చరితే ఐరావత నిషేవితే.

ప్రతిపదార్థము — వారిధారాభిస్సేవితే = జలధారలచే ఒప్పుచున్నదియును పతగైః నిషేవితే=పక్షి విశేషములతో గూడియున్నదియును కైశికాచార్యైః చరితే=గానవిద్యాప్రవీణులైన విద్యాధరులతో కూడిన దియును ఐరావత నిషేవితే= పొడవైన ఇంద్ర ధనుస్సులతో ప్రకాశించు చున్నదియును.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :— కైశికాచార్యైః=కైశిక మనగా రాగ విశేషము దానియందు ఆచార్యులైనవారు విద్యాధరులని భావము.

తిలకము:— కైశికము - గాననృత్య విద్యలయందు ఆచార్యులు తుంబురుడు నారదుడు మొదలగువారు ఐరావతమనగా ఋజువుగను దీర్ఘముగను నుండు ఇంద్రధనుస్సు అని మహేశ్వర తీర్థులవారున్ను గజ విశేషమని మరికొందరు వ్యాఖ్యాతలును చెప్పిరి.

తాత్పర్యము :— హనుమంతు డప్పు డెగురుచున్న ఆకాశ మెట్లున్నదనగా ఒకచోనది జలధారలతో కూడియున్నది. అందు ఒకచోట పక్షివిశేషములు ఎగురుచున్నవి. తుంబురుడు నారదుడు మున్నగువారు

విద్యాధరులును ఒక చోట సంచరించుచున్నారు. పొడవైన ఇంద్ర ధనుస్సు ఒకచోట ప్రకాశించుచున్నది.

శ్లో॥ సింహాకుంజర శార్దూల పతగోరగ వాహనైః
విమానైస్సంపతద్భిశ్చ విమలైస్సమలంకృతే
వజ్రాశని సమస్పర్శైః పావకైరుప శోభితే 175

పదచ్ఛేదము - సింహ-కుంజర - శార్దూల-పతగ - ఉరగ-వాహనైః-విమానైః- సంపతద్భిః-చ - విమలైః-సమలంకృతే - వజ్రాశని సమస్పర్శైః- పావకైః- ఉపశోభితే.

అన్వయక్రమము - సింహ- కుంజర-శార్దూల-పతగ- ఉరగ - వాహనైః- సంపతద్భిః=చ- విమలైః విమానైః సమలంకృతే వజ్రాశని సమస్పర్శైః పావకైః ఉపశోభితే.

ప్రతిపదార్థము — సింహ=సింహములు కుంజర= ఏనుగులు శార్దూల-పులులు పతగ = పక్షులు ఉరగవాహనైః=సర్పములను వహించు చున్నట్టియు, సంపతద్భిః క్రిందకు దిగుచున్నట్టియు విమలైః-ప్రకాశించు నట్టియునగు విమానైః=విమానములచే సమలంకృతే= పిరాజిల్లు చున్నది యును వజ్రాశని సమస్పర్శైః= వజ్రాయుధముతోడను పిడుగులతోడను సమానమైన వేడిమిగల పావకైః=అగ్నులతో ఉపశోభితే = ప్రకాశించు చున్నదియును,

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి -వజ్రాశని సమస్పర్శైః=వజ్రము వలెను పిడుగువలెను ప్రాణములు హరించునట్టివి.

తాత్పర్యము - ఆ యాకాశమునందు క్రిందికి దిగుచున్న సింహములు మున్నగు వానిచే వహింపబడుచున్న సుందరమైన విమానములు ప్రకాశించుచున్నవి. పవిత్రాయుధములవలెను పిడుగులవలెను తీవ్రమైన వేడిమిగల అగ్నులు ప్రజ్వలముగా వెలయుచున్నవి.

శ్లో॥ కృతపుణ్యైర్మహాభాగైః స్వర్గజిద్భిరధిష్ఠితే
వహతా హవ్య మత్యర్థం సేవితే చిత్రభానునా
గ్రహనక్షత్ర చంద్రార్క తారాగణ విభూషితే 176

పదచ్ఛేదము - కృత పుణ్యైః-మహాభాగైః - స్వర్గజిద్భిః - అధిష్ఠితే-వహతా-హవ్యం-అత్యంతం-సేవితే-చిత్రభానునా- గ్రహనక్షత్ర చంద్ర అర్క, తారాగణ విభూషితే.

అన్వయక్రమము - కృతపుణ్యైః స్వర్గజిద్భిః మహాభాగైః అధిష్ఠితే హవ్యం వహతా చిత్రభానునా అత్యంతం సేవితే గ్రహనక్షత్ర చంద్ర అర్క-తారాగణ విభూషితే

ప్రతిపదార్థము :- కృతపుణ్యైః=గొప్పపుణ్యము చేసికొన్న స్వర్గజిద్భిః=స్వర్గము సంపాదించిన మహాభాగైః=మహాత్ములచేత అధిష్ఠితే—నివసింపబడునదియును హవ్యం వహతా = (దేవతలకొఱకై) హవిస్సును వహించుచున్నట్టి చిత్రభానునా = చిత్రభానుడను అగ్నిదేవునిచేత అత్యంతం సేవితే=అధికముగా ఆశ్రయింపబడినదియును గ్రహనక్షత్ర చంద్ర అర్క తారాగణవిభూషితే = గ్రహనక్షత్రాదులచేత ప్రకాశించుచున్నదియును

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - చిత్రభానునా = పంచాగ్ని భిన్నమైన వేరొక అగ్నిచేత అని అర్థము. ఇంతకు ముందు పావకైః అనునప్పుడు ఐదగ్నులచేత అని అర్థము.

తాత్పర్యము .- ఆ యాకాశము గొప్ప పుణ్యము చేసికొని స్వర్గలోకము సంపాదించుకొన్న మహనీయులచే శోభించుచున్నది. వివిధ దేవతలకొఱకు అర్పింపబడిన హవ్యమును వహించుచున్న చిత్రభానుడను అగ్నిచే మిక్కిలి ప్రకాశించుచున్నది. అంగారకాది గ్రహములు అశ్వి న్యాది నక్షత్రములు చంద్రుడు సూర్యుడు మిగిలిన వివిధ నక్షత్రముల సమూహము అనువానిచే అలంకరింపబడినదై యుండెను.

శ్లో॥ మహర్షిగణ గంధర్వ నాగయక్ష సమాకులే
వివిక్తే విమలే విశ్వేవిశ్వావసు నిషేవితే. 177

పదచ్ఛేదము - మహర్షిగణ-గంధర్వ-నాగ-యక్ష-సమాకులే - వివిక్తే-విమలే-విశ్వే-విశ్వావసు నిషేవితే.

ప్రతిపదార్థము .- మహర్షిగణ= మహర్షుల సమూహము చేత గంధర్వ=గంధర్వులచేతను నాగ=నాగులచేతను యక్ష = యక్షుల చేతను సమాకులే - నిండియున్నదియును వివిక్తే= ఏకాంతముగ నున్నది యును విమలే=స్వచ్ఛమైనదియును విశ్వే=అనంతమైనదియును విశ్వావసు నిషేవితే = విశ్వావసుడను (గంధర్వరాజుచే) మహనీయునిచే సేవింప బడుచున్నదియును

తాత్పర్యము .- ఆ యాకాశము వశిష్ఠాది మహర్షుల చేతను గంధర్వులచేతను నాగులచేతను యక్షులచేతను నిండియున్నది. ఏకాంత ముగను నిర్మలముగను అనంతముగను విశ్వావసు ప్రభృతి మహాత్ము లచేతను ఆశ్రయింపబడియున్నది.

శ్లో॥ దేవరాజ గజాక్రాంతే చంద్రసూర్యపథే శివే
వితానే, జీవలోకస్య వితతే బ్రహ్మనిర్మితే. 178

పదచ్ఛేదము :- దేవరాజ గజాక్రాంతే చంద్రసూర్య పథే, శివే
వితానే జీవలోకస్య వితతే బ్రహ్మనిర్మితే.

అన్వయక్రమము - దేవరాజ గజాక్రాంతే, చంద్రసూర్య పథే, శివే జీవలోకస్య వితానే బ్రహ్మనిర్మితే వితతే.

ప్రతిపదార్థము :-దేవరాజ గజాక్రాంతే = దేవేంద్రుని ఐరావతముతో కూడినదియును చంద్రసూర్య పథే శివే = చంద్రసూర్యులకు మార్గమై మంగళకరమైనదియును జీవలోకస్య వితానే = ప్రాణిలోకమునకు మూడుగకట్టిన మేల్కట్టు (చాందినీ) వలె నున్నదియును బ్రహ్మనిర్మితే వితతే = బ్రహ్మనిర్మించిన విశాలసృష్టియైనదియును

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము _దేవరాజ గజాక్రాంతే = పుండరీకము మొన్నగు దిక్పాలుర ఏనుగులచే (ఇదివరకు ఐరావతము చెప్పబడినది.)

తాత్పర్యము :- దేవేంద్రాదుల వాహనమునైన ఐరావతము మొన్నగు దిగ్గజములతో కూడియున్నదియును చంద్ర సూర్యులు, సంచరించు మార్గమై మంగళకరమైనదియును ప్రాణికోటి వసించు భూమికి మూడుగకట్టిన చాందినీవలె నున్నదియును బ్రహ్మ నిర్మించిన అతి విశాలమైన సృష్టియైనదియును అగు ఆ యాకాశము మిగుల రమ్యమైయుండెను

శ్లో॥ బహుశస్సేవితే వీరైర్విద్యాధర గణైర్వృతే
జగామ వాయు మార్గేచ గరుత్మానివ మారుతిః 179

పదచ్ఛేదము :- బహుశః-సేవితే- వీరైః- విద్యాధరగణైః- వృతే-జగామ-వాయు మార్గేచ-గరుత్మాన్-ఇవ-మారుతిః

అన్వయక్రమము :- వీరైః బహుశః సేవితే విద్యాధరగణైః వృతే, వాయుమార్గే మారుతిః గరుత్మాన్ ఇవ జగామ

ప్రతిపదార్థము :- వీరైః = వీరులైన పురుషులచే బహుశః = పెక్కుసారులు సేవితే = ఆశ్రయింపబడినదియును, విద్యాధరగణైః = విద్యాధరుల సమూహముచే వృతే = ఆవరింపబడినదియును అగు వాయు మార్గే = ఆకాశమార్గమునందు మారుతిః = ఆ హనుమ, గరుత్మాన్ ఇవ = గరుత్మంతునివలెనే జగామ = పోవుచుండెను.

తాత్పర్యము .- ఆ యాకాశమునందు మహా వీరులైనవారు ఎందరెందరో చరించుచున్నారు. విద్యాధరులు గుంపులు గుంపులుగా సందే విహరించుచున్నారు. అట్టి వాయుమార్గమునందు హనుమంతుడు గరుత్మంతునివలె ఎగిరిపోవుచుండెను.

(బొంబాయి పాఠము)

శ్లో॥ హనుమాన్ మేఘజాలాని ప్రాకర్షన్ మారుతో యథా
కాలాగురు సవర్ణాని రక్తపీత సితాని చ.
కపినా కృష్యమాణాని మహాభ్రాణిచకాశిరే. 180

పదచ్ఛేదము :- హనుమాన్-మేఘజాలాని-ప్రాకర్షత్- మారుతః-యథా; కాలాగురు సవర్ణాని-రక్తపీత సితానిచ-కపినా-కృష్యమాణాని - మహాభ్రాణి-చకాశిరే

అన్వయక్రమము .-హనుమాన్ మేఘజాలాని మారుతో యథా ప్రాకర్షత కపినాకృష్యమాణాని మహాభ్రాణి కాలా గురు సవర్ణాని రక్త పీత సితాని చ-చకాశిరే

ప్రతిపదార్థము — హనుమాన్=హనుమంతుడు మేఘజాలాని=మేఘసమూహమును మారుతః యథా = వాయువువలె ప్రాకర్షత్=చెదరగొట్టెను. కపినా=హనుమంతునిచేత కృష్యమాణాని= చెదరగొట్టబడినట్టి మహాభ్రాణి=ఆ పెద్దవైన మేఘములు కాలాగురు సవర్ణాని =నల్లని అగరు వంటి రంగుగలవిగాను రక్తపీత సితానిచ = ఎఱ్ఱవిగను పచ్చవిగను, తెల్లవిగను చకాశిరే=ప్రకాశించినవి.

తాత్పర్యము — హనుమంతు డాకసమునందు ఎగిరిపోవు చుండగా అచటి మేఘములు చెదరిపోవుచుండెను. అట్లుచెదరిపోయినమేఘములు హనుమంతునియొక్క, వేరు వేరు అవయవములయొక్క రంగులు తమపై బడుచుండగా కొన్ని నల్లనివిగాను, కొన్ని ఎఱుపు, పసుపు, తెలుపు రంగులు గలవిగాను చూచుటకు ఇంపుగా ప్రకాశించుచుండెను.

(బొంబాయి పాఠము)

శ్లో॥ ప్రవిశన్న భ్రజాలాని నిష్పతంశ్చపునః పునః
ప్రావృషీందు రివాభాతి నిష్పతన్ ప్రవిశంస్తదా 18॥

పదచ్ఛేదము — ప్రవిశన్-అభ్రజాలాని-నిష్పతన్-చ-పునః - పునః-ప్రావృషి-ఇందుః-ఇవ-ఆభాతి - నిష్పతన్-ప్రవిశన్-తదా

అన్వయక్రమము :— (హనుమాన్) తదా, అభ్రజాలాని పునః పునః ప్రవిశన్ నిష్పతన్ చ ప్రావృషి అభ్రజాలాని నిష్పతన్ ప్రవిశన్ ఇందుః ఇవ ఆభాతి.

ప్రతిపదార్థము :— (హనుమాన్=ఆ హనుమంతుడు తదా) = ఆ సమయమునందు అభ్రజాలాని=మేఘముల సమూహములను నిష్పతన్=

దాటివచ్చుచు ప్రవిశన్=లోనికి ప్రవేశించుచు నుండునట్టి ఇందుః ఇవ = చంద్రునివలె అభాతి= మిక్కిలి ప్రకాశించెను.

తాత్పర్యము :- హనుమంతుడప్పుడు మేఘముల సమూహములోనికి ప్రవేశించుచు నుండగా వర్షాకాలమున మబ్బుల వెనుకకు బోవుచు తిరిగి బయలికి వచ్చుచున్న చంద్రునివలె చూడ ముచ్చటగ నుండెను.

శ్లో॥ ప్రదృశ్యమాన స్సర్వత్ర హనుమాన్ మారుతాత్మజః
ఖే జేంబరం నిరాలంబం పక్షయుక్త ఇవాద్రి రాట్. 182

పదచ్ఛేదము :- ప్రదృశ్యమానః-సర్వత్ర-హనుమాన్-మారుతాత్మజః-, భేజే-అంబరం-నిరాలంబం-పక్షయుక్తః-ఇవ-అద్రిరాట్

అన్వయక్రమము - మారుతాత్మజః హనుమాన్ సర్వత్ర ప్రదృశ్యమానః (సన్) పక్షయుక్తః అద్రిరాట్ ఇవ నిరాలంబం అంబరం భేజే.

ప్రతిపదార్థము - మారుతాత్మజః= వాయుపుత్రుడైన హనుమాన్=ఆహనుమ సర్వత్ర =అకసమునందంతటను ప్రదృశ్యమానః=కనపడుచున్నవాడగుచు పక్షయుక్తః అద్రిరాట్ ఇవ=రెక్కలు గలిగినట్టి పర్వతరాజమువలె నిరాలంబం = ఆధారరహితమైనట్టి అంబరం= ఆకాశమును భేజే =సేవించెను.

తాత్పర్యము .-హనుమంతుడు ఆకాశమునందు అన్నివైపుల నుండి చక్కగా గానవచ్చుచు రెక్కలున్న పర్వతమువలె తన పయనము సాగించెను.

శ్లో॥ ప్లవమానంతు తం దృష్ట్వా సింహికానామరాక్షసీ
మనసా చింతయామాస ప్రవృద్ధా కామరూపిణీ 183

పదచ్ఛేదము - ప్లవమానంతు-తం-దృష్ట్వా-సింహికా - నామ రాక్షసీ మనసా-చింతయామాస-ప్రవృద్ధా-కామరూపిణీ-

అన్వయక్రమము - ప్లవమానం తం దృష్ట్వా ప్రవృద్ధా కామరూపిణీ సింహికా నామ రాక్షసీ మనసా చింతయామాస

ప్రతిపదార్థము - ప్లవమానంతం దృష్ట్వా - (ఆకాశమునందు ఎగురుచున్నట్టి ఆ హనుమంతుని జూచి ప్రవృద్ధా= పెద్దశరీరముగలదియును కామరూపిణీ=కామరూపము ధరించు శక్తి గలదియును అగు సింహికా నామ రాక్షసీ=సింహిక యనెడు రాక్షసి మనసా చింతయామాస=మనస్సునందు దీర్ఘాలోచించెను.

తాత్పర్యము :- ఆకసము నందట్లు ఎగురుచున్నట్టి హనుమను జూచి పెద్దశరీరము గలదియును కామరూప శక్తి గలదియును అగు సింహికయను రక్కసి తనమనస్సు నందీరీతిగా ఆలోచించెను.

శ్లో॥ అద్యదీర్ఘస్య కాలస్య భవిష్యామ్యహ మాశితా
ఇదం మమమహాసత్వం చిరస్యవశమాగతమ్. 184

పదచ్ఛేదము :- అద్య-దీర్ఘస్యకాలస్య-భవిష్యామి- అహం ఆశితా, ఇదం - మమ-మహాసత్వం-చిరస్య-వశం- అగతమ్.

అన్వయక్రమము :- దీర్ఘకాలస్య, అద్య అహం ఆశితాః భవిష్యామి మమ చిరస్య ఇదం మహాసత్వం వశం ఆగతమ్.

ప్రతిపదార్థము — దీర్ఘకాలస్య = చిరకాలమునకు, అద్య= నేడు అహంఅశితా, భవిష్యామి= నేను తృప్తిగ భుజించిన దాననుకాగలను. మమ = నాకు, చిరస్య = చిరకాలమునకు, ఇదం మహాసత్వం = పెద్దదైనట్టి ఈ ప్రాణి, వశం అగతమ్ = వశమగుచున్నది.

తాత్పర్యము :— ఎంతో కాలమునకు ఈనాడు నేను తృప్తిగా భుజించిన దానను కాబోవుచున్నాను. పెద్దదైన ఈప్రాణి ఇంతకాలము నకు నాకు చిక్కినది.

శ్లో॥ ఇతి సంచింత్య మనసా ఛాయామస్య సమాక్షిపత్
ఛాయా యాం గృహ్యమాణాయాం చింతయా
మాస వానరః 185

పదచ్ఛేదము.— ఇతి-సంచింత్య-మనసా-ఛాయాంఅస్య-సమాక్షిపత్-. ఛాయాయాం గృహ్యమాణాయాం-చింతయామాస-వానరః

అన్వయక్రమము — ఇతి మనసా సంచింత్య అస్య ఛాయాం సమాక్షిపత్ ఛాయాయాం గృహ్యమాణాయాం వానరః చింతయా మాస.

ప్రతిపదార్థము :—ఇతి=ఈరీతిగా, మనసా సంచింత్య=మనస్సు లోన ఆలోచించి, అస్య=ఆ హనుమంతునియొక్క, ఛాయాం = నీడను, సమాక్షిపత్ = ఆకర్షించెను. ఛాయాయాం గృహ్యమాణాయాం = నీడ ఆకర్షింపబడగా, వానరః=హనుమంతుడు, చింతయామాస=(ఇట్లు) ఆలోచించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము.– ఛాయాం సమాక్షిపత్=నీడచేనే దానికి మూలమైన వస్తువును గ్రహించగలశక్తి ఆమెకు బ్రహ్మచే నొసంగబడెను.

తాత్పర్యము :— సింహిక ఓన ఓనిస్సునెందు ఇట్లు ఆలోచించి సముద్రముపైనున్న హనుమంతుని నీడను (గట్టిగా) పట్టి లాగెను. అట్లు ఆమె తన నీడను పట్టి లాగుచుండగా ఆ హనుమ ఇట్లు ఆలోచింప సాగెను.

శ్లో॥ సమాక్షిప్తోస్మి సహసా పంగూకృత పరాక్రమః
ప్రతిలోమేన వాతేన మహానౌరివ సాగరే 186

పదచ్ఛేదము :– సమాక్షిప్తః-అస్మి-సహసా-పంగూకృత పరాక్రమః-ప్రతిలోమేన-వాతేన-మహానౌః-ఇవ-సాగరే.

అన్వయక్రమము .– సాగరే ప్రతిలోమేన వాతేన మహానౌః ఇవ పంగూకృత పరాక్రమః (సన్) సహసా, సమాక్షిప్తః అస్మి.

ప్రతిపదార్థము – సాగరే=సముద్రజలమునందు, ప్రతిలోమేన వాతేన = ప్రతికూలముగా వీచుచున్నవాయువుచే, మహానౌః ఇవ = పెద్ద యోడవలె, పంగూకృత పరాక్రమః (సన్)=కుంటిదైన పరాక్రమముగల వాడనై, సహసా = హఠాత్తుగా, సమాక్షిప్తః అస్మి = లాగివేయబడిన వాడనైతిని.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .– పంగూకృత పరాక్రమః=లంగరు వేయుటచే ఓడ ఆపివేయబడినట్లుగా నాకు గతి నిరోధము సంభవించె ననిభావము.

తాత్పర్యము- సముద్రమునందు ఎదురు గాలిచే వెనుకకు నెట్టి వేయబడు ఓడవలె నేను నాపరాక్రమమంతయు నిష్ఫలమైపోయి హఠాత్తుగా వెనుకకు లాగివేయబడు చున్నానుగదా।

శ్లో॥ తిర్యగూర్ధ్వమధశ్చైవ వీక్షమాణ స్తదా కపిః
దదర్శ సమహా సత్త్వ ముత్థితం లవణాంభసి 187

పదచ్ఛేదము :- తిర్యక్-ఊర్ధ్వం-అధః-చ-ఏవవీక్షమాణః-తదా కపిః- దదర్శ-సః-మహసత్త్వం-ఉత్థితం-లవణాంభసి.

అన్వయక్రమము :- తదా సః కపిః తిర్యక్ ఊర్ధ్వం అధః చైవ వీక్షమాణః లవణాంభసి ఉత్థితం మహాసత్త్వం దదర్శ.

ప్రతిపదార్థము - తదా=అప్పుడు సః కపిః=ఆ హనుమంతుని, తిర్యక్ = అడ్డముగను, ఊర్ధ్వం = మీదికిని, అధశ్చైవ= క్రిందికిన్ని, వీక్షమాణః= చూచుచున్నవాడై, లవణాంభసి= (ఆ) సముద్రమునందు, ఉత్థితం= మీదికి లేచియున్నట్టి, మహాసత్త్వం= గొప్ప పరాక్రమముగల, ప్రాణిని దదర్శ=చూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - మహాసత్త్వం = స్త్రీరూపములో నున్న ప్రాణి అని అర్థము.

తాత్పర్యము - అప్పుడా హనుమ చుట్టును, నలు మూలల కును మీదికిని. క్రిందికిని, దృష్టిని సారించి సముద్రజలముపై కాన వచ్చిన ఒక పెద్ద ప్రాణిని చూచెను.

శ్లో॥ తద్దృష్ట్వా చింతయామాస మారుతిర్వికృతాననమ్
కపిరాజేన కథితం సత్త్వమద్భుతదర్శనమ్
ఛాయాగ్రాహి మహావీర్యం తదిదం నాత్ర సంశయః 188

పదచ్ఛేదము – తత్-దృష్ట్వా-చింతయామాస-మారుతిః-వికృతాననమ్-కపిరాజ్ఞా-యథా-ఆఖ్యాతం-సత్త్వం-అద్భుత దర్శనమ్-ఛాయాగ్రాహి-మహావీర్యం తత్-ఇదం-న-అత్ర-సంశయః

అన్వయక్రమము – మారుతిః వికృతాననమ్ తత్ దృష్ట్వా చింతయామాస, ఇదం అద్భుతదర్శనం మహాసత్త్వం కపిరాజ్ఞా యథా ఆఖ్యాతం తత్ ఛాయాగ్రాహి మహావీర్యం అత్ర నసంశయః.

ప్రతిపదార్థము – మారుతిః=హనుమంతుడు, వికృతాననంతత్ దృష్ట్వా= వికారమైన ముఖము గలిగినట్టి ఆ మహాసత్త్వమును జూచి, చింతయామాస = ఇట్లు ఆలోచించెను. ఇదం అద్భుత దర్శనం మహాసత్త్వం= వింతగా కనబడుచున్న ఈ మహాప్రాణి, కపిరాజ్ఞా= సుగ్రీవునిచె, యథా ఆఖ్యాతం -- ఏవిధముగా చెప్పబడినదో, తత్ ఛాయా గ్రాహి మహావీర్యం = ఆరీతిని నీడను బట్టి ప్రాణులను బంధించునట్టి మహాశక్తి గల్గినట్టిది, అత్రన సంశయః=ఈవిషయములో సందేహములేదు.

తాత్పర్యము – వికారమైన ముఖముగల ఆ మహాసత్త్వమునుజూచి హనుమంతుడు ఇట్లాలోచించెను. వింతగా కనబడుచున్న ఈ అద్భుత సత్త్వము పూర్వము సుగ్రీవునిచే చెప్పబడిన రీతిగా ఛాయనుబట్టి ప్రాణులను కబళింపగల మహాశక్తి గల్గినట్టిది. ఇందుల కేమియును సందేహములేదు.

శ్లో॥ స తాం బుద్ధ్వార్థ తత్త్వేన సింహికాం మతిమాన్ కపిః
వ్యవర్థత మహాకాయః ప్రావృషీవ వలాహకః 189

పదచ్ఛేదము:- సః-తాం-బుద్ధ్వా-అర్థతత్త్వేన - సింహికాం - మతిమాన్ - కపిః - వ్యవర్ధత - మహాకాయః - ప్రావృషి ఇవ-వలాహకః.

అన్వయక్రమము -మతిమాన్ సః, మహాకపిః తాం అర్థతత్త్వేన సింహికాం బుద్ధ్వా ప్రావృషి వలాహకః ఇవ మహాకాయంః వ్యవర్ధతః

ప్రతిపదార్థము :- మతిమాన్=గొప్ప బుద్ధి విశేషముగల, సః కపిః=ఆ హనుమంతుడు, తాం=ఆ స్త్రీరూపమునున్న ప్రాణిని, అర్థతత్త్వేన =లక్షణములపద్ధతిచే సింహింకాంబుద్ధ్వా = సింహి కనుగా తెలుసుకొని, ప్రావృష్షి=వర్ష కాలమునందు, వలాహకః ఇవ=మేఘమువలె, మహాకాయః వ్యవర్ధతః= గొప్పదైన శరీరము గలవాడుగా పెరిగిపోయెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము .- అర్థతత్త్వేన = ఛాయాగ్రహణ రూపమైన దాని విలక్షణక్రియచేతనని అర్థము.

తాత్పర్యము - గొప్ప ఆలోచనగల ఆ హనుమంతుడు ఆ మహా సత్త్వము పూర్వము తాను వినినలక్షణములచే సింహికయే యని గ్రహించి వర్షాకాలమున మేఘము పెరిగినట్లుగా తానును తన శరీరమును పెంచెను.

శ్లో॥ తస్య సా కాయ ముద్వీక్ష్య వర్థమానం మహాకపేః
వక్త్రం ప్రసారయామాస పాతాళాంబర సన్నిభమ్
ఘనరాజీవ గర్జంతీ వానరం సమభిద్రవత్ 190

పదచ్ఛేదము — తస్య-సా-కాయం-ఉద్వీక్ష్య- వర్ధమానం - మహాకపేః-వక్త్రం-ప్రసారయామాస-పాతాళాంబర సన్నిభమ్-ఘనరాజీ-ఇవ-గర్జంతే-వానరం-సమభిద్రవత్.

అన్వయక్రమము — వర్ధమానం తస్య మహాకపేః కాయం ఉద్వీక్ష్య సా వక్త్రం పాతాళాంబర సన్నిభమ్ ప్రసారయామాస; ఘనరాజీ ఇవ గర్జంతే వానరం సమభిద్రవత్

ప్రతిపదార్థము — వర్ధమానం=పెద్దగా పెరుగుచున్న, తస్య మహాకపేః కాయం= ఆ వానరశ్రేష్ఠునియొక్క శరీరమును, ఉద్వీక్ష్య = చూచి, సా=ఆ సింహిక, వక్త్రం=(తన) నోటిని, పాతాళాంబర సన్నిభమ్ =పాతాళమునకును, ఆకాశమునకును నడుమయంతగా, ప్రసారయామాస = విస్తరింపజేసెను. ఘనరాజీవ=మేఘముల సమూహమువలె, గర్జంతీ= ఉఱుముచున్నదై, వానరం=హనుమంతుని, సమభిద్రవత్= మీదికి పరుగెత్తెను.

తాత్పర్యము —: పెద్దదిగా పెరిగిపోవుచున్న ఆ హనుమంతుని దేహమును జూచి సింహిక తన నోటిని అతని శరీరమును మ్రింగుటకు సరిపడునట్లుగా ఆకాశమంత పెద్దదిగా చేయుచు తెరచెను మఱియు పెద్దమేఘముల గుంపువలె భీకరముగా ఉఱుముచు హనుమమీదికి వచ్చెను.

శ్లో॥ సదదర్శ తతస్తస్యా వివృతం సుమహన్ముఖమ్
కాయమాత్రంచ మేధావీ మర్మాణి చ మహాకపిః 191

పదచ్ఛేదము —: సః - దదర్శ-తతః- తస్యాః- వివృతం - సుమహత్ ముఖం- కాయమాత్రంచ-మేధావీ-మర్మాణి-చ-మహాకపిః

అన్వయక్రమము - తతః మేధావీ మహాకపిః, తస్యాః వివృతం సుమహత్ముఖం కాయమాత్రంచ మర్మాణిచ-దదర్శ.

ప్రతిపదార్థము.- తతః=పిమ్మట, స మేధావీమహాకపిః=మహా మేధావియైన యా హనుమంతుడు, తస్యాః = ఆ సింహికయొక్క, వివృతం సుమహత్ముఖం=తెరువబడియున్నట్టి గొప్పదైన నోరును, కాయమాత్రంచ = శరీరముయొక్క పరిమాణమును, మర్మాణిచ=ఆయువు పట్టులను, దదర్శ = చూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి -: మర్మాణిదదర్శ = మర్మములను ఛేదించుటకు చూచెనని భావము.

తిలకము :- కాయమాత్రంచ-మ్రింగుటకొరకై వీలగునట్లుగా ఆమె శరీరమును మాత్రము చూచెనని భావము.

తాత్పర్యము :- అప్పుడు గొప్ప మేధావియైన హనుమ తెరచుకొనియున్న ఆ రాక్షసియొక్క పెద్దదైన నోటిని ఆమె శరీర పరిమాణమును దేహములోపలి ఆయువు పట్టులను చూచెను.

శ్లో॥ సతస్యా వివృతే వక్త్రే వజ్ర సంహననః కపిః
సంక్షిప్య ముహురాత్మానాం నిపపాతమహాకపిః 192

పదచ్ఛేదము .- సః-తస్యాః-వివృతే-వక్త్రే-వజ్ర సంహననః-కపిః- సంక్షిప్య - ముహుః ఆత్మానం-నిపపాత-మహాకపిః

అన్వయక్రమము - వజ్ర సంహననః సః మహకపిః ఆత్మానం ముహుః సంక్షిప్య తస్యా వివృతే వక్త్రే నిపపాత.

ప్రతిపదార్థము :- వజ్ర సంహననః=వజ్రమువంటి దేహము గల, మహాకపిః=ఆ వానరశ్రేష్ఠుడు, ఆత్మానం = తనను, ముహుః సంక్షిప్య=ఎక్కువగా సంకోచింప చేసుకొని, తస్యాః=ఆ సింహికయొక్క, వివృతే వక్త్రే = తెరువబడియున్న నోటియందు, నిపపాత = ఉరికెను

తాత్పర్యము :- వజ్రకాయుడైనట్టి ఆ వానరశ్రేష్ఠుడు తన దేహమును చాల చిన్నదిగా చేసుకొని ఆమె తెరచి యుంచిన నోటిలోనికి ఉరికెను.

శ్లో॥ ఆస్యేతస్యా నిమజ్జంతం దదృశుః సిద్ధ చారణాః
గ్రస్యమానం యథాచంద్రం పూర్ణేపర్వణిరాహుణా. 193

పదచ్ఛేదము - ఆస్యే-తస్యాః-నిమజ్జంతం- దదృశుః సిద్ధచారణాః-గ్రస్యమానం - యథా-చంద్రం - పూర్ణే-పర్వణి - రాహుణా.

అన్వయక్రమము .- పూర్ణేపర్వణి రాహుణా గ్రస్యమానం చంద్రం యథా సిద్ధచారణాః తస్యాః ఆస్యేనిమజ్జంతం (తం) దదృశుః

ప్రతిపదార్థము.- పూర్ణేపర్వణి= పూర్ణిమయను పర్వదినమున, రాహుణాగ్రస్యమానం = రాహువుచే మ్రింగబడుచున్నట్టి, చంద్రం యథా=చంద్రునివలె, సిద్ధచారణాః = ఆకాశచారులైన సిద్ధులును చారణులును, తస్యాః ఆస్యే= ఆ సింహికయొక్క నోటియందు, నిమజ్జంతం = మునిగిపోవుచున్నట్టి (తం = ఆ హనుమంతుని) దదృశుః = చూచిరి

తాత్పర్యము :- హనుమంతుడు సింహిక నోటిలోనికి ప్రవేశించుచుండగా ఆకాశమునందు సంచరించుచున్నట్టి సిద్ధులును చారణులును ఆ దృశ్యమును పూర్ణిమనాడు రాహువుచే మ్రింగబడుచున్న చంద్రుడువలె కనపడెను.

శ్లో॥ తతస్తస్యా నఖైస్తీక్ష్ణైర్మర్మాణ్యుత్కృత్య వానరః
ఉత్పపాతాథ వేగేన మనస్సంపాత విక్రమః 194

పదచ్ఛేదము - తతః-తస్యాః-నఖైః - తీక్ష్ణైః - మర్మాణి-ఉత్కృత్య-వానరః ఉత్పపాత-అథ-వేగేన-మనస్సంపాతవిక్రమః

అన్వయక్రమము ;- తతః, వానరః, తీక్ష్ణైః,నఖైః తస్యాః, మర్మాణి, ఉత్కృత్య, అథ-మనస్సంపాత విక్రమః (సన్) వేగేన, ఉత్పపాత.

ప్రతిపదార్థము .- తతః = అటుపిమ్మట, వానరః =హనుమంతుడు, తీక్ష్ణైః నఖైః=(తన)వాడియైన గోళ్ళతో, తస్యాః=ఆసింహికయొక్క, మర్మాణి=ఆయువు పట్టువులను,ఉత్కృత్య=పెరికివేసి, అథ=అనంతరము, మనస్సంపాత విక్రమః = మనోవేగతుల్యమైన గమనము గలవాడై, వేగేన = శీఘ్రముగా, ఉత్పపాత=పైకి ఎగసెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజీయము -: ఉత్పపాత=ముఖము ద్వారా వేగముగా ఎగసి వచ్చెను. నోరు మూసివేయకుండగనే వేగముగా హనుమ ఈవలకు వచ్చివేసెనని భావము.

తాత్పర్యము :- తరువాత హనుమంతుడు తన, వాడియైన గోళ్ళతో ఆ సింహికయొక్క మర్మావయవములను ఆయువు పట్టులను

పెరికివేసి మనోవేగతుల్యుడై (అది నోరుమూయులోపల) బయటకువచ్చి పైకి తెగసెను.

శ్లో॥ తాంతుదృష్ట్వా చ ధృత్యాచ దాక్షిణ్యేన నిపాత్యచ,
స కపిప్రవరో వేగాద్వవృధే పునరాత్మవాన్ 195

పదచ్ఛేదము .- తాం-తు-దృష్ట్వా చ-ధృత్యాచ-దాక్షిణ్యేన - నిపాత్య-చ-సః-కపిప్రవరః-వేగాత్-వవృధే-పునః- ఆత్మవాన్.

అన్వయక్రమము - సః, కపిప్రవరః, తాం, దృష్ట్వా, ధృత్యాచ, దాక్షిణ్యేనచ - నిపాత్య-ఆత్మవాన్, పునః వేగాత్ వవృధే.

ప్రతిపదార్థము - సః కపిప్రవరః = ఆ వానరశ్రేష్ఠుడు, తాం = ఆ సింహికను, దృష్ట్వా= సూక్ష్మదృష్టితోడను, ధృత్యాచ =గొప్ప ధైర్యముతోడను, దాక్షిణ్యేన చ= గొప్ప సామర్థ్యముచేతనున్ను నిపాత్య, = పడగొట్టబడి ఆత్మవాన్=గొప్పప్రజ్ఞగల హనుమ, పునః=తిరిగి, వేగేన = శీఘ్రముగా, వవృధే = పెద్ద శరీరము గల వాడయ్యెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .- దిష్ట్యా = దైవానుగ్రహముచేత దృష్ట్వా=సూక్ష్మదర్శనశక్తిచే చూచి యని యర్థము. ధృత్యా=సహజమైన ధైర్యముచేత దాక్షిణ్యేన = కాలోచిత కృత్య చాతుర్యముచే, ఆత్మవాన్ =వాయువువలె, స్వాధీనమైన గమనశక్తిగలవాడని భావము.

రామాయణ శిరోమణి .- దిష్ట్యా = దేవతలయొక్క భాగ్యవిశేషముచే, ఆత్మవాన్ = గొప్ప పూనికగలవాడును.

గోవింద రాజీయము – దృష్ట్వా=ముందునుండియే చూచుటచేత, ధృత్వా = ముఖము మూసికొని నప్పటికిని, ఈవలికి రాగల ధైర్యముతో నని భావము.

తాత్పర్యము :– హనుమంతుడా సింహికను దేవతలయొక్క అదృష్టముచేత దూరదృష్టితోడను తన గొప్పదైన ధైర్య విశేషము చేతను, సామర్థ్యవిశేషముచేతను పడగొట్టి వెంటనే తన ప్రజ్ఞచే తిరిగి ఎప్పటివలె తన శరీరమును పెంచెను.

శ్లో॥ హృత హృత్సా హనుమతా పపాత విధురాంభసి
స్వయంభువైవ హనుమాన్ సృష్టస్తస్యానిపాతనే 196

పదచ్ఛేదము .– హృతహృత్–సా–హనుమతా–పపాత–విధురా–అంభసి–స్వయం భువా–ఏవ–హనుమాన్–సృష్టః–తస్యాః– నిపాతనే.

అన్వయక్రమము :—హనుమతా హృతహృత్ సా విధురా (సతీ) అంభసి పపాత. తస్యాః నిపాతనే హనుమాన్ స్వయంభువా ఏవ సృష్టః.

ప్రతిపదార్థము – హనుమతా = హనుమంతునిచేత, హృతహృత్=హరింపబడిన గుండె కలిగినట్టి, సా = ఆ సింహిక విధురా(సతీ)= ప్రాణము గోల్పోయినదై, అంభసి =సాగరజలమునందు, పపాత=పడిపో యెను. తస్యాః నిపాతనే=ఆ సింహికను పడుట్టు విషయమై, హనుమాన్ = హనుమంతుడు, స్వయంభువా ఏవ = బ్రహ్మచేతనే, సృష్టః = సృజింప బడియుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – స్వయంభువా ఏవ సృష్టః =రావణుని పరిమార్చుటకు రాముని సృష్టించినట్లుగనే ఛాయను గ్రహించినంత మాత్రముననే ప్రాణులను చంపు శక్తిగల సింహికను సంహరించుటకై బ్రహ్మయే హనుమంతుని సృష్టించెనని భావము.

తాత్పర్యము .– హనుమంతుడా సింహిక గుండెను పెకలించివేసినంతనే ఆమె ప్రాణములు గోల్పోయి సముద్రమున గూలెను. ఆమె యిట్లు గూల్చుటకొరకే బ్రహ్మదేవుడు హనుమంతుని సృష్టించి యుండెను.

శ్లో॥ తాంహతాం వానరేణాశు పతితాం వీక్ష్యసింహికామ్
భూతాన్యాకాశ చారీణి తమూచుః ప్లవగోత్తమమ్ 197

పదచ్ఛేదము – తాం-హతాం-వానరేణ-ఆశు-పతితాం - వీక్ష్య-సింహికామ్-భూతాని-ఆకాశచారీణి-తం-ఊచుః-ప్లవగోత్తమమ్.

అన్వయక్రమము .– వానరేణ హతాం, ఆశు పతితాం, తాం, సింహికాం, వీక్ష్య ఆకాశచారీణి, భూతాని, తం, ప్లవగోత్తమం, ఊచుః

ప్రతిపదార్థము .—వానరేణ హతాం=హనుమచేసంహరింపబడి, ఆశుపతితాం = త్వరగానే అట్లు గూలినట్టి, తాం సింహికాం= ఆ సింహికను, వీక్ష్య=చూచి, ఆకాశచారీణి భూతాని = ఆకాశమునందు చరించునట్టి సత్వములు, తం ప్లవగోత్తమం=ఆ వానరశ్రేష్ఠుని గూర్చి, ఊచుః=(ఇట్లు) పలికిరి.

తాత్పర్యము .– హనుమంతునిచేత సంహరింపబడి తేలికగా అట్లు గూలిపోయిన సింహికనుగాంచి ఆకాశచారులైన దేవగణములు హనుమంతునితో నిట్లుపలికిరి.

ప్రథమ సర్గము

శ్లో॥ భీమమద్య కృతంకర్మ మహాసత్త్వం త్వయా హతః ।
సాధయార్థ మభిప్రేతమరిష్టం ప్లవతాం వర 198

పదచ్ఛేదము . భీమం-అద్య-కృతం-కర్మ - మహాసత్త్వం - త్వయా-హతమ్-సాధయ-అర్థ-అభిప్రేతం - అరిష్టం-ప్లవతాం వర

అన్వయక్రమము.— హే ప్లవతాంవర అద్య-త్వయా భీమం కర్మకృతం మహాసత్త్వంహతం అభిప్రేతం అరిష్టం అర్థంసాధయ.

ప్రతిపదార్థము :— హే ప్లవతాంవర = ఓ వానర శ్రేష్ఠుడా! అద్య, = నేడు, త్వయా = నీచేత, భీమం కర్మ కృతం = భయంకరమైన కృత్యము గావింపబడినది. మహాసత్త్వం హతం = గొప్పదైన ఘాతము సంహరింపబడినది, అభిప్రేతం = నీయభీష్టమైన, అరిష్టం అర్థం = మంగళకరమైన ప్రయోజనమును, సాధయ = సాధించుకొనుము.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .— మహాసత్త్వం=పరులు సంహరింపబడుటకు శక్యముగానిదియగు సంహిత (రావణుని వలెనే మహాబలసంపన్నురాలని భావము) అరిష్టం = బాధారహితముగా,

భూషణము .— మహాసత్త్వంహతం = సింహికచే పలగొట్ట బడినది అనగా చంపబడలేదని తెలుసుకొనవలెను. సర్వధర్మజ్ఞుడైన హనుమ ఒక్క స్త్రీని వధించెననుట యుక్తముగాదుగదా! [illegible] ఇకముందు లంకిణిగాని జయించి విడిచినట్లే వర్ణింపబడెనుగదా!

తాత్పర్యము - ఓ వానరోత్తమా! నేడు నీవు భయంకరమైన కార్యమును గావించితివి. ఒక గొప్ప ఘాతమును నీవు గూల్చి [illegible]

వము చేసితివి. ఇక నీవు తలపెట్టిన మంగళకరమైన కార్యమును నిర్విఘ్నముగా సాధించుదువుగాక!

శ్లో॥ యస్య త్వేతాని చత్వారి వానరేంద్ర యథా త్వయి
ధృతి ర్దృష్టిర్మతి ర్దాక్ష్యం స్వకర్మసు న సీదతి. 199

పదచ్ఛేదము :- యస్య-తు- ఏతాని-చత్వారి - వానరేంద్ర - యథా-త్వయి; ధృతిః-దృష్టిః-మతిః-దాక్ష్యం- (సః) స్వకర్మసునసీదతి.

అన్వయక్రమము -: హే వానరేంద్ర! యస్యతు ధృతిః దృష్టిః మతిః దాక్ష్యం ఏతాని చత్వారి త్వయి యథా (వర్తంతే) (సః) స్వకర్మసు నసీదతి.

ప్రతిపదార్థము :- హే వానరేంద్ర! = ఓ వానరోత్తమా! యస్యతు=ఎవ్వనికైతే, ధృతిః =ధీరత్వమున్ను, దృష్టిః=సరియైనచూపు, మతిః= ముందుఆలోచన, దాక్ష్యం= సామర్థ్యము అనెడి, ఏతాని చత్వారి= ఈ నాలుగు, త్వయియథా=నీయందువలె (వర్తంతే=ఉంటువో) సః = అతడు, స్వకర్మసు=తన కృత్యములందు నసీదతి=విఫలుడుగాడు.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- ఏ సింహికకు సూక్ష్మమైన దృష్టియును, గొప్ప మతివిశేషము, క్రియాశూరత్వము, ధైర్యమున్ను అను నాలుగు లక్షణములున్ను నీకుండినట్లుగా యున్నవో అట్టి సింహికయను మహా సత్వమును నీవే హతమార్చ గల్గితివి అని ఒక అన్వయము (ఈ నాల్గు లక్షణములును గలవాడెవ్వడును తన పూనికయందు విఫలుడు గాడు. రామాయణ శిరోమణి)

తాత్పర్యము :— ఓ వానర శ్రేష్ఠుడా! నీయందున్నట్లుగా ధైర్య గుణము విషయములను సరిగా చూడగలిగిన దృష్టి తగిన ఆలోచనా శక్తి నిర్వహణ, సామర్థ్యము అనునట్టి ఈ నాలుగు ఉత్తమ గుణములను, ఎవ్వనియందుండునో అతడు తన కర్తవ్య కార్యములం దెన్నడును వైఫల్యము నొందడు.

శ్లో॥ స తైః సంపూజితః పూజ్యః ప్రతిపన్న ప్రయోజనైః
జగామాకాశ మావిశ్య పన్నగాశనవత్కపిః 200

పదచ్ఛేదము :— సః-తైః-సంపూజితః-పూజ్యః- ప్రతిపన్న ప్రయోజనైః-జగామ-ఆకాశం-అవిశ్య-పన్నగాశనవత్-కపిః

అన్వయక్రమము — ప్రతిపన్నప్రయోజనైః, తైః, సంపూజితః, పూజ్యః సః, కపిః, పన్నగాశనవత్, ఆకాశం, అవిశ్య జగామ,

ప్రతిపదార్థము — ప్రతిపన్న ప్రయోజనైః—నెరవేరిన ప్రయోజనము కల్గినట్టి, తైః— ఆ దేవగణములచేత సంపూజితః పూజ్యః సః కపిః=ప్రశంసింపబడినట్టి పూజ్యుడైన ఆ హనుమంతుడు, పన్నగాశనవత్ = గరుత్మంతునివలె, ఆకాశం అవిశ్య—ఆకాశమునుచేరి, జగామ= పయనము సాగించెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు·

రామాయణశిరోమణి — ప్రతిపన్న ప్రయోజనః= ఈ పాఠము భూషణమనబడు వ్యాఖ్యాతచే గూడ గ్రహింపబడినది. తెలుగు ముద్రణములలో గూడ నిట్లేయున్నది. అందువే సాధించుకొనిన ప్రయోజనముగలవాడు హనుమయని చెప్పుట యుక్తముగా నున్నది.

తాత్పర్యము :- తన కోరిక నెరవేరినట్లే ఆ దేవగణములు పూజ్యుడైన ఆ హనుమంతుని గౌరవానందములతో మిక్కిలి ప్రశంసింపగా ఆతడు గరుత్మంతునివలె ఆకసమున తన పయనమును సాగించెను.

శ్లో॥ ప్రాప్తభూయిష్ఠ పారస్తు సర్వతః పరిలోకయన్
యోజనానాం శత స్యాంతే వనరాజీం దదర్శసః 201

పదచ్ఛేదము .- ప్రాప్త భూయిష్ఠపారః-తు-సర్వతః-పరిలోకయన్- యోజనానాం-శతస్య-అంతే-వనరాజీం-దదర్శ-సః.

అన్వయక్రమము :- ప్రాప్తభూయిష్ఠపారః సః, సర్వతః పరిలోకయన్ యోజనానాం శతస్య అంతే వనరాజీం దదర్శ.

ప్రతిపదార్థము :- ప్రాప్త భూయిష్ఠపారః = దగ్గరకుచేరియున్న తీరప్రదేశము కల్గినట్టి, సః=ఆ హనుమంతుడు సర్వతః పరిలోకయన్=అన్నివైపులకు చూచుచు, యోజనానాం శతస్య అంతే= నూఱుయోజనములకు చివరను, వనరాజీం దదర్శ=వనసమూహమును జూచెను.

తాత్పర్యము :- ఇంచు మించుగా ఆవలియొడ్డుకు చేరుకొన్న హనుమ దూరముగనున్న ప్రాంతము నంతయును పరికించుచు నూఱుయోజనముల అనంతరము చివరకు నేలపై గానవచ్చు వనముల వరుసను చూచెను.

శ్లో॥ దదర్శ చ పతన్నేవ వివిధద్రుమ భూషితమ్
ద్వీపం శాఖా మృగ శ్రేష్ఠో మలయోపవనానిచ. 202

పదచ్ఛేదము - దదర్శ-చ-పతన్-ఏవ-వివిధద్రుమభూషితమ్ ద్వీపం-శాఖామృగశ్రేష్ఠః మలయోపవనానిచ.

అన్వయక్రమము :- శాఖామృగశ్రేష్ఠః, పతన్నేవ, వివిధద్రుమ భూషితమ్, ద్వీపం, మలయోపవనానిచ, దదర్శ.

ప్రతిపదార్థము :- శాఖామృగశ్రేష్ఠః = వానర శ్రేష్ఠుడైన హను మంతుడు, పతన్ ఏవ = ఎగురుచు వచ్చుచునే, వివిధద్రుమ భూషితం = పలువిధములైన వృక్షములతో శోభించుచున్నట్టి, ద్వీపం=లంకాద్వీపమును, మలయోపవనాని చ = మలయగిరిపై నున్న ఉద్యానవనములను గూడ, దదర్శ=చూచెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- మలయో పవనానిచ = సముద్రమునకు ఉత్తర తీరమునందువలె దక్షిణతీరమునందుగూడ మలయమను పేరుగల పర్వత మున్నదని తెలియుచున్నది.

మహేశ్వర తీర్థులు :- మలయోపవనానిచ= లంకలో కూడ మలయమను పర్వతమున్నది.

తాత్పర్యము :- వృక్షశాఖలందు సంచరించుచు శీలముగల ఆ వానరశ్రేష్ఠుడు సముద్రముపై ఎగిరిపోవుచునే పలువిధములగు వృక్ష ములతో శోభించుచున్న లంకాద్వీపమును అందు మలయగిరిపై నున్న ఉద్యానవనములను గూడ చూచెను.

శ్లో॥ సాగరం సాగరానూపాన్ సాగరానూపజాన్ ద్రుమాన్
సాగరస్య చ పత్నీనాం ముఖాన్యపి విలోకయన్ 203
22)

పదచ్ఛేదము - సాగరం-సాగరానూపాన్-సాగరానూపజాన్-ద్రుమాన్-సాగరస్య-చ- పత్నీనాం-ముఖాని-అపి- విలోకయన్

అన్వయక్రమము .- సాగరం సాగరానూపాన్-సాగరానూపజాన్, ద్రుమాన్, సాగరస్య, పత్నీనాం ముఖానిచ అపి విలోకయన్.

ప్రతిపదార్థము - సాగరం = సముద్రమును, సాగరానూపాన్ = సాగర తీరప్రదేశములను, సాగరానూపజాన్ ద్రుమాన్ = సముద్రపు టొడ్డున మొలచిన వృక్షములను, సాగరస్యపత్నీనాం ముఖానిచ అపి = సముద్రుని భార్యలైన నదుల ముఖమును గూడ, విలోకయన్ = తిలకించుచు,

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - సాగరస్య పత్నీనాం ముఖాని = లంకనుండి వచ్చి సముద్రమున కలియుచున్న నదీ సంగమస్థానములు.

రామాయణ శిరోమణి .-సాగరస్య పత్నీనాంముఖాని = నదీ సాగర సంగమ స్థానములని భావము గ్రహించవలెను.

భూషణము .- సాగరస్య పత్నీనాం = త్రికూట పర్వతము నుండి ప్రవహించుచు సముద్రమునగలియు ప్రదేశములు.

తాత్పర్యము .-హనుమంతుడు అప్పుడు సముద్రమును సముద్రతీరములను ఆ తీరమునందు మొలచిన చెట్లను, సముద్రమునందు కలియుచున్న నదుల సుందర దృశ్యములనుచూచుచు

శ్లో॥ సమహామేఘ సంకాశం సమీక్ష్యాత్మానమాత్మవాన్
నిరుంధంత మివాకాశం చకార మతిమాన్మతిమ్. 204

పదచ్ఛేదము :- సః-మహామేఘ సంకాశం-సమీక్ష్య-ఆత్మానం-ఆత్మవాన్ - నిరుంధంతం - ఇవ-ఆకాశం చకార - మతిమాన్- మతిమ్.

అన్వయక్రమము - ఆకాశం నిరుంధంతం ఇవ (స్థితం) మహామేఘ సంకాశం ఆత్మానం సమీక్ష్య మతిమాన్, ఆత్మవాన్ సః (ఇత్థం) మతిం చకార.

ప్రతిపదార్థము - ఆకాశం నిరుంధంతంఇవ (స్థిత) = ఆకాశమును అడ్డివేయుచున్నట్లుగానున్న, మేఘసంకాశం = పెద్దదైన మేఘము వలెనున్న, ఆత్మానం=తన శరీరమును, సమీక్ష్య-చూచి, మతిమాన్ = గొప్ప బుద్ధివిశేషము గలవాడును, ఆత్మవాన్=గొప్ప ప్రజ్ఞగలవాడు నగు, సః = ఆ హనుమంతుడు (ఇత్థం = ఈరీతిగా) మతించకార=నిశ్చయించు కొనెను.

తాత్పర్యము :- పెద్దమేఘమువలె, ఆకాశమును కప్పివేయు చున్నట్లున్న తన శరీరమును జూచుకొని, గొప్ప ప్రజ్ఞావిశేషమును, బుద్ధి విశేషమును గల, హనుమంతుడు, ఇట్లు నిశ్చయించుకొనెను.

శ్లో॥ కాయవృద్ధిం ప్రవేగంచ మమదృష్ట్వైవరాక్షసాః
మయికౌతూహలం కుర్యురితిమేనే మహాకపిః 205

పదచ్ఛేదము .- కాయవృద్ధిం-ప్రవేగం-చ-మమ-దృష్ట్వా-ఏవ-రాక్షసాః-మయి-కౌతూహలం-కుర్యుః-ఇతి-మేనే-మహామతిః.

అన్వయక్రమము :- మమ కాయవృద్ధిం-ప్రవేగంచ, దృష్ట్వా ఏవ రాక్షసాః, మయి కౌతూహలం, కుర్యుః, ఇతి, మహామతిః మేనే.

ప్రతిపదార్థము :- మమ = నాయొక్క, కాయవృద్ధి-అధికమైన దేహపరిమాణమును, ప్రవేగంచ=గమనవేగమున్ను, దృష్ట్వాఏవ=చూడగానే, రాక్షసాః = రాక్షసులు, మయి = నా విషయమునందు, కౌతూహలం, కుర్యుః = జిజ్ఞాసగలవారగుదురు. ఇతి=అని, మహామతిః=గొప్ప బుద్ధివిశేషముగల హనుమ, మేనే = తలపోసెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు .

తిలకము :- కౌతూహలం=ఆశ్చర్యముతో, చూడగోరిక.

తాత్పర్యము - గొప్పదైన నా శరీరమును నా గమనవేగమును జూచి. లంకలోని రాక్షసులు నన్నుగూర్చి తెలుసుకొన వలెనని, కుతూహలము గలవారైయుందురుగదా! అని తన బుద్ధివిశేషముచే హనుమ ముందుగనే, గ్రహించెను.

శ్లో॥ తత శ్శరీరం సంక్షిప్య తన్మహీధర సన్నిభమ్
పునః ప్రకృతి మాపేదే వీతమోహ ఇవాత్మవాన్ 206

పదచ్ఛేదము - తతః-శరీరం- సంక్షిప్య-తత్ - మహీధరసన్నిభమ్-పునః-ఆకృతిం-ఆపేదే-వీతమోహః-ఇవ-ఆత్మవాన్.

అన్వయక్రమము .- తతః, మహీధరసన్నిభం, తత్ శరీరం, సంక్షిప్య, వీతమోహః, ఆత్మవాన్ఇవ, పునః, ప్రకృతిం ఆపేదే.

ప్రతిపదార్థము :- తతః=పిమ్మట, మహీధరసన్నిభమ్=పర్వతముతో సమానముగానున్నట్టి, తత్ శరీరం=ఆ మహాకాయమును, సంక్షిప్య=సంకోచింపజేసి, వీతమోహః=మాయను తొలగించుకొన్నట్టి, ఆత్మవాన్ ఇవ=ఆత్మజ్ఞుడైన పురుషుని వలె, పునః=తిరిగి, ప్రకృతిం ఆపేదే = స్వస్వరూపమును పొందెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - వీతమోహః=తొలగిపోయినట్టి వాసనాజన్య కామాదిమోహములు గలవాడు. ఆత్మవాన్=జీవన్ముక్తయోగి, ప్రకృతిం=భగవదభిన్నమైన, లక్షణముగల స్వభావమును,

రామాయణ శిరోమణి :- ప్రకృతిం = నిత్యానంద స్వరూపమును

మహేశ్వరతీర్థులు:- వీతమోహః = నివృత్తమైన అవిద్య గలవాడు.

తాత్పర్యము - వెంటనే హనుమంతుడు పెద్ద పర్వతముతో సమానముగానున్న తన శరీరమును, సంకోచింపజేసి ఆత్మజ్ఞుడైన పురుషుడు మాయను తొలగించుకొని స్వస్వరూపమునొందినట్లు తిరిగి అతని నిజరూపమును దాల్చెను.

శ్లో॥ తద్రూపమతి సంక్షిప్య హనుమాన్ ప్రకృతౌ స్థితః
త్రీన్ క్రమానివ విక్రమ్య బలివీర్య హరో హరిః 207

పదచ్ఛేదము:- తత్-రూపం-అతి సంక్షిప్య - హనుమాన్ - ప్రకృతౌ-స్థితః-త్రీన్-క్రమాన్-ఇవ-విక్రమ్య-బలివీర్య హరః హరిః

అన్వయక్రమము .–బలివీర్య హరః, హరిః, త్రీన్ క్రమాన్, విక్రమ్య ఇవ హనుమాన్, తత్ రూపం, అతి సంక్షిప్య, ప్రకృతిస్థితః

ప్రతిపదార్థము .– బలివీర్య హరః = బలిచక్రవర్తి యొక్క ప్రతాపమును హరించినట్టి, హరిః=విష్ణుమూర్తి, త్రీన్‌క్రమాన్ = మూడు అడుగులను (వాని) విక్రమ్య ఇవ=పిమ్మట ముల్లోకములను, వ్యాపించినట్లు, హనుమాన్ = హనుమ, తత్ రూపం = పర్వతతుల్యమైన, ఆ రూపమును, అతి సంక్షిప్య=మిక్కిలిగా, సంకోచింపజేసి, ప్రకృతౌస్థితః=నిజరూపమున నుండెను.

బొంబాయి ప్రతి .– 'తతః శరీరం సంక్షిప్య' అని పాఠాంతరము.

తాత్పర్యము – పూర్వము బలిచక్రవర్తి యొక్క ప్రతాపమును హరింపనుద్యుక్తుడైన విష్ణుమూర్తి ముల్లోకములనుగూడ మూడడుగులతో వ్యాపింపుటకు పూనిన విశ్వరూపమును, పిమ్మట ఉపసంహరించినట్లుగా హనుమంతుడు సాగరలంఘనార్థము ధరించి యున్నట్టి, ఆ పర్వత సదృశ శరీరమును సంకోచింపజేసి తన నిజరూపమును దాల్చెను.

శ్లో॥ స చారు నానావిధరూపధారీ పరం సమాసాద్య సముద్ర తీరం
పరైర శక్యం ప్రతిపన్నరూప స్సమీక్షితాత్మా సమవేక్షితార్థః 208

శ్లో॥ తత స్సలంబస్య గిరేః స్సమృద్ధే విచిత్రకూటే
నిపాతకూటే

సకేతక కోద్దాలక నారికేళ మహాభ్రకూట ప్రతిమో
మహాత్మా 209

పదచ్ఛేదము – సః – చారు నానావిధరూపధారీ – పరం – సమాసాద్య – సముద్రతీరమ్ – పరైః – అశక్యం – ప్రతిపన్నరూపః – సమీక్షితాత్మా – సమవేక్షితార్థః॥

తతః – సః – లంబస్య – గిరేః – సమృద్ధే – విచిత్రకూటే – నిపాత – కూటే – సకేతక కోద్దాలక నారికేళ మహాభ్రకూట ప్రతిమః – మహాత్మా॥

అన్వయక్రమము .– చారు నానావిధ రూపధారీ సః, సమీక్షితాత్మా, సమవేక్షితార్థః, (సన్) ప్రతిపన్నరూపః, పరైః (ప్రాప్తుం) అశక్యం –పరం–సముద్రతీరం సమాసాద్య మహాభ్రకూట ప్రతిమః, మహాత్మా, సః, తతః సకేతక కోద్దాలక నారికేళే విచిత్రకూటే సమృద్ధే లంబస్య గిరేః కూటే నిపపాత.

ప్రతిపదార్థము .– చారు నానావిధరూపధారీ = సుందరమైనట్టి బహువర్ణములుగల, వివిధరూపములు ధరించునట్టి, సః = ఆ హనుమ సమీక్షితాత్మా = గొప్పదైయున్న తన ప్రస్తుతరూపమును చూచుకొన్నవాడై, సమవేక్షితార్థః (సన్) = అనంతరము తాను చేయవలసిన కార్యమును నిశ్చయించుకొన్నవాడగుచు, ప్రతిపన్నరూపః = తత్కాలోచితమైన రూపమును ధరించినవాడై, పరైః (ప్రాప్తుం) అశక్యం = ఇతరులకు చేర శక్యముగానట్టి, పరం సముద్రతీరం = సముద్రముయొక్క ఆవలి యొడ్డును.

ఆసాద్య= చేరి, మహాభ్రపటాట ప్రతిమః = మహా మేఘ సమూహము వలె కోభించుచున్నవాడై, సః మహాత్మా= ఆ హనుమంతుడు, తతః= అప్పుడు సకేతకోద్దాలక నారికేళే = మొగలి, విరిగి, కొబ్బరిచెట్లతో నిండి యున్నట్టి దియును, విచిత్రకూటే= విచిత్రమైన శృంగములు గలదియును, సమృద్ధ పలపుష్పాదులు, సమృద్ధిగ గలదియును అగు, లంబస్య గిరేః కూటే= లంబ గిరి శిఖరమునందు, నిపపాత = దిగెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము :- చారు నానావిధ రూపధారీ = నానా వర్ణములు గల ఆకృతులతో నుండు రూపమును ధరించినవాడు; ఈ విషయము హను మదుపాసకుల ధ్యాన గమ్యమైనది.

రామాయణ శిరోమణి :- సమీక్షితాత్మా= తెలిసికొన్న అన్వే షణ ప్రయత్నము గలవాడు

రామానుజుడు :- చారు నానావిధ రూపధారీ= తత్తత్ కార్యా నుగుణముగా రమణీయములైన స్థూల, సూక్ష్మాది రూపములు ధరించు వాడు, పరైః = సింహిక మున్నగువారిచేత

గోవిందరాజీయము :- లంబగిరి = అగ్రము కనుపించ నంతటి పొడవైనది, విచిత్రకూటే = విచిత్రములకు నిలయమైనట్టిది.

తాత్పర్యము :- సుందరములును, వివిధ వర్ణములు గలవి యును, పలువిధములగు ఆకారములు గలవియును అగు బహురూపము లను ధరింపగలవాడైన ఆ హనుమంతుడు మహా పర్వతముపలెనున్న ప్రస్తుతాకారమును చూచుకొని ఇకముందు తాను చేయవలసిన కార్య మును తలచుకొని తత్కార్య నిర్వహణకు, తగియున్న రూపమును

దరింప బూనినవాడై ఇతరు లెవ్వరును చేరజాలని మహోదధి అవలి తీరమును జేరి, మొగలి, విరిగి, కొబ్బరిచెట్లతో నిండియున్నదై, విచిత్రము లైన శృంగములతో, శోభిల్లుచు ఫలపుష్పాదుల సమృద్ధి గల్గియున్న లంబగిరియొక్క శిఖరమునందు మహామేఘ సన్నిభుడై దిగెను.

శ్లో॥ తతస్తు సంప్రాప్య సముద్రతీరం
సమీక్ష్య లంకాం గిరివర్య మూర్ధ్ని
కపిస్తు తస్మిన్నిపపాత పర్వతే
విధూయ రూపం వ్యథయన్మృగద్విజాన్. 210

పదచ్ఛేదము :- తతః-తు-సంప్రాప్య-సముద్రతీరం-సమీక్ష్య - లంకాం - గిరివర్యమూర్ధ్ని-కపిః- తు-తస్మిన్-నిపపాత-పర్వతే విధూయ-రూపం-వ్యథయన్-మృగద్విజాన్.

అన్వయక్రమము :- సముద్రతీరం, సంప్రాప్య, కపిః, తతః, గిరివర్యమూర్ధ్ని (స్థితాం) లంకాం, సమీక్ష్య (పూర్వం) రూపం, విధూయ, మృగద్విజాన్, వ్యథయన్.

ప్రతిపదార్థము -సముద్రతీరం సంప్రాప్య=మహోదధితీరము చేరి, కపిః=ఆ హనుమంతుడు, తతః=పిమ్మట, గిరివర్యమూర్ధ్ని(స్థితాం)=పర్వత శిఖరముపైనున్న, లంకాంసమీక్ష్య= లంకనుగాంచి, (పూర్వం) రూపం విధూయ = వెనుకటి రూపమును విడిచిపెట్టి, మృగద్విజాన్ వ్యథయన్ = జంతువులను, పక్షులను, భయపెట్టుచున్నవాడై, తస్మిన్ పర్వతే=ఆ లంబపర్వతముపై, నిపపాత = దిగెను.

తాత్పర్యము :— సముద్రతీరముయొక్క అవలి యొడ్డును చేరిన పిమ్మట హనుమంతుడు ఉన్నతమైన పర్వతముపై విరాజిల్లు

ఉన్న లంకానగరమును జూచి, తన వెనుకటి భీకరరూపమును ఉపసంహరించుకొని అపుడు మృగ పక్షులకు భీతిగొల్పుచున్నవాడై, లంబపర్వతముపై దిగెను.

శ్లో॥ స సాగరం దానవ పన్నగాయుతం
బలేన విక్రమ్య మహోర్మి మాలినమ్
నిపత్య తీరే చ మహోదధే స్తదా
దదర్శ లంకా మమ రావతీమివ 211

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
సాగర లంఘనం నామ ప్రథమస్సర్గః

పదచ్ఛేదము – సః-సాగరం- దానవపన్నగాయుతం బలేన- విక్రమ్య- మహోర్మి మాలినమ్; నిపత్య-తీరే-చ - మహోదధేః - తదా- దదర్శ-లంకాం-అమరావతీం-ఇవ.

అన్వయక్రమము – సః, దానవ పన్నగాయుతం మహోర్మి మాలినం, సాగరం, బలేన విక్రమ్య, తదా, మహోదధేః తీరే, నిపత్య అమరావతీం ఇవ (విరాజమానాం) లంకాం దదర్శ.

ప్రతిపదార్థము – సః=ఆ హనుమంతుడు దానవ పన్నగాయుతం = రాక్షసుల తోడను, సర్పములతోడను, నిండి యున్నదియును, మహోర్మి మాలినం= పెద్ద కెరటములతోగూడినదియును అగు, సాగరం= సముద్రమును, బలేనవిక్రమ్య = తన శక్తిచే (అతిక్రమించి) లంఘించి, తదా=అప్పుడు, మహోదధేఃతీరే= మహోదధి తీరమున, నిపత్య = అవతరించి, అమరావతీం ఇవ (విరాజమానాం) = అమరావతి నగరమువలె, శోభిల్లుచున్న, లంకాం=లంకాపట్టణమును, దదర్శ=చూచెను (దర్శించెను)

తాత్పర్యము — అంత హనుమంతుడు రాక్షసులతోను, పెద్ద కెరటములతోను భయంకరమైయున్న మహాసముద్రమును అద్భుతమైన తన పరాక్రమ విశేషముచే లంఘించి, మహోదధితీరముపై దిగి, దేవేంద్రుని రాజధానియగు అమరావతివలె విరాజిల్లుచున్న లంకా నగరమును దర్శించెను.

ఇది శ్రీమత్సుందరకాండమునకు
“సుబోధిని” యను ఆంధ్ర వివరణమున
సాగరలంఘనము అను
మొదటి సర్గము.
హరిః ఓం తత్ సత్

శ్రీ రామాయనమః

శ్రీరామ శరణ్ గురుభ్యోనమః

ద్వితీయ సర్గము

శ్లో॥ స సాగర మనాధృష్య మతిక్రమ్య మహాబలః
త్రికూట శిఖరే లంకాం స్థితాం స్వస్థోదదర్శహ. 1

పదచ్ఛేదము. – సః-సాగరం-అనాధృష్యం-అతిక్రమ్య-మహాబలః-త్రికూటశిఖరే-లంకాం-స్థితాం--స్వస్థః-దదర్శ-హ

అన్వయక్రమము –సః, మహాబలః, అనాధృష్యం, సాగరం, అతిక్రమ్య, స్వస్థః (సన్) త్రికూట శిఖరే స్థితాం, లంకాం, దదర్శ-హ

ప్రతిపదార్థము.– మహాబలః సః = అమిత బలశాలియైన యా హనుమ అనాధృష్యం సాగరం అతిక్రమ్య= అసాధ్యమైన మహాసముద్రమును లంఘించి, స్వస్థః = స్వస్థచిత్తుడై, త్రికూటశిఖరేస్థితాం =త్రికూట పర్వత శిఖరమునందున్నట్టి, లంకాం=లంకానగరమును, దదర్శ=చూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – త్రికూటస్యతటే అని పాఠాంతరము లంబగిరికే త్రికూటమని నామాంతరము.

రామాయణ శిరోమణి – త్రికూట పర్వతము, గిరివర్య పర్వతము అనునవి రెండును పర్యాయ పదములే.

తాత్పర్యము :- మహాబలశాలియైన హనుమంతుడు సమీపించుటకే భయంకరమైయుండునట్టి ఆ మహాసముద్రమును అతిక్రమించి ఆవలియొడ్డునగల త్రికూటపర్వత శిఖరముపైనున్న లంకానగరమును గాంచెను.

శ్లో॥ తతః పాదప ముక్తేన పుష్పవర్షేణ వీర్యవాన్
అభివృష్టస్స్థితస్తత్ర బభౌ పుష్పమయోయథా 2

పదచ్ఛేదము .— తతః-పాదపముక్తేన-పుష్పవర్షేణ- వీర్యవాన్-అభివృష్టః-స్థితః-తత్ర -బభౌ-పుష్పమయః-యథా.

అన్వయక్రమము — తతః పాదపముక్తేన, పుష్పవర్షేణ, అభివృష్టః, తత్రస్థితః, వీర్యవాన్ సః, పుష్పమయోయథా బభౌ.

ప్రతిపదార్థము :- తతః =అంతట, పాదపముక్తేన=(అచటి) వృక్షములనుండి రాలినట్టి, పుష్పవర్షేణ=పూలవానచే, అభివృష్టః=నిండుగ వర్షింపబడినట్టివాడై, తత్రస్థితః=అచట నిలచినట్టి, వీర్యవాన్సః=వీరుడైన ఆ యాంజనేయుడు, పుష్పమయోయథా=పువ్వులతో నిర్మింపబడిన వానివలె, బభౌ=ప్రకాశించెను.

తాత్పర్యము — ఆ త్రికూట పర్వతమునందలి చెట్లనుండి ఆంజనేయునిపై వర్షమువలె పువ్వులు కురిసెను. అప్పుడు అతడు పువ్వులతో నిర్మింపబడిన ఒంటి వానివలె చూడముచ్చటగ నుండెను.

శ్లో॥ యోజనానాం శతం శ్రీమాంస్తీర్త్వాప్యుత్తమవిక్రమః
అనిశ్శ్వసన్ కపిస్తత్ర నగ్లాని మధిగచ్ఛతి. 3

పదచ్ఛేదము - యోజనానాం-శతం-శ్రీమాన్-తీర్త్వా- అపి-ఉత్తమవిక్రమః- అనిశ్శ్వసన్-కపిః-తత్ర-న-గ్లానిం-అధిగచ్ఛతి.

అన్వయక్రమము - శ్రీమాన్, ఉత్తమ, విక్రమః, కపిః, యోజనానాం శతం, తీర్త్వా అపి, తత్ర అనిశ్శ్వసన్, గ్లానిం, న అధిగచ్ఛతి.

ప్రతిపదార్థము - శ్రీమాన్=శుభలక్షణములతో నిండినవాడును, ఉత్తమ విక్రమః = శ్రేష్ఠమైన పరాక్రమముగలవాడైనను, కపిః=ఆ హనుమంతుడు, యోజనానాంశతం=నూరుయోజనములు, తీర్త్వాఅపి=దాటిగూడ, తత్ర=ఆ తీరప్రదేశమునందు, అనిశ్శ్వసన్=ఊపిరి తీసుకొనుట యైనను లేక, గ్లానింన అధిగచ్ఛతి=శ్రమను పొందనేలేదు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - అనిశ్శ్వసన్=శ్రమచే గలుగునట్టి ఊర్పులేనివాడై.

మహేశ్వర తీర్థులు.- అనిశ్శ్వసన్ = శ్రమసంజనితమైన దీర్ఘమగు ఊర్పును విడువకుండ, తత్ర = లంఘన నిమిత్తముగా

తాత్పర్యము - లోకోత్తర పరాక్రమ సంపన్నుడైన, ఆ మహా మహిమాన్వితుడగు, హనుమంతుడు, నూరుయోజనముల సముద్రము దాటినను, నిట్టూర్పునైన విడువక, ఎట్టి శ్రమను పొందక, సుఖముగా నిలచి యుండెను.

శ్లో॥ శతాన్యహం యోజనానాం క్రమేయం సుబహూన్యపి
కిం పున స్సాగరస్యాంతం సంఖ్యాతం శతయోజనమ్. 4

పదచ్ఛేదము .- శతాని-అహం-యోజనానాం-క్రమేయం- సుబహూని-అపి-కిం-పునః-సాగరస్య-అంతం-సంఖ్యాతం-శతయోజనమ్.

అన్వయక్రమము :- అహం, యోజనానాం, సుబహూని, శతాని అపి, క్రమేయం, సాగరస్య, సంఖ్యాతం, శతయోజనం, అంతం, పునః - కిం (వక్తవ్యమ్).

ప్రతిపదార్థము - అహం=నేను, సుబహూని=అనేకములైన, యోజనానాం శతాని అపి=వంద యోజనములు గూడ, క్రమేయం=దాటిపో గలను. సాగరస్య=ఈ సముద్రము యొక్క, సంఖ్యాతం=లెక్కపెట్ట దగిన, శతయోజనం అంతం పునః కిం (వక్తవ్యమ్)= నూఱుయోజనముల అవలి యొడ్డును గూర్చి, వేఱుగా చెప్పవలసినదేమున్నది?

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - ఈ శ్లోకము హనుమ వచనములలో చెప్ప బడినట్లు రచింపబడెను.

తాత్పర్యము .- "నేను, అనేక శతసంఖ్యల యోజనముల దూరమునైనను, దాటి పోవగలవాడను. ఈ నూఱు యోజనముల పరిమితి గల సముద్రమును దాటుట వేఱుగా చెప్పుకొనవలసిన విషయముగునా" అని హనుమ తన మనంబున తలచెను.

శ్లో॥ సతు వీర్యవతాం శ్రేష్ఠః ప్లవతామపి చోత్తమః,
జగామ వేగవాన్ లంకాం లంఘయిత్వా మహోదధిమ్ 5

పదచ్ఛేదము - సః-తు-వీర్యవతాం-శ్రేష్ఠః-ప్లవతాం-అపి-చ-ఉత్తమః-జగామ-వేగవాన్-లంకాం-లంఘయిత్వా-మహోదధిమ్.

అన్వయక్రమము.- వీర్యవతాం శ్రేష్ఠః, ప్లవతాం అపిచ, ఉత్తమః, వేగవాన్ సః, తు, మహోదధిం, లంఘయిత్వా, లంకాం, జగామ.

ప్రతిపదార్థము- వీర్యవతాంశ్రేష్ఠః=మహావీరులలో శ్రేష్ఠుడును, ప్లవగానామపిచ=అటులనే ఎగురు వానరులలో గూడ, ఉత్తమః = సర్వశ్రేష్ఠుడును, వేగవాన్ = అమిత వేగము గలవాడునగు, సః = ఆ హనుమంతుడు, మహోదధిం లంఘయిత్వా = మహాసముద్రమును దాటి, లంకాం జగామ = లంకను చేరెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము — లంకాంజగామ = పర్వతశిఖరము నుండి దిగిన పిమ్మటయని గ్రహింపవలెను.

తాత్పర్యము — బలవంతులలో అగ్రగణ్యుడు, వానరులలో శ్రేష్ఠుడగు, హనుమంతుడు మహా వేగముతో, ఆ రీతిగ సముద్రమును దాటి లంకకు చేరుకొనెను.

శ్లో॥ శాద్వలాని చ నీలాని గంధవంతి వనానిచ,
గండవంతి చ మధ్యేన జగామ నగవంతిచ. 6

పదచ్ఛేదము శాద్వలాని-చ-నీలాని-గంధవంతివనాని-చ-గండవంతి-చ-మధ్యేన జగామ-నగవంతి-చ.

అన్వయక్రమము .- (సః) నీలాని శాద్వలానిచ, గంధవంతి, గండవంతి-చ-నగవంతిచితి-చ-వనాని, మధ్యేన, జగామ.

ప్రతిపదార్థము .- (సః =ఆ హనుమంతుడు) నీలాని శాద్వలాని చ = నల్లనైయున్న పచ్చికబయళ్ళను, గంధవంతి = సువాసనగలవియును, గండవంతి = పెద్ద పెద్ద శిలలతో నిండినవియును, నగవంతి చ = చిన్న పర్వతములతో గూడినవియునగు, వనానిచ = అరణ్యములను (దాటుచు) మధ్యేన జగామ = వాటినడుమగా పోవుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - మధ్యేన జగామ = మధ్యమార్గమున వనములు మున్నగునవి చూచుచు పోయెనని భావము.

రామాయణ శిరోమణి - 'గండవంతి' - 'మధువంతి' అని రెండాయి పాఠము. అనగా తేనెలతో నిండియున్న.

తాత్పర్యము - హనుమంతుడు అటనుండి నల్లని పచ్చిక బయళ్ళను, సువాసనలు వెదజల్లు చెట్లతోడను కూడియుండి, చిన్న పర్వతములు, పెద్ద రాతిబండలు కలిగియున్నట్టి ఆ సుందరమైన వనములను చూచుచు, వాటినడుమనుండి పోవుచుండెను.

శ్లో॥ శైలాంశ్చ తరు సంఛన్నాన్ వనరాజీశ్చ పుష్పితాః
అభిచక్రామ తేజస్వీ హనుమాన్ ప్లవగర్షభః 7

పదచ్ఛేదము :- శైలాన్ - చ - తరుసంఛన్నాన్ - వనరాజీః - చ - పుష్పితాః- అభిచక్రామ - తేజస్వీ - హనుమాన్ - ప్లవగర్షభః

అన్వయక్రమము :- తేజస్వీ, ప్లవగర్షభః, హనుమాన్, తరుసంఛన్నాన్, శైలాన్ - చ పుష్పితాః, వనరాజీః చ అభిచక్రామ.

ప్రతిపదార్థము :- తేజస్వీ = మహాతేజశ్శాలియును, ప్లవగర్షభః = వానరశ్రేష్ఠుడునగు, హనుమాన్ = హనుమంతుడు, తరుసంఛన్నాన్ = చెట్లచే గప్పబడిన, శైలాన్ చ = పర్వతములను, పుష్పితాః =

పుష్పించియున్న, వనరాజీః — వనసమూహములను, అభిచక్రామ = దాటిపోవుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము — శైలాన్ - లంబపర్వతముయొక్క పాదపర్వతములను

రామానుజీయము —. ఈ శ్లోకమునందు శైలశబ్దము, శృంగవాచకము.

తాత్పర్యము — చెట్లతోనిండిన కొండలను, పుష్పించియున్న వనశ్రేణులను తిలకించుచు మహాతేజస్వియైన హనుమ ముందునకు సాగిపోవుచుండెను.

శ్లో॥ స తస్మిన్నచలే తిష్ఠన్వనాన్యుపవనానిచ,
స నగాగ్రేచ, తాంలంకాం, దదర్శ పవనాత్మజః. 8

పదచ్ఛేదము — సః-తస్మిన్-అచలే-తిష్ఠన్-వనాని-ఉపవనాని-చ సః-నగాగ్రే-చ-తాం-లంకాం-దదర్శ-పవనాత్మజః.

అన్వయక్రమము — స, తస్మిన్ అచలే, తిష్ఠన్, వనాని, ఉపవనానిచ, దదర్శ: సః, పవనాత్మజః, నగాగ్రే, తాం, లంకాంచ దదర్శ.

ప్రతిపదార్థము — సః= ఆ వాయుపుత్రుడు, తస్మిన్ అచలే= ఆ పర్వతమునందు తిష్ఠన్ = నిలచినవాడై, వనాని = అరణ్యములను, ఉపవనానిచ = ఉద్యాన వనములను, దదర్శ = చూచెను, సః పవనాత్మజః = ఆ హనుమంతుడు, నగాగ్రే = పర్వత శిఖరము పైనున్న, తాం లంకాంచ = ఆ లంకా నగరమునున్ను, దదర్శ =తిలకించెను.

వి శేషార్థములు, వాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి – గిరివర్య మధ్యమునందు నిలచి అని చెప్పుకోవలెను.

తాత్పర్యము.– హనుమంతుడా కొండయందు నిలచి, అచ్చట వనములను, ఉప వనములను, మరియు త్రికూట పర్వతముయొక్క శిఖరముపై నున్న లంకానగరమును గాంచెను

శ్లో॥ సరళాన్ కర్ణికారాంశ్చ ఖర్జూరాంశ్చ, సుపుష్పితాన్
ప్రియాళాన్ ముచుళిందాంశ్చ, కుటజాన్ కేతకానపి 9

శ్లో॥ ప్రియంగూన్ గంధపూర్ణాంశ్చనీపాన్ సప్తచ్ఛదాం స్తథా
అసనాన్ కోవిదారాంశ్చ, కరవీరాంశ్చ, పుష్పితాన్ 10

శ్లో॥ పుష్పభార నిబద్ధాంశ్చ తథా ముకుళితానపి
పాదపాన్, విహగాకీర్ణాన్ పవనాధూత మస్తకాన్ 11

శ్లో॥ హంసకారండవాకీర్ణా వాపీః పద్మోత్పలాయుతాః
ఆక్రీడాన్వివిధాన్రమ్యాన్వివిధాంశ్చ, జలాశయాన్ 12

శ్లో॥ సంతతాన్వివిధైర్వృక్షైః సర్వర్తుఫలపుష్పితైః
ఉద్యానాని చ, రమ్యాణి, దదర్శకపికుంజరః 13

(9) పదచ్ఛేదము .– సరళాన్– కర్ణికారాన్– చ– ఖర్జూరాన్–చ– సుపుష్పితాన్– ప్రియాళాన్– ముచుళిందాన్– చ– కుటజాన్– కేతకాన్– అపి ॥

(10) ప్రియంగూన్- గంధపూర్ణాన్- చ- నీపాన్- సప్తచ్ఛదాన్- తథా। అసనాన్- కోవిదారాన్- చ- కరవీరాన్- చ- పుష్పితాన్.

(11) పుష్పభారనిబద్ధాన్- చ- తథా- ముకుళితాన్అపి- పాదపాన్- విహగాకీర్ణాన్- పవనాధూత మస్తకాన్.

(12) హంసకారండవా కీర్ణాః-వాపీః-పద్మోత్పలాయుతాః ఆక్రీడాన్- వివిధాన్- రమ్యాన్- వివిధాన్- చ- జలాశయాన్॥

(13) సంతతాన్-వివిధైః- వృక్షైః- సర్వర్తు ఫలపుష్పితైః-ఉద్యానాని- చ- రమ్యాణి- దదర్శ- కపి కుంజరః.

ప్రతిపదార్థము —కపికుంజరః=వానరశ్రేష్ఠుడైనహనుమంతుడు, సరళాన్ = దేవదారు వృక్షములను, కర్ణికారాన్ చ =కొండగోగుచెట్లను, సుపుష్పితాన్, ఖర్జూరాన్ చ = చక్కగా పుష్పించిన ఖర్జూరపు చెట్లను, ప్రియాళాన్ = మోరటి వృక్షములను, ముచుళిందాంశ్చ — పెద్ద నారింజలను, కుటజాన్ = గిరిమల్లెలను, కేతకాన్ అపి = మొగిలి చెట్లను, ప్రియంగూన్ = పిప్పలి చెట్లను, గంధ పూర్ణాన్ = గొప్ప పరిమళముతో నిండినట్టి, నీపాన్ = కడిమి చెట్లను, సప్తచ్ఛదాన్ = ఏడాకుల అరటి చెట్లను, తథా అసనాన్ = అడ్లవేగిసచెట్లను కోవిదారాన్ చ = కాంచన వృక్షములను, పుష్పితాన్ కరవీరాన్ చ = పుష్పించిన గన్నేరు చెట్లను, తథా = ఆ ప్రకారముగనే, పుష్పభారనిబద్ధాన్ = పువ్వుల బరువుచే వంగినవియు, ముకుళితాన్ అపి = మొగ్గలు తొడిగి యున్నట్టివియును, విహగాకీర్ణాన్ — పక్షులతో నిండి యున్నట్టివియును, పవనాధూత మస్తకాన్ = గాలిచే ఊపివేయబడుచున్న, శిఖరములు గల్గియున్నవియునగు, పాదపాన్ = వివిధ వృక్షములను, హంసకారండవాకీర్ణాః = హంసలతోడను, కన్నె లేడిపిట్టలతోడను నిండినవియునగు, పద్మోత్పలాయుతాః = తామర

పుష్పముల తోడను, కలువలతోడను, నిండినవియునగు, వాపీః = దిగుడు బావులను; వివిధాన్ = వివిధములైన, రమ్యాన్ ఆక్రీడాన్ = సుందరము లైన ఉద్యానవనములను, సర్వర్తు ఫల పుష్పైః = అన్ని ఋతువులం దలి ఫలములతోడను, పూలతోడను నిండినట్టి, వివిధైః వృక్షైః = బహు విధములగు వృక్షములతో, సంతతాన్ = దట్టముగ నిండియున్నట్టి, వివిధాన్ జలాశయాన్ చ = వివిధములైన సరోవరములను, రమ్యాణి ఉద్యానాని చ = మనోహరములైన విహారవనములనుగూడ, దదర్శ = చూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము:- రావణుని తపోబలము వలన ఆ లంకయందలి వృక్షములన్నియును ఎల్లప్పుడును పుష్పించియే యుండునని గ్రహింపవలెను. రమ్యాన్ ఆక్రీడాన్- క్రీడా పర్వతములని కతక వ్యాఖ్యానము

మహేశ్వర తీర్థులు - రాజులు ప్రత్యేకముగా నిర్మించుకొన్న ఉద్యాన వనములు.

తాత్పర్యము :- అప్పుడు హనుమ అచ్చటగల దేవదారు వృక్షములను కొండగోగుచెట్లను ఎక్కువగా పుష్పించిన ఖర్జూరములను, మోంటి చెట్లను, పెద్దనారింజచెట్లను, గిరిమల్లికలను, మొగలిపొదలను, పిప్పలిచెట్లను, గొప్ప పరిమళముతోగూడిన పొగడ చెట్లను, ఏడాకుల అరటిచెట్లను, వేగిస చెట్లను, కాంచనవృక్షములను, పూచియున్న గన్నేరువృక్షములను, మఱియు పుష్పముల బరువుచే వంగియున్నవియును, మొగ్గలు తొడిగియున్నవియును, పక్షులతో నిండియున్నవియును, గాలికి కదలుచున్న కొనకొమ్మలుగల మఱి కొన్ని ఇతరవృక్షములను, అట్లే హంసల తోడను కన్నెలేడిపిట్టల తోడను నిండినవై తామరపువ్వులతోడను, కలువపువ్వులతోడను, కిలకిలలాడుచున్న దిగుడు బావులను, పలువిధములైన సుందరములగు క్రీడాపర్వతములను, వివిధములగు సరస్సులను అన్ని ఋతువులయందును పండ్లతోను,పూవుల

తోసు నిండియుండు చెట్లు గలిగి, మెచ్చట గొల్పుచున్న ఉద్యానవనములను గాంచెను.

శ్లో॥ సమాసాద్య చ లక్ష్మీవాన్ లంకాం రావణపాలితామ్
పరిఖాభిస్స పద్మాభిస్సోత్పలాభి రలంకృతామ్। 14

శ్లో॥ సీతాపహరణార్థేన రావణేన సురక్షితామ్
సమంతాద్విచరద్భిశ్చ రాక్షసైరుగ్రధన్విభిః ॥ 15

శ్లో॥ కాంచనేనావృతాం రమ్యాం ప్రాకారేణ మహాపురీమ్
గృహైశ్చ గ్రహ సంకాశైః శారదాంబుద సన్నిభైః॥ 16

శ్లో॥ పాండురాభిః ప్రతోళీభిరుచ్చాభి రభిసంవృతామ్
అట్టాలక శతాకీర్ణాం పతాకాధ్వజ మాలినీమ్॥ 17

శ్లో॥ తోరణైః కాంచనైర్దివ్యైర్లతా పంక్తి విచిత్రితైః
దదర్శలంకాం హనుమాన్ దివిదేవపురీమివ ॥ 18

(14) పదచ్ఛేదము :- సమాసాద్య - చ - లక్ష్మీవాన్ - లంకాం రావణ పాలితామ్- పరిఖాభిః- స పద్మాభిః- సోత్పలాభిః- అలంకృతామ్.

(15) సీతాపహరణార్థేన - రావణేన - సురక్షితామ్- సమంతాత్-విచరద్భిః- చ- రాక్షసైః- ఉగ్రధన్విభిః.

(16) కాంచనేన- ఆవృతాం- రమ్యాం - ప్రాకారేణ - మహాపురీమ్ గృహైఃచ - గ్రహసంకాశైః - శారదాంబుద సన్నిభైః.

(17) పాండురాభిః - ప్రతోళీభిః - ఉచ్చాభిః - అభిసంవృతామ్ అట్టాలక, శతాకీర్ణాం - పతాక ధ్వజ మాలినీమ్.

(18) తోరణైః - కాంచనైః - దివ్యైః - లతాపంక్తి విచిత్రితైః
దదర్శ - లంకాం - హనుమాన్ - దివి - దేవపురీమివ.

ప్రతిపదార్థము - లక్ష్మీవాన్ హనుమాన్ = మహాశోభాసమన్వితుడైన హనుమ, రావణ పాలితాం లంకాం = రావణునిచే, పాలింపబడుచున్న లంకను, సమాసాద్య = చేరుకొని, సపద్మాభిః = తామరపువ్వుల తోటను, సోత్పలాభిః = కలువపూవులతోడను కూడిన, పరిఖాభిః = అగడ్తలతో, అలంకృతాం = అలంకరింపబడినట్టిదియును, సీతాపహరణార్థేన = సీతమ్మను దొంగిలించు నిశ్చయముగల, రావణేన = రావణుని చేతను, (మరియు) సమంతాత్ = అంతటను, విచరద్భిః = సంచరించుచున్న వారును, ఉగ్రధన్విభిః = భీకరమైన ధనుస్సులు ధరించిన వారును, రాక్షసైశ్చ = రాక్షసులచేగూడ, సురక్షితాం = రక్షింపబడుచున్నదియును కాంచనేన ప్రాకారేణ = బంగారు ప్రాకారములతో, ఆవృతాం = చుట్టుకొనబడినట్టిదియును, రమ్యాం మహాపురీం = సుందరమగు మహానగరమైనట్టిదియును, గ్రహ సంకాశైః = సూర్య చంద్రాది గ్రహములతో, సమానమైనట్టి, శారదాంబుద సన్నిభైః = శరత్కాల మేఘమువలె స్వచ్ఛముగ నున్నట్టి, గృహైశ్చ = భవనములతోడను, ఉచ్చాభిః = ఉన్నతమైనట్టి, పాండురాభిః = తెల్లనైనట్టి, ప్రతోళీభిః = రాజ వీధులతో, అభిసంవృతామ్ = నిండియున్నట్టిదియును, అట్టాలకశతాకీర్ణాం = వందల కొలది కోట బురుజులతో నిండియున్నదియును, పతాకాధ్వజ మాలినీమ్ = పతాకములతో గూడిన ధ్వజములయొక్క వరుసలతో, ప్రకాశించుచున్నదియును, లతాపంక్తి విచిత్రితైః = వివిధములైన లతారూపములలోనున్న శిల్పములతో ప్రకాశించుచున్నట్టి, కాంచనైః = సువర్ణమయములైన, దివ్యైః తోరణైః = మిక్కిలి సుందరమైన గోపుర ద్వారములతోడను (ప్రకాశించుచున్నట్టి) లంకాం = ఆ లంకానగరమును దివిదేవ పురీమివ = స్వర్గమునందమరావతీ పురము (చూచి)నట్లుగా దదర్శ = (ఆశ్చర్యముతో) జూచెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

భూషణము – లక్ష్మీనాథుని వక్షస్థలిలో ప్రకాశించుచున్నవాడు.

తిలకము :– దేవపురం ఇవ పశ్య = హనుమంతుడు లంకను అమరావతిని చూచినట్లు చూచి ఆనందించెను అనగా శత్రునగరమును జూచి అతడేమియు భీతిని చెందలేదని సూచితము.

మహేశ్వరతీర్థులు – సురక్షితామ్ = అపహృత ద్రవ్యమైన సీతమ్మను భద్రముగా రక్షించుకొనవలసిన బాధ్యతచే లంక రావణునిచే సురక్షితమై యున్నదని భావము.

తాత్పర్యము :– హనుమంతుడు, రావణునిచే పాలింపబడుచున్న లంకను జేరి, పద్మములతోను, కలువలతోను శోభిల్లుచున్న అగడ్తలను జూచెను. రావణాసురుని చేతను, మరియు భయంకరములైన శస్త్రములు ధరించి, అన్నిమూలలందును సంచరించుచు లంకను కాపాడుటను హనుమ జూచెను ఆ మహానగరమును చుట్టియున్న బంగారు ప్రాకారములను, అత్యున్నతములైన తెల్లని కాంతితోడ ప్రకాశించుచు భవనములను జూచెను తెల్లని భవనములతో ప్రకాశించు దీర్ఘములైన రాజవీధులను పతాకములతో గూడిన ధ్వజములతో ప్రకాశించు వందలకొలది కోట బురుజులను చూచెను. వివిధ శిల్పములుగల దివ్యమైన బంగారు గోపుర ద్వారములను జూచెను. ఇట్టి విశేషములుగల ఆ లంకానగరము ఆ హనుమకు స్వర్గమునందలి అమరావతివలెనే ఆనందకరముగా గాన్పించెను.

శ్లో॥ గిరిమూర్ధ్ని స్థితాం లంకాం పాండురైర్భవనైశ్శుభైః
దదర్శ స కపిశ్రేష్ఠః పురమాకాశగం యథా 19

పదచ్ఛేదము :– గిరిమూర్ధ్ని– స్థితాం– లంకాం– పాండురైః– భవనైః– శుభైః– దదర్శ– సః– కపిశ్రేష్ఠః– పురం– ఆకాశగం– యథా

అన్వయక్రమము – పాండురైః, శుభ్రైః, భవనైః గిరిమూర్ధ్నిస్థితాం, లంకాం, సకపిశ్రేష్ఠః, ఆకాశగం పురంయథా. దదర్శ.

ప్రతిపదార్థము .– పాండురైః = ధవళములైనట్టి, శుభ్రైః భవనైః = మంగళకరములైన భవనములతో, గిరిమూర్ధ్నిస్థితాం = త్రికూట పర్వతశిఖరమున నున్నట్టి, లంకాం= లంకానగరమును, సః కపిశ్రేష్ఠః = ఆ వానర శ్రేష్ఠుడైన హనుమ, ఆకాశగం పురంయథా=ఆకాశమునన్నుట్టి పట్టణమునువలెనే, దదర్శ=చూచెను.

తాత్పర్యము – మిక్కిలి తెల్లనివియును, మంగళకరము లును అగు భవనములతో, పర్వతాగ్రమున ప్రకాశించుచున్న ఆ నగరము ఆకాశమునందు నిర్మింపబడిన పట్టణమువలెనే అతనికి గానవచ్చెను.

శ్లో॥ పాలితాం రాక్షసేంద్రేణ నిర్మితాం విశ్వకర్మణా,
ప్లవమానా మివాకాశే దదర్శ హనుమాన్పురీమ్॥ 20

పదచ్ఛేదము – పాలితాం- రాక్షసేంద్రేణ- నిర్మితాం- విశ్వకర్మణా- ప్లవమానాం- ఇవ- ఆకాశే- దదర్శ- హనుమాన్- పురీమ్.

అన్వయక్రమము :- రాక్షసేంద్రేణ పాలితాం, విశ్వకర్మణా నిర్మితాం, (తాంపురీం) హనుమాన్, ఆకాశేప్లవమానాం ఇవ, దదర్శ.

ప్రతిపదార్థము :- రాక్షసేంద్రేణ పాలితాం= రాక్షస రాజులచే, పాలింపబడుచున్నది యును, విశ్వకర్మణా నిర్మితాం=విశ్వకర్మచే నిర్మింపబడినదియునగు (తాంపురీం = ఆ లంకానగరమును) హనుమాన్ = హనుమంతుడు, ఆకాశే ప్లవమానాంఇవ= (రాక్షసప్రభావముచే) ఆకాశమునందె గురుచున్న నగరమువలె, దదర్శ=చూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – 'దదర్శ' యని మరల్ను ప్రయోగించుటచే ఆ పట్టణశోభ హనుమంతునకు మాచుటకంత ఆశ్చర్యకరముగా నుండెనని సూచింపబడినది.

తాత్పర్యము –: రాక్షసరాజైన రావణునిచే పాలింపబడుచు విశ్వకర్మచే ప్రత్యేకించి పైన శ్రద్ధతో నిర్మింపబడిన ఆ పట్టణము నిజముగా ఆకాశమునందు ఎగురుచున్నట్లుగనే హనుమంతునకు కాన్పించెను.

శ్లో॥ వప్రప్రాకార జఘనాం విపులాంబు నవాంబరామ్
శతఘ్నీ శూలకేశాంతా మట్టాలక వతంసకామ్. 21

పదచ్ఛేదము – వప్రప్రాకార జఘనాం - విపులాంబు నవాం బరామ్ - శతఘ్నీశూల కేశాంతాం - అట్టాలక వతంసకామ్.

శ్లో॥ మనసేవ కృతాంలంకాం నిర్మితాం విశ్వకర్మణా
ద్వారముత్తరమాసాద్య చింతయామాస వానరః. 22

పదచ్ఛేదము – మనసా - ఇవ - కృతాం - లంకాం - నిర్మితాం - విశ్వకర్మణా - ద్వారం ఉత్తరం - ఆసాద్య - చింతయామాస - వానరః.

అన్వయక్రమము – వప్రప్రాకార జఘనాం, విపులాంబు నవాంబరామ్, శతఘ్నీశూలకేశాంతాం, అట్టాలకవతంసకామ్ ॥ విశ్వకర్మణా, మనసాకృతాం ఇవ, నిర్మితాం లంకాం దదర్శ, ఉత్తరద్వారం ఆసాద్య, వానరః చింతయామాస.

ప్రతిపదార్థము :- వప్రప్రాకారజఘనాం = కోటలను ప్రాకారములను అనెడు జఘనము గలదియును, విపులాంబు నవాంబురాశిం = సముద్రజలమనెడు విశాలమైన నూతన వస్త్రము ధరించినదియును, శతఘ్నీ శూలకేశాంతాం = శతఘ్నులు శూలములనెడు కేశములు గలదియును, అట్టాలక వతంసకామ్ = బురుజులనెడు సిగలోని పువ్వులు గలదియును అగు దివ్యమైన వనితగా

(2) విశ్వకర్మణా నిర్మితాం = విశ్వకర్మచే నిర్మింపబడినట్టి మనసా కృతాం ఇవ = మనస్సుచే ఊహించినదానివలె, లంకాం = ఆ లంకానగరమును, దదర్శ = చూచెను, ఉత్తరంద్వారంఆసాద్య = ఉత్తరగోపుర ద్వారమునుచేరి, వానరః = హనుమంతుడు చింతయామాస = ఇట్లు చింతింపదొడగెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము.- ఉత్తరంద్వారం ఆసాద్య = సముద్రముయొక్క దక్షిణతటమును ఎగిరివచ్చి చేరిన హనుమంతునకు మొదట కాన్పించునది ఉత్తర ద్వారమే.

గోవిందరాజీయము :- చింతయామాస వానరః = వైదేహీ దర్శనోపాయమును చింతించెను. మనసాకృతాం ఇవ = ఆలోచించి చూడగా ఏ మహానుభావునియొక్క మనస్సంకల్ప మాత్రముననో నిర్మింపబడినట్లున్నది.

రామాయణ శిరోమణి -: మనసాకృతాం ఇవ -బ్రహ్మ యొక్క, ఇచ్ఛామాత్రము చేతనే చేయబడినట్లున్నది.

తాత్పర్యము .- ఆ లంకానగరమొక సుందరాంగివలె

నుండెను. ఆ నగరమునందలి కోటలును, ప్రాకారములును, ఆ సుందరి జఘనమువలెను, సాగరజలము ఆమె ధరించిన వస్త్రమువలెను, ప్రాకారము పైనున్న శతఘ్నులును. శూలములును, కేశములవలెను అందలి బురుజులు సిగలో ధరించిన పువ్వులవలెను గాన్పించుచుండెను.

తాత్పర్యము – ఈ నగరమును విశ్వకర్మ మనస్సుతో ముందు సుందరముగా నూహించుకొని సరిగా అంత అద్భుతముగాను నిర్మించి నట్లుగా కానవచ్చుచుండెను. అట్టి ఆ నగరముయొక్క ఉత్తరద్వారమును చేరి మారుతి ఈ రీతిగా తలపోసెను.

శ్లో॥ కైలాసశిఖర ప్రఖ్యామాలిఖంతీ మివాంబరమ్
డీయమానా మివాకాశముచ్ఛ్రితై ర్భవనోత్తమైః 23

పదచ్ఛేదము – కైలాసశిఖరప్రఖ్యాం – ఆలిఖంతీం – ఇవ – అంబరే – డీయమానాం – ఇవ – ఆకాశం – ఉచ్ఛ్రితైః – భవ నోత్తమైః.

శ్లో॥ సంపూర్ణాం రాక్షసై ర్ఘోరై ర్నాగై ర్భోగవతీమివ
అచింత్యాం సుకృతాం స్పష్టాం కుబేరాధ్యుషితాం పురా

పదచ్ఛేదము – సంపూర్ణాం – రాక్షసైః – ఘోరైః – నాగైః – భోగవతీం ఇవ – అచింత్యాం సుకృతాం – స్పష్టాం – కుబేరాధ్యుషితాం పురా.

శ్లో॥ దంష్ట్రిభిర్బహుభి శ్శూరై శ్శూలపట్టిసపాణిభిః
రక్షితాం రాక్షసై ర్ఘోరైర్గుహా మాశీవిషైరివ 25

పదచ్ఛేదము – దంష్ట్రిభిః – బహుభిః – శూరైః – శూలపట్టిస పాణిభిః – రక్షితాం – రాక్షసైః ఘోరైః – గుహాం, ఆశీవిషైః – ఇవ.

శ్లో॥ తస్యాశ్చ మహతీం గుప్తిం సాగరంచ నిరీక్ష్యసః
రావణంచ రిపుంఘోరం చింతయామాస వానరః 26

పదచ్ఛేదము - తస్యాః- చ- మహతీం- గుప్తిం- సాగరం- చ- నిరీక్ష్య- సః- రావణంచ రిపుం- ఘోరం- చింతయా మాం- వానరః.

23-26 ప్రతిపదార్థము - కైలాసశిఖరప్రఖ్యాం = కైలాస పర్వత శిఖరమువలె నున్నదియును, అంబరం అలిఖంతీం ఇవ=ఆకాశమును ఒరసుకొనుచున్నట్లు ఉన్నదియును, ఉచ్ఛ్రితైః భవనోత్తమైః = ఉన్నతమైన ప్రాసాదములచే, ఆకాశండీయమానాం ఇవ=ఆకాశమునకు ఎగురుచున్నట్లుగా నున్నదియును, నాగైః భోగవతీం ఇవ=నాగజాతి వీరులతో (నిండిన) పాతాళలోకమువలె, ఘోరైః రాక్షసైః సంపూర్ణాం=భయంకరులైన, రాక్షసులతో నిండినదియును, అచింత్యాం = ఊహకందనిరీతిగా ఆశ్చర్యకరముగ నున్నదియును, సుకృతాం=చక్కగా నిర్మింపబడినది యును, స్పష్టాం=విశదమై యున్నదియును, పురా=పూర్వము, కుబేరాధ్యుషితాం=కుబేరునిచే నివసింపబడినదియును, ఆశీవిషైః=సర్పములచే (రక్షితాం=రక్షింపబడిన) గుహాంఇవ=గుహానువలె, దంష్ట్రిభిః = భీకరమైన కోరలు గలవారును, శూలపట్టిస పాణిభిః=శూలములు, పట్టిసములు మున్నగు శస్త్రములను చేతియందు ధరించినట్టి, బహుభిః = పెక్కుమంది, శూరైః=శూరులను, ఘోరైః=భయంకరులునుఅగు, రాక్షసైః= రాక్షసులచే, రక్షితాం = రక్షింపబడుచున్నట్టి, లంకాం=లంకానగరమును; తస్యాః=ఆ లంకానగరమునకుగల, మహతీం గుప్తిం=గొప్పదైన రక్షణయును; సాగరంచ = సముద్రమును; ఘోరంరిపుం = భయంకర శత్రువైన, రావణంచ=రావణుని, నిరీక్ష్య=చూచి, సఃవానరః = ఆ హనుమంతుడు, చింతయామాం=(ఈరీతిగా) చింతింపదొడగెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

బొంబాయి ప్రతి — 23) శ్లో॥ "దేయమానాం"కు బదులుగా ధ్రియమాణాం- అని గలదు. అనగా, అందలి భవనములవేలి ఆకాశమును మోయుచున్నట్లు ఉన్నదని అర్థము.

తిలకము — కైలాస నిలయ ప్రఖ్యాం=శివభక్తుడైన రావణుని లంకె యొక్క ఉత్తరపుద్వారము, కైలాసనిలయమువలె నున్నదనుట ఎంత యును సమంజసముగా నున్నది.

తాత్పర్యము — లంకానగరము, కైలాసశిఖరమువలె గాన వచ్చుచు ఆకాశమును ఒరయు నట్లుండెను. అందలి ఎత్తైన భవనములతో, ఆ పురము ఆకాశమున ఎగురుచున్నట్లుగనే కానవచ్చెను. సర్పములతో నిండిన పాతాళలోకమువలె ఆ నగరము భీకరమైన రాక్షసులతో నిండి యుండెను. ఆ యద్భుత వైభవముగలిగి ఊహాతీత సౌందర్యముగల నగరమునందు తొల్లి కుబేరుడు నివసించు చుండెడివాడు. నిధులున్న గుహను, సర్పములు కాపాడునట్లుగా ఆ నగరమును భయంకరమైన ఆయుధములను ధరించిన రాక్షసులు జాగరూకులై కాచుచున్నారు. ఇట్టి ఆ నగరమున గల రక్షణవ్యవస్థను చుట్టునున్న మహాసముద్రమును, శత్రు వైన రావణాసురుని మనస్సునందు దలచుకొని హనుమ ఈరీతిగా తలపసాగెను.

శ్లో॥ ఆగత్యాపీహ హరయో భవిష్యంతి నిరర్థకాః
నహి యుద్ధేన వై లంకా శక్యా జేతుం సురైరపి. 27

పదచ్ఛేదము — ఆగత్య- అపి- ఇహ- హరయః- భవిష్యంతి- నిరర్థకాః, నహి- యుద్ధేన- వై - లంకాం- శక్యా-జేతుం- సురైః- అపి

అన్వయక్రమము — ఇహ, ఆగత్య- అపి, హరయః, నిరర్థ-కాః, భవిష్యంతి, లంకా యుద్ధేన జేతుం, సురైః అపి నహి శక్యా.

ప్రతిపదార్థము :- హరయః = వానరులు ఇహ = ఈ లంకకు ఆగత్య అపి -వచ్చియైన(వచ్చినప్పటికిని)నిరర్థకాః భవిష్యంతి = విఫలులై పోగలరు లంకా=ఈ లంకానగరము, యుద్ధేనజేతుం=యుద్ధముచే జయించుటకు, సురైః అపి నహి శక్యా=దేవతలచే గూడ శక్యము గాదు.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - అగత్యఅపి=వచ్చినప్పటికిని అనగా వచ్చుటకు అవశ్యమని సూచింపబడినది.

తాత్పర్యము - వానరులు ఇచ్చటికి దంటెత్తి వచ్చినప్పటికిని వీరినేమియు చేయజాలరు. దేవతలు కూడ యుద్ధముజేసి ఈ నగరమును జయింపజాలరు.

శ్లో॥ ఇమాంతు విషమాం, దుర్గాం లంకాం రావణపాలితామ్
ప్రాప్యాపి స మహాబాహుః కింకరిష్యతి రాఘవః ॥ 28

పదచ్ఛేదము - ఇమాం- తు-విషమాం-దుర్గాం- లంకాం-రావణపాలితామ్- ప్రాప్య- అపి-సః- మహాబాహుః- కిం- కరిష్యతి- రాఘవః ?

అన్వయక్రమము :- ఇమాం విషయాం, దుర్గాం, రావణపాలితాం- లంకాం, ప్రాప్య అపి, సఃమహాబాహుః, రాఘవః, కిం, కరిష్యతి.

ప్రతిపదార్థము :- విషమాం=సమముగానిది, దుర్గాం=గమనమునకు సాధ్యముగానట్టిదియును, రావణపాలితాం=రావణునిచే పాలింపబడుచున్నట్టిదియును, అగు ఇమాం లంకాం = ఈ లంకాపట్టణమును, ప్రాప్యఅపి=చేరుకొనినప్పటికిని, సఃమహాబాహుః రాఘవః = ఆ వీరుడైన శ్రీరాముడు (మాత్రము) కింకరిష్యతి=ఏమిచేయగలడు ?

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము – ప్రాప్యఅపి=పాదచారియైన శ్రీరాముడు సముద్రమును దాటి, లంకకు వచ్చుటయే అనాప్యమని భావము.

ఇమాంత్వవిషయాం=అని పొందాయి పాఠము. అనగా విరుద్ధ విషయమేమియును లేనట్టి లంకను.

తాత్పర్యము :– అత్యంతవిషయమును ప్రవేశింప నశక్యము నగు రావణ రక్షితమైన ఈ లంకను ఎట్లో చెరపొన్నప్పటికిని, ఎంత పరాక్రమవంతుడైనను శ్రీరాముడు మ్యాకము వీరిముందు ఏమిచేయ గలడు ?

శ్లో॥ అవకాశో న సాంత్వస్య రాక్షసేష్వభి గమ్యతే।
నదానస్య న భేదస్య నైవయుద్ధస్య దృశ్యతే. 29

పదచ్ఛేదము :– అవకాశ – న– సాంత్వస్య– రాక్షసేషు– అభిగమ్యతే– న–దానస్య– న భేదస్య– న–ఏవ– యుద్ధస్య– దృశ్యతే.

అన్వయక్రమము :– రాక్షసేషు సాంత్వస్య, అవకాశః, న అభిగమ్యతే, (తథా) దానస్య– న భేదస్య న యుద్ధస్యచ, నైవదృశ్యతే.

ప్రతిపదార్థము – రాక్షసేషు=రాక్షసులయందు సాంత్వస్య = సామోపాయమునకు, అవకాశః=అవకాశము; న అభిగమ్యతే కాన్పించుట లేదు. (తథా=అట్లే) దానస్య=దానోపాయమునకును, న= లేదు, భేదస్య= భేదోపాయమునకును, న=లేదు. యుద్ధస్య = యుద్ధోపాయమునకును, నైవ దృశ్యతే=(అవకాశము ఎంతమాత్రమును) కనుపించుటలేదు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు.

తిలకము – భోగింపబడియున్న ధనము గలవారగుటచేతను, బలదర్పితులై యుండుటచేతను, పరాక్రమ సంపన్నులై యుండుటచేతను, పరస్పరమైత్రి గలవారగుటచేతను, దృఢమైన స్వభావము గలవారగుటచేతను, సామాది చతురుపాయములచేత గూడ రాక్షసులు వశముగారని హనుమ దావము.

రామానుజీయము .– సాంత్వమునకు అవకాశము లేకపోవుట ఆసురీప్రకృతి గలవారగుటచేతను, దానమునకు అవకాశము లేకపోవుట, ఐశ్వర్యవంతులగుటచేతను, భేదమున కవకాశము లేకపోవుట, బలదర్పితులై యుండుటచేతను, యుద్ధమున కవకాశము లేకపోవుట, గొప్ప బుద్ధి పరాక్రమము గలవారగుటచేతను.

తాత్పర్యము – ఈ రాక్షసులు రాక్షస ప్రకృతి గలవారగుటచే మంచిమాటలకు లొంగరు. అమిత ధనాఢ్యులై యుండుటచే, ద్రవ్యముచే స్వాధీనులుగారు. మిక్కిలి ఐకమత్యము గలవారై యుండుటచే భేదోపాయమును వీరియెడల పనిచేయదు. గొప్పబుద్ధిచాతుర్యము, పరాక్రమము గలవారగుటచే యుద్ధముచేత గూడ స్వాధీనులుగారు.

శ్లో॥ చతుర్ణామేవహి గతి ర్వానరాణాం మహాత్మనామ్
వాలిపుత్రస్య నీలస్య, మమ రాజ్ఞశ్చ ధీమతః 30

పదచ్ఛేదము .– చతుర్ణాం- ఏవ- హి- గతిః- వానరాణాం- మహాత్మనామ్. వాలిపుత్రస్య- నీలస్య- మమ-రాజ్ఞః- చ -ధీమతః

అన్వయక్రమము – మహాత్మనాం, వానరాణాం, వాలిపుత్రస్య, నీలస్య, మమ ధీమత , రాజ్ఞః చ, చతుర్ణాం ఏవగతిః.

(26)

ప్రతిపదార్థము - మహాత్మనాం వానరాణాం = మహనీయులైన వానరులలో, వాలిపుత్రస్య -- వాలికుమారుడైన అంగదునకును, నీలస్య=నీలునకును, మమ = నాకును, ధీమతః రాజ్ఞఃచ = ప్రజ్ఞాశాలియైన, రాజైన సుగ్రీవునకును, చతుర్ణాం ఏవ=ఈ నలుగురికిమాత్రమే, గతిః = (సముద్రమునుదాటి రాగల) గమనశక్తి (ఉన్నది)

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - వెనుక వానరులు వచ్చియు ఏమియు చేయలేరని చెప్పబడినది. ప్రస్తుతము వానరులలో రాగలవారు ఎంతమందియని లెక్క వేసిన నలుగురే యున్నారని నిరాశతో హనుమ చేసిన ఆలోచన కవి తెలుపుచున్నాడు.

రామాయణ శిరోమణి .- అంగదుడు మున్నగు నలుగురు మాత్రమే రాగలరు. కనుక రాక్షసులతో యుద్ధము అసంభవమని సూచించు చున్నాడు.

తాత్పర్యము .- మహాబలవంతులైన మా వానరులలో వాలి పుత్రుడైన అంగదుడు, నీలుడు, మహారాజు సుగ్రీవుడును, నేనును ఈ నలుగురము మాత్రమే ఈ లంకను చేరుకోగలము.

శ్లో॥ యావజ్జానామి వైదేహీం యది జీవతి వా న వా,
తత్రైవ చింతయిష్యామి దృష్ట్వా తాం జనకాత్మజామ్ 31

పదచ్ఛేదము:- యావత్- జానామి- వైదేహీం- యది- జీవతి- వా- న- వా- తత్ర- ఏవ -చింతయిష్యామి- దృష్ట్వా- తాం- జనకాత్మజామ్.

అన్వయక్రమము .- యదిజీవతివా, నవా- ఇతి - వైదేహీం జానామియావత్. తాం జనకాత్మజామ్,దృష్ట్వా,తత్రైవ, చింతయిష్యామి.

ప్రతిపదార్థము — యదిజీవతివా = జీవించియున్నదా లేదా లేక జీవముతో లేదా, ఇతి = అని, వైదేహీం=జానకినిగూర్చి, జానామి యావత్ = ముందు తెలుసుకొందును. తాం జనకాత్మజామ్ = ఆ సీతను దృష్ట్వా=కనులతోచూచి, తత్రఏవ=అచ్చటనే చింతయిష్యామి=(రక్షణ విషయము) నాలోచించెదను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

మహేశ్వర తీర్థులు – వైదేహీం నజానామి యావత్=జానకి బ్రతికియున్న సంగతిగాని లేనిసంగతిగాని నాకు తెలియుటగదా ;

తాత్పర్యము – జానకిమ్మ జీవముతో నున్నదో లేదో నేను ముందు తెలుసుకొందును. ఆమెను కనులార చూచినపిమ్మటనే రక్షణోపాయ మును గూర్చి ఆలోచించెదను.

శ్లో॥ తత స్స చింతయామాస ముహూర్తం కపికుంజరః
గిరిశృంగే స్థిత స్తస్మిన్ రామ స్యాభ్యుదయే రతః. 32

పదచ్ఛేదము — తతః- సః- చింతయామాస- ముహూర్తం- కపికుంజరః ; గిరిశృంగే- స్థితః- తస్మిన్- రామస్య- అభ్యుదయే-రతః.

అన్వయక్రమము :- తతః, తస్మిన్ గిరిశృంగేస్థితః, రామస్య అభ్యుదయేరతః సః కపికుంజరః ముహూర్తం చింతయామాస.

ప్రతిపదార్థము :- తతః=పిమ్మట, రామస్య అభ్యుదయే రతః=రాముని కార్యమునందు నిమగ్నుడై నట్టి, సః కపికుంజరః = వానర శ్రేష్ఠుడైన యా హనుమంతుడు; తస్మిన్ గిరిశృంగేస్థితః = ఆ పర్వతశిఖ రమునందు నిలచినవాడై, ముహూర్తం చింతయామాస = రెండు క్షణ ముల కాలము ఆలోచించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

త్రిలకము :— రామస్య అభ్యుదయమ్ = రాముని అభ్యుదయ రూపమైన సీతాన్వేషణోపాయమని అర్థము.

తాత్పర్యము — రామకార్యనిరతుడైన యా హనుమంతు డప్పుడా పర్వతశిఖరమున ఒక ముహూర్తకాలము నిలువబడి ఇట్లు చింతించెను.

శ్లో॥ అనేన రూపేణ మయా న శక్యా రక్షసాం పురీ,
ప్రవేష్టుం రాక్షసై ర్గుప్తా క్రూరై ర్బల సమన్వితైః. 33

పదచ్ఛేదము— అనేన- రూపేణ- మయా- న- శక్యా రక్షసాం-పురీ- ప్రవేష్టుం-రాక్షసైః- గుప్తా- క్రూరైః- బలసమన్వితైః.

అన్వయక్రమము :— క్రూరైః, బలసమన్వితైః, రాక్షసైః, గుప్తా, రక్షసాం, పురీ అనేనరూపేణ, మయా, ప్రవేష్టుం, న శక్యా.

ప్రతిపదార్థము :— క్రూరైః=క్రూరులును, బలసమన్వితైః= (బహువిధ) బలములు కల్గియున్నవారును అగు, రాక్షసైః = దానవులచే, గుప్తా = రక్షింపబడుచున్నట్టి, రక్షసాంపురీ = లంకానగరము, అనేన రూపేణ = ప్రస్తుతరూపముతోడనే, మయా=నాచేత, ప్రవేష్టుం న శక్యా= ప్రవేశించుటకు శక్యముగాదు.

తాత్పర్యము — క్రూరులును, బహువిధములగు, బలముగల వారును, అగు రాక్షసులు, ఈ లంకను అప్రమత్తులై కాచుచున్నారు. నే నీ రూపముతోడనే ఇందు ప్రవేశించుట సాధ్యముగాదు.

శ్లో॥ ఉగ్రౌజసో మహావీర్యా బలవంతశ్చ రాక్షసాః
వంచనీయా మయా సర్వే జానకీం పరిమార్గతా. 34

పదచ్ఛేదము :- ఉగ్రౌజసః- మహావీర్యాః- బలవంతః- చ- రాక్షసాః । వంచనీయాః- మయా- సర్వే- జానకీం- పరిమార్గతా.

అన్వయక్రమము - రాక్షసాః ఉగ్రౌజసః, మహావీర్యాః బలవంతశ్చ, జానకీం పరిమార్గతా, మయా (తే) సర్వే, వంచనీయాః

ప్రతిపదార్థము .- రాక్షసాః = ఈ రక్కసులు, ఉగ్రౌజసః = తీవ్రమైన ప్రతాపముగలవారు, మహావీర్యాః = మహాపరాక్రమము గలవారును, బలవంతశ్చ = మహాబలాఢ్యులును, జానకీంపరిమార్గతా = సీతాదేవిని అన్వేషించుచున్నట్టి, మయా = నాచేత, (తే) సర్వే = వారందరును, వంచనీయాః = వంచింపవలసినవారు.

తాత్పర్యము - ఈ దానవులు మహోగ్రమైన తేజోదర్పములు గలవారును, బలపరాక్రమ సంపన్నులునుగదా. సీతాదేవిని అన్వేషించుటకు ఉద్యుక్తుడనైన నేను వీరినందరిని వంచింపవలసినదే.

శ్లో॥ లక్ష్యాలక్ష్యేణ రూపేణ రాత్రౌ లంకాపురీమయా
ప్రవేష్టుం ప్రాప్తకాలం మే కృత్యంసాధయితుం మహత్.

పదచ్ఛేదము - లక్ష్యాలక్ష్యేణ- రూపేణ- రాత్రౌ-లంకాపురీ- మయా- ప్రవేష్టుం- ప్రాప్తకాలం- మే- కృత్యం- సాధయితుం-మహత్

అన్వయక్రమము - మే, మహత్కృత్యం, సాధయితుం, లక్ష్యాలక్ష్యేణ రూపేణ, రాత్రౌ, మయా, లంకాపురీ- ప్రవేష్టుం, ప్రాప్తకాలం.

ప్రతిపదార్థము - మే = నాయొక్క, మహత్కృత్యం = గొప్పదైన కర్తవ్యమును, సాధయితుం = సాధించుటకుగాను, లక్ష్యాలక్ష్యేణ =

కనబడినను కనబడనట్టి, రూపేణ=రూపముతోడ, రాత్రౌ = రాత్రియందే, మయా = నాచేత, లంకాపురీ=లంకానగరము, ప్రవేష్టుంప్రాప్తకాలం = ప్రవేశించుటకుచితము.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- లక్ష్యాలక్ష్యేణ = కనబడురూపమైన, రక్కసులచే పరిమాదము వాటిల్లును. కనబడని రూపమైన లంక అంతయును చూచుట కష్టమగునుగదా।

తాత్పర్యము-: రక్కసులకు కనుపించునంత పెద్దశరీరము గాకుండగా। లంక అంతయును తిరుగుటకు శక్యమైనట్టి సామాన్యరూపమును ధరించి, రాత్రిసమయమున లంకలో ప్రవేశించి, నా కర్తవ్యమును సాధించుట ఉచితమైయుండును

శ్లో॥ తాం పురీం తాదృశీం దృష్ట్వా దురాధర్షాం సురాసురైః
హనుమాన్ చింతయామాస వినిశ్చిత్య ముహుర్ముహుః

పదచ్ఛేదము - తాం- పురీం- తాదృశీం- దృష్ట్వా- దురాధర్షాం- సురాసురైః హనుమాన్- చింతయామాస- వినిశ్చిత్య- ముహుః- ముహుః

అన్వయక్రమము :- సురాసురైః, దురాధర్షాం, తాదృశీం తాంపురీం, దృష్ట్వా, హనుమాన్, ముహుఃముహుః, వినిశ్చిత్య, చింతయామాస.

ప్రతిపదార్థము :- సురాసురైః = దేవదానవులచే, దురాధర్షాం = ఎదిరింప శక్యముగాని, తాదృశీంతాంపురీం = అంటి (వైభవముగల)

ఆ నగరమును, దృష్ట్వా = చూచి, హనుమాన్ = హనుమంతుడు, వినిశ్చిత్య = నిర్ణయముచేసుకొని, ముహుఃముహుః చింతయామాస = మరల మరల ఆలోచింపసాగెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామానుజీయము :— వినిశ్చిత్యముహుర్ముహుః—అనుటచే, సముద్రలంఘనముకంటెనుగూడ, లంకాప్రవేశమే దుష్కరమని, కవి సూచించు చున్నాడు.

బొంబాయిప్రతి = వినిశ్చిత్యకు బదులుగా, 'వినిశ్వస్య' అని యున్నది. అనగా, పెద్ద నిట్టూర్పు విడచి అని అర్థము. వ్యాఖ్యాన, చంద్రికలు విషయమున గూడ అట్లే గలదు.

తాత్పర్యము .— దేవదానవులుగూడ, కన్నెత్తిచూడ శక్యము గాని ఆ లంకానగరమును గాంచి తన కర్తవ్యమునుగూర్చి నిశ్చయించుకొన్న వాడైనను, హనుమంతుడిట్లు మరల మరల ఆలోచింపసాగెను.

శ్లో॥ కేనోపాయేన పశ్యేయం మైథిలీం జనకాత్మజామ్
అదృష్టో రాక్షసేంద్రేణ రావణేన దురాత్మనా. 37

పదచ్ఛేదము :— కేన- ఉపాయేన - పశ్యేయం - మైథిలీం - జనకాత్మజాం। అదృష్టః- రాక్షసేంద్రేణ- రావణేన- దురాత్మనా.

అన్వయక్రమము :— దురాత్మనా, రాక్షసేంద్రేణ రావణేన, అదృష్టః, జనకాత్మజాం, మైథిలీం, కేనోపాయేన, పశ్యేయం?

ప్రతిపదార్థము .— దురాత్మనా = దుర్మార్గుడైన, రాక్షసేంద్రేణ రావణేన = రాక్షసరాజయిన రావణునిచే, అదృష్టః = చూడబడనివాడనై,

ఆః రాజ్ఞీం మైథిలీం జనకరాజు పుత్రికయైన సీతాదేవిని, కేనోపాయేన = ఎటువంటి ఉపాయముచే, పశ్యేయం = చూడగలుగుదును?

తాత్పర్యము — దుర్మార్గుడైన రావణుని కంటబడకుండ జానకిని కనుగొనుటకు నాకు ఏమి యుపాయమున్నది

శ్లో॥ న వినశ్యేత్కథం కార్యం రామస్య విదితాత్మనః
ఏకామేకశ్చ పశ్యేయం రహితే, జనకాత్మజామ్. 38

పదచ్ఛేదము — న- వినశ్యేత్- కథం- కార్యం- రామస్య- విదితాత్మనః। ఏకాం- ఏకః- చ- పశ్యేయం- రహితే- జనకాత్మజామ్.

అన్వయక్రమము — విదితాత్మనః రామస్యకార్యంకథం న వినశ్యేత్?, జనకాత్మజాం రహితే, ఏకాం, ఏకః, కథంపశ్యేయం?

ప్రతిపదార్థము - విదితాత్మనః = మహాత్ముడైన, రామస్య = శ్రీరామునియొక్క, కార్యం = కృత్యము, కథంనవినశ్యేత్ = చెడిపోకుండగ ఎట్లుండగలదు, రహితే = ఏకాంతప్రదేశమునందు, జనకాత్మజాం = జానకీదేవిని, ఏకాం = ఒంటరిగనుండగా, ఏకః = నేనొక్కడను, కథం పశ్యేయం = ఎట్లుగా చూడగల్గుదును.

తాత్పర్యము — మహాత్ముడైన శ్రీరాముని కార్యమునకు భంగము కలుగకుండ ఎట్లు నెరవేరును? ఒంటరిగానున్న జనకిని ఇతరు లెరుగకుండగా, నేనొక్కడనే ఎట్లు చూడగల్గుదును?

శ్లో॥ భూతాశ్చార్థా విపద్యంతే దేశకాల విరోధితాః,
విక్లబం దూత మాసాద్య తమః సూర్యోదయే యథా. 39

పదచ్ఛేదము :- భూతాః- చ- అర్థాః- విపద్యన్తే - దేశకాల విరోధితాః। విక్లబం-దూతం-ఆసాద్య-తమః-సూర్యోదయే-యథా॥

అన్వయక్రమము :- మూఢాః అర్థాశ్చ, విక్లబందూతం ఆసాద్య, దేశకాల విరోధితాః, సూర్యోదయే తమః యథా విపద్యంతే.

ప్రతిపదార్థము – మూఢాః అర్థాశ్చ=పూర్వము నెఱవేరినట్టి కార్యములుగూడ, విక్లబందూతం ఆసాద్య=వివేకహీనుడైన దూతను చేరి, దేశకాలవిరోధితాః=దేశమునకు, కాలమునకును విరుద్ధముగా జరుపబడినవై, సూర్యోదయేతమః యథా = సూర్యోదయమునందు చీకటివలె, విపద్యంతే=చెడిపోవుచుండును.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- మూఢాః అర్థాశ్చ=ఉచితమైన ఉపాయముచే నెఱవేరినట్టి విషయములుగూడను.

తాత్పర్యము :- యుక్తాయుక్త వివేకములేనిదూత కార్యమును చేయబూనుకొన్నచో, పూర్వము చక్కగా నెరవేరిన కార్యములుగూడ దేశకాలవిరోధమునకులోనై సూర్యోదయసమయమున చీకటులు నశించిపోవునట్లుగనే చెడిపోవును.

శ్లో॥ అర్థా నర్థాంతరే బుద్ధి ర్నిశ్చితాపి న శోభతే ।
ఘాతయంతిహి కార్యాణి దూతాః పండితమానినః 40

పదచ్ఛేదము .- అర్థానర్థాంతరే-బుద్ధిఃనిశ్చితా-అపి-న-శోభతే-ఘాతయంతి- హి- కార్యాణి- దూతాః - పండిత మానినః.

అన్వయక్రమము .- అర్థానర్థాంతరే, బుద్ధిః, నిశ్చితాఅపి, న శోభతే; పండితమానినః, దూతాః, కార్యాణి. ఘాతయంతిహి.

ప్రతిపదార్థము – అర్థా నర్థాంతరే=కర్తవ్యాకర్తవ్య విమర్శ యందు, నిశ్చితా = మంత్రులచే నిర్ణయింపబడినదైన, బుద్ధిః అపి=ఆలోచనము గూడ, నరోఘదే - (అవివేకియైన మాటవలన) రాణించదు. పండితమానినః - తాము విజ్ఞుల మనుకొనునట్టి, దూతాః = దూతలు, కార్యాణి= (నెరవేరుచున్నట్టి) కార్యములను (గూడ,) ఘాతయంతిహి=పాడుచేయుదురు గదా!

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము –నిశ్చితా అపి=రాజుచేతను, మంత్రులచేతను, చక్కగా నిశ్చయింపబడినదైనప్పటికిని.

మహేశ్వరతీర్థులు – దూతల దోషమువలననే తరచుగా రాజులకు, కార్యహాని యగుచుండునని సూచింపబడినది.

తాత్పర్యము –పండితమ్మన్యులై, అహంకారులతో ప్రవర్తించు దూతలు ప్రభువుల కార్యములను భగ్నమొనర్చుచుందురు. రాజుచేతను మంత్రులచేతను చక్కగా నిర్ణయింపబడిన ఆలోచనలుగూడ అట్టి దూతలవలన నిష్ప్రయోజనములే యగుచుండును.

శ్లో॥ న వినశ్యేత్ కథం కార్యం వైక్లబ్యం న కథం భవేత్,
లంఘనంచ సముద్రస్య కథంను న వృథాభవేత్. 41

పదచ్ఛేదము :– న- వినశ్యేత్- కథం- కార్యం-వైక్లబ్యం న- కథం- భవేత్ । లంఘనం- చ- సముద్రస్య- కథం- ను- న-భవేత్ వృథా॥

అన్వయక్రమము :– కార్యం కథం న వినశ్యేత్?, వైక్లబ్యం కథం, న భవేత్? సముద్రస్య లంఘనంచ కథంను వృథానభవేత్?

ప్రతిపదార్థము – కార్యం = (ప్రారంభించిన) పని, కథం న వినశ్యేత్=ఎట్లు చెడకుండగ నుండును ? వైక్లబ్యం కథం న భవేత్=ఎట్లుగా వివేకహీనత పొటిల్లకుండును ? సముద్రస్య లంఘనం చ=(సముద్రమును) లంఘించుట గూడ, కథంను=ఏరీతిగా, వృథా న భవేత్=నిష్ప్రయోజనము గాకుండును ?

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – వైక్లబ్యం=బుద్ధిహీనత

తాత్పర్యము – తనకును, రాఘవునకును కార్యమెట్లు చెడిపోవకుండునోగదా ? అవివేకమునకు లోనుగాకుండ ఎట్లు కార్యము సాధింతునోగదా ? ఇంతవరకు సాధించిన సముద్రలంఘన ఘనకార్యము నిష్ప్రయోజనము గాకుండగా సఫలమగుట ఎట్లోగదా !

శ్లో॥ మయి దృష్టేతు రక్షోభీ రామస్య విదితాత్మనః,
భవేద్వ్యర్థమిదం కార్యం రావణానర్థ మిచ్ఛతః 42

పదచ్ఛేదము :- మయి- దృష్టే- తు- రక్షోభిః- రామస్య- విదితాత్మనః- భవేత్- వ్యర్థం- ఇదం- కార్యం- రావణానర్థం- ఇచ్ఛతః.

అన్వయక్రమము :- మయి రక్షోభిః దృష్టేతు రావణానర్థం ఇచ్ఛతః, విదితాత్మనః, రామస్య ఇదం కార్యం వ్యర్థం భవేత్.

ప్రతిపదార్థము .- మయి=నేను, రక్షోభిః దృష్టేతు=రాక్షసులచే చూడబడినంతనే, రావణానర్థం ఇచ్ఛతః = రావణుని నాశనమును గోరుచున్నట్టి, విదితాత్మనః రామస్య=మహాత్ముడైన రామునియొక్క, ఇదం కార్యం=ఈ (తలపెట్టిన)పని (సీతాన్వేషణము), వ్యర్థం భవేత్=నిష్ఫలమై పోవును.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి - రామదూతయైన తనను జూచి రాక్షసులు పట్టి ఇంకిసు అతిరహస్యమైన ప్రదేశమున దాచివేయుదురని భావము.

గోవిందరాజీయము :- ప్రస్తుతసమయ మపరాహ్ణము గనుక, వారి కంటబడుట తథ్యమని హనుమయొక్క వితర్కము.

తాత్పర్యము.- నన్ను రాక్షసులు చూచినయెడల రావణ వధను బూనినట్టి శ్రీరామచంద్రుని కార్యమంతయును వ్యర్థమైపోవునుగదా!

శ్లో॥ నహిశక్యం క్వచి త్స్థాతు మవిజ్ఞాతేన రాక్షసైః,
అపి రాక్షసరూపేణ కిము తాన్యేన కేనచిత్. 43

పదచ్ఛేదము - న- హి- శక్యం- క్వ- చిత్- స్థాతుం- అవిజ్ఞాతేన- రాక్షసైః। అపి- రాక్షసరూపేణ, కిం- ఉత- అన్యేన- కేన- చిత్.

అన్వయక్రమము :- రాక్షసైః అవిజ్ఞాతేన క్వచిత్ స్థాతుం నహిశక్యం; రాక్షసరూపేణాపి (న శక్యం); అన్యేన? కేనచిత్ (రూపేణ) కిం ఉత.

ప్రతిపదార్థము - రాక్షసైః అవిజ్ఞాతేన- రాక్షసులచేత తెలియబడకుండ, క్వచిత్ స్థాతుం=ఎచ్చటను నిలుచుటకు (గూడ) నహి శక్యం= సాధ్యముగాదు, రాక్షసరూపేణాపి (నశక్యం) = రాక్షసరూపముతోనైనను, అసాధ్యమే, కేన చిత్ అన్యేన (రూపేణ) కిముత=ఏదేని ఇతరరూపముతో (నేను నిలచినచో) ఇక చెప్పవలసి నదేమున్నది.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి :- రాక్షసులు లంకనిండ అంతగా వ్యాపించియున్నారనియు, వారలతినై పుణ్యము గిలవాలనియు, చెల్లప్రియగు చున్నది.

తాత్పర్యము - రాక్షసులకు తెలియకుండ ఈ లంకలో ఏచ్చు అను నిలుపబడుటకుగూడ సాధ్యముగాదు. రాక్షసులాపటుధరించినను, వీరిని వంచించుట సాధ్యముగాదు. ఇతర మాపములతో నున్నదో ఇంక చెప్పవలసినదేమున్నది.

శ్లో॥ వాయు రప్యత్ర నాజ్ఞాత శ్చరేదితి మతి ర్మమ,
నహ్య స్త్యవిదితం కించి ద్రాక్షసానాం బలీయసామ్. 44

పదచ్ఛేదము :- వాయుః- అపి- అత్ర- న- అజ్ఞాతః-చరేత్- ఇతి- మతిః- మమ । న హి- అస్తి- అవిదితం- కిం- చిత్- రాక్షసానాం- బలీయసామ్.

అన్వయక్రమము :- అత్ర వాయుః అపి, అజ్ఞాతః, న చరేత్, ఇతి, మమ మతి , బలీయసాం రాక్షసానాం, అవిదితం నహి కించి దస్తి.

ప్రతిపదార్థము :- అత్ర=ఈ లంకయందు, వాయుః అపి=గాలి కూడా, అజ్ఞాతః=(రాక్షసులకు)తెలియబడనిదై, న చరేత్=వర్తింపజాలదు. ఇతి=అని,మమమతిః=నా యభిప్రాయము, బలీయసాం రాక్షసానాం=అమిం బలశాలురైన రాక్షసులకు, అవిదితం=తెలియబడనట్టిది, నహి కించిదస్తి= కొంచెమైనాడా లేదుగదా !

తాత్పర్యము - ఈ లంకలో రాక్షసులకు తెలియకుండ గాలి

కూడా చరించుట సాధ్యముగాదని నా అభిప్రాయము. బలవంతులగు ఈ రాక్షసులకు తెలియకయుండు విషయమేమియును లేదు.

శ్లో॥ ఇహాహం యది తిష్ఠామి స్వేన రూపేణ సంవృతః,
వినాశ ముపయాస్యామి భర్తు రర్థశ్చ హీయతే. 45

పదచ్ఛేదము – ఇహ– అహం– యది– తిష్ఠామి– స్వేన– రూపేణ– సంవృతః । వినాశం– ఉపయాస్యామి– భర్తుః– అర్థః– చ– హీయతే.

అన్వయక్రమము :– అహం, ఇహ స్వేన రూపేణ, సంవృతః తిష్ఠామి యది, వినాశం ఉపయాస్యామి; భర్తుః అర్థశ్చ హీయతే.

ప్రతిపదార్థము :– అహం=నేను, ఇహ=ఇచ్చట, స్వేన రూపేణ=నిజరూపముతో, సంవృతః=దాగియున్నవాడనై, తిష్ఠామియది=ఉన్నయెడల, వినాశం ఉపయాస్యామి = వినాశము నొందెదను. భర్తుః అర్థశ్చ=స్వామికార్యముగూడ, హీయతే=భగ్నమగును.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :– ఇహ=ఈప్రదేశమున, ఈ పగటిభాగమునందు.

తాత్పర్యము – నేను, నా రూపముతోడనే, ఈసమయమున ఇచ్చట నుంటినేని, తప్పక వినాశము నొందుదును. మఱియు నా ప్రభువు కార్యముగూడ భగ్నమగును.

శ్లో॥ తదహం స్వేన రూపేణ రజన్యాం హ్రస్వతాం గతః
లంకా మభిపతిష్యామి రాఘవ స్యార్థసిద్ధయే. 46

పదచ్ఛేదము .- తత్- అహం- స్వేన-రూపేణ-రజన్యాం-హ్రస్వతాం- గతః । లంకాం- అధిపతిష్యామి- రాఘవస్య- అర్థసిద్ధయే.

అన్వయక్రమము :- తత్ అహం రజన్యాం స్వేనరూపేణ హ్రస్వతాం గతః (సన్) రాఘవస్య అర్థసిద్ధయే లంకాం అధిపతిష్యామి.

ప్రతిపదార్థము .- తత్= ఆ కారణముచేత, అహం = నేను, రజన్యాం=రాత్రియందు, స్వేనరూపేణ=నా వానరరూపముతోడనే, హ్రస్వతాం గతః,(సన్) = చిన్నరూపమును ధరించినవాడనై రాఘవస్య అర్థసిద్ధయే=శ్రీరామునికార్యము నెరవేరుటకై, లంకాంఅధిపతిష్యామి=లంకను ప్రవేశించెదను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి – లంకాం అధిపతిష్యామి=వాయువు కంటెనుగూడ తన సామర్థ్యము అధికమను విశ్వాసముతోడనే లంకలో ప్రవేశించెదను అని నిశ్చయముగా చెప్పెను అని భావము.

తాత్పర్యము .- అందుచేత, ఈ రాత్రిసమయమునందు చిన్నదైన వానరరూపమును ధరించి శ్రీరాముని కార్యమును సాధించుటకై లంకలో ప్రవేశించెదను.

శ్లో॥ రావణస్య పురీం రాత్రౌ ప్రవిశ్య సుదురాసదామ్
విచిన్వన్ భవనం సర్వం ద్రక్ష్యామి జనకాత్మజామ్. 47

పదచ్ఛేదము.- రావణస్య- పురీం- రాత్రౌ - ప్రవిశ్య- సుదురాసదాం । విచిన్వన్- భవనం-సర్వం - ద్రక్ష్యామి- జనకాత్మజా.

అన్వయక్రమము .- రావణస్య సుదురాసదాం పురీం, రాత్రౌ ప్రవిశ్య, సర్వం భవనం విచిన్వన్, జనకాత్మజాం ద్రక్ష్యామి.

ప్రతిపదార్థము :- సుమరానదాం = పరులు ప్రవేశించుటకు శక్యముగానట్టి, రావణస్య పురీం = రావణుని సగిసపైన లంకను, రాత్రౌ ప్రవిశ్య = రాత్రిసమయమునందే ప్రవేశించి, సర్వం భవనం విచిన్వన్ = (అందరి)సమస్త భవనములను అన్వేషించుచు, జనకాత్మజాం ద్రక్ష్యామి = జానకిని కనుగొనెదను.

తాత్పర్యము :- ఇతరులెవ్వరును ప్రవేశింపలేనట్టి, రావణుని నగరమును, నేను రాత్రికాలమున ప్రవేశించి, అందరిసౌధములను వెదకి జానకిని దర్శించెదను.

శ్లో॥ ఇతి సంచింత్య హనుమాన్ సూర్యస్యాస్తమయం కపిః
ఆచకాంక్షే తదా వీరో వైదేహ్యా దర్శనోత్సుకః 48

పదచ్ఛేదము :- ఇతి- సంచింత్య- హనుమాన్- సూర్యస్య- అస్తమయం- కపిః। ఆచకాంక్షే- తదా- వీరః-వైదేహ్యాః-దర్శనోత్సుకః॥-

అన్వయక్రమము - ఇతి సంచింత్య, వీరః, కపిః, హనుమాన్ వైదేహ్యాః దర్శనోత్సుకః(సన్)తదా సూర్యస్య అస్తమయం ఆచకాంక్షే-

ప్రతిపదార్థము :- ఇతి = ఈవిధముగా, సంచింత్య = చక్కగా ఆలోచించి, వీరః = మహావీరుడైన, కపిః హనుమాన్ = కపిశ్రేష్ఠుడగు హనుమంతుడు, వైదేహ్యాః దర్శనోత్సుకః (సన్) = సీతాదేవి దర్శనమునకై ఔత్సుక్యముగలవాడై, తదా = ఆ సమయమున, సూర్యస్య అస్తమయం = సూర్యాస్తమయమును, ఆచకాంక్షే = కోరుచుండెను.

తాత్పర్యము :- హనుమంతుడిట్లు ఆలోచించి, సీతాసందర్శనోత్సుకుడై, సూర్యాస్తమయముకొఱకై ఎదురుచూచుచుండెను.

శ్లో॥ సూర్యేచాస్తం గతే రాత్రౌ దేహం సంక్షిప్య మారుతిః
పృషదంశకమాత్రస్సన్ బభూవాద్భుత దర్శనః. 49

పదచ్ఛేదము - సూర్యే- చ- అస్తంగతే- రాత్రౌ- దేహం- సంక్షిప్య-మారుతిః పృషదంశకమాత్రః-(సన్)బభూవ-అద్భుతదర్శనః.

అన్వయక్రమము - సూర్యే అస్తంగతే, మారుతిః, రాత్రౌ దేహం సంక్షిప్య, పృషదంశకమాత్రః (సన్) అద్భుతదర్శనః, బభూవ.

ప్రతిపదార్థము - సూర్యే అస్తంగతే=సూర్యుడస్తమింపగా, మారుతిః = హనుమంతుడు, రాత్రౌ=ఆ రాత్రిసమయమునందు, దేహం సంక్షిప్య = శరీరమును సంకోచింపజేసి, పృషదంశకమాత్రః (సన్) = మార్జాలపరిమాణము గలవాడై, అద్భుతదర్శనః = అద్భుతదర్శనముగలవాడు, బభూవ=అయ్యెను.

శ్రీభాష్యంఅప్పలాచార్యస్వామి :- మార్జాలముతో పోలికయును, అద్భుతదర్శను డనుటయును, రాత్రిసమయమునందు వెదకుచు సంచరించుటకుగల శక్తిని సూచించుచున్నది.

తాత్పర్యము - సూర్యుడస్తమింపగనే, హనుమంతుడు ఆ నిశాసమయమున, తన శరీరమును సూక్ష్మముగానొనర్చి, మార్జాలమంతటి రూపముగలవాడై, అద్భుతదృష్టిగలవాడై కానవచ్చుచుండెను.

శ్లో॥ ప్రదోషకాలే హనుమాన్ తూర్ణముత్ప్లుత్య వీర్యవాన్
ప్రవివేశ పురీం రమ్యాం సువిభక్త మహాపథామ్. 50

పదచ్ఛేదము :- ప్రదోషకాలే-హనుమాన్-తూర్ణం-ఉత్ప్లుత్య-వీర్యవాన్ । ప్రవివేశ- పురీం- రమ్యాం-సువిభక్తమహాపథామ్.

అన్వయక్రమము :- వీర్యవాన్, హనుమాన్, ప్రదోషకాలే, తూర్ణం ఉత్ప్లుత్య, సువిభక్తమహాపథాం, రమ్యాం, పురీం, ప్రవివేశ.

ప్రతిపదార్థము - వీర్యవాన్ హనుమాన్ = పరాక్రమశాలియైన హనుమ, ప్రదోషకాలే = సాయంసమయమున, తూర్ణం ఉత్ప్లుత్య = శీఘ్రముగా లంఘించి, సువిభక్తమహాపథాం = చక్రముగా తీర్చిదిద్దబడియున్న మార్గములు గలిగియున్నట్టి, రమ్యాం పురీం = సుందరమైన ఆ లంకానగరమును, ప్రవివేశ = ప్రవేశించెను (ప్రవేశింప నుద్యమించెను)

తాత్పర్యము:- మహావీరుడైన హనుమంతుడు ప్రదోషకాలము నందు చక్రముగా తీర్చిదిద్దబడిన రాజమార్గములుగల, సుందరమైన లంకానగరమున ప్రవేశింప ముందునకు లంఘించెను.

శ్లో॥ ప్రాసాదమాలావితతాం స్తంభైః కాంచనరాజతైః
శాతకుంభ మయై ర్జాలైః గంధర్వనగరోపమామ్. 51

పదచ్ఛేదము - ప్రాసాదమాలావితతాం- స్తంభైః- కాంచన రాజతైః - శాతకుంభమయైః- గంధర్వనగరోపమైః॥

అన్వయక్రమము :- కాంచనరాజతైః స్తంభైః, శాతకుంభ మయైః జాలైః ప్రాసాదమాలావితతాం, గంధర్వనగరోపమామ్. (మహాపురీం సః దదర్శ)

ప్రతిపదార్థము :- కాంచనరాజతైః = సువర్ణమయమైనట్టియు, రజతమయమైనట్టివియును, స్తంభైః - స్తంభములతోడను. శాతకుంభమయైః జాలైః = బంగారు కిటికీలతోడను (కూడియున్న), ప్రాసాదమాలావితతాం = ఉన్నత సౌధముల వరుసలతో నిండియున్నట్టిదై, గంధర్వ నగరోపమం = గంధర్వనగరమును పోలియున్నట్టి (తాం మహాపురీం దదర్శ = ఆ లంకా నగరమును హనుమ దర్శించెను).

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము :- గంధర్వనగరము అనగా నానారత్నమయగోపుర ప్రాసాదాదియుక్త నగరముపలె మెరయుచుండు ఆకాశ చిత్రము. అనగా మహాశ్చర్యకరమైనదని భావము.

[శ్లో॥ అనేక రత్నాకృతిభి ర్విరాజితే పురం పతాకా ధ్వజతోరణా
న్వితమ్
యదా, తదా హస్తి మనుష్యవాజినాం పిబత్యసృగ్భూరి
రణేవసుంధరా॥

తాత్పర్యము - ఎప్పుడైతే రత్నములతో మెరయు పతాకాధ్వజ తోరణాన్వితమైనపురము ఆకాశమున ప్రకాశించునో, అప్పుడా రణరంగమునందు భూదేవి ఏనుగులయొక్కయు, గుఱ్ఱములయొక్కయు మనుష్యులయొక్కయు, అమితమైన రక్తమును పానముచేయును. అద్దాన లంకకు అనతికాలములో ఆస్థితి కలుగబోవుచున్నదని కవిచే ఈ యుపమాన మీయబడినది.)

తాత్పర్యము :- ఆ నగరమునందలి సౌధములు, కనకరజత మయములైన స్తంభములతోడను, సువర్ణగవాక్షములతోడను, ప్రకాశించుచు, వరుసలు వరుసలుగానుండి ఆ నగరము గంధర్వనగరమువలెనే అత్యాశ్చర్యకరమైనదిగా కనుపట్టుచుండెను.

శ్లో॥ సప్తభౌమాష్టభౌమైశ్చ సందదర్శ మహాపురీమ్,
తలైస్స్ఫాటిక సంకీర్ణైః కార్తస్వరవిభూషితైః. 53

పదచ్ఛేదము - సప్తభౌమాష్టభౌమైః- చ- సందదర్శ- మహాపురీం- తలైః- స్ఫాటిక సంకీర్ణైః, కార్తస్వరవిభూషితైః.

అన్వయక్రమము :- సప్తభౌమాష్టభౌమైః చ స్ఫాటికైః సంకీర్ణైః, కార్తస్వర విభూషితైః, తలైః (విరాజమానాం) మహాపురీం సందదర్శ.

ప్రతిపదార్థము :- సప్తభౌమాష్టభౌమైః=ఏడు అంతస్తులతోను ఎనిమిది అంతస్తులతోను కూడిన స్ఫాటిక సంకీర్ణైః=స్ఫటిక శిలలతో గూడిన, కార్తస్వర విభూషితైః = సువర్ణ అలంకారములచే నిండినట్టి, తలైః = ప్రదేశములతోడను, విరాజమానాం=ప్రకాశించుచున్న, మహాపురీం=లంకా నగరమును=సందదర్శ=చూచెను.

బొంబాయి ముద్రణము- తలైః కి బదులుగా స్థలైః.

తాత్పర్యము - ఆ మహానగరమునందు ఏడేసియును, ఎనిమిదేసియును అంతస్తులుగల మేడలుండెను. అందలి నేలలు, గోడలు స్ఫటిక మణులతోడను, బంగారముతోడను నిర్మింపబడి అతిమనోహరముగా వెలయుచుండెను.

శ్లో॥ వైడూర్యమణి చిత్రైశ్చ ముక్తాజాల విభూషితైః,
తలైశ్శుశుభిరే తాని భవనాన్యత్ర రక్షసామ్. 53

పదచ్ఛేదము :- వైడూర్యమణి చిత్రైః- చ-ముక్తాజాల విభూషితైః- తలైః- శుశుభిరే- తాని- భవనాని- అత్ర- రక్షసామ్ ।

అన్వయక్రమము :- అత్రరక్షసాం తాని భవనాని, వైడూర్యమణి చిత్రైః, ముక్తాజాల విభూషితైః, తలైః శుశుభిరే.

ప్రతిపదార్థము :- అత్ర=ఈ నగరమున, రక్షసాం=రాక్షసుల యొక్క, తాని భవనాని=ఆ భవనములు, వైడూర్యమణిచిత్రైః=వైడూర్య మణులచే చిత్రింపబడినట్టియు, ముక్తాజాల విభూషితైః = ముత్యాలమాలతో,

అలంకరింపబడినట్టివియునగు, లక్షైః = ప్రదేశములచే, శుశుభిరే = శోభిల్లుచుండెను.

బొంబాయి ముద్రణము- తలైఃకి బదులుగా లైస్తైఃయని.

తాత్పర్యము :- ఆ నగరమున రాక్షసులు నివసించు ఆ భవనముల నేలలును, గోడలును అన్నియును, వైడూర్యమణి చిత్రితములై ముత్యాలహారములతో అలంకరింపబడినట్టివై శోభిల్లుచుండెను

శ్లో॥ కాంచనాని చ చిత్రాణి తోరణాని చ రక్షసామ్,
లంకా ముద్ద్యోతయామాసు స్సర్వత స్సమలంకృతామ్. 54

పదచ్ఛేదము :- కాంచనాని- చ- చిత్రాణి- తోరణాని- చ- రక్షసామ్ । లంకామ్-ఉద్ద్యోతయామాసుః- సర్వతః- సమలంకృతామ్.

అన్వయక్రమము:- రక్షసాం, కాంచనా, చిత్రాణిచతోరణాని, సర్వతః సమలంకృతాం, లంకాం, ఉద్ద్యోతయామాసుః

ప్రతిపదార్థము :- రక్షసాం=రాక్షసులయొక్క కాంచనాని = సువర్ణనిర్మితములును, చిత్రాణి=చిత్రమైన శిల్పములతో గూడినవియునగు, తోరణాని = భవనద్వారములు, సర్వతః సమలంకృతాం = అంతటను, చక్కగా అలంకరింపబడినట్టి, లంకాం=లంకానగరమును, ఉద్ద్యోతయామాసుః=మిక్కిలిగా ప్రకాశింపచేసినవి.

తాత్పర్యము :- అంతటను చక్కగా అలంకరింపబడినట్టి, ఆ లంకానగరమును, చిత్రవిచిత్రములైన బంగారు భవనద్వారములు మిక్కిలిగా ప్రకాశింపజేయుచుండెను.

శ్లో॥ అచింత్యా మద్భుతాకారాం దృష్ట్వాలంకాం మహాకపిః
ఆసీ ద్విషణ్ణో హృష్టశ్చ వైదేహ్యా దర్శనోత్సుకః. 55

పదచ్ఛేదము - అచింత్యాం-అద్భుతాకారాం-దృష్ట్వా-లంకాం-మహాకపిః- ఆసీత్-విషణ్ణః- హృష్టః-చ -వైదేహ్యాః - దర్శనోత్సుకః

అన్వయక్రమము -మహాకపిః, వైదేహ్యాః దర్శనోత్సుకః (సన్) అచింత్యాం, అద్భుతాకారాం, లంకాం దృష్ట్వా, విషణ్ణః, హృష్టః చ ఆసీత్.

ప్రతిపదార్థము :- మహాకపిః = ఆ వానరోత్తముడు, వైదేహ్యాః దర్శనోత్సుకః (స.) జానకమ్మను, చూచునట్టి కుతూహలము గలవాడై, అచింత్యాం=ఊహింపరానట్టియు, అద్భుతాకారాం=ఆశ్చర్యకరమైన రూపము గలదియునగు, లంకాం = లంకా నగరమును, దృష్ట్వా =చూచి, విషణ్ణః - విషాదముగలవాడును, హృష్టశ్చ =సంతోషము గలవాడునుకూడా, ఆసీత్ = అయ్యెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము .- అచింత్యాం = (ఆశ్చర్యకరమైన)అశక్యమైనఅన్వేషణ చింత గలగి. అందుచేతనే విషణ్ణుడాయెను.

రామాయణ శిరోమణి .- అచింత్యాం = అద్భుతనిర్మాణము చేత చింతించుటకు శక్యము గానిది. విషణ్ణః = సీతమ్మ వృత్తాంతము లభించక పోవుటచే, హృష్టః = కాన్పించుచున్న శుభ శకునములచే.

గోవిందరాజీయము :- అచింత్యాం = ప్రవేశించుటకు అసాధ్యమైనది అగ్రాననే, అతడు విషణ్ణు డాయెను.

తాత్పర్యము .- సీతా దర్శనోత్సుకుడైన యా హనుమ ఊహాతీతమైనట్టి దాని నిర్మాణమును జూచి అందు ప్రవేశించుట అసాధ్యమని

క్షణకాలము విషణ్ణుడాయెను. మఱియు, ఆ నగరముయొక్క అద్భుత సౌందర్యమును జూచి హర్షము నొందెను.

శ్లో॥ స పాండురోద్విద్ధ విమానా మాలినీం,
మహార్హ జాంబూనదజాల తోరణామ్,
యశస్వినీం రావణ బాహుపాలితాం
క్షపాచరై ర్భీమ బలై స్సమావృతామ్॥ 56

పదచ్ఛేదము — సః — పాండురోద్విద్ధ విమానమాలినీం— మహార్హ జాంబూనద జాలతోరణాం-యశస్వినీం — రావణ బాహుపాలితాం క్షపాచరైః — భీమబలైః — సమావృతాం.

అన్వయక్రమము — సః, పాండురోద్విద్ధ విమాన మాలినీం మహార్హ జాంబూనదజాల తోరణాం-యశస్వినీం, రావణబాహుపాలితాం, భీమబలైః, క్షపాచరైః, సమావృతాం, (లంకాందదర్శ).

ప్రతిపదార్థము :— సః = ఆ హనుమంతుడు,పాండురోద్విద్ధ విమాన మాలినీం = తెల్లనివియును, ఉన్నతమైనవియునగు ప్రాసాదముల వరుస గల్గినట్టియును, మహార్హ జాంబూనద జాలతోరణాం = గొప్పవైన సువర్ణ నిర్మితములైన, గవాక్షములతోను, ద్వారములతోను, కూడిన యశస్వినీం = గొప్ప విఖ్యాతి గల్గినట్టిదియును, రావణ బాహు పాలితాం = రావణుని భుజ బలముచే చక్కగా సంరక్షింప బడుచున్నదియును, భీమ బలైః =భయంకరమైన శక్తి గల, క్షపాచరైః =రాక్షసులచే, సమావృతాం= నిండినది లేక ఆవరింప బడినదియునగు,(లంకాందదర్శ=లంకనుచూచెను. లేదా వివేశ = ప్రవేశించెను).

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- విమాన మాలినీం = ఏడంతస్తుల మేడలుగలది

గోవిందరాజీయము:- విమానపదనగా, దేవతలవాహనమనియు, ఏడంతస్తులుగలమేడయనియు, వైజయంతి నిఘంటువున చెప్పబడెను

తాత్పర్యము :- ఆ నగరమునందు తెల్లనైన ఏడంతస్తుల మేడలు ఎన్నియో పరుసలుదీరి యుండెను వానియందు సువర్ణనిర్మితమైన గవాక్షములును, భవన ద్వారములును, సుందరముగ కానవచ్చుచుండెను. ఇట్టి ఆ లంకానగరము రావణుని భుజ బలముచే సంరక్షింపబడుచు, గొప్ప విఖ్యాతిని పొందియుండెను ఆ నగరమును మహాబలాఢ్యులైన పెక్కుమంది రాక్షసులు చుట్టునుండి కాపాడుచుండిరి.

శ్లో॥ చంద్రోఽపి సాచివ్య మివాస్య కుర్వన్
తారా గణైర్మధ్యగతో విరాజన్॥
జ్యోత్స్నా వితానేన వితత్య లోక
ముత్తిష్ఠతే నైక సహస్ర రశ్మిః॥

పదచ్ఛేదము - చంద్రః - అపి - సాచివ్యం - ఇవ - అస్య - కుర్వన్ - తారాగణైః - మధ్యగతః - విరాజన్ - జ్యోత్స్నావితానేన - వితత్య - లోకం - ఉత్తిష్ఠతే - నైక సహస్ర రశ్మిః.

అన్వయక్రమము - అస్య చంద్రఃఅపి, సాచివ్యం కుర్వన్ ఇవ, మధ్యగతః తారాగణైః, విరాజన్, జ్యోత్స్నావితానేనలోకంవితత్య నైక సహస్ర రశ్మిః (సన్) ఉత్తిష్ఠతే.

ప్రతిపదార్థము — అస్య = ఈ హనుమంతునకు, చంద్రః అపి = (సముద్రుడు మైనాకుడు వలెనే) చంద్రుడు గూడా, సాచివ్యం = సహాయమును, కుర్వన్ ఇవ = చేయుచున్న వాడువలె, మధ్యగతః = ఆకాశమధ్యమందున్న వాడై, జ్యోత్స్నా వితానేన = వెన్నెల సమూహముచే, లోకం వితత్య = లోకమును వ్యాపించి, నైకసహస్రరశ్మిః (సన్) = పెక్కువేల కిరణములు కలవాడై, ఉత్తిష్ఠతే = ఉదయించుచుండెను.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము — ఇచ్చట ప్రదోషసమయమున చంద్రుడుదయించుట అనునది అష్టమినాడే సంభవించును గదా। అప్పుడాతనికి వేలకిరణములు కలిగి యుండుట ఎట్లు సాధ్యమని శంకింపనక్కఱలేదు. శుక్లపక్ష ఏకాదశి దినమున చంద్రుడు చాలవరకును, పూర్ణరూపము తోనే యుండును. మఱియు ఆనాడు ఆకాశమధ్యమునకు సమీపమున ఉదయించుటచే ఆకాశమధ్యగతత్వము కూడ ఉచితమే యగును. అందుచేతనే హనుమ ఆనాడే లంకలో ప్రవేశించెను అని చెప్పవచ్చును. మఱియు చంద్రుడు, ఆరాత్రి అస్తమించిన పిమ్మటనే రావణుడు దీపసహస్రములతో సీతదగ్గరకు వచ్చుట గూడ సరిపడును. ఈ శుక్లద్వాదశిగూడ మార్గశిర మాసమునందే యగును ఫాల్గుణమున సీతాదేవి లంకలో ప్రవేశించినదిమొదలు అప్పటికి పది మాసములగును.

గోవిందరాజీయము — మధ్యగతః = తారాగణ మధ్యగతుడని చెప్పవచ్చును.

రామానుజీయము — మధ్యగతః = తారాగణములలో కూడిన చంద్రుడుదయించెనని చెప్పుట యుక్తము.

తాత్పర్యము-: చంద్రుడు గూడ హనుమకు తోడుపడ గోరినవాడై ఆకాశమధ్యమున నక్షత్రగణములతో ప్రకాశించుచు తన వెన్నెలతో లోకమును నింపుచు బహు సహస్రకిరణములతో విరాజిల్లుచు నుదయించెను

శ్లో॥ శంఖప్రభం క్షీర మృణాళ వర్ణ
ముద్గచ్ఛమానం వ్యవ భాస మానమ్
దదర్శ చంద్రం స హరిప్రవీరః
పోప్లూయ మానం సరసీవ హంసమ్। 58

ఇత్యార్షే శ్రీ మద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
సుందరకాండే నిశానిరీక్షణం నామ ద్వితీయసర్గః

పదచ్ఛేదము - శంఖప్రభం - క్షీరమృణాళవర్ణం - ఉద్గచ్ఛమానం - వ్యవభాసమానం - దదర్శ - చంద్రం - సః హరిప్రవీరః - పోప్లూయమానం - సరసి - ఇవ - హంసమ్.

అన్వయక్రమము - సః హరిప్రవీరః, శంఖప్రభం, క్షీరమృణాళవర్ణం ఉద్గచ్ఛమానం, వ్యవభాసమానం, చంద్రం, సరసి పోప్లూయమానం, హంసం ఇవ దదర్శ.

ప్రతిపదార్థము - సః హరిప్రవీరః = ఆ వానరశ్రేష్ఠుడు, శంఖప్రభం = శంఖమువలె తెల్లని కాంతి గలవాడును, క్షీరమృణాళవర్ణం = క్షీరమువంటియు, మృణాళము వంటియు, తెల్లని వర్ణము గలవాడును, ఉద్గచ్ఛమానం = ఆకసముమీదికి చేరుచున్నవాడును, వ్యవభాసమానం = మిక్కిలిగా ప్రకాశించు చున్నవాడునగు, చంద్రం = చంద్రుని, సరసి = సరస్సునందు, పోప్లూయమానం = తేలియాడు చున్నట్టి, హంసం ఇవ = హంసను వలె, దదర్శ = చూచెను.

తాత్పర్యము:- వానర శ్రేష్ఠుడైన హనుమ శంఖము, క్షీరము మృణాళము వంటి స్వచ్ఛమైన తెల్లని కాంతితో క్రమముగా ఆకసము పైకి వచ్చుచు, సరోవరమునందు తేలియాడుచున్న హంసవలె చూడ రమ్యముగానున్నట్టి చంద్రుని తిలకించెను.

ఇది శ్రీమత్సుందరకాండమున
"సుబోధిని" యను ఆంధ్ర వివరణమున
నిశానిరీక్షణము అను
రెండవ సర్గము
హరి ఓం తత్ సత్

శ్రీ రామాయనమః
శ్రీరామ శరణ్ గురుభ్యోనమః

తృ తీ య స ర్గ ము

శ్లో॥ స లంబ శిఖరే లంబే లంబతోయద సన్నిభే,
సత్త్వమాస్థాయ మేధావి హనుమాన్మారుతాత్మజః

పదచ్ఛేదము :- స - లంబశిఖరే - లంబే - లంబతోయదసన్నిభే - సత్త్వం - ఆస్థాయ - మేధావీ - హనుమాన్ - మారుతాత్మజః - ॥

అన్వయక్రమము :- సః, మేధావీ మారుతాత్మజః, హనుమాన్, లంబేలంబతోయద సన్నిభే, లంబశిఖరే, సత్త్వం - ఆస్థాయ, (లంకాం వివేశ)

ప్రతిపదార్థము - మేధావీ = ప్రజ్ఞావంతుడైన, మారుతాత్మజః సః హనుమాన్ = వాయుపుత్రుడైన ఆ హనుమంతుడు, లంబతోయద సన్నిభే = దీర్ఘమైన మేఘము వంటి, లంబే లంబ శిఖరే = ఉన్నతమైన ఆలంబ పర్వత శిఖరము నందు, సత్త్వం ఆస్థాయ = (తనకు అవసరమైయున్న) శక్తిని సంపాదించుకొని,) లంకాం వివేశ = లంకను ప్రవేశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- సత్త్వం = సత్త్వగుణము, అపేక్షిత బలము మేధావీ ధావి = కాలోచితమైన విచారించు చేయు శక్తి గలవాడు.

గోచింపరాజీయము - సత్త్వం = వ్యవసాయాత్మిక బుద్ధి.

తాత్పర్యము.- పొడవైన మేఘము వంటి ఉన్నత మైనట్టి ఆ లంబపర్వత శిఖరమున నిలచి మేధావియగు ఆ వాయునందనుడు తత్కాలోచితమైన శక్తిని కూర్చుకొని (లంకను ప్రవేశించెను).

శ్లో॥ నిశి లంకాం మహాసత్త్వో వివేశ కపికుంజరః,
రమ్యకాననతోయాఢ్యాం పురీం రావణపాలితామ్. 2

పదచ్ఛేదము :- నిశి- లంకాం- మహాసత్త్వః- వివేశ- కపి కుంజరః- । రమ్యకానన తోయాఢ్యాం- పురీం- రావణపాలితామ్॥

అన్వయక్రమము - మహాసత్త్వః, కపికుంజరః, రమ్యకానన, తోయాఢ్యాం, రావణపాలితాం, లంకాం పురీం నిశి వివేశ.

ప్రతిపదార్థము - మహాసత్త్వః కపికుంజరః = మహాశక్తి సంపన్నుడైన హనుమంతుడు, రమ్యకానన తోయాఢ్యాం = రమణీయము లైన అరణ్యములను, సరస్సులను కల్గినట్టి, రావణపాలితాం లంకా పురీం=రావణునిచే పాలింపబడుచున్న, లంకానగరమును, నిశి = రాత్రి భాగమున, వివేశ = ప్రవేశించెను.

తాత్పర్యము :— మహాసత్త్వసంపన్నుడైన హనుమ సుందరమైన వనములను, సరస్సులను, కలిగినట్టి ఆ రావణాసురుని లంకానగరమును ఆ నిశాసమయమున ప్రవేశించెను.

శ్లో॥ శారదాంబుధరప్రఖ్యైః భవనై రుపశోభితామ్,
సాగరోపమ నిర్ఘోషాం, సాగరానిల సేవితామ్. 3

పదచ్ఛేదము - శారదాంబుధరప్రఖ్యైః - భవనైః - ఉపశోభితాం - సాగరోపమ నిర్ఘోషాం - సాగరానిలసేవితామ్.

అన్వయక్రమము - సమానము.

ప్రతిపదార్థము - శారదాంబుధరప్రఖ్యైః = శరత్కాల మేఘములవలె ప్రకాశించునట్టి, భవనైః = భవనములతో, ఉపశోభితాం = ప్రకాశించునట్టిదియును, సాగరోపమనిర్ఘోషాం = సముద్రఘోషవంటి రాక్షసులుచేయు కోలాహలముగల్గినదియును, సాగరానిలసేవితాం = సముద్ర వాయువులచే సేవింపబడుచున్నదియునగు, (లంకాంవివేశ = లంకను ప్రవేశించెను).

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి - శారదాంబుధరములతో పోలికను చెప్పుటచే అచ్చటి మేడలు, ఎత్తైనవి నిర్మలములని చెప్పఁబడెను.

తాత్పర్యము - శరత్కాలమేఘమువలె తెల్లగానున్న సౌధములచే లంక మిక్కిలి ప్రకాశించుచుండెను. రాక్షసులుచేయుకోలాహలధ్వని సముద్రఘోషవలె ఆ నగరమునుండి వినవచ్చుచుండెను. సముద్రముమీది వాయువులు ఎల్లప్పుడు ఆ నగరమును బహువిధముగా సేవించుచుండెను.

శ్లో॥ సుపుష్టబల సంఘుష్టాం యథైవ విటపావతీమ్,
చారు తోరణ నిర్యూహాం పాండుర ద్వారతోరణామ్. 4

పదచ్ఛేదము - సుపుష్ట బలసంఘుష్టాం - యథా - ఏవ - విటపావతీం - చారుతోరణ నిర్యూహాం - పాండురద్వారతోరణామ్.

అన్వయక్రమము - సమానము.

ప్రతిపదార్థము :- విటపావతీంయథా = అలకానగరమువలె, సుపుష్టబలసంఘుష్టాం = బలిష్ఠులైన, భటులయొక్క శబ్దములతోనిండినట్టిదియును, వారణైశ్చనిర్వ్యూహాం = సుందరమైన ద్వారములముందు మదించిన ఏనుగులుగలదియును, పాండురద్వారతోరణాం = తెల్లని లోపలిద్వారములును, బహిర్ద్వారములును గలిగినట్టిదియునుఅగు లంకాం ప్రవేశ = లంకను ప్రవేశించెను.

తాత్పర్యము :- బలిష్ఠులైన భటులు చేయు గర్జనలతోగూడి అలకానగరమునందువలె సుందరములైన తెల్లనివగులోపలిద్వారములును, సింహద్వారములును గలదియును గుమ్మములముందు మదించిన ఏనుగులు గలదియును అగు లంకను హనుమంతుడు చూచెను.

శ్లో॥ భుజగాచరితాం గుప్తాం శుభాం భోగవతీ మివ,
తాం సవిద్యుద్ఘనాకీర్ణాం జ్యోతిర్మార్గ నిషేవితామ్. 5

పదచ్ఛేదము :- భుజగాచరితాం- గుప్తాం- శుభాం-భోగవతీం- ఇవ తాం- సవిద్యుద్ఘనాకీర్ణాం- జ్యోతిర్మార్గనిషేవితామ్.

అన్వయక్రమము :- సమానము.

ప్రతిపదార్థము :- శుభాంభోగవతీం ఇవ = శుభప్రదమైన భోగవతీనగరమువలె, భుజగాచరితాం = సర్పములచే, సంచరింపబడుచున్నదియును, గుప్తాం = భద్రముగ రక్షింపబడుచున్నదియును, సవిద్యుద్ఘనాకీర్ణాం = మెరపులతోగూడిన మేఘములచే వ్యాపింపబడినదియును, జ్యోతిర్మార్గనిషేవితామ్ = చంద్రసూర్యాదుల మార్గముచే సేవింపబడుచున్నదియును అగు తాం(లంకాం వివేశ) = ఆ లంకానగరమును ప్రవేశించెను.

(ఆ లంకానగరము నందలి భవనముల నిడివి పాతాళమునుండి గ్రహమండలము వరకును వ్యాపించియున్నట్లుండెను).

తాత్పర్యము – ఆ లంకానగరము పాతాళలోక రాజధానియైన భోగవతీనగరమువలె భుజగములతో నిండి, భద్రముగ కాపాడుచు, శుభప్రదముగా నుండెను. అందలి ప్రాసాదములు మెరుపులతోగూడిన మేఘమండలములవలె ఉన్నతములై సూర్యచంద్ర నక్షత్రాదుల మార్గము నంటుచుండెను.

శ్లో॥ మందమారుత సంచారాం యథేంద్రస్యామరావతీమ్,
శాతకుంభేన మహతా ప్రాకారేణాభిసంవృతామ్. 6

పదచ్ఛేదము. – మందమారుతసంచారాం– యథా– ఇంద్రస్య– అమరావతీం– శాతకుంభేన–మహతా– ప్రాకారేణ– అభిసంవృతామ్.

ప్రతిపదార్థము – మందమారుత సంచారాం = మందమైన వాయుసంచారముగలదియును, ఇంద్రస్య అమరావతీం యథా = దేవేంద్రుని అమరావతీపట్టణమువలె, మహతాశాతకుంభేన ప్రాకారేణ అభిసంవృతాం = గొప్పదైన, బంగారుప్రాకారములతో చుట్టుకొనబడియున్నదియును, అగు (లంకాంప్రవేశ = లంకను ప్రవేశించెను).

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయ ముద్రణము :– మందమారుత సంచారాం అను శబ్దమునకు బదులుగా (చండమారుత నిర్హ్రాదాం అని కలదు). అనగా భయంకరమైన వాయువుల ధ్వనిగలది.

తిలకము .– చండమారుతములయొక్క ధ్వనిగలది. చండమారుతములు అనగా సప్తవాయువులలో, పరివహము మొదలైన వాయువుల యొక్క శబ్దము గల్గినట్టిది. ఇదియే ఇచ్చటి అమరావతి. అమరావతి

యనగా అంతరిక్షము. దేవేంద్రుని అమరావతిఅని చెప్పుటకు వీలులేదు. ఉత్సాహవంతులైన రాక్షసులతోను, వారి కోలాహలముతోను నిండియుం డుట అనులక్షణము అమరావతికి విరుద్ధమైనదని కతక వ్యాఖ్యానముగూడ చెప్పుచున్నది.

తాత్పర్యము – లంకయందు మారుతము మందముగా సుఖముగా వీచుచుండెను. బంగారు ప్రాకారములుగల్గి, ఆ నగరము అమరావతీ పట్టణమునుపోలుచు మిక్కిలి రమణీయముగ నుండెను.

శ్లో॥ కింకిణీజాలఘోషాభిః పతాకాభి రలంకృతామ్,
ఆసాద్య సహసా హృష్టః ప్రాకారమభిపేదివాన్. 7

పదచ్ఛేదము :– కింకిణీజాలఘోషాభిః– పతాకాభిః అలంకృతామ్– ఆసాద్య– సహసా– హృష్టః– ప్రాకారం– అభిపేదివాన్.

అన్వయక్రమము – కింకిణీజాలఘోషాభిః, పతాకాభిః, అలంకృతామ్ (లంకాం) ఆసాద్య- హృష్టః, సహసా, ప్రాకారం, అభిపేదివాన్

ప్రతిపదార్థము – కింకిణీజాల ఘోషాభిః = చిరుగంటల సమూహముయొక్క ధ్వనులుగల, పతాకాభిః = ధ్వజపతాకములతో, అలంకృతామ్=అలంకరింపబడినట్టి, లంకాం = లంకానగరమును, ఆసాద్య=చేరి, హృష్టః=సంతోషనిముగ్నుడై, సహసా- వెంటనే, ప్రాకారం, అభిపేదివాన్=నగరప్రాకారముమీదికి చేరుకొనెను.

తాత్పర్యము :— చిరుగంటల ధ్వనులతోగూడిన, ధ్వజపతాకములతో శోభిల్లుచున్న, లంకానగరమునుచేరి, మిక్కిలి సంతోషము నొందినవాడై, వెంటనే హనుమ యా నగరప్రాకారముమీదికి చేరెను.

శ్లో॥ విస్మయావిష్ట హృదయః పురీమాలోక్య సర్వతః,
జాంబూనదమయైర్ద్వారై ర్వైడూర్యకృతవేదికైః. 8

పదచ్ఛేదము :- విస్మయావిష్టహృదయః- పురీం-ఆలోక్య-సర్వతః- జాంబూనదమయైః- ద్వారైః-వైడూర్యకృత వేదికైః.

అన్వయక్రమము - జాంబూనదమయైః, ద్వారైః వైడూర్యకృతవేదికైః విరాజమానాం పురీం సర్వతః, ఆలోక్య, విస్మయావిష్ట హృదయః, (అభవత్)

ప్రతిపదార్థము :- జాంబూనదమయైః ద్వారైః = సువర్ణ నిర్మితములైన ద్వారముల తోడను, వైడూర్య కృత వేదికైః = వైడూర్య మణులచే నిర్మింపబడిన, వేదికలతోడను, (విరాజమానాం = ప్రకాశించుచున్నట్టి) పురీం=లంకానగరమును, సర్వతః=అన్నివైపులను, ఆలోక్య = చూచి, విస్మయావిష్ట హృదయః-ఆశ్చర్య నిమగ్నమైన మనస్సుగలవాడు, (అభవత్ = అయ్యెను)'

తాత్పర్యము - బంగారు ద్వారములతోడను వైడూర్య రత్న ఖచితపు వేదికలతోడను, ప్రకాశించుచున్నట్టి లంకానగరమును నలుమూలల జూచి ఆశ్చర్య నిమగ్న మానసుడయ్యెను.

శ్లో॥ వజ్రస్ఫటికముక్తాభిర్మణి కుట్టిమ భూషితైః
తప్తహాటక నిర్యూహై రాజతామల పాండురైః. 9

పదచ్ఛేదము -వజ్రస్ఫటిక ముక్తాభిః-మణి కుట్టిమభూషితైః-తప్తహాటక నిర్యూహైః-రాజతామల పాండురైః.

ప్రతిపదార్థము - వజ్రస్ఫటికముక్తాభిః (యుక్తైః) = వజ్రములు, స్ఫటికములు, ముత్యములు అనువానితో గూడినదియు, కుట్టిమాభూషితైః = మణులతో నిర్మించిన నేలలచే, అలంకరింపబడినదియు, తప్తహాటకనిర్యూహైః (యుక్తైః) - కరిగించిన బంగారముతో నిర్మింపిన, ఏనుగుబొమ్మలతో కూడినదియు, రాజతామల పాండురైః = వెండివలె, స్వచ్ఛమైన తెల్లని రంగురంగులుగల [ద్వారైః యుక్తాంసగరీం వీక్ష్యజహర్ష = ద్వారములతో కూడిన నగరినిచూచి సంతసించెను]

తాత్పర్యము .- వజ్రములు, స్ఫటికములు, ముత్యములు మున్నగు రత్నములతో, నిర్మింపబడిన నేలలుగలదియును, పుటము పెట్టిన బంగారముతో, నిర్మింపబడిన కుంజరాదులతోడ వెండివలె స్వచ్ఛమైన తెల్లని ద్వారములతో కూడినట్టి నగరమును, హనుమంతుడు చూచి సంతసించెను

శ్లో॥ వైదూర్యకృతసోపానైః స్ఫాటికాంతరపాంసుభిః
చారుసంజవనోపేతైః ఖమివోత్పతితైః శుభైః 10

పదచ్ఛేదము - వైడూర్యకృతసోపానైః - స్ఫాటికాంతరపాంసుభిః చారుసంజవనోపేతైః - ఖం - ఇవ - ఉత్పతితైః - శుభైః

అన్వయక్రమము - వైడూర్యకృతసోపానైః స్ఫాటికాంతరపాంసుభిః, చారుసంజవనోపేతైః, ఖం, ఉత్పతితైరివ, స్థితైః, శుభైః ప్రాసాదైః, యుక్తాంనగరీం వీక్ష్యజహర్ష

ప్రతిపదార్థము - వైడూర్యకృతసోపానైః = వైడూర్య మణి సోపానముల తోడను, చారుసంజవన సోపేతైః = సుందరమైన చతుశ్శాలా మందిరములతో గూడినదియును, ఖం ఉత్పతితైః, ఇవ (స్థితైః) =

ఆకాశమునకు ఎగురుచున్నట్లుగా నున్నవియును, శుభైః = మంగళకరము లును అగు, ప్రాసాదైః యుతాం_మేడలతో గూడిన) [నగరీంవీక్ష్య జహర్ష = నగరమును జూచి సంతోషించెను.

తాత్పర్యము — వైడూర్య రత్నములతో, నిర్మింపబడిన సోపానములు గలిగి, సుందరమైన చతుశ్శాలామందిరములుగలిగి, ఆకసము నంటుచున్న, మంగళకరములగు, ప్రాసాదములతో గూడిన, ఆ నగరమును హనుమ తిలకించి, సంతోషించెను.

శ్లో॥ క్రౌంచ బర్హిణ సంఘుష్టై రాజహంస నిషేవితైః,
తూర్యాభరణ నిర్ఘోషై స్సర్వతః ప్రతినాదితామ్. 11

పదచ్ఛేదము .—క్రౌంచ బర్హిణ సంఘుష్టైః- రాజహంసనిషే వితైః - తూర్యాభరణ నిర్ఘోషైః - సర్వతః - ప్రతినాదితామ్

ప్రతిపదార్థము :- క్రౌంచ బర్హిణ సంఘుష్టైః = క్రౌంచపక్షుల యొక్కయు, నెమిళ్ళయొక్కయు, కూజితముల తోడను, రాజహంస నిషేవితైః= రాజహంసల శబ్దముల చేతను, తూర్యాభరణ నిర్ఘోషైః = వాద్య ముల యొక్కయు, ఆభరణముల యొక్కయు ధ్వనులతోడను, సర్వతః= అన్నిచోటులందును, ప్రతినాదితామ్= ప్రతిధ్వనులు కలిగియున్నట్టి (పురీం దదర్శ = లంకను గాంచెను.)

తాత్పర్యము.- క్రౌంచ పక్షులయొక్కయు, నెమిళ్ళయొక్కయు రాజహంసలయొక్కయు, కూజితములతోడను వివిధ వాద్యములయొక్కయు ఆభరణముల యొక్కయును, ధ్వనులతోడను నలుమూలల ప్రతిధ్వనించు చున్నట్టి లంకానగరమును హనుమ గాంచెను.

శ్లో॥ వస్వౌకసారాప్రతిమాం తాం వీక్ష్య నగరీం తతః
ఖమివోత్పతితుం కామాం జహర్ష హనుమాన్ కపిః. 12

పదచ్ఛేదము :- వస్వౌకసారా ప్రతిమాం - తాం - వీక్ష్య నగరీం తతః - ఖం - ఇవ - ఉత్పతితుం - కామాం - జహర్ష - హనుమాన్ - కపిః.

అన్వయక్రమము :- ఖం ఉత్పతితుం కామాం, ఇవ (దృశ్యమానాం) వస్వౌకసారాప్రతిమాం, తాం నగరీం, వీక్ష్య, కపిః హనుమాన్ జహర్ష.

ప్రతిపదార్థము - ఖం ఉత్పతితుం = ఆకాశమున ఎగిరిపోవుటకు, కామాం ఇవ = కోరిక గల్గినదివలె, దృశ్యమానాం = కనబడుచున్నట్టి, వస్వౌకసారాప్రతిమాం = అలకాపట్టణముతో సమానమైనట్టి, తాంనగరీం = ఆ లంకానగరిని, వీక్ష్య = చూచి, కపిః హనుమాన్ = వానరశ్రేష్ఠుడైన హనుమ, జహర్ష = ఆనందము నొందెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము -ఖం ఉత్పతితుం కామాం_పర్వతాగ్రమునందుండుటచే లంకానగరము ఆకాశమునకు ఎగిరిపోవ గోరుచున్నట్లు ఉన్నదనుట సమంజసము.

గోవిందరాజీయము :-వస్వౌకసారా ప్రతిమాం = ఇచ్చట చెప్పిన ఉపమానము అలకాపురితోగాదు. (యథైవ విటపావతీం) అని పూర్వమే అలకాసామ్యము చెప్పబడినదిగదా, వస్వౌకసార, అనగా తూర్పుదిక్కునన్న దేవేంద్రుని పట్టణము.

విష్ణుపురాణము :—

[శ్లో॥ వస్వోక సారా శక్రస్య యామ్యాసంయమనీతథా
పురీ సుఖా జలేశస్య సోమస్య చ విభావతీ

తాత్పర్యము — అలకానగరమును బోలియున్నట్టిదియును, ఆకాశమునంటుచున్నదియును అగు ఆ నగరమును గాంచి హనుమంతుడు మిక్కిలి ఆనందమునొందెను.]

శ్లో॥ తాం సమీక్ష్యపురీం రమ్యాం రాక్షసాధిపతే శ్శుభామ్
అనుత్తమా మృద్ధియుతాం చింతయామాస వీర్యవాన్ 13

పదచ్ఛేదము — తాం - సమీక్ష్య - పురీం - రమ్యాం - రాక్షసాధిపతేః - శుభామ్ - అనుత్తమాం - బుద్ధియుతాం - చింతయామాస - వీర్యవాన్

అన్వయక్రమము - అనుత్తమాం బుద్ధియుతాం శుభామ్ రమ్యాం తాం - రాక్షసాధిపతేః పురీం సమీక్ష్య వీర్యవాన్ (సః) చింతయామాస.

ప్రతిపదార్థము — అనుత్తమాం = మిక్కిలి ఉత్తమమైనదియును బుద్ధియుతాం = సర్వసమృద్ధి సంపన్నమైనదియును, శుభాం = మంగళకరమైనదియును, రమ్యాం = మనోహరమైనదియునుఅగు, తాం, రాక్షసాధిపతేః పురీం = ఆ రావణుని యొక్క నగరమును, సమీక్ష్య = చూచి, వీర్యవాన్ (సః) = మహావీరుడైన హనుమ, చింతయామాస = చింతింపదొడగెను.

తాత్పర్యము — సర్వశ్రేష్ఠమును, సర్వసమృద్ధియుతమును మంగళకరమును, మనోజ్ఞమును నైయున్నట్టి ఆ రావణుని నగరమును గాంచి మహావీరుడైన హనుమ ఇట్లు చింతింప సాగెను.

శ్లో॥ నేయ మన్యేన నగరీ శక్యా ధర్షయితుం బలాత్,
రక్షితా రావణ బలై రుద్యతాయుధ ధారిభిః 14

పదచ్ఛేదము - స - ఇయం అన్యేన - నగరీ - శక్యా-ధర్షయితుం- బలాత్- రక్షితా-రావణబలైః- ఉద్యతాయుధధారిభిః

అన్వయక్రమము - ఉద్యతాయుధధారిభిః, రావణబలైః రక్షితా ఇయంనగరీ, అన్యేన, బలాత్, ధర్షయితుం, నశక్యా.

ప్రతిపదార్థము :- ఉద్యతాయుధ ధారిభిః = సన్నద్ధములైన ఆయుధములను ధరించి యున్నట్టి, రావణబలైః = రావణుని భటులచే, రక్షితా=రక్షింపబడు చున్నట్టి, ఇయంనగరీ =ఈలంకానగరము, బలాత్= పరాక్రమమువలన, ధర్షయితుం = ఎదుర్కొనుటకు, నశక్యా =శక్యము గాదు.

తాత్పర్యము - ఆయుధ సన్నద్ధులైన, రావణుని భటులచేత రక్షింపబడుచున్న, ఈ నగరమును తమ పరాక్రమమును జూపి, ఎవ్వరికిని ఎదుర్కొనుటకు శక్యము గాదు.

శ్లో॥ కుముదాంగద యోర్వాపి సుషేణస్య మహాకపేః
పరిసిద్ధేయం భవేద్భూమిః మైందద్వివిదయోరపి. 15

పదచ్ఛేదము :-కుముదాంగదయోః -వా- అపి- సుషేణస్య- మహాకపేః - పరిసిద్ధా- ఇయం- భూమిః- మైందద్వివిదయోః- అపి

అన్వయక్రమము:-కుముదాంగదయోః,మహాకపేః సుషేణస్య మైందద్వివిదయోః,అపివా, ఇయంపరిసిద్ధా (పురీ) భూమిః. భవేత్.

ప్రతిపదార్థము.- కుముదాంగదయోః=కుముదునకును,అంగదునకును, మహాకపేః సుషేణస్యవా అపి = వానరశ్రేష్ఠుడైన సుషేణునకు

గాని, మైందద్వివిదయోః అపివా — మైందునకును ద్వివిదునకును గాని, ఇయం ప్రసిద్ధా (పురీ)=ఈ ప్రసిద్ధమైనలంక, భూమిః భవేత్ =(ప్రవేశిం చుటకు) విషయమైనది కాగలదు.

తాత్పర్యము — వానరబలమునందు కుముదునకో, అంగదునకో, లేక బలాఢ్యుడైన సుషేణునకో లేక మైందద్వివిదులకో మాత్రమే ఈ నగరమున ప్రవేశించుటకు సాధ్యమగును.

శ్లో॥ వివస్వత స్తనూజస్య హరేశ్చ కుశపర్వణః,
ఋక్షస్య కేతుమాలస్య మమ చైవ గతి ర్భవేత్. 16

పదచ్ఛేదము — వివస్వతః- తనూజస్య- హరేః- చ- కుశ పర్వణః ఋక్షస్య- కేతుమాలస్య- మమ- చ- ఏవ- గతిః- భవేత్.

అన్వయక్రమము.- వివస్వతః, తనూజస్య, కుశపర్వణః, హరేశ్చ, ఋక్షస్య, కేతుమాలస్య, మమచ, (అత్ర) గతిః భవేత్.

ప్రతిపదార్థము .- వివస్వతః తనూజస్య=సూర్యుని కుమారు డైన సుగ్రీవునకును, కుశపర్వణః హరేశ్చ = కుశపర్వుడను వానరవీరు నకును, ఋక్షస్య = ఋక్షునకును, కేతుమాలస్య = కేతుమాలునకును, మమచఏవ=నాకునుమాత్రమే (అత్ర) గతిః భవేత్=(ఈనగరమున) ప్రవే శము గలదు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము — కుశపర్వణః = కుశపర్వ సదృశములైన రోమ ములు గలవాడు అని ఋక్షున కిది విశేషణము.

గోవిందరాజీయము — మమ చ అని తనను చిట్టచివర చెప్పు కొనుట వినయసూచకముగా తెలుపబడెనని గ్రాహ్యము.

తాత్పర్యము :- సూర్యసుతుడైన సుగ్రీవునకును, కుశపర్వ నకును, ఋషభునకును, కేతుమాలునకును, నాకునుమాత్రమే ఈ పురమున ప్రవేశించుటకు శక్యమగును.

శ్లో॥ సమీక్ష్య తు మహాబాహూ రాఘవస్య పరాక్రమమ్
లక్ష్మణస్యచ విక్రాంత మభవ త్ప్రీతిమా న్కపిః. 17

పదచ్ఛేదము:- సమీక్ష్య-తు- మహాబాహుః- రాఘవస్య- పరాక్రమం, లక్ష్మణస్య-చ-విక్రాంతం-అభవత్-ప్రీతిమాన్-కపిః.

అన్వయక్రమము.- మహాబాహుః కపిః రాఘవస్య పరాక్రమం, లక్ష్మణస్య-చ-విక్రాంతం-సమీక్ష్య-తు- ప్రీతిమాన్ అభవత్.

ప్రతిపదార్థము :- మహాబాహుః కపిః=మహావీరుడైన హనుమ, రాఘవస్య పరాక్రమం = శ్రీరాముని పరాక్రమమును, లక్ష్మణస్య విక్రాంతంచ=లక్ష్మణుని విక్రమమును, సమీక్ష్యతు=పరికించినంతనే, ప్రీతిమాన్ అభవత్=సంతోషముగలవాడయ్యెను.

బొంబాయిప్రతియందలి పాఠము - మహాబాహుః అను పదమునకు బదులుగా, "మహాబాహోః" - ఇది శ్రీరామునకు విశేషణముగా అన్వయము.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - సమీక్ష్య=రాక్షసవైభవము, పరాక్రమవైభవము, ఎంతఘనమైనదైనను, రామబాణములముందు దల్పమే అగునని గ్రహించి అని అర్థము.

తాత్పర్యము :- మహావీరుడైన హనుమంతుడు శ్రీరాముని పరాక్రమమును లక్ష్మణుని శౌర్యమును దలచుకొని మిక్కిలి ధైర్యమును ఆనందమును పొందెను.

శ్లో॥ తాం రత్న వసనోపేతాం కోష్ఠాగారావతంసకామ్,
యన్త్రాగారస్తనీ మృద్ధాం ప్రమదా మివ భూషితామ్. 18

పదచ్ఛేదము - తాం- రత్నవసనోపేతాం- కోష్ఠాగారావతంసకామ్- యంత్రాగారస్తనీం- ఋద్ధాం- ప్రమదాం- ఇవ- భూషితామ్.

అన్వయక్రమము - రత్నవసనోపేతాం,కోష్ఠాగారావతంసకాం, యంత్రాగారస్తనీం- ఋద్ధాం, భూషితాం, ప్రమదామివ, (స్థితాం) తాం, నగరీం దదర్శ.

ప్రతిపదార్థము - రత్నవసనోపేతాం=రత్నములే వస్త్రముగా గలదియును, కోష్ఠాగారావతంసకామ్ = గో, వాజిశాలలును, ధనధాన్యాగారములును, కర్ణాభరణములునుగా గలదియును, యంత్రాగారస్తనీం = యంత్రభవనములు, స్తనములుగా గలదియును, ఋద్ధాం = వృద్ధిపొందిన యౌవనవయస్సుకలిగినట్టి. భూషితాం ప్రమదాంఇవ (స్థితాం)=అలంకరించుకొన్న తరుణివలెనున్న, తాం నగరీం దదర్శ=ఆ పట్టణమును జూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము .- రత్నవసనోపేతాం=రత్నప్రాకారములు వస్త్రములుగా గలది.

రామాయణ శిరోమణి - రత్నవసనోపేతాం=రత్నాకరము వస్త్రమునాగలది.

తాత్పర్యము – ఆ లంకానగరము రత్నములనెడు వస్త్రములను ధరించి, గో, వాజిశాలలు ధనధాన్యాగారములును అనెడు కర్ణాభరణములను ధరించి యంత్రాగారములనెడు స్తనములతో నొప్పచు చక్కగా అలంకరించుకొనిన ఒక తరుణివలె గానవచ్చెను.

శ్లో॥ తాం నష్టతిమిరాం దీప్తై ర్భాస్వరై శ్చ మహాగృహైః
నగరీం రాక్షసేంద్రస్య, దదర్శ స మహాకపిః. 19

పదచ్ఛేదము – తాం- నష్టతిమిరాం- దీప్తైః=భాస్వరైః- చ- మహాగృహైః- నగరీం- రాక్షసేంద్రస్య- దదర్శ- సః- మహాకపిః.

అన్వయక్రమము:- సః మహాకపిః, దీప్తైః, భాస్వరైః, మహాగృహైః చ- నష్టతిమిరాం- తాం రాక్షసేంద్రస్య నగరీం దదర్శ.

ప్రతిపదార్థము – సః మహాకపిః=ఆ వానరశ్రేష్ఠుడు, దీప్తైః= గొప్ప దీపములచేతను, భాస్వరైః మహాగృహైః=వెలుగులు చిమ్ముచుండు మహాభవనములతోడను, నష్టతిమిరాం = నశించిన చీకటులు కలిగిన, తాం రాక్షసేంద్రస్యనగరీం=ఆ రాక్షసరాజుపట్టణమును, దదర్శ=గాంచెను.

బొంబాయిప్రతి .- మహాగృహైః కి బదులుగా మహాగ్రహై అని ఇందుగలదు. అప్పుడు సూర్యగ్రహము, చంద్రగ్రహములచే అని చెప్పుకొనవలెను.

తాత్పర్యము – ఎడతెగని దీపములచేతను, రత్నములతో ప్రకాశించు మహాభవనములతోడను, చీకట్లను పారద్రోలుచున్న ఆ లంకా నగరిని వానరశ్రేష్ఠుడైన హనుమ ఆ కాంతులలో స్పష్టముగ జూచెను.

శ్లో॥ అథ సా హరిశార్దూలం ప్రవిశంతం మహాబలమ్.
నగరీ స్వేన రూపేణ దదర్శ పవనాత్మజమ్. 20

పదచ్ఛేదము :- అథ- సా- హరిశార్దూలం- ప్రవిశంతం- మహాబలమ్- నగరీ- స్వేనరూపేణ- దదర్శ- పవనాత్మజమ్.

అన్వయక్రమము.- అథ ప్రవిశంతం, మహాబలం, హరిశార్దూలం, పవనాత్మజమ్, సానగరీ, స్వేనరూపేణ, దదర్శ.

ప్రతిపదార్థము :- అథ=అప్పుడు, ప్రవిశంతం=లంకలో ప్రవేశించుచున్నట్టి, మహాబలం=అమితబలశాలియును, హరిశార్దూలం = వానర శ్రేష్ఠుడునుఅగు, పవనాత్మజమ్ = ఆంజనేయుని, సానగరీ = సుప్రసిద్ధురాలయిన, ఆ నగరి (అధిష్ఠానదేవత) స్వేనరూపేణ = మానవాకారముతో, దదర్శ=చూచెను.

తాత్పర్యము.- అప్పుడు లంకాధిష్ఠానదేవత, మానవరూపముతో తన పట్టణమున ప్రవేశించుచున్న మహాబలాఢ్యుడైన ఆ వానర శ్రేష్ఠుని జూచెను.

శ్లో॥ సా తం హరివరం దృష్ట్వా లంకా రావణపాలితా,
స్వయమే వోత్థితా తత్ర వికృతానన దర్శనా. 21

పదచ్ఛేదము :- సా- తం- హరివరం-దృష్ట్వా-లంకా-రావణపాలితా- స్వయం- ఏవ- ఉత్థితా- తత్ర- వికృతానన దర్శనా.

అన్వయక్రమము - సారావణపాలితా లంకా తం హరివరం దృష్ట్వా వికృతానన దర్శనా (సతీ) తత్ర, స్వయమేవ ఉత్థితా.

ప్రతిపదార్థము :- రావణపాలితా = రావణునిచే పాలింపబడుచున్నట్టి, సా లంకా = ఆ లంకాధిదేవత, తం హరివరం దృష్ట్వా=ఆ వానర శ్రేష్ఠునిజూచి, వికృతానన దర్శనా (సతీ) = వికారమైన ముఖభంగిమను

గలదై, తత్ర=ఆ హనుమంతుని ఎదుట, స్వయమేవఉత్థితా=స్వయము గనే లేచినిలచెను

తాత్పర్యము :- రావణ రక్షితమైన ఆ లంకాధిదేవత, హనుమంతునిజూచి, వికారమైన నోరును, కన్నులనుగలదై, స్వయముగా అతనిముందు నిలచెను.

శ్లో॥ పురస్తాత్కపివర్యస్య వాయుసూనో రతిష్ఠత
ముంచమానా మహానాద మబ్రవీ త్పవనాత్మజమ్ 22

పదచ్ఛేదము.- పురస్తాత్ - కపివర్యస్య - వాయుసూనోః - అతిష్ఠత - ముంచమానా - మహానాదం - అబ్రవీత్ - పవనాత్మజమ్.

అన్వయక్రమము :— మహానాదం ముంచమానా కపివర్యస్య, వాయుసూనోః పురస్తాత్, అతిష్ఠత, పవనాత్మజం అబ్రవీత్ (చ).

ప్రతిపదార్థము - మహానాదం ముంచమానా = గొప్పగర్జనము గావించుచు కపివర్యస్య వాయుసూనోః పురస్తాత్ = వానరశ్రేష్ఠుడైన హనుమంతునిఎదుట, అతిష్ఠత = నిలువబడెను. పవనాత్మజం అబ్రవీత్ (చ) = హనుమంతుని గూర్చి ఇట్లు పలికెను.

తాత్పర్యము.-గొప్పదైన గర్జనచేయుచు ఆమె హనుమంతునికి అడ్డముగ నిలువబడెను. నిలచి ఇట్లు పలికెను

శ్లో॥ క స్త్వం కేన చ కార్యేణ ఇహ ప్రాప్తో వనాలయ
కథయ స్వేహ య త్తత్వం యావత్ప్రాణా ధరంతి తే.

పదచ్ఛేదము;- కః- త్వం- కేన- చ- కార్యేణ-ఇహ-ప్రాప్తః వనాలయ- కథయస్వ-ఇహ-యత్-తత్త్వం-యావత్-ప్రాణాః ధరంతితే

అన్వయక్రమము _ హే వనాలయ! త్వం కః? ఇహ కేన కార్యేణ ప్రాప్తః [అసి]? యావత్ తే ప్రాణాః ధరంతి [తావత్] ఇహ యత్ తత్త్వం [తత్] కథయస్వ.

ప్రతిపదార్థము :- హే వనాలయ! = ఓ వనచరుడా! త్వం కః = నీ వెవ్వడవు? ఇహ = ఈ పట్టణమునకు, కేన కార్యేణ ప్రాప్తః (అసి) = ఏమిపనిమీద చేయుంటివి? యావత్ తే ప్రాణాః ధరంతి = ఎంతవరకు నీ ప్రాణములు నిలచియుండునో, (తావత్ = అంతలో) యత్ తత్త్వం = యథార్థమైనది ఏ మున్నదో, (తత్) కథయస్వ = దానిని తెలుపుము.

తాత్పర్యము :- ఓ వనచరుడా! నీ వెవరవు? ఏమి పనిమీద ఇచ్చటికి వచ్చితివి? నీ ప్రాణములు పోకుండగనే ఆయథార్థములన్నియు నాకు తెలుపుము.

శ్లో॥ న శక్యా ఖ ల్వియం లంకా ప్రవేష్టుం వానర త్వయా,
రక్షితా రావణబలై రభిగుప్తా సమంతతః. 24

పదచ్ఛేదము :- న- శక్యం- ఖలు- ఇయం- లంకా- ప్రవేష్టుం- వానర- త్వయా- రక్షితా- రావణబలైః- అభిగుప్తా- సమంతతః.

అన్వయక్రమము :- హే వానర! రావణబలైః - సమంతతః, అభిగుప్తా, రక్షితా, ఇయం లంకా, ప్రవేష్టుం - త్వయా, న శక్యం ఖలు.

ప్రతిపదార్థము :- హే వానర! = ఓ వానరుడా! రావణబలైః = రావణుని భటులచే, సమంతతః = అంతటను, అభిగుప్తా రక్షితా = రహస్య సంచారముచే, వ్యాప్తమై రక్షింపబడుచున్నట్టి, ఇయం లంకా = ఈ లంకాపట్టణము, ప్రవేష్టుం = ప్రవేశించుటకు, త్వయా న శక్యం ఖలు = నీచేత సాధ్యము కాదుసుమా!

తాత్పర్యము :- ఓ వానరుడా ! రావణునిభటులు గూఢచారులై నగరమెల్లయెడలను జాగరూకులై కాచుచుండగా నీ విందు ప్రవేశించుట సాధ్యమగుపని గాదుసుమా !

శ్లో॥ అథ తా మబ్రవీ ద్వీరో హనుమా నగ్రత స్థితామ్,
కథయిష్యామి తే తత్త్వం యన్మాం త్వం పరిపృచ్ఛసి. 25

పదచ్ఛేదము :- అథ- తాం- అబ్రవీత్- వీరః- హనుమాన్ అగ్రతః- స్థితామ్ । కథయిష్యామి- తే- తత్త్వం- యత్- త్వం- పరిపృచ్ఛసి.

అన్వయక్రమము :- వీరః, హనుమాన్, అథ- అగ్రతః స్థితాం, తాం అబ్రవీత్; యత్ త్వం, మాం, పరిపృచ్ఛసి, తత్ తత్త్వం, తే కథయిష్యామి.

ప్రతిపదార్థము :- వీరః హనుమాన్=మహావీరుడైన హనుమంతుడు, అథ=పిమ్మట, అగ్రతః స్థితాం=ఎదుటనిలచియున్నట్టి, తాం = ఆ లంకాధిదేవతనుగూర్చి, అబ్రవీత్=ఇట్లు పలికెను. యత్=దేనిని, త్వం మాం పరిపృచ్ఛసి=నీవు నన్ను అడుగుచున్నావో, తత్తత్త్వం=ఆ యథార్థమును, తే=నీకు, కథయిష్యామి=చెప్పగలను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

రామాయణ శిరోమణి - కథయిష్యామి=చెప్పగలను ఇదిగో చెప్పుచున్నాను అనకుండగా చెప్పగలను అని భవిష్యత్తును ఉపయోగించుట ఏలననగా మొదట నేనడిగిన ప్రశ్నలకు జవాబిచ్చిన పిమ్మటనే చెప్పెదనని సూచించుచున్నాడు.

తాత్పర్యము :- హనుమంతుడప్పుడు తనయెదుట నిలువబడి యున్న లంకిణితో ఇట్లనెను నీవు నన్నడుగుచున్న విషయమంతయు, నేను చెప్పగలనుసుమా! (ముందు నా ప్రశ్నలకు జవాబునిమ్ము).

శ్లో॥ కా త్వం విరూపనయనా పురద్వారే ఽ వతిష్ఠసి,
కిమర్థం చా పి మాం రుద్ధ్వా నిర్భ ర్త్సయసి దారుణా. 26

పదచ్ఛేదము :- కా- త్వం- విరూపనయనా- పురద్వారే- అవతిష్ఠసి । కిమర్థం- చ-అపి-మాం- రుద్ధ్వా- నిర్భర్త్సయసి-దారుణా ।

అన్వయక్రమము :- విరూపనయనా, పురద్వారే అవతిష్ఠసి, కా త్వం? కిమర్థంచ, దారుణా (సతీ) మాంరుద్ధ్వా, నిర్భర్త్సయసి అపి.

ప్రతిపదార్థము :- విరూపనయనా = వికారములైన నేత్రములు గలిగినదానవై, పురద్వారేఅవతిష్ఠసి=పట్టణద్వారమునందు నిలచియున్నావు. కాత్వం= నీ వెవరెవు? కిమర్థం = ఎందుకొఱకై, దారుణా (సతీ) = క్రూరురాలివై, మాంరుద్ధ్వా నిర్భర్త్సయసి అపి=నన్ను అడ్డగించి, గద్దించుచు న్నావు వాడను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – – ఈ ప్రశ్నలడుగుటలో హనుమదుద్దేశ్యము ఏమనగా సురసవలె ఈమె పూజ్యురాలగునా, లేక సింహికవలె వధ్యురాలగునా యని నిశ్చయించుకొనుటకే.

తాత్పర్యము :- వికారమైన కన్నులతో పట్టణద్వారమునందు దద్దముగ నిలచియున్న నీ వెవ్వతెవు? దారుణముగా నన్నడ్డగించి నన్ను బెదరించుచున్నావు. ఇదియంతయు ఎందుకొఱకు?

శ్లో॥ హనుమ ద్వచనం శ్రుత్వా లంకా సా కామరూపిణీ,
ఉవాచ వచనం క్రుద్ధా పరుషం పవనాత్మజమ్. 27

పదచ్ఛేదము.- హనుమద్వచనం- శ్రుత్వా- లంకా- సా- కామ రూపిణీ- । ఉవాచ- వచనం- క్రుద్ధా- పరుషం- పవనాత్మజమ్.

అన్వయక్రమము.- హనుమద్వచనం శ్రుత్వా, కామరూపిణీ సా లంకా పవనాత్మజం (ప్రతి) క్రుద్ధా (సతీ) పరుషం, వచనం, ఉవాచ.

ప్రతిపదార్థము .- హనుమద్వచనం శ్రుత్వా = హనుమంతుని మాటలనువిని, కామరూపిణీ సా లంకా = కామరూపిణియైన, ఆ లంకాధి దేవత, పవనాత్మజం ప్రతి = వాయునందనునిగూర్చి, క్రుద్ధా (సతీ) = క్రోధమునొందినదై, పరుషం వచనం = పరుషమైనమాటను, ఉవాచ = పలికెను.

తాత్పర్యము :- హనుమంతుని మాటలనువిని, కామరూపిణి యైన ఆ లంకాధిదేవత, హనుమంతునిగూర్చి మిక్కిలి కుపితురాలై, ఈరీతిగా పరుషమైన వాక్యములను, జవాబుగా పలికెను.

శ్లో॥ అహం రాక్షసరాజస్య రావణస్య మహాత్మనః,
ఆజ్ఞా ప్రతీక్షా దుర్ధర్షా రక్షామి నగరీ మిమామ్. 28

పదచ్ఛేదము :- అహం-రాక్షసరాజస్య-రావణస్య మహాత్మనః ఆజ్ఞాప్రతీక్షా- దుర్ధర్షా- రక్షామి- నగరీం- ఇమామ్.

అన్వయక్రమము :- మహాత్మనః రాక్షసరాజస్య, రావణస్య, అహం, ఆజ్ఞాప్రతీక్షా, దుర్ధర్షా (అహం) ఇమామ్, నగరీం, రక్షామి.

ప్రతిపదార్థము :- మహాత్మనః = మహనీయుడైనట్టి, రాక్షస రాజస్య రావణస్య - రాక్షసాధిపతియైన రావణునకు, అహం=నేను, ఆజ్ఞా ప్రతీక్షా=ఆజ్ఞాకారిణియైన పరిచారికను; దుర్ధర్షా (అహం) = పరులకులొంగనట్టి నేను, ఇమామ్ నగరీం = ఈపట్టణమును, రక్షామి=కాపాడుచుందును.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు :

గోవిందరాజీయము - ఆజ్ఞాప్రతీక్షా=ఆజ్ఞానువర్తినీ.

తాత్పర్యము - మహాత్ముడైన రావణప్రభువునకు నేను,ఆజ్ఞానువర్తినినైన సేవకురాలిని. పరులు జయించుటకు శక్యముగాని నేనీ నగరమును కాపాడుచుందును

శ్లో॥ న శక్యా మా మవజ్ఞాయ ప్రవేష్టుం నగరీ త్వయా,
అద్య ప్రాణైః పరిత్యక్తః స్వప్స్యసే నిహతో మయా 29

పదచ్ఛేదము .- న- శక్యా- మాం- అవజ్ఞాయ- ప్రవేష్టుం- నగరీ- త్వయా- అద్య- ప్రాణైః- పరిత్యక్తః- స్వప్స్యసే- నిహతః- మయా.

అన్వయక్రమము - మాం అవజ్ఞాయ, నగరీప్రవేష్టుం,త్వయా నశక్యా, అద్యమయా, నిహతః, ప్రాణైః పరిత్యక్తః, స్వప్స్యసే.

ప్రతిపదార్థము - మాం అవజ్ఞాయ = నన్ను తిరస్కరించి, నగరీ=నగరము, ప్రవేష్టుం - ప్రవేశించుటకు, త్వయానశక్యా = నీచేత సాధ్యముగాదు, అద్య=ఇప్పుడే, మయానిహతః=నాచేత కొట్టబడినవాడవై, ప్రాణైః పరిత్యక్తః=ప్రాణములచే విడువబడినవాడవై, స్వప్స్యసే= (దీర్ఘముగా) నిద్రింతువు.

తాత్పర్యము :- నన్ను ధిక్కరించి, ఈనగరమున ప్రవేశించుటకు నీకు అసాధ్యము. ఇప్పుడే నీవు నాచేత నిహతుడవై, ప్రాణములను విడి దీర్ఘనిద్ర నొందెదవు.

శ్లో॥ అహం హి నగరీ లంకా స్వయ మేవ ప్లవంగమ !,
సర్వతః పరిరక్షామి హ్యేత త్తే కథితం మయా. 30

పదచ్ఛేదము:- అహం- హి- నగరీ- లంకా- స్వయం- ఏవ- ప్లవంగమ ! । సర్వతః- పరిరక్షామి- హి- ఏతత్- తే- కథితం- మయా.

అన్వయక్రమము :-హే ప్లవంగమ, లంకానగరీ అహం హి, సర్వతః, స్వయమేవ, (ఇమాం) పరిరక్షామి, ఏతత్, తే, మయా, కథితం హి.

ప్రతిపదార్థము :- హే ప్లవంగమ=ఓ వానరుడా, లంకానగరీ అహంహి = లంకానగరము నేనే సుమా ; సర్వతః=పట్టణమంతయును వ్యాపించి, స్వయమేవ=నేనే, (ఇమాం) పరిరక్షామి = ఈనగరిని కాపాడు చుందును, ఏతత్=ఈ వృత్తాంతమంతయు, తే=నీకు, మయాకథితంహి= నాచేత చెప్పబడినదిగదా ;

తాత్పర్యము :- ఓ వానరుడా ; లంకానగరి అనగా, నేనే సుమా ; నగరమంతయును వ్యాపించి, నేనే, ఈ నగరమును కాచుచుందును. ఇదిగో నా వృత్తాంతమంతయును నీకు చెప్పితిని.

శ్లో॥ లంకాయా వచనం శ్రుత్వా హనుమా న్మారుతాత్మజః,
యత్నవాన్ స హరిశ్రేష్ఠ స్థ్సిత శ్శైల ఇ వాపరః. 31

పదచ్ఛేదము :- లంకాయాః- వచనం- శ్రుత్వా-హనుమాన్- మారుతాత్మజః । యత్నవాన్- సః- హరిశ్రేష్ఠః- స్థితః- శైలః- ఇవ- అపరః.

అన్వయక్రమము– మారుతాత్మజః, హనుమాన్, లంకాయాః, వచనంశ్రుత్వా, అపరః, శైలః ఇవ, సః, హరిశ్రేష్ఠః, యత్నవాన్, స్థితః.

ప్రతిపదార్థము సః హరిశ్రేష్ఠః = ఆ వానరశ్రేష్ఠుడైన, మారుతాత్మజః హనుమాన్=వాయునందనుడైన హనుమ, లంకాయాః వచనం శ్రుత్వా = లంకాదేవతయొక్క మాటవిని, యత్నవాన్=ధావిక్రుత్యము నకు యత్నమును పూనినవాడై, అపరః శైలః ఇవ = ఇంకొకపర్వతమువలె, స్థితః = (నిశ్చయముగ) నిలచెను

తాత్పర్యము :– వాయునందనుడైన హనుమ లంకాదేవిపలికిన మాటలువిని, పర్వతమువలె చలింపనివాడై, ధావిక్రుత్యమునకు వలయు ప్రయత్నముగలవాడయ్యెను.

శ్లో॥ స తాం స్త్రీరూప వికృతాం దృష్ట్వా వానరపుంగవః.
ఆబభాషే ఽథ మేధావీ సత్త్వవాన్ ప్లవగర్షభః. 32

పదచ్ఛేదము:– సః– తాం– స్త్రీరూపవికృతాం– దృష్ట్వా–వానరపుంగవః। ఆబభాషే– అథ– మేధావీ– సత్త్వవాన్– ప్లవగర్షభః॥

అన్వయక్రమము :– సః, వానరపుంగవః, మేధావీ, సత్త్వవాన్, ప్లవగర్షభః– తాం– స్త్రీరూపవికృతాం– దృష్ట్వా– అథ ఆబభాషే.

ప్రతిపదార్థము:– వానరపుంగవః = వానరశ్రేష్ఠుడును, మేధావీ= మేధాశాలియును, సత్త్వవాన్= బలశాలియును, ప్లవగర్షభః = వానరోత్తముడును అగు, సః = ఆ హనుమ, స్త్రీరూపవికృతాం, తాం దృష్ట్వా=వికారమైన స్త్రీరూపమును, ధరించియున్న ఆమెనుజూచి, ఆబభాషే=పలికెను.

తాత్పర్యము - గొప్పమేధావియును, బలశాలియును అగు, వానరశ్రేష్ఠుడైన హనుమ వికారమైన స్త్రీరూపములోనున్న ఆమెను జూచి ఇట్లు పలికెను.

శ్లో॥ ద్రక్ష్యామి నగరీం లంకాం సాట్టప్రాకార తోరణామ్,
ఇత్యర్థ మిహ సంప్రాప్తః పరం కౌతూహలం హి మే. 33

పదచ్ఛేదము :- ద్రక్ష్యామి- నగరీం- లంకాం- సాట్టప్రాకార తోరణామ్- ఇత్యర్థం- ఇహ- సంప్రాప్తః పరం- కౌతూహలం- హి- మే.

అన్వయక్రమము - సాట్టప్రాకారతోరణామ్, లంకానగరం, ద్రక్ష్యామి,ఇత్యర్థం,ఇహసంప్రాప్తః,మే, పరం కౌతూహలం(అస్తి) హి.

ప్రతిపదార్థము :- సాట్టప్రాకార తోరణామ్ లంకానగరీం = బురుజులును, ప్రాకారములును, ద్వారములును కలిగి, మిక్కిలి సుందరముగనున్న లంకానగరమును, ద్రక్ష్యామి=చూచెదను. ఇత్యర్థః=ఈ నిమిత్తమై, ఇహ = ఇటకు,సంప్రాప్తః = చేరుకొంటిని, మే=నాకు,పరంకౌతూహలమ్ (అస్తి) హి = గొప్పదైన కుతూహలము గలదుసుమా!

తాత్పర్యము - అతిసుందరములైన ప్రాకారములు, బురుజులు ఉన్నగువానిలో గూడియున్న ఈనగరమును చూడగోరి నే నిటకు వచ్చితిని ఈవిషయమున నాకు గొప్ప కుతూహలము గలదుసుమా!

శ్లో॥ వనా న్యుపవనా నీ హ లంకాయాః కాననాని చ,
సర్వతో గృహముఖ్యాని ద్రష్టు మాగమనం హి మే. 34

పదచ్ఛేదము - వనాని- ఉపవనాని- ఇహ- లంకాయాః- కాననాని- చ। సర్వతః- గృహముఖ్యాని- ద్రష్టుం- ఆగమనం- హి- మే

అన్వయక్రమము :- ఇహ లంకాయాః, వనాని, ఉపవనాని కాననానిచ, సర్వతః, గృహముఖ్యాని, ద్రష్టుం హి, మే ఆగమనం.

ప్రతిపదార్థము :- ఇహ=ఇచ్చట, లంకాయాః=లంకయొక్క, వనాని=తోటలను, ఉపవనాని - ఉద్యానవనములను కాననానిచ-అరణ్యములనున్ను, సర్వతః=అన్నిప్రాంతములందలి. గృహముఖ్యాని=గొప్పభవనములను, ద్రష్టుంహి = చూచుటకొఱకై సుమా ; మే ఆగమనం=నాయొక్క రాక ;

తాత్పర్యము - ఈ లంకయందలి అరణ్యములను, తోటలను, ఉద్యానవనములను, సుందరమైన భవనములను, అంతటను తిరిగి చూడవలయునని, ఇప్పుడిచ్చటికి వచ్చియుంటినిసుమా ;

శ్లో॥ తస్య త ద్వచనం శ్రుత్వా లంకా సా కామరూపిణీ,
భూయ ఏవ పున ర్వాక్యం బభాషే పరుషాక్షరమ్. 35

పదచ్ఛేదము -- తస్య- తత్- వచనం- శ్రుత్వా- లంకా- సా- కామరూపిణీ- భూయః- ఏవ- పునః- వాక్యం- బభాషే- పరుషాక్షరమ్.

అన్వయక్రమము -తస్య తద్వచనం శ్రుత్వా, సా కామరూపిణీ లంకా, భూయః, ఏవ, పరుషాక్షరం వాక్యం, పునః, బభాషే.

ప్రతిపదార్థము:- తస్య- ఆ హనుమంతునియొక్క, తద్వచనం=ఆమాటను, శ్రుత్వా=విని, కామరూపిణీ సా లంకా = కామరూపిణియైన ఆ లంకాధిదేవత, పునః=తిరిగి, భూయఏవ పరుషాక్షరం, వాక్యం = పూర్వముకన్నను పరుషమైన వాక్యమును, బభాషే - పలికెను.

తాత్పర్యము .- కామరూపిణియైన ఆ లంకాదేవత హనుమంతునియొక్క మాటలనువిని, మరల ఇంకను పరుషమైన వాక్యములను ఇట్లు పలికెను.

శ్లో॥ మా మనిర్జిత్య దుర్బుద్ధే రాక్షసేశ్వర పాలితామ్,
న శక్య మద్య తే ద్రష్టుం, పురీయం వానరాధమ. 36

పదచ్ఛేదము :- మాం- అనిర్జిత్య- దుర్బుద్ధే- రాక్షసేశ్వర పాలితామ్- న- శక్యం- అద్య- తే- ద్రష్టుం- పురీ-ఇయం-వానరాధమ.

అన్వయక్రమము:- హే దుర్బుద్ధే ! వానరాధమ ! రాక్షసేశ్వర పాలితాం, మాం అనిర్జిత్య- అద్య- ఇయంపురీద్రష్టుం, తేన శక్యమ్,

ప్రతిపదార్థము .- హే దుర్బుద్ధే వానరాధమ=దుర్బుద్ధివైన, ఓ వానరాధముడా! రాక్షసేశ్వరపాలితాం మాం=రాక్షసప్రభువుచే కాపాడబడుచున్నట్టి నన్ను, అనిర్జిత్య=జయింపకుండ, ఇయంపురీ=ఈపట్టణము, ద్రష్టుం = చూచుటకు, అద్య=ఇప్పుడు, తేన శక్యమ్=నీకు శక్యముగాదు.

తాత్పర్యము .- ఓ వానరాధమా! రాక్షసప్రభువుచే పాలింపబడుచున్న నన్ను జయింపకుండ ఈ పట్టణమును చూచుట నీకు శక్యము గాదుసుమా!

శ్లో॥ తత స్స కపిశార్దూల స్తా మువాచ నిశాచరీమ్,
దృష్ట్వా పురీ మిమాం భద్రే పున ర్యాస్యే యథాగతమ్. 37

పదచ్ఛేదము :- తతః = సః-కపి శార్దూలః-తాం-ఉవాచ-నిశాచరీమ్- । దృష్ట్వా- పురీం- ఇమాం- భద్రే- పునః- యాస్యే-యథాగతమ్.

అన్వయక్రమము - తతః- సః కపి శార్దూలః తాం,నిశాచరీం, ఉవాచ; భద్రే, ఇమాం పురీం దృష్ట్వా, పునః, యథాగతమ్. యాస్యే.

ప్రతిపదార్థము - తత=పిమ్మట, సః కపిశార్దూలః = వానర శ్రేష్ఠుడైన యా హనుమ, తాం నిశాచరీం=ఆ రక్కసిని గూర్చి, ఉవాచ= పలికెను. భద్రే=పూజ్యురాలా! ఇమాం పురీం దృష్ట్వా = ఈనగరముసు తిలకించి, పునః = తిరిగి, యథాగతం యాస్యే = వచ్చినట్లుగనే వెళ్లి పోయెదను.

తాత్పర్యము :- అపుడా హనుమ రక్కసితో ఇట్లు పలికెను. ఓ పూజ్యురాలా! నేను లంకనుచూచి వెంటనే వచ్చినట్లుగనే వెడలి పోయెదను సుమా!

శ్లో॥ తతః కృత్వా మహానాదం సా వై లంకా భయావహమ్
తలేన వానరశ్రేష్ఠం తాడయామాస వేగితా. 38

పదచ్ఛేదము - తతః-కృత్వా-మహానాదం-సా- వై- లంకా- భయావహమ్- తలేన- వానరశ్రేష్ఠం- తాడయామాస- వేగితా॥

అన్వయక్రమము .- సాలంకా,తతః, భయావహం మహానాదం కృత్వా, వేగితా, తలేన, వానరశ్రేష్ఠం, తాడయామాస.

ప్రతిపదార్థము - సాలంకా = ఆరక్కసి, తతః = అప్పుడు, భయావహం మహానాదంకృత్వా = భయంకరమైన గొప్పగర్జనచేసి, వేగితా=మహావేగముగలదై, తలేన=అరచేతితో, వానరశ్రేష్ఠం=హనుమం తుని, తాడయామాస = ప్రహరించెను.

తాత్పర్యము :- అంతట ఆ రక్కసి భయంకరముగా సింహనాదమును గావించి, మహావేగముగా తన అఱచేతితో హనుమంతుని ప్రహరించెను.

శ్లో॥ తత స్స కపి శార్దూలో లంకయా తాడితో భృశమ్,
ననాద సుమహానాదం వీర్యవాన్ పవనాత్మజః. 39

పదచ్ఛేదము :- తతః- సః- కపిశార్దూలః- లంకయా- తాడితః- భృశమ్ । ననాద- సుమహానాదం- వీర్యవాన్- పవనాత్మజః॥

అన్వయక్రమము :- తతః వీర్యవాన్ పవనాత్మజః సః కపిశార్దూలః లంకయా భృశం తాడితః, (సన్) సుమహానాదం ననాద

ప్రతిపదార్థము :- తతః = పిమ్మట, వీర్యవాన్ = వీర్యవంతుఁడును, పవనాత్మజః = వాయునందనుఁడును అగు, సః కపిశార్దూలః = ఆ వానరశ్రేష్ఠుఁడు, సుమహానాదం ననాద = గొప్పధ్వని కలుగునట్లుగా గర్జించెను.

తాత్పర్యము :- మహాపరాక్రమశాలియైన ఆ వానరశ్రేష్ఠుఁడు అట్లు ఆ రక్కసిచే తీవ్రముగా కొట్టఁబడినవాఁడై గొప్పధ్వని కలుగునట్లు పెద్దగా గర్జించెను.

శ్లో॥ తత స్సంవర్తయామాస వామహస్తస్య సో ఽంగులీః
ముష్టినా ఽభిజఘా నైనాం హనుమాన్ క్రోధమూర్ఛితః. 40

పదచ్ఛేదము :- తతః- సంవర్తయామాస- వామహస్తస్య- సః- అంగులీః- । ముష్టినా- అభిజఘాన- ఏనాం- హనుమాన్- క్రోధమూర్ఛితః॥

అన్వయక్రమము :- తతః క్రోధమూర్ఛితః సః హనుమాన్ వామహస్తస్య అంగుళీః సంపవర్తయామాస, ఏనాం ముష్టినా అభిజఘాన.

ప్రతిపదార్థము - తతః=పిమ్మట, క్రోధమూర్ఛితః సః హనుమాన్=క్రోధవివశుడైన ఆ హనుమ, వామహస్తస్య=ఎడమచేతియొక్క, అంగుళీః=వ్రేళ్ళను,సంపవర్తయామాస=ముడిచిచెను, ఏనాం=ఆరక్కసిని, ముష్టినా=పిడికిటితో, అభిజఘాన=గట్టిగాకొట్టెను.

తాత్పర్యము.- హనుమంతుడంతట క్రోధవివశుడై తన ఎడమచేతివ్రేళ్ళను ముడిచి ఆ పిడికిటితో ఆమెను గట్టిగా ఒకదెబ్బకొట్టెను.

శ్లో॥ స్త్రీ చేతి మన్యమానేన నాతిక్రోధ స్స్వయం కృతః
సా తు తేన ప్రహారేణ విహ్వాలాంగీ నిశాచరీ. 41
(పపాత సహసా భూమౌ వికృతానన దర్శనా॥)

పదచ్ఛేదము - స్త్రీ- చ- ఇతి- మన్యమానేన- న- అతిక్రోధః- స్వయం- కృతః- సా- తు- తేన- ప్రహారేణ- విహ్వాలాంగీ- నిశాచరీ.

పదచ్ఛేదము .- పపాత-సహసా-భూమౌ-వికృతా నన దర్శనా.

అన్వయక్రమము.- స్త్రీ చ ఇతి మన్యమానేన స్వయం అతిక్రోధఃనకృతః, సా నిశాచరీతు, తేన ప్రహారేణ విహ్వాలాంగీ వికృతా నన దర్శనా చ సతీ సహసాభూమౌ పపాత.

ప్రతిపదార్థము .— స్త్రీ చ ఇతి మన్యమానేన = ఆడుదికూడను అని తలచుచున్న హనుమంతునిచేత, స్వయం=స్వయముగా, అతిక్రోధః నకృతః=తీవ్రక్రోధము కనబరచబడలేదు. సా నిశాచరీతు=ఆ రక్కసి మాత్రము, తేన ప్రహారేణ=ఆ దెబ్బచేత, విహ్వాలాంగీ = శిథిలమైన దేహముగలదియును,వికృతా నన దర్శనా=వికారమైన ముఖము,కన్నులు గలదియును అగుచు, సహసా=తక్షణమే, భూమౌపపాత=నేలపైబడెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము — తేన ప్రహారేణ = ఎడమచేతితో, జాలిగొట్టిన దెబ్బచేతనే.

తాత్పర్యము — ఆమె స్త్రీ యను దయాబుద్ధితో, హనుమ తీవ్రకోపమును వహింపడాయెను. ఆమె మాత్రము ఆదెబ్బచేతనే శిథిలమైన దేహముగలదై వికృతములైన కన్నులును, నోరును గలిగి వెంటనే నేలపైబడెను.

శ్లో॥ తత స్తు హనుమాన్ ప్రాజ్ఞ స్తాం దృష్ట్వా వినిపాతితామ్,
కృపాం చకార తేజస్వీ మన్యమానః స్త్రియంతు తామ్. 42

పదచ్ఛేదము :— తతః— తు— హనుమాన్— ప్రాజ్ఞః— తాం— దృష్ట్వా— వినిపాతితామ్. కృపాం— చకార— తేజస్వీ— మన్యమానః— స్త్రియం— తు— తామ్.

అన్వయక్రమము — తతః తేజస్వీ సః ప్రాజ్ఞః హనుమాన్ వినిపాతితాం తాందృష్ట్వా, తాం స్త్రియంమన్యమానః, కృపాం చకార.

ప్రతిపదార్థము :— తతః=పిమ్మట, తేజస్వీ ప్రాజ్ఞః హనుమాన్= పరాక్రమముగల ప్రజ్ఞావంతుడైన హనుమ, వినిపాతితాం తాందృష్ట్వా= పడగొట్టబడిన ఆమెను గాంచి, తాం స్త్రియం మన్యమానః=ఆమెను స్త్రీనిగా భావించుచు, కృపాంచకార=దయనుబూనెను.

తాత్పర్యము :— అంతట పరాక్రమవంతుడును, ప్రాజ్ఞుడును అగు హనుమంతుడు, నేలపైబడిన ఆమెనుజూచి అయ్యో నేను ఒకఅబల యగు స్త్రీన హింసించితినే యని తలంచుచు జాలినొందెను.

శ్లో॥ తతో వై భృశసంవిగ్నా లంకా సా గద్గదాక్షరమ్,
ఉవాచా గర్వితం వాక్యం హనుమంతం ప్లవంగమమ్. 43

పదచ్ఛేదము — తతః- వై- భృశసంవిగ్నా- లంకా- సా- గద్గదాక్షరమ్ । ఉవాచ-అగర్వితం- వాక్యం-హనుమంతం- ప్లవంగమమ్-

అన్వయక్రమము — తతః భృశసంవిగ్నా సాలంకా, హనుమంతం ప్లవంగమం గద్గదాక్షరం అగర్వితం వాక్యం, ఉవాచ,

ప్రతిపదార్థము తతః = అంతట, భృశసంవిగ్నా=మిక్కిలి భయవిహ్వలురాలయిన,సాలంకా-ఆ లంకాదిదేవత, హనుమంతం ప్లవంగమం=వానరశ్రేష్ఠుడైన హనుమను, గద్గదాక్షరం = తొట్రుపడుచున్న అక్షరములు కలిగినట్టి, అగర్వితం వాక్యం=గర్వరహితమైనట్టి వచనములను, ఉవాచ=పలికెను.

తాత్పర్యము - అంతట ఆమె మిక్కిలి భయగ్రస్తయై, గర్వమునువీడి, గద్గదాక్షరములలో హనుమంతునిగూర్చి ఇట్లు పలికెను.

శ్లో॥ ప్రసీద సుమహాబాహో త్రాయస్వ హరిసత్తమ,
సమయే సౌమ్య తిష్ఠంతి సత్త్వవంతో మహాబలాః. 44

పదచ్ఛేదము - ప్రసీద- సుమహాబాహో- త్రాయస్వ- హరిసత్తమ- సమయే- సౌమ్య- తిష్ఠంతి- సత్త్వవంతః- మహాబలాః.

అన్వయక్రమము :- సుమహాబాహో, హరిసత్తమ, ప్రసీద; త్రాయస్వ; సౌమ్య ! సత్త్వవంతః మహాబలాః సమయేతిష్ఠంతి.

ప్రతిపదార్థము :- సుమహాబాహో=మహావీరుడా ! ప్రసీద = దయచూపుము. హరిసత్తమ ! = ఓ వానరోత్తముడా ! త్రాయస్వ=

నన్నురక్షింపుము, సౌమ్య ! = ఓ సజ్జనుడా ! సత్త్వవంతః మహాబలాః = ధైర్యముగలవీరులు, సమయే=షట్కాయమునందు, తిష్ఠంతి = నిలతురు.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము - సమయేతిష్ఠంతి = శాస్త్రమర్యాదయందు నిలుతురు.
"స్త్రీ నహంతివ్యా" అనునది శాస్త్రవాక్యముకదా !)

గోవిందరాజీయము :- సమయము = వ్యవస్థ, కట్టుబాటు, నియమ సత్త్వవంతః = ధైర్యవంతః.

తాత్పర్యము :— మహావీరుడా ! అనుగ్రహింపుము. వానరోత్తముడా, నన్ను రక్షింపుము; ఓ సజ్జనుడా ! ఉత్తమములైన వీరులు, ధర్మనియమములకు కట్టుబడియుందురుగదా !

శ్లో॥ అహం తు నగరీ లంకా స్వయ మేవ ప్లవంగమ,
నిర్జితా హం త్వయా వీర విక్రమేణ మహాబల. 45

పదచ్ఛేదము.- అహం- తు- నగరీ- లంకా- స్వయం- ఏవ- ప్లవంగమ ! నిర్జితా- అహం- త్వయా- వీర- విక్రమేణ- మహాబల.

అన్వయక్రమము - ప్లవంగమ ! అహంతు స్వయమేవ, లంకానగరీ; వీర ! మహాబల ! అహం విక్రమేణ. త్వయా, నిర్జితా.

ప్రతిపదార్థము - ప్లవంగమ ! = ఓ వానరోత్తముడా ! అహంతు=నే ననగా, స్వయమేవ = స్వయముగనే, లంకానగరీ = లంకానగరిని, వీర ! ఓ వీరుడా, మహాబల ! = ఓ బలాఢ్యుడా, విక్రమేణ = పరాక్రమముచేత, అహం=నేను, త్వయానిర్జితా = నీచేత నోడింపబడితిని.

తాత్పర్యము :- ఓ మహావీరుడా! నేనే స్వయముగా లంకా నగరాధిదేవతను అట్టి నేను నీయొక్క పరాక్రమముచే నేడు పూర్తిగా ఓడింపబడితిని.

శ్లో॥ ఇదం తు తథ్యం శ్రుణు వై బ్రువంత్యా మే హరీశ్వర,
స్వయంభువా పురా దత్తం వరదానం యథా మమ. 46

పదచ్ఛేదము.- ఇదం- తు- తథ్యం- శ్రుణు- వై- బ్రువంత్యాః- మే- హరీశ్వర! స్వయంభువా- పురా- దత్తం- వరదానం- యథా- మమ.

అన్వయక్రమము .— హరీశ్వర! పురా స్వయంభువా మమ వరదానం యథా దత్తం, ఇదం తథ్యం బ్రువంత్యాః మే శ్రుణు.

ప్రతిపదార్థము — హరీశ్వర! = ఓ వానరశ్రేష్ఠుడా, పురా= పూర్వము, స్వయంభువా- బ్రహ్మదేవుని చేత, మమ = నాకు, వరదానం యథా దత్తం-వరదానమెట్లు చేయబడినదో, బ్రువంత్యాః=చెప్పుచున్నట్టి, మే = నాయొక్క, ఇదం తథ్యం =యథార్థ వచనమును, శ్రుణు=వినుము.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- శ్రుణు=నీపై దయతో, నీకు ఉపయోగించు విషయమును చెప్పుచున్నాను కావున సావధానముగా వినుము.

తాత్పర్యము - ఓ వానరశ్రేష్ఠుడా! పూర్వము బ్రహ్మదేవుని చే నాకీయబడిన వరమునుగూర్చి చెప్పుచున్నాను; నీవా యథార్థ విషయమును శ్రద్ధగావినుము.

శ్లో॥ యదా త్వాం వానరః కశ్చి ద్విక్రమా ద్వశ మానయేత్,
తదా త్వయా హి విజ్ఞేయం రక్షసాం భయ మాగతమ్. 47

పదచ్ఛేదము : యదా- త్వాం- వానరః- కశ్చిత్- విక్రమాత్- వశం- ఆనయేత్ । తదా- త్వయా- హి- విజ్ఞేయం- రక్షసాం- భయం-- ఆగతమ్.

అన్వయక్రమము :- యదా త్వాం కశ్చిత్ వానర విక్రమాత్ః వశం ఆనయేత్, తదా త్వయా రక్షసాం భయంఆగతం (ఇతి)విజ్ఞేయంహి

ప్రతిపదార్థము :- యదా=ఎప్పుడయితే, త్వాం = నిన్ను, కశ్చిత్ వానరః = ఒకానొకవానరుడు, విక్రమాత్=పరాక్రమముచేత, వశం ఆనయేత్ = వశమునేసుకొనునో (జయించునో) తదా = అప్పుడు, రక్షసాం= రాక్షసులకు భయంఆగతం (ఇతి)=భయమువచ్చినది (అని) విజ్ఞేయంహి= తెలిసికొనవలెనుసుమా ।

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము:- :- రక్షసాంభయం=తన అపజయమునగా, సర్వరాక్షసులకు సంభవించిన అపజయమని తెలుపబడెను.

గోవిందరాజీయము :- రావణుని దిగ్విజయకాలమున శివుని భటుడైన నందీశ్వరుడు పున్నగువారు లంకను వెంటనే నశింపచేయగోరి శపింపబోవగా, ఆ లంకాధిదేవత, ఆ వినాశమును తప్పింపుమని బ్రహ్మదేవుని వేడుకొనెను. ఆయన ఆమెతో నీకు వినాశమిప్పుడు తప్పును. కాని ఒకానొకవానరుడు నిన్నెప్పుడు ఓడించునో అప్పుడు నీకు వినాశము సంభవించును అని ఆనాడు జరిగినగాధ నిచ్చట స్మరించుకొనవలెను

తాత్పర్యము :- ఒకానొక వానరుడు ఎప్పుడయితే నిన్ను జయించునో అప్పుడే రాక్షసులెల్లరకును, కీడుమూడినదని గ్రహింపుము.

శ్లో॥ స హి మే సమయ స్సౌమ్య ప్రాప్తో ద్య తవ దర్శనాత్
స్వయంభు విహిత స్సత్యో న తస్యాస్తి వ్యతిక్రమః. 48

పదచ్ఛేదము :- సః- హి- మే- సమయః- సౌమ్య-ప్రాప్తః- అద్య- తవ- దర్శనాత్- స్వయంభువిహితః- సత్యః- న- తస్య-అస్తి- వ్యతిక్రమః.

అన్వయక్రమము :- సౌమ్య! అద్య మే తవదర్శనాత్ సః సమయః ప్రాప్తఃహి, స్వయంభువిహితః సత్యః; తస్య, వ్యతిక్రమః న అస్తి.

ప్రతిపదార్థము :- సౌమ్య! = ఓ ఉత్తముడా, అద్య = నేడు, మే = నాకు, తవదర్శనాత్ =నీ దర్శనమువలన, సః సమయః= ఆ నిర్ణయము, ప్రాప్తఃహి = ప్రాప్తించినదిగదా!, స్వయంభువిహితః= బ్రహ్మదేవునిచే విధింపబడినట్టిది, సత్యః =యదార్థమేయగును; తస్య = ఆ నిర్ణయమునకు, వ్యతిక్రమః= వ్యతిరేకము, నఅస్తి=ఉండదు.

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- రావణుడు నందికేశ్వరుని ఎదుర్కొనినప్పుడు, నందికేశ్వరుడొసంగిన శాపముచే, అనాడే సంభవింపవలసిన లంకా వినాశము, బ్రహ్మదేవుని వర ప్రభావముచే వానరాగమనపర్యంతము ఆగెననెడి కథ ఇచ్చట చేర్చుకొనవలెను. అని తీర్థులు అను వ్యాఖ్యానకారుడు నుడివెను.

తాత్పర్యము:- నేడు నాకు నీ దర్శన మయినందువలన బ్రహ్మదేవుడు చేసిన నిర్ణయసమయము లభ్యమైనది. సృష్టికర్తయగు బ్రహ్మ నిర్ణయము సత్యమైతీరును. ఆయన నిర్ణయమునకు విపర్యయ మెన్నడును ఉండదు.

శ్లో॥ సీతానిమిత్తం రాజ్ఞస్తు రావణస్య దురాత్మనః,
రక్షసాం చైవ సర్వేషాం వినాశ స్సముపాగతః. 49

పదచ్ఛేదము :- సీతానిమిత్తం- రాజ్ఞః- తు- రావణస్య- దురాత్మనః। రక్షసాం- చ- ఏవ- సర్వేషాం- వినాశః- సముపాగతః.

అన్వయక్రమము :- సీతానిమిత్తం, దురాత్మనః, రాజ్ఞః, రావణస్య, సర్వేషాం, రక్షసాంచైవ, వినాశః, సముపాగతః.

ప్రతిపదార్థము :- సీతానిమిత్తం=సీతమ్మకారణముగా, దురాత్మనః=దుర్మార్గుడైనట్టి, రాజ్ఞః రావణస్య = రాజగు రావణునికిని, సర్వేషాం రక్షసాంచైవ=ఎల్ల రాక్షసులకునుగూడ, వినాశః సముపాగతః = వినాశము సంప్రాప్తించినది.

తాత్పర్యము :- ఇట్లు సీతానిమిత్తముగా దుర్మార్గుడైన రావణునికిని, సమస్తరాక్షసులకును, నేడు వినాశము సంభవించుచున్నదిసుమా।

శ్లో॥ తత్ప్రవిశ్య హరిశ్రేష్ఠ పురీం రావణపాలితామ్,
విధత్స్వ సర్వకార్యాణి యాని యానీహ వాంఛసి. 50

పదచ్ఛేదము :- తత్-ప్రవిశ్య- హరిశ్రేష్ఠ। -పురీం- రావణపాలితామ్- విధత్స్వ- సర్వకార్యాణి- యాని- యాని- ఇహ- వాంఛసి.

అన్వయక్రమము - తత్, హే హరిశ్రేష్ఠ। రావణపాలితాం పురీం, ప్రవిశ్య- యాని, యాని, వాంఛసి (తాని) సర్వాణి కార్యాణి, ఇహ విధత్స్వ.

ప్రతిపదార్థము.- తత్ = ఆ కారణముచేత, హే హరిశ్రేష్ఠ। - ఓ వానరోత్తముడా, రావణపాలితాంపురీం = రావణునిచే పాలింపబడిన

నగరమును, ప్రవిశ్య=ప్రవేశించి, యానియాని=వేటినివేటిని, వాంఛసి = (చేయ) గోరుచున్నావో, (తాని) సర్వాణికార్యాణి=ఆ పనులన్నిటిని,ఇహ= లంకలో,విధత్స్వ = నెరవేర్చుకొనుము.

తాత్పర్యము - మహాత్మా ! రాక్షసరక్షితమైన ఈ నగరమును ప్రవేశించి, నీ వేయే కార్యములను చేయగోరుచున్నావో,ఆ సమస్తకార్యములను చక్కగా నెరవేర్చుకొనుము.

శ్లో॥ ప్రవిశ్య శాపోపహతాం హరీశ్వర
శుభాం పురీం రాక్షసముఖ్య పాలితామ్ ।
యదృచ్ఛయా త్వం జనకాత్మజాం సతీం
విమార్గ సర్వత్రగతో యథాసుఖమ్॥ 51

ఇత్యార్షే శ్రీమద్వాల్మీకి రామాయణే ఆదికావ్యే
సుందరకాండే లంకాధిదేవతా విజయోనామ
తృతీయస్సర్గః

పదచ్ఛేదము -ప్రవిశ్య- శాపోపహతాం- హరీశ్వర- శుభాం- పురీం- రాక్షస ముఖ్యపాలితాం । యదృచ్ఛయా- త్వం- జనకాత్మజామ్- సతీం- విమార్గ- సర్వత్ర- గతః- యథాసుఖం.

అన్వయక్రమము -- హే హరీశ్వర ! శాపోపహతాం, రాక్షస ముఖ్యపాలితాం, శుభాంపురీం, త్వం యదృచ్ఛయా, ప్రవిశ్య, సర్వత్ర గతః, (సన్) యథాసుఖం, సతీం. జనకాత్మజాం । విమార్గ.

ప్రతిపదార్థము -- హే హరీశ్వర=ఓ వానరశ్రేష్ఠుడా ! శాపోపహతాం = నందికేశ్వరుని శాపముచేత, నిర్వీర్యమైన, రాక్షస ముఖ్య పాలితాం = రావణాసురునిచే, పాలింపబడుచున్నట్టి, శుభాంపురీం =

ఈ ఉత్తమమైన నగరమును, త్వం = నీవు, యదృచ్ఛయా = స్వైరనిశ్చయముచే, ప్రవిశ్య = ప్రవేశించి, యథాసుఖమ్ = నీకు సుఖమని తోచినట్లుగా, సర్వత్ర గతః (సన్) = అన్ని ప్రదేశములకును పోయినవాడవై సతీం జనకాత్మజామ్ = మహాపతివ్రతయైన జానకీదేవిని, విమార్గ = అన్వేషింపుము.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము – శాపోపహతాం = నందికేశ్వరుని శాపముచే, నాశనమునొందు కాలము సమీపించియున్న, సర్వత్ర = రావణాంతఃపుర పర్యంతము, 'జానకీం విమార్గ' = అనుటచే, సీత లంకలోనే యున్నదని సూచింపబడినది.

తాత్పర్యము :- నందికేశ్వరుని శాపముచే దుర్బలమైనట్టి శుభకరమైన, రావణనగరమునందు ప్రవేశించి, మహాపతివ్రతయైన సీతను ఎల్లయెడల సుఖముగా వెదకుము.

ఇది శ్రీమత్సుందరకాండమున
"సుబోధిని" యను ఆంధ్రవివరణమున
లంకాధిదేవతా విజయము అను
తృతీయ సర్గము
హరిః ఓం తత్ సత్.

శ్రీ రామాయ నమః

శ్రీ రామ శరణే గురుభ్యోనమః

చతుర్థ సర్గము

శ్లో॥ స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీమ్,
విక్రమేణ మహాతేజా హనుమాన్ కపిసత్తమః. 1

శ్లో॥ అద్వారేణ మహాబాహుః ప్రాకార మభిపుప్లువే,
నిశి లంకాం మహాసత్త్వో వివేశ కపికుంజరః 2

పదచ్ఛేదము .- సః- నిర్జిత్య- పురీం- శ్రేష్ఠాం-లంకాం-తాం-కామరూపిణీం- విక్రమేణ- మహాతేజా - హనుమాన్- కపిసత్తమః అద్వారేణ - మహాబాహుః- ప్రాకారం- అభిపుప్లువే- నిశి-లంకాం- మహాసత్త్వః- వివేశ- కపికుంజరః.

అన్వయక్రమము - మహాతేజాః, మహాబాహుః కపిసత్తమః స హనుమాన్ కామరూపిణీం, శ్రేష్ఠాం, తాం, లంకాం పురీం, విక్రమేణ, నిర్జిత్య: అద్వారేణ, ప్రాకారం, అభిపుప్లువే. మహాసత్త్వః, స కపికుంజరః నిశిలంకాం వివేశ.

ప్రతిపదార్థము :- మహాతేజాః = గొప్పతేజస్సుగలవాడును, మహాబాహుః = గొప్ప పరాక్రమముగలవాడును, కపిసత్తమః=వానరులలో శ్రేష్ఠుడును అగు, సః హనుమాన్ = ఆ హనుమ, కామరూపిణీం = కామరూపముగలిగినట్టి, తాం లంకాంపురీం = ఆ లంకానగరిని, విక్రమేణ=పరాక్రమముచే, నిర్జిత్య=జయించి, అద్వారేణ=ప్రక్కమార్గమున, ప్రాకారం

అభిప్లుపే = నగర ప్రాకారమునుదాటి లోనికి గెంతెను, మహాసత్త్వః సః కపికుంజరః = సత్త్వశాలియైన ఆ వానర శ్రేష్ఠుడు, లంకాం = లంకానగరమును, నిశి = రాత్రి సమయమున, వివేశ = ప్రవేశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

బొంబాయి ప్రతి :- "అభిప్లుపే" అనుటకు బదులుగా "అవప్లుపే" అని కలదు. అప్పుడు హనుమ ప్రాకారమునుండి క్రిందికిదూకెను. అని అర్థము.

తిలకము :— "అద్వారేణ" = 'శత్రోః పురం గ్రామం గృహం వా. అద్వారేణ ప్రవిశేత్ శత్రువినాశాయ' అను నీతిస్మృతి ననుసరించి, శత్రువినాశము కోరువాడు, ఆ శత్రువుయొక్క పట్టణమును గాని, గ్రామమునుగాని, గృహమునుగాని, ద్వారముగుండాకాక, ప్రక్కత్రోవనుండియే ప్రవేశింపవలెను.

వాసుదాసస్వామి :-

[శ్లో॥ అద్వారేణ రిపో ర్గేహం ద్వారేణ సుహృదో గృహాన్,
ప్రవిశంతి నరా ధీరా ద్వారా ణ్యేతాని ధర్మతః.
భారతము, సభాపర్వము

శత్రుస్థానమును అద్వారమున, ప్రవేశించుట రాజనీతి. జరాసంధునిమీదికి యుద్ధమునకు పోయినప్పుడు శ్రీకృష్ణభీమార్జునులు, అద్వారమునసే ప్రవేశించిరిగదా!

తాత్పర్యము:– అమిత బలసంపన్నుడైన, ఆ వానరశ్రేష్ఠుడగు హనుమ తన పరాక్రమముచే కామరూపిణియైన లంకను జయించి, ఆ

మహాసత్త్వుడు ద్వారమునుండిగాక, ఆ లంకాప్రాకారమును, ప్రక్కనుండియే అధిరోహించి, ఆ రాత్రిసమయమున,లంకానగరమున ప్రవేశించెను.]

శ్లో॥ ప్రవిశ్య నగరీం లంకాం కపిరాజ హితంకరః,
చక్రే ఽథ పాదం సవ్యం చ శత్రూణాం స తు మూర్ధని. 3

పదచ్ఛేదము :- ప్రవిశ్య- నగరీం- లంకాం- కపిరాజహితంకరః । చక్రే- అథ- పాదం- సవ్యం- చ- శత్రూణాం, సః- తు- మూర్ధని॥

అన్వయక్రమము :- అథ, సః కపిరాజహితంకరః, లంకా నగరీం ప్రవిశ్య, శత్రూణాం, మూర్ధని, సవ్యం పాదంచక్రే॥

ప్రతిపదార్థము :- అథ=ఆ తరువాత, సః కపిరాజహితంకరః=వానర(శ్రేష్ఠుడైన) రాజైన, సుగ్రీవునకు ప్రియమును గూర్చునట్టి ఆ హనుమ, లంకానగరీం ప్రవిశ్య=లంకానగరమును ప్రవేశించి, శత్రూణాం మూర్ధని శత్రువుల శిరమునందుగూడ, సవ్యంపాదంచక్రే=ఎడమ పాదమును మోపెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము:- శత్రునగరమున మొట్టమొదట ఎడమకాలు మోపుట యనగా, శత్రువుల తలలపై మోపుటయే యగును. అట్లుగా, విజయప్రద మగుననియే ఇచ్చటి భావము.

[శ్లో॥ ప్రయాణకాలే స్వగృహప్రవేశే వివాహకాలేపి చ దక్షిణాంఘ్రిం
కృత్వాగ్రతః శత్రుపురప్రవేశేవామం నిదధ్యాత్ చరణం నృపాలః

(బృహస్పతి వచనము)

ప్రయాణసమయమునందును, తనయింటిని ప్రవేశించునప్పుడును, వివాహసమయమునందును, కుడికాలును మొదట మోపవలెను. శత్రుపుర ప్రవేశమునమాత్రము ఎడమకాలును ముందుమోపవలెను.

తాత్పర్యము .- వానరరాజైన సుగ్రీవుడు తనకు అప్పగించిన ప్రియమైన కార్యమును సాధించుచున్నట్టి ఆ హనుమ, లంకానగరమును ప్రవేశించుచు, మొదటగా తన ఎడమపాదమును మోపెను. ఆ మోపట శత్రువుల శిరముపై మోపుటయే అయ్యెను.

శ్లో॥ ప్రవిష్ట స్సత్త్వసంపన్నో నిశాయాం మారుతాత్మజః,
స మహాపథ మాస్థాయ ముక్తాపుష్ప విరాజితమ్. 4

పదచ్ఛేదము:- ప్రవిష్టః- సత్త్వసంపన్నః- నిశాయాం- మారుతాత్మజః- సః మహాపథం- ఆస్థాయ- ముక్తాపుష్పవిరాజితమ్.

అన్వయక్రమము:- ప్రవిష్టః, మారుతాత్మజః, సత్త్వసంపన్నః సః, ముక్తాపుష్పవిరాజితమ్, మహాపథం, ఆస్థాయ (లంకాం, అభియయౌ)

ప్రతిపదార్థము - ప్రవిష్టః=అట్లు ప్రవేశించినట్టి. మారుతాత్మజః = వాయునందనుడును, సత్త్వసంపన్నః = మహాబలశాలియును అగు, సః=ఆ హనుమ, నిశాయాం=రాత్రిసమయమున, ముక్తాపుష్పవిరాజితం = ముత్యములతోడను, పుష్పములతోడను, విరాజిల్లునట్టి, మహాపథం=రాజమార్గమును, ఆస్థాయ=చేరి, (లంకాం = లంకనుగూర్చి, అభియయౌ = వెడలెను.)

తాత్పర్యము .- మహాబలాఢ్యుడైన హనుమ, రాత్రిసమ

యమునందే అట్లు ప్రవేశించి ముత్యములరోడను, ప్రకాశించుచున్న రాజ మార్గమునుచేరి, ఆ మార్గముగుండా లంకలోనికేగెను

శ్లో॥ సేవితాం రాక్షసై ర్భీమై ర్బలిభి శ్శస్త్రపాణిభిః,
తత స్తు తాం పురీం లంకాం రమ్యా మభియయౌ కపిః. 5

పదచ్ఛేదము .- సేవితాం- రాక్షసైః- భీమైః- శస్త్రపాణిభిః తతః బలిభిః- తు-తాం- పురీం- లంకాం- రమ్యాం- అభియయౌ- కపిః॥

అన్వయక్రమము :- తతః,కపిః, భీమైః బలిభిః, శస్త్రపాణిభిః, రాక్షసైః, సేవితాం, రమ్యాం- తాం- లంకాపురీం- అభియయౌ.

ప్రతిపదార్థము - తతః = పిమ్మట, కపిః=హనుమ, భీమైః= భీకరులును, బలిభిః=బలాఢ్యులును, శస్త్రపాణిభిః=ఆయుధహస్తులునైనట్టి, రాక్షసైః=రాక్షసులచే, సేవితాం=సేవింపబడినట్టి,రమ్యాం=సుందరమైనట్టి, తాం లంకాంపురీం=ఆ లంకానగరిని, అభియయౌ=ప్రవేశింపబోయెను.

తాత్పర్యము :- మహాభయంకరులైన ఆయుధహస్తులైన రాక్షసులచే రక్షింపబడుచున్న రమ్యమైనట్టి ఆ లంకానగరిని, హనుమ చేర జనుచుండెను.

శ్లో॥ హసితోత్కృష్టనినదై స్తూర్యఘోష పురస్సరైః,
వజ్రాంకుశ నికాశై శ్చ వజ్రజాల విభూషితైః॥
గృహమేఘైః పురీ రమ్యా బభాసే ద్యౌ రివాంబుదైః. 6

పదచ్ఛేదము :- హసితోత్కృష్ట నినదైః = తూర్యఘోష పురస్సరైః- వజ్రాంకుశ నికాశైః- చ వజ్రజాలవిభూషితైః- గృహమేఘైః- పురీ- రమ్యా- బభాసే- ద్యౌః- ఇవ- అంబుదైః॥

అన్వయక్రమము :- హసితోత్కృష్ట నినదైః, తూర్యఘోష పురస్సరైః, వజ్రాంకుశనికాశైః, వజ్రజాలవిభూషితైః, గృహమేఘైః, రమ్యాపురీ, అంబుదైః, ద్యౌః ఇవ బభాసే.

ప్రతిపదార్థము .- హసితోత్కృష్ట నినదైః=పెద్ద నవ్వులతో గూడిన ధ్వనులతో, తూర్యఘోషపురస్సరైః = వివిధవాద్యముల ధ్వనుల తోడను, వజ్రాంకుశనికాశైః=వజ్రము, అంకుశము మున్నగువానితో పోలినట్టి, వజ్రజాలవిభూషితైః = వజ్రగవాక్షములతో వెలయుచున్నట్టి, గృహమేఘైః=గృహశ్రేష్ఠములతో, రమ్యాపురీ=సుందరమైన ఆ నగరి, అంబుదైః ద్యౌః ఇవ=మేఘములతో, ఆకాశమువలె, బభాసే=మిక్కిలి ప్రకాశించెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము .- వజ్రాంకుశ నికాశైః=వజ్రము అంకుశముగాగల్గినట్టి, ఐరావత దిగ్గజముతో సమానమైనట్టి.

తాత్పర్యము .- వివిధ వాద్యధ్వనులతో, పెద్ద నవ్వుల ధ్వనులతో నిండినవియును, ఐరావత దిగ్గజమువలె తెల్లనివియును, వజ్రనిర్మిత మైన గవాక్షములతో ప్రకాశించుచున్నవియును అగు ఉన్నతమైన గృహములతో, ఆ లంకానగరము మేఘములతో ఆకాశమువలె మిక్కిలి సుందరముగా ప్రకాశించెను.

శ్లో॥ ప్రజజ్వాల తదా లంకా రక్షోగణగృహైః శుభైః ,
సితాభ్రసదృశై శ్చిత్రైః పద్మస్వస్తిక సంస్థితైః
వర్ధమానగృహై శ్చాపి సర్వత సువిభూషితా॥ 7

పదచ్ఛేదము - ప్రజజ్వాల- తదా- లంకా-రక్షోగణగృహైః- శుభైః- సితాభ్రసదృశైః- చిత్రైః- పద్మస్వస్తిక సంస్థితైః- వర్ధమాన గృహైః- చ- అపి- సర్వతః- సువిభూషితా॥

అన్వయక్రమము - సితాభ్రసదృశైః, చిత్రైః, పద్మ స్వస్తిక సంస్థితైః, వర్ధమాన గృహైః చ అపి శుభైః, రక్షోగణగృహైః, సర్వతః సువిభూషితా, లంకా తదా ప్రజజ్వాల.

ప్రతిపదార్థము .- సితాభ్రసదృశైః = తెల్లని మేఘములతో, సమానముగానున్న, చిత్రైః= రంగురంగులతో ప్రకాశించుచున్నవియును పద్మస్వస్తికసంస్థితైః=పద్మము, స్వస్తికము అను లక్షణములుగలవియును వర్ధమానగృహైశ్చ = వర్ధమానమను పేరుగల గృహములును, శుభైః= మంగళకరములును అగు, రక్షోగణగృహైః=రాక్షససమూహములయొక్క భవనములతో, సర్వతః సువిభూషితా = అంతటను ప్రకాశించుచున్నట్టి, (అలంకరింపబడి ప్రకాశించుచున్న) లంకా=లంకానగరి, తదా=ఆ సమయమున, ప్రజజ్వాల=గొప్పగా ప్రజ్వరిల్లుచుండెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు :

తిలకము - వర్ధమానగృహైః=వర్ధమానమను సంజ్ఞగల గృహములచే.

["శ్లో॥ చతుశ్శాలం చతుర్ద్వారం సర్వతోభద్ర సంజ్ఞితమ్
పశ్చిమద్వార రహితం నంద్యావర్తాహ్వయం తు తమ్
దక్షిణద్వార రహితం వర్ధమానం ధనప్రదమ్.
ప్రాక్ ద్వార రహితం స్వస్తికాఖ్యం పుత్రధనప్రదమ్.
(వరహమిహిర సంహిత)

1) నాలుగు వసారాలును, నాలుగు ద్వారములును గలది సర్వతో భద్రము.

2) పశ్చిమద్వారములేనట్టి భవనము నంద్యావర్తము అనబడును.

3) దక్షిణద్వారములేనిది వర్ధమానమని పిలువబడును. ఇది అధిక ధనప్రదమైనదగును.

4) తూర్పున గుమ్మములేనిది స్వస్తిక మనబడును. ఈ భవనము పుత్రగనప్రదమై యుండును. (ఇవి అన్నియును రాజుల గృహభేదములు)

తాత్పర్యము :- తెల్లని మేఘమువంటివియును, రంగురంగులతో ప్రకాశించునవియును, పద్మము స్వస్తికము, వర్ధమానము అను పేరులుగల భవన విశేషములు గలవియును, మంగళకరములును అగు రాక్షసమందిరములతో ఎల్లయెడల మురిపెట గొలుపుచున్న ఆ లంకానగరము గొప్పకాంతితో విరాజిల్లుచుండెను.

శ్లో॥ తాం చిత్రమాల్యాభరణాం కపిరాజ హితం కరః
రాఘవార్థం చరన్ శ్రీమాన్ దదర్శ చ ననంద చ॥

పదచ్ఛేదము - తాం- చిత్రమాల్యాభరణాం - కపిరాజహితం కరః । రాఘవార్థం- చరన్- శ్రీమాన్- దదర్శ- చ- ననంద- చ॥

అన్వయక్రమము :- కపిరాజ హితంకరః, శ్రీమాన్, సః రాఘవార్థం చరన్, చిత్రమాల్యాభరణాం, తాం దదర్శ చ, ననందచ.

ప్రతిపదార్థము - కపిరాజ హితంకరః-సుగ్రీవునకు ప్రియమును గూర్చునట్టి, శ్రీమాన్ సః=శుభలక్షణపూర్ణుడైన హనుమ, రాఘవా

ర్థం చరన్ = శ్రీరామునికొఱకు పర్యటించుచు, చిత్రమాల్యాభరణాం = విచిత్రములైన మాలికలును, అభరణములును గలిగినట్టి, తాం = ఆ లంకా నగరిని, దదర్శ = చూచెను. ననంద చ - ఆనందించెనుకూడాను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు :

రామానుజీయము :- ననంద చ=దుష్ప్రవేశమైనదైనప్పటికిని లంకను సునాయాసముగ ప్రవేశించి చూడగల్గియున్నాను అందుచేత రామ సుగ్రీవుల మనోరథసిద్ధి జరుగును. అని ఆనందించెను.

తాత్పర్యము - విచిత్రములైన మాలికలతోడను, అభరణములతోడను, రమ్యమైయున్న ఆ లంకను, రామకార్యార్థమై సుగ్రీవ ప్రియమునుగోరి, సంచరించుచు,నగరదృశ్యములను జూచుచు తనకార్యము ఫలోన్ముఖము కాబోవుచున్నదని ఆనందించెను.

శ్లో॥ భవనా ద్భవనం గచ్ఛన్ దదర్శ పవనాత్మజః
వివిధాకృతిరూపాణి భవనాని తత స్తతః. 9

పదచ్ఛేదము :- భవనాత్- భవనం- గచ్ఛన్- దదర్శ- పవనాత్మజః వివిధాకృతిరూపాణి- భవనాని- తతః తతః॥

అన్వయక్రమము :- పవనాత్మజః, భవనాత్, భవనం, గచ్ఛన్, తతః, తతః, వివిధాకృతిరూపాణి, భవనాని, దదర్శ.

ప్రతిపదార్థము :- పవనాత్మజః = వాయునందనుడు, భవనాత్ భవనం గచ్ఛన్ = ఒక భవనమునుండి వేరొక భవనమునకు బోవుచు, తతః, తతః = ఆయా భవనములపైనుండి, వివిధాకృతిరూపాణి=వివిధములైన ఆకారములును, స్వరూపములును కలిగినట్టి, భవనాని=భవనములను, దదర్శ=చూచెను.

తాత్పర్యము :- హనుమ ఒకయింటినుండి వేరొకయింటికి వెడలుచు, వివిధములైన ఆకారములతో, సుందరమైన రూపములుగలిగిన అచ్చటి భవనములను నలువైపులనుండి చూచెను.

శ్లో॥ శుశ్రావ మధురం గీతం త్రిస్థానస్వరభూషితమ్
స్త్రీణాం మదసమృద్ధానాం దివి చాప్సరసా మివ. 10

పదచ్ఛేదము,- శుశ్రావ- మధురం - గీతం - త్రిస్థాన స్వర భూషితమ్- స్త్రీణాం- మద సమృద్ధానాం- దివి- చ- అప్సరసాం- ఇవ.

అన్వయక్రమము .- దివి, అప్సరసాంఇవ, మదసమృద్ధానాం స్త్రీణాం, త్రిస్థాన స్వరభూషితమ్- మధురం- గీతం- శుశ్రావ.

ప్రతిపదార్థము :- దివి = స్వర్గమునందు అప్సరసాంఇవ= అప్సరసలవలెనున్నట్టి, మదసమృద్ధానాం= మదవతులై యున్న, స్త్రీణాం= సుందరుల యొక్క, త్రిస్థాన స్వరభూషితమ్=(వక్షము, కంఠము, శిరము అను) మూడుస్థానములందు వెలసినట్టి, మధురంగీతం=(మంద్రమధ్యమ తారస్వరములతో), మధురముగ పాడబడుచున్నట్టి గానమును, శుశ్రావ= వినెను.

తాత్పర్యము :- స్వర్గమునందలి అప్సరసల వలె, విలాసవతులైనస్త్రీలు, వక్షము, కంఠము, శిరము. అను మూడుస్థానములందు జనించు మంద్ర మధ్యమ తారస్వరములతో, మధురముగా పాడుచున్న గీతములను హనుమంతుడాకర్ణించెను.

శ్లో॥ శుశ్రావ కాంచీనినదం నూపురాణాం చ నిస్స్వనమ్.
సోపాననినదాం శ్చైవ భవనేషు మహాత్మనామ్. 11

పదచ్ఛేదము – శుశ్రావ- కాంచీనినదం- నూపురాణాం - చ- నిస్వనమ్- సోపాననినదాన్- చ- ఏవ- భవనేషు- మహాత్మనామ్.

అన్వయక్రమము.- మహాత్మానాం భవనేషు కాంచీనినదం, నూపురాణాం, నిస్వనంచ, సోపాన నినదాన్చైవ శుశ్రావ.

ప్రతిపదార్థము – మహాత్మనాంభవనేషు = మహనీయులైన (రాక్షసుల) భవనములయందు, కాంచీనినదం = స్త్రీలమొలనూలు లందలి చిరుగంటలధ్వనిని, నూపురాణాం నిస్వనంచ=కాలియందెల రవళిని, సోపాన నినదాన్చైవ=మెట్లపై (వారు నడచునప్పుడు కలిగిన ధ్వనులను, శుశ్రావ= ఆలకించెను.

తాత్పర్యము.- వానరుల భవనములందు స్త్రీలు సంచరించు నప్పుడు కలుగునట్టి బంగరు మొలనూలు గంటల ధ్వనులను, మణినూపుర నినాదములను సోపానములపై ఆభరణములతో వారు చరించునప్పుడు కలుగు ధ్వనులను హనుమ వినుచుండెను.

శ్లో॥ ఆస్ఫోటిత నినాదాం శ్చ క్ష్వేళితాం శ్చ తత స్తతః
శుశ్రావ జపతాం తత్ర మంత్రాన్ రక్షోగృహేషు వై. 12

పదచ్ఛేదము.- ఆస్ఫోటితనినాదాన్- చ- క్ష్వేళితాన్-చ-తతః- తతః- శుశ్రావ- జపతాం- తత్ర- మంత్రాన్- రక్షోగృహేషు- వై.

అన్వయక్రమము .- రక్షోగృహేషు ఆస్ఫోటిత నినదాన్, తతః తతః క్ష్వేళితాన్ తత్ర జపతాంమంత్రాన్ శుశ్రావ-

ప్రతిపదార్థము – రక్షోగృహేషు=ఆ రాక్షస భవనములయందు, తతః తతః = అచ్చటచ్చట, ఆస్ఫోటితనినదాన్=బబ్బలపై చరచుకొను చున్న శబ్దములను, క్ష్వేళితాన్చ= సింహగర్జనలవంటి ధ్వనులను, తత్ర=

ఆ భవనములందు, జపతాం మంత్రాన్ = జపము చేసికొనువారి మంత్రోచ్చారణములను, శుశ్రావ = వినెను.

తాత్పర్యము :- హనుమ, ఆ రాక్షస భవనములందచ్చటచ్చట పీఠస్థులైన భటులయొక్క, భుజాస్ఫాలన శబ్దములను, సింహ గర్జనలను, మరికొన్నిచోట్ల జపము నందుచ్చరింపబడుచున్న చతుర్వేదమంత్రములను ఆకర్ణించెను.

శ్లో॥ స్వాధ్యాయనిరతాం శ్చైవ యాతుధానాన్ దదర్శ సః
రావణస్తవసంయుక్తాన్ గర్జతో రాక్షసా నపి. 13

పదచ్ఛేదము :- స్వాధ్యాయ నిరతాన్-చ-ఏవ- యాతుధానాన్-దదర్శ- సః- రావణస్తవ సంయుక్తాన్- గర్జతః- రాక్షసాన్- అపి॥

అన్వయక్రమము- సః, స్వాధ్యాయనిరతాన్, యాతుధానాన్ చైవ, రావణస్తవ సంయుక్తాన్, గర్జతః, రాక్షసాన్ అపి దదర్శ.

ప్రతిపదార్థము :- సః = ఆ హనుమ, స్వాధ్యాయనిరతాన్ = వేదాధ్యయనమునందు నిమగ్నులైన, యాతుధానాన్చైవ = దానవులనుసు, రావణస్తవ సంయుక్తాన్ = రావణుని స్తోత్రములతో గూడిన, గర్జతః = గర్జించుచున్నట్టి, రాక్షసానపి = రాక్షసులను గూడ, దదర్శ = చూచెను.

తాత్పర్యము :- వేదాధ్యయననిరతులైన దానవులను, రావణునిపై స్తోత్రపాఠములను చదువుచు, గర్జించుచున్న పెక్కుమంది రాక్షసులనుగూడ హనుమ గాంచెను.

శ్లో॥ రాజమార్గం సమావృత్య స్థితం రక్షోబలం మహత్,
దదర్శ మధ్యమే గుల్మే రావణస్య చరాన్ బహూన్. 14

పదచ్ఛేదము:-రాజమార్గం- సమావృత్య- స్థితం- రక్షోబలం- మహత్- దదర్శ- మధ్యమే- గుల్మే- రావణస్య- చరాన్- బహూన్॥

అన్వయక్రమము.- రాజమార్గం సమావృత్య, స్థితం, మహత్ రక్షోబలం, మధ్యమేగుల్మే, రావణస్య, బహూన్- చరాన్- దదర్శ.

ప్రతిపదార్థము:- రాజమార్గం సమావృత్య=రాజబాటనావరించి, స్థితం = ఉన్నట్టి, మహత్ రక్షోబలం = గొప్పదైన రాక్షస సైన్యమును, మధ్యమేగుల్మే = మధ్యమవిభాగమునందు, రావణస్య=రావణునియొక్క, బహూన్‌చరాన్ = పెక్కుమంది గూఢచారులను, దదర్శ = చూచెను.

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :- 'చరాన్'=నగరవృత్తాంతమును ఎప్పటికిప్పుడు, రావణునకు నివేదించు గూఢచారులను

గోవిందరాజీయము - స్వజనుల వృత్తాంతమును తెలుసుకొన గోరి, మంత్రులు మున్నగువారిచే ప్రేరితులైన గూఢచారులు.

తాత్పర్యము :- రాజమార్గము నావరించియున్న మధ్య కక్ష్య యందు మారువేషములతో సంచరించుచున్న పెక్కుమంది గూఢచారులను హనుమంతుడు కనుగొనెను.

శ్లో॥ దీక్షితాన్ జటిలాన్ ముండాన్ గోఽజినాంబరవాససః
దర్భముష్టిప్రహరణా నగ్నికుండాయుధాం స్తథా॥ 15

పదచ్ఛేదము :- దీక్షితాన్- జటిలాన్- ముండాన్- గోఽజినాంబరవాస సః । దర్భముష్టి ప్రహరిణాన్- అగ్నికుండాయుధాన్- తథా॥

ప్రతిపదార్థము – దీక్షితాన్ = క్రతుదీక్షను బూనినవారును, జటిలాన్ = జడలను ధరించినవారును, ముండాన్ = ముండనముగావించు కొన్నవారును, గో ఽజినాంబరవాససః = వృషభ చర్మమునే వస్త్రముగా ధరించినవారును, దర్భముష్టిప్రహరణాన్ = దర్భముష్టులనే ఆయుధముగా ధరించినవారును, అగ్నికుండాయుధాన్ = అగ్నికుండమునే ఆయుధముగా గలిగియున్నవారును. (అగు పెక్కుమంది రక్కసులను గాంచెను.)

విశేషార్థములు, వ్యాఖ్యాతల అభిప్రాయములు

తిలకము :– లంకాద్వీపము భరతఖండమునకు వెలుపలి దేశమే యగుటచే దానికి కర్మభూమిత్వము లేకపోవుచున్నదిగదా ! అచ్చట రాక్షసులకు కర్మదీక్షయందు అధికారము ఎట్లు సంభవించునని శంకింపనవసరము లేదు. రావణాదులయొక్క తపోమాహాత్మ్యముచేత కామ్యకర్మ సిద్ధిత్వమా దేశమునకు లభించినది. దర్భముష్టిప్రహరణాన్=అరిష్ట నివారణ పూర్వకముగా అనుష్ఠాన నిర్వహణముకొఱకై, దర్భముష్టిప్రహరణము వారికవశ్యమైయున్నది. 'యథా వజ్రం హరేః పాణౌ, తథా విప్రకరే కుశాః' అని ధర్మశాస్త్రము.

మహేశ్వరతీర్థులు – "అగ్నికుండాయుధాన్" కృత్యమున్నగు శక్తులను ఉత్పత్తిచేసి శత్రుమారణము చేయుటకై, అగ్నికుండములను ఆయుధముగా ఉపయోగింపబడును.

తాత్పర్యము :- వివిధకర్మలయందు దీక్షవహించినవారును, జడలను ధరించినవారును, ముండితులైనవారును, వృషభచర్మమును వస్త్రముగా ధరించినవారును, దర్భలకట్టలనే ఆయుధముగా గలవారును, అగ్నికుండములనే ఆయుధములుగా తమవెంట నుంచుకొన్నవారును అగు బహువిధములుగనున్న రాక్షసులను హనుమ గాంచెను.

(36)

శ్లో॥ కూటముద్గరపాణీం శ్చ దండాయుధధరా నపి,
ఏకాక్షా నేకకర్ణాం శ్చ లంబోదరపయోధరాన్. 16

పదచ్ఛేదము – కూటముద్గరపాణీన్ - చ - దండాయుధధరాన్ - అపి । - ఏకాక్షాన్ - ఏకకర్ణాన్ - చ - లంబోదరపయోధరాన్.

ప్రతిపదార్థము :- కూటముద్గరపాణీన్ = కూటములు ముద్గరములు అను ఆయుధముల చేతియందు గలిగినవారిని, దండాయుధధరాన్ అపి=దండమును ఆయుధముగా ధరించినవారిని, ఏకాక్షాన్ = ఒకేకన్ను గలవారిని, ఏకకర్ణాన్ = ఒకేచెవిగలవారిని, లంబోదరపయోధరాన్ = వ్రేలాడుచున్న కడుపులును, స్తనములును గలవారిని, (దదర్శ=చూచెను)

విశేషార్థములు వ్యాఖ్యాతల అభిప్రాయములు

గోవిందరాజీయము - కూటము అనగా సమూహము, మాయ, గిరిశిఖరము, ఇనుపభవనము, మోసము, బాణవిశేషము, కపటము, కొమ్ములువిరిగిన వృషభము అని వివిధ అర్థములు గలవు

తాత్పర్యము :- హనుమంతుడు అచ్చట ఆ రాక్షసులలో కూటములు, ముద్గరములు, అను ఆయుధములు ధరించినవారిని, దండములను ఆయుధములుగా పూనినవారిని, ఒకకన్ను గలవారిని, ఒకచెవిగలవారిని, వ్రేలాడుచున్న స్తనములు, ఉదరముగలవారిని జూచెను.

శ్లో॥ కరాళాన్ భుగ్నవక్త్రాం శ్చ వికటాన్ వామనాం స్తథా,
ధన్వినః ఖడ్గిన శ్చైవ శతఘ్నీ ముసలాయుధాన్. 17

పదచ్ఛేదము - కరాళాన్ - భుగ్నవక్త్రాన్ - చ - వికటాన్ - వామనాన్ - తథా । ధన్వినః - ఖడ్గనః - చ - ఏవ - శతఘ్నీముసలాయుధాన్.

ప్రతిపదార్థము - కరాళాన్=భయంకరములు, భుగ్నవక్త్రాన్=వంకరనోళ్లుగలవారిని, వికటాన్=వికారమైనవారిని, వామనాన్=మరుగుజ్జువారిని, ధన్వినః = విలుకాండ్రను, ఖడ్గినః = ఖడ్గధారులను, శతఘ్నీముసలాయుధాన్=శతఘ్నులను, ముసలములను, ఆయుధములుగా ధరించినవారిని, దదర్శ=చూచెను.

తాత్పర్యము - హనుమంతుడు భయంకరులును, వంకరమూతివారును, వికారరూపులును, మరుగుజ్జువారును, విండ్లను, కత్తులను పూనినవారును, శతఘ్నులను, ముసలములను ఆయుధముగా ధరించినవారునగు పెక్కుమంది రాక్షసులను అచ్చట చూచెను.

శ్లో॥ పరిఘోత్తమహస్తాంశ్చ విచిత్రకవచోజ్జ్వలాన్,
నాతిస్థూలా న్నాతికృశా న్నాతిదీర్ఘాతి హ్రస్వకాన్. 18

పదచ్ఛేదము :- పరిఘోత్తమహస్తాన్ - చ - విచిత్రకవచోజ్జ్వలాన్- న- అతి స్థూలాన్- న- అతికృశాన్- న- అతి దీర్ఘాతి హ్రస్వకాన్.

ప్రతిపదార్థము — పరిఘోత్తమహస్తాన్=శ్రేష్ఠమైన పరిఘ యను ఆయుధము చేతియందు గలవారిని, విచిత్ర కవచోజ్జ్వలాన్=విచిత్రములైన కవచములచే మెరయుచున్నవారిని, నాతిస్థూలాన్=కొద్దిపాటి స్థూలముగా నున్నవారిని, నాతికృశాన్=కొద్దిగా కృశించియున్నవారిని, నాతిదీర్ఘాతి హ్రస్వకాన్=కొద్దిపొడవుగను, కొద్దిపొట్టిగను యున్నవారిని (దదర్శ=చూచెను).

తాత్పర్యము .- హనుమంతు డచ్చట చూచిన రాక్షసులు కొందరు పరిఘలను తమచేత ధరించియుండిరి. కొందరు విచిత్రమైన

కవచములు ధరించి, ఎక్కువ స్థూలముగనుకాక, ఎక్కువ కృశించి యునుగాక యుక్తమైన ఆకారముతో నున్నవారై యుండిరి.

శ్లో॥ నాతిగౌరాన్ నాతికృష్ణాన్ నాతికుబ్జాన్నవామనాన్,
విరూపాన్ బహురూపాంశ్చ సురూపాంశ్చ సువర్చసః. 19

పదచ్ఛేదము - న- అతిగౌరాన్- న- అతికృష్ణాన్- న- అతికుబ్జాన్- న- వామనా - విరూపాన్ - బహురుపాన్- చ- సురూపాన్- చ- సువర్చసః॥

ప్రతిపదార్థము - నాతిగౌరాన్ = కొద్దితెలుపుగలవారిని, నాతికృష్ణాన్=కొద్దినలుపు (రంగు) గలవారిని, నాతికుబ్జాన్=అంతమరుగుజ్జు కానివారిని, న, వామనాన్=మిక్కిలి పొట్టిగానివారిని, విరూపాన్ = వికృత రూపులను, బహురుపాన్ = పెక్కు వేషములు ధరించువారిని, సురూపాన్ చ=సుందరమైన రూపముగలవారిని, సువర్చసః = సుందరమైన తేజస్సు గలవారిని, దదర్శ=చూచెను.

తాత్పర్యము :- హనుమంతు డచ్చట కొద్ది తెల్లనివారును, కొద్ది నల్లనివారును, కొద్ది మరుగుజ్జువారును, కొద్ది పొట్టివారును, వికృతాకారములు గలవారును, వివిధరూపములు ధరించువారును, సుందరమైన రూపముగలవారును, గొప్పతేజస్సుగలవారునుగా, బహువిధములుగానున్న రాక్షసులను జూచెను.

శ్లో॥ ధ్వజీన్ పతాకినశ్చైవ దదర్శ వివిధాయుధాన్,
శక్తివృక్షాయుధాంశ్చైవ పట్టసాశని ధారిణః. 20

పదచ్ఛేదము :- ధ్వజీన్- పతాకినః- చ- ఏవ దదర్శ-వివిధాయుధాన్ । శక్తివృక్షాయుధాన్- చ- ఏవ- పట్టసాశనిధారిణః.

ప్రతిపదార్థము :- ధ్వజీన్ = ధ్వజములుగలవారిని, పతాకి నః=జెండాలుగలవారిని. వివిధాయుధాన్=బహువిధములగు అయుధములు ధరించినవారిని, శక్తివృక్షాయుధాన్=శక్తియను ఆయుధమును, వృక్షము లను కలిగియున్నవారిని, పట్టసాశనిధారిణః = పట్టిసము, అశని అను ఆయుధములను ధరించినవారిని, దదర్శ=చూచెను.

తాత్పర్యము .— హనుమంతుడు ధ్వజములను, పతాకము లను పూనియున్నవారిని, పలువిధములగు అయుధములను ధరించియున్న వారిని, శక్తియను అయుధమును ధరించినవారిని, వృక్షములనే అయుధము లుగా చేసుకొన్నవారిని పట్టిసమును, వజ్రమును ధరించినవారిని రాక్షసులను పెక్కుమందిని జూచెను.

శ్లో॥ క్షేపణీపాశహస్తాం శ్చ దదర్శ స మహాకపిః,
స్రగ్విణ స్త్వ నులిప్తాం శ్చ వరాభరణభూషితాన్. 21

పదచ్ఛేదము :- క్షేపణీపాశహస్తాన్- చ- దదర్శ-సః- మహా కపిః । స్రగ్విణః- తు- అనులిప్తాన్- చ- వరాభరణ భూషితాన్॥

ప్రతిపదార్థము :- సః మహాకపిః = ఆ వానరశ్రేష్ఠుడైన హను మంతుడు, క్షేపణీపాశహస్తాన్=ధింధిపాలమను అయుధమును, పాశమును, చేతియందు ధరించినవారిని, స్రగ్విణః = హారములు ధరించినవారిని, అనులిప్తాన్=సుగంధములను పూసుకొన్నవారిని, వరాభరణభూషితాన్= శ్రేష్ఠమైన అభరణములతో అలంకరించుకొన్నవారిని, దదర్శ=చూచెను.

తాత్పర్యము - ఆ హనుమంతుడు క్షేపణిపాశము అను అయు ధములను ధరించియున్నవారిని వివిధములగు హారములనుధరించినవారిని, సుగంధములను పూసికొని యున్నవారిని, గొప్పవైన అభరణములతో అలంకరించుకొనియున్నవారిని, పెక్కుమంది రక్కసులను జూచెను.

శ్లో॥ నానావేషసమాయుక్తాన్ యథాస్వైరగతాన్ బహూన్,
తీక్ష్ణశూలధరాం శ్చైవ వజ్రిణ శ్చ మహాబలాన్. 22

పదచ్ఛేదము :- నానావేషసమాయుక్తాన్ - యథాస్వైర.
గతాన్ - బహూన్ - తీక్ష్ణశూలధరాన్ - చ - ఏవ - వజ్రిణః - చ - మహాబలాన్

ప్రతిపదార్థము - నానావేష సమాయుక్తాన్ = బహువిధము లగు వేషములతో గూడినవారిని, యథాస్వైరగతాన్ = స్వేచ్ఛగా విహరించుచున్నవారిని తీక్ష్ణశూలధరాన్ - వాడియైన శూలములను ధరించినవారిని, వజ్రిణః = వజ్రాయుధముధరించియున్నవారిని, మహాబలాన్ = గొప్పదైన బలముకల్గియున్నవారిని, బహూన్ దదర్శ = పెక్కుమందిని గాంచెను.

తాత్పర్యము :- హనుమ అచ్చట వివిధములగు వేషములను ధరించియున్నవారిని, స్వేచ్ఛగా విహరించుచున్నవారిని, వాడియైన శూలములను, వజ్రములను ధరించినవారిని, మహాబలాఢ్యులైనవారిని, పెక్కుమంది రక్కసులను జూచెను.

శ్లో॥ శతసాహస్ర మవ్యగ్ర మారక్షం మధ్యమం కపిః,
రక్షోధిపతినిర్దిష్టం దదర్శాంతఃపురాగ్రతః. 23

పదచ్ఛేదము :- శతసాహస్రం - అవ్యగ్రం - ఆరక్షం - మధ్యమం - కపిః - రక్షోధిపతి నిర్దిష్టం - దదర్శ - అంతఃపురాగ్రతః॥

అన్వయక్రమము :- కపిః, అంతఃపురాగ్రతః, రక్షోధిపతి నిర్దిష్టం, మధ్యమం, ఆరక్షం, అవ్యగ్రం, శతసాహస్రం, దదర్శ.

ప్రతిపదార్థము - కపిః = హనుమంతుడు, అంతఃపురాగ్రతః = అంతఃపురభవనమునకు ముందుగా, రక్షోధిపతి నిర్దిష్టం = రావణునిచే

ఏర్పాటుచేయబడిన, అవ్యగ్రం = ఏమరుపాటులేనిదైన, శతసాహస్రం = నూరువేల సంఖ్యగల, మధ్యమం = నడుమనుండు, ఆరక్షం = సేనావిభాగమును, దదర్శ = చూచెను.

తాత్పర్యము :- హనుమంతుడు అంతఃపుర భవనముల కెదుట నున్న మధ్యమగుల్మమునందు, రావణాసురునిచే ఏర్పాటుచేయబడినట్టి ఏమరుపాటులేక, జాగరూకతతో కాచుచున్నట్టి నూరువేలమంది రక్షక భటులనుజూచెను.

శ్లో॥ స తత్ర తద్గృహం దృష్ట్వా మహాహాటక తోరణమ్,
రాక్షసేంద్రస్య విఖ్యాత మద్రిమూర్ధ్ని ప్రతిష్ఠితమ్. 24

శ్లో॥ పుండరీకావతంసాభిః పరిఖాభి రలంకృతమ్,
ప్రాకారావృత మత్యంతం దదర్శ స మహాకపిః. 25

పదచ్ఛేదము :- సః- తదా- తత్- గృహం- దృష్ట్వా మహాహాటకతోరణమ్- రాక్షసేంద్రస్య- విఖ్యాతం- అద్రిమూర్ధ్ని- ప్రతిష్ఠితమ్॥ పుండరీకావతంసాభిః- పరిఖాభిః- అలంకృతమ్- ప్రాకారావృతం- అత్యంతం- దదర్శ- సః- మహాకపిః॥

అన్వయక్రమము :- సః, తదా, అద్రిమూర్ధ్ని- ప్రతిష్ఠితమ్, తత్ గృహందృష్ట్వా, మహాహాటక తోరణం, పుండరీకావతంసాభిః, అలంకృతం, అత్యంతం, ప్రాకారావృతం, రాక్షసేంద్రస్య, తత్ విఖ్యాతం గృహం, సః, మహాకపిః (శ్రద్ధయా) దదర్శ.

ప్రతిపదార్థము :- తదా=అప్పుడు, సః = ఆ హనుమ, అద్రిమూర్ధ్ని=పర్వతశిఖరముపై, ప్రతిష్ఠితం=నెలకొల్పబడినట్టి, తత్‌గృహం= ఆ భవనమును, దృష్ట్వా=చూచి, మహాహాటక తోరణం=గొప్పదైన

బంగారు బహిర్ద్వారములు కల్గియున్నట్టిదియును, పుండరీకావతంసాభిః = తామరపువ్వులను ఆభరణములుగా కల్గినదియును, పరిఖాభిః=అగడ్తలచే, అలంకృతం = అలంకరింపబడినట్టిదియును, అత్యంతం = మిక్కిలిగా, ప్రాకారావృతం = ప్రాకారములచే చుట్టబడియున్నదియునగు, రాక్షసేంద్రస్య = రావణునియొక్క, తత్=ఆ, విఖ్యాతం = సుప్రసిద్ధమైన, గృహం= భవనమును, సః మహాకపిః = ఆ హనుమ, (శ్రిద్ధయా) దదర్శ = (శ్రిద్ధతో) తిలకించెను.

తాత్పర్యము:- అప్పుడా హనుమ పర్వతశిఖరముపై నిర్మింపబడియున్నట్టి, మేలిమిబంగారు సింహద్వారములతోను, తామరపువ్వులు నిండుగానున్న అగడ్తలతోను, ఉన్నతమైన గొప్ప ప్రాకారములతోడను, వైభవోపేతముగానున్న రావణాసురుని దివ్యభవనము శ్రద్ధతో తిలకించెను.

శ్లో॥ త్రివిష్టపనిభం దివ్యం దివ్యనాద వినాదితమ్,
వాజిహేషిత సంఘుష్టం నాదితం భూషణై స్తథా. 26

పదచ్ఛేదము :- త్రివిష్ట పనిభం- దివ్యం- దివ్యనాద వినాదితమ్- వాజిహేషిత సంఘుష్టం- నాదితం- భూషణైః- తథా.॥

ప్రతిపదార్థము :- త్రివిష్టపనిభం = స్వర్గముతో సమానమైనట్టిదియును, దివ్యం = ఉజ్జ్వలమైనట్టిదియును, దివ్యనాదవినాదితమ్ = దివ్యమైన నాదముతో ప్రతిధ్వనించుచున్నదియును, వాజిహేషిత సంఘుష్టం = గుఱ్ఱపు సకిలింపులచే మాఱుమ్రోగుచున్నదియును, తథా = అట్లే, భూషణైః = రాక్షసులు ధరించిన ఆభరణములచే, నాదితం = ధ్వని కలిగియున్నదియునగు, తత్ గృహం దదర్శ = ఆ రావణాసురుని గృహమును జూచెను.

తాత్పర్యము :- ఆ రావణుని భవనము స్వర్గతుల్యమైయుండెను అందుండి దివ్యమైన నాదములు ప్రతిధ్వనించుచుండెను. గుఱ్ఱముల సకిలింపుల కోలాహలము వినవచ్చుచుండెను. వివిధభూషణముల ధ్వనులు వినిపించుచుండెను.

శ్లో॥ రథైర్యానైర్విమానైశ్చ తథా హయగజైశ్శుభైః
వారణైశ్చ చతుర్దంతైః శ్వేతాభ్రనిచయోపమైః 27

శ్లో॥ భూషితం రుచిరద్వారం మత్తైశ్చ మృగపక్షిభిః.
రక్షితం సుమహావీర్యైర్యాతుధానైస్సహస్రశః,
రాక్షసాధిపతేర్గుప్తమావివేశ మహాకపిః. 28

పదచ్ఛేదము :- రథైః - యానైః - విమానైః - చ - తథా - హయగజైః - శుభైః - వారణైః - చ - చతుర్దంతైః - శ్వేతాభ్రనిచయోపమైః. భూషితం - రుచిరద్వారం - మత్తైః - చ - మృగపక్షిభిః - రక్షితం - సుమహావీర్యైః - యాతుధానైః - సహస్రశః రాక్షసాధిపతేః - గుప్తం - ఆవివేశ - మహాకపిః.

అన్వయక్రమము :- మహాకపిః, రథైః యానైః విమానైశ్చ తథా, శుభైః హయగజైః, శ్వేతాభ్రనిచయోపమైః, చతుర్దంతైః వారణైశ్చ మత్తైః మృగపక్షిభిశ్చ భూషితమ్ రుచిరద్వారం, సహస్రశః, సుమహావీర్యైః యాతుధానైః, రక్షితం, రాక్షసాధిపతేః గుప్తం తత్ గృహం అవివేశ.

ప్రతిపదార్థము - మహాకపిః = వానరశ్రేష్ఠుడైన హనుమంతుడు, రథైః = రథములతోడను, యానైః = పల్లకీలు మున్నగు యానముల తోడను, విమానైః = పుష్పకము మున్నగువిమానములతోడను, శుభైః హయ

గజైః = ఉత్తమములైన గుఱ్ఱములతోడను, ఏనుగులతోడను, చతుర్దంతైః = నాల్గుదంతములు కలిగినట్టి, శ్వేతాభ్రనిచయోపమైః వారణైః = తెల్లని మేఘబృందమును బోలినట్టి ఏనుగులతోడను, మత్తైః = మదించి యున్న, మృగపక్షిభిశ్చ = మృగములతోడను, పక్షులతోను, భూషితం = అలంకరింపబడి యున్నదియును, సుమహావీర్యైః = గొప్ప పరాక్రమము గల్గినట్టి, సహస్రశః యాతుధానైః = వేలకొలది రాక్షసులచే, రక్షితం = రక్షింపబడుచున్నదియును, గుప్తం = రహస్యముగ నుంచబడినదియును అగు, రాక్షసాధిపతేః = రావణాసురునియొక్క, తత్ గృహం = ఆ భవనమును, ఆవివేశ = ప్రవేశించెను.

తాత్పర్యము :- రథములతోడను, పల్లకీలు మున్నగు వివిధ యానములతోడను, విమానములతోడను, ఉత్తమ జాతి అశ్వ గజముల తోడను, శరత్కాల మేఘమువంటి, తెల్లని, ఎత్తైన నాల్గుదంతములు గల ఏనుగులతోడను, మదించిన జంతువులతోడను, పక్షులతోడను, ఆ భవనము ఉజ్జ్వలముగా ప్రకాశించుచుండెను. మఱియు, వేలకొలది మహావీరులైన రాక్షసభటులు,అప్రమత్తులై దానిని కాచుచుండిరి. అట్టిరావణాంతఃపురమును హనుమ ప్రవేశించెను.

శ్లో॥ స హేమజాంబూనద చక్రవాళమ్,
మహార్హ ముక్తామణి భూషితాంతమ్।
పరార్ధ్యకాలాగరు చందనార్త్రం,
స రావణాంతఃపుర మావివేశ॥ 29

ఇత్యార్షే శ్రీమద్వాల్మీకి రామాయణే ఆదికావ్యే
సుందరకాండే లంకాపురీ ప్రవేశోనామ
చతుర్థస్సర్గః

పదచ్ఛేదము – సహేమ జాంబూనద చక్రవాళమ్- మహార్హ ముక్తామణి భూషితాంతమ్- పరార్ధ్య కాలాగరు చందనాక్తం - సః-రావణాంతఃపురం -అవివేశ.॥

ప్రతిపదార్థము –సహేమ జాంబూనద చక్రవాళం =మేలిమి బంగారు ప్రాకారములతోగూడినదియును, మహార్హముక్తామణిభూషితాంతం= అమూల్యమైన ముత్యములతోడను, రత్నములతోను అలంకరింపబడిన లోపలి భాగములు గలదియును పరార్ధ్య కాలాగరు చందనాక్తం =శ్రేష్ఠమైన కృష్ణాగరు, శ్రీ గంధము, మున్నగు సుగంధ జలముతోపరిమళించు చున్నదియును అగు, రావణాంతఃపురం =రావణాసురుని అంతఃపురమును అవివేశ = ప్రవేశించెను.

తాత్పర్యము :-మేలిమిబంగారుప్రాకారములతోగూడి అమూల్యములైన ముత్యములతోడను, రత్నములతోడను, లోపలి భాగమంతయును అలంకరింపబడి మిక్కిలి శ్రేష్ఠమైన సుగంధములతో పరిమళించుచున్న రావణాసురుని అంతఃపురమును హనుమ ప్రవేశించెను.

ఇది శ్రీమత్సుందరకాండమున
"సుబోధిని" యను ఆంధ్రవివరణమున
లంకాపురీప్రవేశము అను
నాల్గవ సర్గము

మంగళశ్లోకాః :-

శ్లో॥ స్వస్తి ప్రజాభ్య పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః ।
గోబ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యమ్,
లోకా స్సమస్తా సుఖినో భవంతు.

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ
మహనీయ గుణాత్మనే,
చక్రవర్తితనూజాయ
సార్వభౌమాయ మంగళమ్.

శ్లో॥ కాయేన వాచా మన సేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతే స్వభావాత్,
కరోమి యద్య త్సకలంపరస్మై
నారాయణా యేతి సమర్పయామి.

హరిః ఓం తత్ సత్.

విజయశ్రీ ప్రింటింగువర్క్సు, కందకంరోడ్, రాజమండ్రి - 533 101